కర్త

టార్కోమ్
సెరాయ్‌డారియన్

నిర్వచనాలు

ప్రకృతి యొక్క ప్రతిస్పందన లేదా మన చర్యలకు ప్రకృతి చేసే ప్రతిచర్యలే కర్మ.

ప్రకృతి అంటే సర్వశక్తులతో కూడి వున్న పరిసరాలే !

చర్యలు నాలుగు విధాలు - భౌతిక, మానసిక ఉద్వేగపూరిత మరి ధార్మిక !

ప్రతిచర్య అంటే మీకు వ్యతిరేకమైన చర్య ! ప్రతిస్పందన అనేది మీకు లబ్ధి చేకూర్చే చర్య ! ఉదాహరణకు, మీరొక నేరం చేస్తే దాని లోపలే మీకు శిక్ష కూడా ఇమిడి వుంటుంది.

దయగల చర్య మీకు సంతోషాన్ని తీసుకు వస్తుంది !

అలా అయితే "మనం మంచి చేసినా మనకి మనుష్యులు చెడే చేస్తారు" అంటారెందుకు? ఇది క్లిష్టమైన వివరణ మన చర్యలలో మనం ముఖ్యంగా గమనించవలసినది.. మనం ఆ పని ఎలా చేశామా అన్నది కాదు. ఆ పని చేసేటపుడు మన ఉద్దేశ్యం ఏమిటీ అన్నది మాత్రమే ! మంచిగా కనపడటం మాత్రమే మంచితనం కాదు. చెడ్డగా కనపడటం అనేది అంత రంగంలో మాలిన్యానికి ఋజువూ కాదు.

లోపల...

ఉపోద్ఘాతం

ఒకోసారి కర్మ ఈ విధంగా పనిచేస్తుంది. ఒకవేళ మీరు ఒక ముళ్ళ పందికి చేరువగా వెళ్తె అది మీ శరీరంలో పది ముళ్ళు గుచ్చిందనుకోండి. మీ శరీరంలో నుంచి వాటిని ఒక్కొక్కటిగా తీసి మిమ్మల్ని ఆ బాధ నుంచి విముక్తి చెయ్యడమే **కర్మ !**

కర్మ నియమం ద్వారా మీరు పొందే బాధ, ఒత్తిడుల వెనుక మీకు మీరే గుచ్చుకున్న సూదుల నుంచి తప్పించే ఉద్దేశ్యం వుంది !

ఇంకో ఉదాహరణను చూద్దాం : ఒకవేళ మీరు ఒక లోతైన బావిలో పడ్డారనుకోండి, ఆ బురద, చలి, పురుగులు, చావుల నుంచి మిమ్మల్ని రక్షించే చర్యే **కర్మ !** మీరు ఏ కష్టాలను అనుభవించవలసి వచ్చినా సరే కర్మ తీరడంలో ఒక లక్ష్యం వుంది. మీ దురదృష్ట పరిస్థితుల నుంచి మిమ్మల్ని విముక్తుల్ని చేయటం. **మనుష్యులు కర్మ నియమాన్ని శిక్షలాగా చూస్తారు గానీ కర్మ నిజమైన లక్ష్యం మిమ్మల్ని ముక్తి స్థితి వైపు మళ్ళించటం.**

మౌలికంగా **కర్మ** అనేది ఒక స్నేహ సూత్రం. అది మిమ్మల్ని పూర్తి వినాశనం నుంచి రక్షిస్తుంది. ఒకవేళ మీరు ఎవరికైనా రూ॥ 20,000 ఇవ్వవలసి వున్నారనుకోండి. దానిని మీరు ఆరు నెలల లోపల తీర్చలేకపోతే చెరసాలలో పెడతారు. **కర్మ** ఏం చేస్తుందంటే అప్పు తీర్చటం కోసం మీరు నానా రకాల ఇబ్బందులుపడి పనిచేసేటట్లు చేస్తుంది. మీరు కేవలం మీరు ఎంత కష్టపడుతున్నారు అన్న దానిని గురించి మాత్రమే ఆలోచిస్తే కర్మను దండనగా భావిస్తారు కానీ, అది మిమ్మల్ని శాశ్వతమైన వినాశనం నుంచి రక్షిస్తూ మీకు ఉపకారం చేస్తూంది.

మరింత ఘోరమైన నేరాలు చెయ్యకుండా **కర్మ** మిమ్మల్ని రక్షిస్తోంది. జన్మ పరంపరలో వ్యక్తులు సౌందర్యాన్ని అన్వేషించటంలో, మంచివారుగా మారటంలో నిజాయితీగా వ్యవహరించటంలో స్వేచ్ఛ, ఉల్లాసాలతో జీవిస్తూ తమ జీవితాన్ని అవసరమైన వారి కోసం ఉపయోగించేటట్లు చూస్తుంది. అంతేకాకుండా సేవానిరతిలో తమను తాము అర్పించుకునేటట్లు మార్గ దర్శకత్వం నెరుపుతుంది. అది సంపూర్ణ విముక్తి కోసం సహన నియమానికి సహచర నియమం.

మనం పరిగణనలోనికి తీసుకోవలసిన విషయం ఇంకొకటి ఉంది. **కర్మ** నియమం మన మేథస్సును, ప్రేమను, ఇచ్ఛాశక్తిని బలోపేతం చేస్తుంది. జీవితంలో ఎక్కువ ఇబ్బందులకు గురి అయినవాళ్ళు కర్మ సిద్ధాంతం గురించి ఎక్కువ తెలుసుకుని, తమ రాబోయే జన్మలలో గత జన్మల చర్యల ద్వారా ఇబ్బందులకు గురి అవుతున్న వారికి వాటిని అధిగమించటానికి కావలసిన జ్ఞానం ఇవ్వటం కోసమే జీవిస్తూ, పనిచేస్తూ, త్యాగశీలురుగా వుంటారు.

కర్మను కారణ పరిణామ నియమంగా వివరించవచ్చు ! కారణ, పరిణామాలను ఒకదాని తరువాత ఒకటి వరుసగా పొందుపరచుకున్న

పూసల దండగా దానిని అభివర్ణిస్తే మరింత అర్థవంతంగా వుంటుంది. ఈ పూసలను కార్యము, పరిణామాలుగా మనం పరిశీలిస్తే సత్యానికి చేరువలో వుంటాము. ప్రతి పరిణామానికి ఒక కారణమూ వుంటుంది ! అట్లాగే అది పనిచేసినపుడు ప్రతి పరిణామమూ ఒక కారణంగా మారు తుంది !

ఏ సంఘటన అయినా సరే అనేక కారణాల పరిణామం.. అలాగే ఏ కారణమైనా ఆ పరిణామపు ఫలితమే !

మనం మురికి ఆలోచనలు చేసినా, ఎవరినైనా ఇబ్బందికి గురి చేయా లనుకున్నా, ప్రతికూల ఉద్వేగాలను పోషించినా, నేరాలు, హింస, దురాశను ప్రేరేపించే అహంకారపూరిత చర్యలు జరిపినా, మూడు రకాల ప్రతిచర్య లను ఎదుర్కొంటాం.

వాటిలో మొట్టమొదటి ప్రతిచర్య – కర్మ సిద్ధాంతానికి చెందినది ! ఏ స్థాయిలో ఎటువంటి చర్య చేసినా అది **కర్మ** చిట్టాలో నమోదు కాబడి, ఆ చర్య (ఉదాహరణకు నేరం అనుకోండి,) చేసిన వారికి ఉత్తమ ఫలితం ఇవ్వటం కోసం ఎప్పుడు, ఏ విధంగా పనిచెయ్యాలన్నది **కర్మ** నియమం నిర్ణయిస్తుంది.

రెండో ప్రతిచర్య – ప్రతి పని శూన్యంలో అగ్నిని తాకి, దానిలో కరిగి పోతుంది. ఆ పని కనుక సహ నియమంతో ఏకత్వంతో వుంటే దాని శక్తిని పెంపొందిస్తుంది. అలా కాకపోతే వ్యక్తి అధిరోహిస్తున్న ఆధ్యాత్మిక అల్లికను ఆ అగ్ని ఛిద్రం చేస్తుంది. మనలో ప్రతి ఒక్కరూ మన చైతన్యాన్ని విస్తరించు కుంటూ, కొత్త విషయాలను సాధించే వైపు నడుస్తూ, మన ఉన్నత ఆశయాలు కలలకు మార్గం నిర్మించుకుంటూ శ్రమిస్తాం.

మనం హానికరమైన చర్యలు చేసినట్లయితే ఈ మార్గం అగ్నివల్ల దహింపబడుతుంది.

మూడవ ప్రతిచర్య – శూన్యంలోకి విసిరినది క్రింద పడటం లాంటిది. మన చర్యలు కొందరు వ్యక్తులు లేదా సమూహాలపై వారిని గాయపరచటానికి గనుక ఉద్దేశింపబడినవైతే మనం గట్టి ఎదురు దెబ్బతిని, బలహీనపడి చీకటి శక్తుల లక్ష్యంగా మారతాము. మన హానికరమైన భావాలు, మాటలు, చేష్టల బాణాలు మనకే ఎదురుతిరిగి రెట్టింపు, అగ్నితో వేగంతో ఎదురు దెబ్బగా మనకే తగిలి మన జీవ విద్యుదయస్కాంత క్షేత్రాన్ని నాశనం చేస్తాయి. ఇక్కడ చెప్పేది తమ వినాశకర ధోరణులతో మనుష్యులు తమ అభివృద్ధిని తామే నిరోధించుకుంటారు అని !

-టార్కోమ్

కారణ పరిణామ నియమము

కారణ పరిణామ సంబంధాల విషయం గురించి చర్చించేటపుడు మన మనస్సును కొన్ని అభిప్రాయాలు ఒత్తిడికి గురిచేయటం వలన మనం నిరాశకు గానీ కోపానికి గానీ గురి అవుతాం. మనం తిరుగుబాటు చేస్తాం. ఒకోసారి సందిగ్ధానికి గురై రెచ్చగొట్టబడతాం. కానీ, ఇవన్నీ సరైన చిహ్నాలే ! ఎందుకంటే ఆవేదన, కోపం, సందిగ్ధత ఎక్కువ స్థాయిలో మిమ్మల్ని చేరకపోతే లోలోపల మిమ్మల్ని దహిస్తున్నది బయటపడదు.

ముందుగా మనం **కర్మ** అనే పదాన్ని నిర్వచించుకుందాం. కర్మ అన్న పదం చెప్పగానే మనుష్యులు ఆందోళన ప్రారంభిస్తారు. కానీ కర్మ అన్ని మతాలలోనూ కనబడే విశ్వ నియమం ! మీరు చిక్కుడు గింజలు మొలక వేస్తే ఆ మొక్కలు బంగాళా దుంపలు కాయవు. అన్ని మతాలూ కర్మ గురించి చెప్పిన విషయాలన్నిటినీ క్రోడీకరించుకుంటూ వాటికి మరింత లోతైన ఆధ్యాత్మిక భావనలను కలుపుకుందాం.

కర్మ అనేది కారణ పరిణామ నియమానికి చెందినది. ఎక్కడా తల్లి దండ్రులు లేకుండా బిడ్డ లేనట్లే, ఏ కారణమూ లేకుండా ఏ కార్యమూ ఉండదు. మీరు దేనిని విత్తితే దానినే కోసుకుంటారు. ఈ నియమం మనం చుట్టూ చూసే దానికి మాత్రమే వర్తించదు. ఇది మన ఉద్వేగాలు, ఆలోచనలు మాటలు, చర్యలు అన్నిటికీ వర్తిస్తుంది. మనం ఏ కారణాన్ని సృష్టించినా, దాని పరిణామం అందుకుంటాం. ఒక పరిణామం వుందంటే దానికి ఒక కారణం ఉండితీరాలి. ఒక కారణం వుంటే దాని పరిణామం ఉంటుంది.

మానవజాతి ఈ నియమాన్ని సరిగ్గా అవగాహన చేసుకుని వున్నట్ల యితే ఈపాటికి మనం భూమిమీద కాక శుక్రగ్రహం మీద వుండే వాళ్ళం. కానీ మనం సౌరకుటుంబపు కూపంలో వున్నాం. ఇంకా మనకు మనమే తగలబడి పోయే వరకూ గానీ లేకపోతే కర్మ నియమాన్ని తెలుసుకుని బాధ, ఇబ్బంది, యుద్ధం, కోపోద్రిక్తలు, తిరుగుబాటుల నుంచి విముక్తి పొందే వరకూ గానీ ఇక్కడ వుండటం అనివార్యం.

పుట్టుక నుంచి మరణం వరకూ మనిషి విత్తనాలు చల్లుతూ వాటి ఫలాలను (ఫలితాలను) కోసుకుంటూ వుంటాడు. మనం ఆలోచిస్తున్నపుడు శూన్యంలోకి "భావ విత్తనాలను" పంపుతున్నాం. మనం మాట్లాడే ప్రతిదీ విత్తనమే. మన ఉద్వేగాలు, ప్రతి స్పందనలూ అన్నీ బీజాలే. మనం చేసే ప్రతి చర్యా విత్తనం గానే వుంటుంది. ఇవన్నీ క్రమంగా పెరిగి, ఏదో ఒక రోజు వాటి ఫలితాలను ఇస్తాయి !

మన ప్రతి చర్యకూ సమానమైన, వ్యతిరేకమైన ప్రతిచర్య భౌతిక ప్రాణమయ, మానసిక, ఆత్మ తలాలలో వుంటుంది. మనం ఎంత చైతన్యంతో ఉండబోతున్నాం? మన నుంచి ఏ చర్యలు జరుగబోతున్నాయి? బదులుగా మనం ఏ పరిణామాలు ఎదుర్కోబోతున్నాం ?

ఇది గౌతమ బుద్ధుని మహోన్నతమైన ప్రవచనం. **ఇప్పుడు జరుగుతున్న దానికి దారితీసిన కారణ ఏమిటో తెలుసుకోగల ఎరుకతో వుండమనీ ఆయన కోరుతున్నాడు.** ఎవరైనాసరే కారణాలను వదలివేస్తే, ఫలితాల నుంచి కూడా తప్పించుకోవచ్చు – ప్రతిచర్య, పరిణామం ఉ ండదు. ఇది ఎవ్వరూ తప్పించుకోలేని అద్భుత నియమం.

భూమిపై కొన్ని మారుమూల ప్రాంతాలలో ప్రజలు ఎక్కువ అమాయ కంగానూ.. బహుశా ఎక్కువగా ఆత్మతోనూ ఉన్నవారు. ఈ కారణ పరిణామ నియమానికి నాగరికమైన పేరుతో కాక ప్రతిధ్వని నియమం అని పిలుస్తారు.

నేను కొండల దగ్గరకు వెళ్ళి అరిచి నా కంఠపు ప్రతిధ్వని వెనుకకు తిరిగి రావటాన్ని వివేవాడిని. ఒకసారి నేను ఈజిప్ట్ గ్రేట్ పిరమిడ్‌లో వుండి 'ఓం' అని అరచి ఎదురు చూశాను. కొంచెం సేపటికి 'ఓం' భిన్న స్వరాలతో ప్రతిధ్వనించటం విన్నాను. ఈజిప్టు వాసులు ఉన్నత శాస్త్రవేత్తలు !

'ప్రతిధ్వని' పదానికి బాహ్యమైన అర్థం వున్నా, దానికి లోతైన, ఆధ్యాత్మిక అర్థాలు కూడా వున్నాయి. ఒక భౌతిక చర్యను తీసుకునేపుడు, మొదటి ప్రతిధ్వని భౌతికతకూ, రెండవ ప్రతిధ్వని అనుభూతికీ, మూడవ ప్రతిధ్వని మనస్సుకూ, నాల్గవ ప్రతిధ్వని ఆత్మకూ చెంది వుంటుంది. దాని అర్థం ఏ స్థాయిలో ఏ చర్య తీసుకున్నా అది అన్ని స్థాయిల లోనూ ప్రతిధ్వని స్తుంది. దాని నుంచి ఎవ్వరూ తప్పించుకోవటానికి వీలులేదు. దీనినిబట్టి ఈ విశ్వం, ఈ జీవితం లెక్క ప్రకారమూ, మనస్సు తోనూ, శాస్త్రీయం గానూ పనిచేస్తుంటుందనే ముగింపుకు రావచ్చు !

మనం అభివృద్ధి చెందుతూ పరిణామం పొందే కొద్దీ మన ప్రతి ధ్వనులు స్పష్టం గానూ, స్వచ్ఛం గానూ మారుతూ వుంటాయి. ఉదాహరణకు

మనం భౌతికపరంగా చాలా మంచి పనిచేయగలం. స్వచ్ఛమైన ప్రతిధ్వనులు ఉద్వేగాల్లో మానసిక అంతర్వాణి, పరమాణువులుగా ఇంకా దివ్య తలాల్లో ప్రతిఫలిస్తాయి. ఈ ప్రతిధ్వనులు మన జీవితాలతోను ఐక్యతతో శృతి చేస్తాయి.

ప్రతిధ్వనికి ఇంకో లక్షణం వుంది ! అదేమిటంటే అది స్వయంగా నిరంతరం మన చెవి ఇంక వినలేనంత వరకూ పునరావృతమౌతుంది. మీరు కొండ దగ్గరకు వెళ్ళి అరవండి ! మీరు ఒక ప్రతిధ్వని వినవచ్చు ! కానీ, మీరు తెలివితోనూ, సునిశితం గానూ వుంటే, ఆ ప్రతిధ్వని మిగిలిన కొండలను తాకి మళ్ళీ మళ్ళీ ప్రతిధ్వనిస్తుంది. మీరు దానిని గ్రహించినా, గ్రహించకపోయినా అది విశ్వంలో నిరంతర శాశ్వత చలనం. దానర్థం ఏ పనికైనా ఆలోచన, ఉద్వేగాన్ని ప్రతిధ్వనుల రూపంలో అనంతంగా ఫలితాలను పొందవలసి వుంటుంది అని !

కర్మ అనే సంస్కృత పదానికి అర్థం **పని, చర్య** ! కానీ, సంస్కృతంలో కూడా కారణమూ, పరిణామాల గురించి ఏమీ చెప్పబడలేదు. ఎందుకంటే పరిణామం అనేది లేదు. కారణం మాత్రమే వుంటుంది అని దివ్యదృష్టితోనూ, అంతర్వాణితోనూ సంస్కృతానికి తెలుసు ! ఈ విషయాన్ని అవగాహన చేసుకోవటం పశ్చిమ దేశాలకు కష్టమైనది ! పరిణామం అనేది చిన్న కారణం ! సృష్టించబడిన పరిణామం ఇంకొక పరిణామానికి కారణంగా మారుతుంది. కనుక మౌలికంగా ప్రతిదీ కారణమే !

ఉదాహరణకు, ఒక వ్యక్తి అనారోగ్యానికి గురి అయ్యాడు అనుకోండి. అతని అనారోగ్యం ఒక పరిణామం ! కానీ, అనారోగ్యం వలన అతను ఉద్యోగం మానివేస్తాడు. అతని అనారోగ్యం, నిరుద్యోగానికి కారణమైంది.

అతను మత్తు పదార్థం సేవించి, త్రాగటం అనే పరిణామాన్ని సృష్టించాడు. అతను త్రాగి వుండటం వలన ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదానికి గురవటం వలన హాస్పిటల్‌కు తీసుకెళ్ళబడ్డాడు. ఇదంతా గొలుసుగానే కొనసాగే ప్రక్రియ !

అందుకే మనం భౌతికం, ప్రాణమయంగా, మానసికంగా ఏం చేస్తున్నామో తద్వారా ఏఏ కారణాలు సృష్టిస్తున్నామో అని ప్రతి క్షణమూ ఎరుకతో వుండటానికి కృషి చెయ్యాలని **జ్ఞానులు** చెప్తూ వుంటారు !

కర్మకు వున్న వివిధ పేర్లు వజ్రానికున్న భిన్న కోణాల లాంటివి.. అవి భిన్నమైనవి ! కానీ, ప్రతిదీ ఒకే అంశపు భిన్న పార్శ్వాలు !

కర్మను పరిహార నియమం అని కూడా పిలుస్తారు. 'పరిహారం' అంటే ప్రతి వ్యక్తి తనకూ, ఇతరులకూ పరిహారం చెల్లించటానికి జాగ్రత్తగా వుండాలి. అతని భౌతిక, ప్రాణమయ మానసిక శరీరాలు, అతని స్నేహితులూ ఇలా అన్నీ పరిహారం చెల్లించబడాలి ! అతని భౌతిక శరీరం పనిచేస్తుంది కనుక దానికి ఆహారం ఇవ్వాలి. దుస్తులు వుండాలి – స్నానం – ఇలా పరిహారం చెల్లించాలి. దానితోపాటు అతని మానసిక, అనుభూతిక శరీరాలను గురించి కూడా జాగ్రత్తపడాలి. అతని బంధువుల విషయంలో కూడా అదే సత్యం. నీకు ఇవ్వబడినదేదైనా తిరిగి ఇవ్వవలసిందే అన్న సున్నితమైన అవగాహనే పరిహారం. **మీరు ఏమీ లేకుండానే జన్మించారు – ఏమీ తీసుకెళ్ళకుండానే మరణిస్తారు !**

నేను 'సిరియా'లోని ఒక మారుమూల ప్రాంతంలో ఉన్నప్పుడు కొంత మంది మహమ్మదీయ ఫకీరులుతో మాట్లాడుతుంటే వాళ్ళలో ఒకాయన **కర్మ అద్దం** నియమంగా అభివర్ణించాడు. ఒక మనిషి జీవితం ఎటువంటి

దైనా అది అతను ఏమిటో చెప్తుంది.. ఎందుకంటే అది యధాతథంగా ఆయనను ప్రతిబింబిస్తుంది కనుక. అతని ముఖం మారితే, అద్దంలో ప్రతి బింబం మారుతుంది – అంటే అతని ఆలోచన మారితే అతని జీవితమూ మారుతుంది.

అనుభూతులలో మునిగిపోవటం, జీవిత విధానమూ అన్నీ కూడా మనం ఇంతకు ముందు చేసిన వాటి ప్రతిబింబాలే ! మన భౌతిక ప్రాణమయ, మానసిక స్థితులన్నీ మన గత చర్యల ప్రతిబింబాలే ! మన జీవితం మనల్ని ప్రతిబింబించే అద్దం. మన జీవితాన్ని అర్థం చేసుకోవాలంటే ఆ ప్రతి బింబాన్ని చూస్తే చాలు. మనం అద్దం దగ్గరకు వెళ్ళి, " నా అలంకరణ ఏమంత బాగోలేదు" అనుకుని దానిని మార్చుతాం ! ఈ విషయాన్ని ఒక వ్యక్తి నిజంగా అర్థం చేసుకుంటే అతను తన జీవిత కాలంలో ఎప్పుడూ, ఎవ్వరి గురించీ ఫిర్యాదు చెయ్యడు. ఎందుకంటే తన జీవితంలో సంభవిస్తున్న ప్రతిదీ తననే ప్రతిబింబిస్తుందని తెలుసు కనుక.

మనల్ని మనం మార్చుకోవటానికి అద్దాన్ని ఉపయోగించవచ్చు ! కానీ మనం అద్దంలో కనిపించే దానితో ప్రేమలో పడతాం ! ఇది జరిగినపుడు, ఇక ఆశలేదు, ఆధునిక ప్రపంచపు విషాదం ఇదే ! అది అద్దంతో ప్రేమలో పడింది ! అది సుందరంగా ఉంది ! సరే కానీ దానిని మనం మెరుగుపరచు కోవచ్చా? ఒక వ్యక్తి ఎంత ఎక్కువ అందంగా వుంటే, దానిని మార్చుకోవటం అంత కష్టమవుతుంది !

మనం మన జీవితాలను మార్చుకోవటానికి మన వాస్తవాన్ని మార్చు కోవాలి ! అప్పుడు ఆ అద్దం మనం ఏమిటో దానినే ప్రతిబింబిస్తుంది. 'అద్దం నియమం' అనేది కర్మను గురించి మేలైన వివరణ.

ఒక వ్యక్తికి ఏది వర్తిస్తుందో అదే ఒక దేశానికీ, మొత్తం మానవజాతికీ వర్తిస్తుంది. ఒక దేశం లేదా భూగోళం మీద జరుగుతున్నదంతా సామూహిక చైతన్య ప్రతిబింబమే ! ఆ ప్రతిబింబాన్ని మార్చాలంటే దాని వెనుక ఉన్న మన వాస్తవాన్ని మార్చుకోవాలి !

ప్రతిబింబాన్ని మార్చటం ద్వారా తాను మారతాననే నమ్మకంతో అద్దం ముందు కుంచె పట్టుకున్న చేతితో నుంచునే వెర్రివాళ్ళెవరైనా మీకు తెలుసా? రాత్రీ, పగలూ మనం చేసేది అదే ! మనం మారటానికి బదులుగా, మూలాన్ని సరిచేసే ప్రయత్నం చేస్తాం ! పురాతన మతాలలో దీనిని కపట శాస్త్రం అనేవారు. మీరు మీ ప్రతిబింబంపై పనిచేస్తూ మీ వస్త్రధారణ మారు స్తారు ! కేశాలంకరణ మారుతుంది ! నడకతీరు మారుస్తారు... కంఠస్వరం ...ఇలా అన్నీ... ఇట్లా ఆ అద్దం మీద కుంచె రుద్దటం ద్వారా, క్రమక్రమంగా అద్దంలో నిజంగా మీ ముఖాన్ని చూడటం అసాధ్యమైపోవటం దీన్లో వున్న విషాదం !

మీరు అద్దం ముందు నించున్నపుడు, నిజంగా మీరేమిటో దానిని చూడటానికి ప్రయత్నించండి ! అద్దం మీ జీవితం ! మీరు జీవించే విధానం ! మీ జీవన పరిస్థితులు మీ భౌతిక, ప్రాణమయ, మానసిక ఆరోగ్యాలు, మీ ఉద్వేగ మధనం జీవితంలో సందిగ్ధం, బుద్ధిలేమి, వెర్రి లేదా పవిత్రత !

కర్మ అంటే వాస్తవంగా మీరు చేసే దానికీ మీరు వుండాలనుకుంటున్న దానికీ మధ్య యుద్ధం. రెండు వైపులూ కర్మను సృష్టిస్తాయి కనుక మీరు **కర్మ** గందరగోళంలో ఉంటారు. ఒక పని చేయటంలో మీరు కర్మను సృష్టిస్తారు ! ఒక విధంగా వుండాలి అనుకోవటంలో కూడా మీరు కర్మ సృష్టిస్తారు ! ఈ రెండూ వికటించుకుని మీరు పూర్తి సందిగ్ధంలో మునిగి

పోతారు. కొన్ని సంవత్సరాలలో కానీ, ఒక జీవిత కాలంలో కానీ ఈ సందిగ్ధం, వెర్రిగా వ్యక్తీకరించబడుతుంది. వైద్యులు, మనోవిజ్ఞానవేత్తలు, మానసిక వైద్యులు ఒక వెర్రివాడిని బాగుచేయలేకపోవటానికి కారణం అది.. అతను ఏర్పరచుకున్న మార్గం.. అన్న విషయం అర్థం చేసుకోరు ! అతను లోపలా, బయటా పూర్తి సందిగ్ధంతో, మానసిక అసమతుల్యతతో, తాను చేస్తున్నదానికీ, తాను కావాలనుకుంటున్న దానికీ మధ్య ఊగిసలాడుతున్నాడు.

మనం కావాలనుకుంటున్న దానికి మనం చేసే దానిలో ఎనభై ఐదు శాతం వ్యతిరేకమైనది. మనం మన ఉన్నత ఆసక్తులకు వ్యతిరేకంగా పనిచేస్తాం, అదీ దానిని ఎంతో ఆనందంగా చేస్తాం ! మనం అందరమూ ఆనందం, ఆరోగ్యం, సంపద, స్నేహం, సౌందర్యం, స్వేచ్ఛ, ఇంకా అన్నీ కావాలనుకుంటాం ! కానీ ఇవి కావాలంటే ఏం చెయ్యాలో అది మాత్రం చెయ్యం ! మనం కావాలనుకున్న వాటికి సమాంతరంగా ఉండే పనులు మాత్రమే చెయ్యటం మనం నేర్చుకోవాలి ! సందిగ్ధం వుంటే కర్మ వుంటుంది !

నా దగ్గరకు ఒక యువకుడు వచ్చి, తాను ఆరోగ్యంగా వుండాలనుకుంటున్నానని అన్నారు. ఆ తరువాత తనకు మత్తు పదార్థాలు తీసుకోవటం ఇష్టమని చెప్పాడు. అది "తన గొంతుకను స్వయంగా కోసుకోవటం లాంటిది అని" అతనికి నేను చెప్పాను.

కర్మకు ఉన్న ఇంకో పేరు **కదుల్తున్న త్రాసు !** ప్రతి మనిషీ కొలబద్ద లాటివాడు ! అతను తన తత్వంలో చేర్చే ప్రతి విషయమూ అతనిని పైకి లేదా క్రిందకు కదుల్చుతుంది. అలాగే అతని గత చర్యల, గత జన్మల ప్రతి ధ్వనులు కూడా, ఆటు పోట్లు అలల లాగా వచ్చి ఈ మార్గంలో

చేరతాయి. ఐదు రోజులు లేదా ఐదు వందల ఏళ్ళ తరువాత అయినా అతను ఏ మూల వున్నా, ఆ అల అతనిని బాది తీరుతుంది. భవిష్యత్తులో ఆ ఆటుపోటులను అతను సృష్టించకుండా ఉండటం కోసం మనం ఈ విషయాలన్నీ తెలుసుకుంటున్నాం.

మనం మన కొలబద్దల మీద ఏం పెడుతున్నామో ప్రశ్నించుకోవాలి ! అది కపటమూ, స్వీయ ఆసక్తి, అహం, వంచనా, భయం, దురుపయోగం, స్వలాభం కోసం ఇతరులను వాడుకోవటం అయి వుండలేదు కదా? మనం కానీ మన త్రాసులో వీటిని పెడితే మళ్ళీ మనం వీటినే ప్రతిఫలంగా పొందుతాం ! ఒక వ్యక్తి కొన్ని రకాలుగా చూడబడ్డాడంటే అతను గతంలో ఆ విధంగా ప్రవర్తించి వుంటాడని అర్థం !

కర్మను **'స్వీయంగా అల్లిన వల'**గా అనవచ్చు ! మనం మనకోసమే వలలు అల్లుకుంటాం, జీవిత కాలమంతా వాటిని ఆనందంగా అల్లుతాం ! మనం మన మాటలతో, వ్రాతలతో, చేతలతో భౌతిక, ప్రాణమయ మానసిక వలలు నిర్మిస్తాం. మనం వల నుంచి తప్పించుకోవాలనుకుని పోరాడేకొద్దీ వల మరింత బిగుసుకుంటుంది. బోనులోపడ్డ ఎలుకలాగా, మనం కదల కుండా (పోరాడకుండా) వుంటే ఇంకా కొన్ని నిమిషాలు జీవిస్తాం, కదిలితే మన గొంతుక వెంటనే తెగిపడుతుంది !

మనం మనకోసం ఎన్ని వలలు అల్లుకున్నాం? వ్యక్తి తనకు తానే వలగా మారతాడు. తమ జీవితంలో వలలను సృష్టించే వాళ్ళు ఇతరులకు మరింత ప్రమాదకరమైన వలగా మారతారు. ఈ వల ఇతర వలలలో చిక్కుకున్నప్పుడు, విడుదల పొందేమార్గం దాదాపు మృగ్యం. ఇదే మనం పరస్పరం చేసుకుంటున్నది.. **"అవతలి వారిని వలలో పడవేస్తూ మనం**

వలలో చిక్కుకోవటం." ఇది ఇలాగే కొనసాగితే ఒక వల వంద వలలలో చిక్కుకు పోతుంది. ఇక తప్పించుకునే మార్గం ఏది?

ఒక వ్యక్తి తన సరికాని మాటలూ, సరికాని చేతలూ, సరికాని ఉద్వేగాలు, సరికాని ఆలోచనల వలలో ఇరుక్కుంటే అతను తన స్వీయ సృష్టి వలలోకి మారతాడు. తర్వాత అతను ఇతరులు వ్యక్తులను వాడుకోవటాన్నీ, వాళ్ళు చమత్కారాన్నీ చూసి, క్రమక్రమంగా వాళ్ళ వలలో ఇరుక్కుంటారు. ఈ ప్రక్రియలో ఇతరులకు వలవేసి వాడుకోబోయి ఆ చర్య ముగిసేసరికి తానే వలలో పడతాడు. అతను తన బుద్ధిలో స్థిరత్వాన్నీ, నిరాడంబరతనూ తాను వెళ్ళవలసిన దిశను కోల్పోతాడు. మనుష్యులు అతనితో మాట్లాడినప్పుడు వాళ్ళను తప్పుదోవ పట్టించి వలలోకి లాగుతాడు !

వెర్రితనం అంటుకునే స్వభావం కలిగి వుంటుంది. కర్మ కూడా అంతే. మీరు వలలో చిక్కుకున్నారన్న సంగతి మీరు గుర్తించగలగడం ఎంతో మంచి సూచన. మీ ఆరోగ్యం, ఆనందం వ్యక్తిగత సంబంధాల గురించి ఫిర్యాదు చేసేటప్పుడు మీరు వలలో చిక్కుకున్నారనీ దాని నుండి బయటపడాలనుకుంటున్నారనీ అర్థం. చాలామంది తప్పించుకోవటం కోసం ఏ శ్రమాపడరు. కానీ ఇతరుల మీద ఫిర్యాదు చేస్తారు. ఇది మానవ సంగీతం, కర్మ సంగీతం !

కర్మ ప్రతిఫలమిచ్చే నియమంగా కూడా పిలవబడుతుంది. మీరు ప్రకృతికి ఏ ఫలాన్ని ఇస్తే దానినే ప్రకృతి మీకు తిరిగి ఇస్తుంది. అందుకే మీతోనూ, ఇతరులతోనూ నిజాయితీగా వ్యవహరించటం ముఖ్యం. ఏ వ్యక్తయినా మీకు సహాయం కోసం 100 రూపాయలు ఇస్తే.. మీరు ఆ 100 రూపాయలను తిరిగి ఇవ్వాలి ! అతను మీ జీవితాన్ని రక్షిస్తే మీరు అతని జీవితాన్ని రక్షించాలి !

కానీ మనం ఖచ్చితంగా దీనికి వ్యతిరేకంగా ప్రవర్తించి మనం ఎంతో తెలివైన వాళ్ళం అనుకుంటాము ! ఇతరుల వస్తువులు దొంగిలించీ, ఎత్తుకుపోయి, వాళ్ళకు తెలీకుండా వాళ్ళ దగ్గర ఎక్కువ ధనం గుంజి మనం ఆనంద రహదారి మీద వున్నామనుకుంటాం. కానీ ఏదో ఒక రోజు మనం పోగుచేసినదంతా, మనతో సహా పెద్ద వెల్లువలో కొట్టుకుపోతుంది ! మరి మన చేష్టల ప్రతిఫలంతోపాటు దానికి పన్ను కూడా కట్టాలి గదా ! అంత కంటె సంపూర్ణమైన నిజాయితీతో ఉండటం ఆభరణాలు అయిదు వున్నాయి !

మన కర్మను వెల్లడిచేసే ఆభరణాలు అయిదు వున్నాయి.

మొదటి ఆభరణం : మన శరీర స్థితి – మనం ప్రకృతి నియమాలకు అనుకూలం గానూ, ప్రతికూలం గానూ చేసిన చర్యల ఫలితాల నిల్వ మన భౌతిక స్థితి !

ఇక్కడ రెండు రకాల చర్యలు వున్నాయి – ప్రకృతి నియమంతో ఐక్యతతో వుండేవి కానీ, దైవేచ్ఛతో ఐక్యతతో వుండేవిగానీ ఒకరకం ! ఇక రెండవది ప్రకృతి నియమాలకు విరుద్ధమైన చర్యలు. సరిగ్గా మీరేమిటి ఉన్నది, ఆ ఫలితాల నిల్వ లేదా మిగులు !

ఉదాహరణకు మీ దగ్గర 20 రూపాయలు ఉన్నాయి. మీరు బాగా కష్టపడి పనిచేసి వాటికి ఇంకో 10 రూపాయలు జత చేశారు. ఇప్పుడు మీ దగ్గర మొత్తం 30 రూపాయలు ఉన్నాయి. మీరేదైనా చెడ్డపనిచేసి ఆ 30 రూపాయలు పోగొట్టుకున్నా లేదా వాటిని ఇచ్చివేసినా నీ దగ్గర ఏమీ వుండదు.

ఏమీ లేకపోవటము అంత చెడ్డ స్థితి ఏమీ కాదు ! దాంతోపాటు కొంత అప్పు కూడా ఉందనుకోండి. మీరు కొంచెం డబ్బు సంపాదించిన ప్రతిసారీ మీ జీవిత పరిస్థితిని మెరుగుపరుచుకునే బదులు పాత అప్పు తీర్చాలి !

మీరు అప్పు తీరుస్తున్నారు కానీ పొదుపుచేసి డబ్బును కూడబెట్టడం లేదు. మీరు ఎంత ఖర్చుపెడుతున్నారు? మీరు ఎంత పుచ్చుకుంటున్నారు? ఈ పోలికలో ఖర్చులు ప్రకృతి నియమాలను అతిక్రమించే విషయాలు !

ఒక యువకుడు తాను పెళ్ళి చేసుకున్నానని చెప్పటానికి నా దగ్గరకు వచ్చాడు. నేను అభినందనలు చెప్పాను. తరువాత అతడు తన భార్యతో రోజుకు మూడుసార్లు సంభోగంలో పాల్గొంటున్నానని చెప్పాడు. నువ్వు అయిదేళ్ళలో ముసలివాడవవుతావు అని చెప్పాను నేను. అతడు నేను చెప్పినది అర్థం చేసుకోలేకపోయాడు. కానీ మూడు సంవత్సరాల తరువాత అతనికి క్షయవ్యాధి వచ్చింది. అతను ఎంతో డబ్బు ఖర్చుపెట్టాడు. వనరులు ఖర్చుచేశాడు. మీరు శారీరక, ప్రాణామయ వనరులను అతిగా ఖర్చుపెట్టటం అంటే ప్రకృతి నియమాలకు విరుద్ధంగా వ్యవహరించడమే !

రెండవ ఆభరణం : మన ప్రాణమయ శరీరపు స్థితి ! మన ప్రాణ మయ శరీరం, లేదా ఉద్వేగ స్థాయిలు అన్నీ మన ఉద్వేగ ప్రతిస్పందనల, ఊహలు, చేతలలో నేర్పుకి ఫలితాలే ! వాటి నుంచి మన ప్రాణమయ శరీరం మన ప్రాణమయ ప్రతిస్పందనల ఫలితమే కానీ, ఇతరులకు మనపట్ల వున్న అభిప్రాయాల ఫలితం కాదు.

ఒక వ్యక్తి ప్రతిస్పందిస్తే అతని ప్రాణమయ శరీరం మార్పు చెందు తుంది. అతను ప్రతిస్పందిస్తే అతని ప్రాణమయ శరీరం నిర్మించబడుతూ, ఆవిరవుతూ, తీవ్రంగా స్పందిస్తూ స్ఫటికీకరణం చెందుతుంది. ప్రాణమయ శరీరం మారిన వెంటనే దృఢ స్ఫటికంగా అవుతుంది.

దాన్ని ఇలా అనుకోవచ్చు. నేను సముద్రంలో ఒక అలను సృష్టించాను. రెండు నిమిషాల తరువాత అది గట్టిపడుతుంది, స్ఫటికీకరణం చెందుతుంది.

ఇదుగో ఈ విధంగా మనం ప్రతిస్పందిస్తూ మనల్ని మనం చంపుకుంటాం. ఈ విషయాల గురించి 'టిబెట్ గురువు' మనం 'భేద భావం చూపకుండా దివ్యులు వలె ఉండాలని ప్రారంభించాలని అన్నారు. ఒక వ్యక్తి ఎవరిపై నయినా కరుణ చూపిస్తే అతను కరుణ చూపబడినవాడు పొందిన ఉద్వేగాలే తన శరీరంరలో పొందుతాడు.

ప్రతిస్పందనలు ప్రాణమయ శరీరంలో కొన్ని రూపాలను సృష్టిస్తాయి. అవి జీవ విద్యుదయస్కాంత క్షేత్రంలో స్థిరపడతాయి. చాలామంది మనుష్యుల జీవ విద్యుదయస్కాంత క్షేత్రాలు (ఆరా) కదులుతున్న గాజు పదార్థంలా వుంటుంది. ఉద్వేగస్థాయిలో స్ఫటీకరణం అంటే మీ ప్రాణశక్తి యొక్క జీవన విద్యుదయస్కాంత క్షేత్రపు ఈతకొలను మంచుగా ఘనీభవించటం, అది అతి తీవ్ర పరిస్థితులలో తప్ప కరగదు. ఆ మంచును కరిగించాలన్నా, బీటలు వార్చాలన్నా పెద్ద కుదుపు కావాలి.

ఊహా కల్పన కూడా ప్రాణమయ శరీరాన్ని నిర్మిస్తుంది. మనలో ఏ రకమైన ఊహలు వున్నాయా అన్నది పరిశీలించుకోవటం మొదలుపెట్టాలి. ఒక వ్యక్తి చిత్రించే ప్రతి ఊహ్ చిత్రమూ అతని ప్రాణమయ శరీరాన్ని నిర్మించి రెండు నిమిషాల తర్వాత స్ఫటికీకరిస్తుంది. మీరు ఆలోచిస్తున్న భావిస్తున్న సంగతులను దివ్యదృష్టిగలవారు గ్రహించేది ఇలాగే !

ప్రాణమయ శరీరం నిర్మింపబడటమూ, మార్పుచెందటమూ ఒక వ్యక్తి అవతలి వారితో నేర్పుతో (అతి తెలివితో) వ్యవహరించినపుడు కూడా జరుగుతుంది. అతని నేర్పరితనం సమర్థించుకుంటూ ఎన్ని కారణాలు చూపించి, తర్కం ప్రదర్శించినా అతను తనను తానే వంచించుకోవటం, మనుష్యులతో నేర్పుగా వ్యవహరించటంలో అతను తన అనుభూతి ప్రకృతిని

నాశనం చేసుకుంటున్నాడు. దానివలన ఘోరమైన అలజడి పుట్టి ప్రతి ధ్వనించి తరువాత ఒక పెద్ద తరంగంలాగా వచ్చి పడుతుంది. నేర్పు అంటే మీ స్వలాభం లేదా స్వీయ ఇష్టాల కోసం ఇతరులను ఉపయోగించటం.

స్ఫటికీకరణం పాలు చిక్కబడటం లాంటిది ! నేను నా బాల్యంలో ఆవుపాలు పిండేవాడిని ! పది నిమిషాల తరువాత పాలపైన వెన్న వచ్చేది. ఒక గంట తరువాత వెన్న గట్టిపడేటంతగా చిక్కబడేది. ప్రాణమయ జీవ విద్యుదయస్కాంత క్షేత్రం గట్టిపడితే కొంచెం దెబ్బతగిలినా అది కదలి పోవటమో, పగిలిపోవటమో జరుగుతుంది. ఉద్వేగ ప్రకంపన ఒక వ్యక్తిని ఆత్మహత్యకు కూడా పురికొల్పుతుంది.

నేర్పరితనంగా వుండే పద్ధతులు మానుకోండి. సమయం శక్తి, స్థాయి, ధనం, జ్ఞానం లేదా ఇతరుల సౌందర్యాలను మీ స్వీయ ఆసక్తుల కోసం ఉపయోగించవద్దు. మీతో మీరు కూడా నిజాయితీగా వుండటం నేర్చుకోండి.

మూడవ ఆభరణం : మనో శరీరపు స్థాయి ! మనో శరీరపు స్థాయి, దాని అభివృద్ధి, వ్యాకోచం, సంకోచాలు మన ఆలోచనల ఫలితమే ! **ప్రకృతికి మనం ఏమిస్తే ప్రకృతి ఖచ్చితంగా అదే మనకు తిరిగి ఇస్తుంది !**

ఒక వ్యక్తి చెడు ఆలోచన చేస్తే అతని మనస్సులో చెడు స్థిరపడుతుంది. మనలోపల ఎన్ని సరికాని ఆలోచనలు ఉన్నాయో, మనమేం చేస్తున్నామో చూడండి – మనల్ని మనం నాశనం చేసుకుంటున్నాం. అప్పుడు మనం వైద్యుడిని, మానసిక వైద్యుడిని, మనోవైజ్ఞానికవేత్తలను కలిసి ఫిర్యాదు చేస్తాం.

మన ఆలోచనలను స్వచ్ఛం గానూ, అందం గానూ చేసుకోవాలి ! మాటలు వ్యంగ్యంగా ఉండనీ, చదరంగా ఉంగనీ చాలా శక్తివంతంగా కాల్చివేసేటట్లు, వినాశకరంగా ఉన్నా.. వాటి వెనుక ఉన్న లక్ష్యం మంచిదై

వుండాలి. ప్రకృతికి మనం ఏం ఇస్తామో తిరిగి మనకు ప్రకృతి అదే ఇస్తుంది. దీనిని అప్పటికప్పుడే పొందకపోవచ్చేమోగానీ ఆ అల తరంగం ఖచ్చితంగా వస్తుంది.

నాలుగో ఆభరణం : ఆత్మాభివృద్ధి స్థాయి ! ఆత్మ అభివృద్ధి మూడు విషయాల ఫలితం –

1. ఇతరులకు మనం చేసిన సేవ !
2. నేను అనేదాన్ని పరిత్యజించే స్థాయి !
3. ఇతరుల ఆనందానికీ, విజయానికీ మనం పొందే ఆనందం !

ఈ మూడు విషయాలు ఆత్మను వికసింప చేస్తాయి !

ఇతరుల కాంతినీ, ఆనందాన్నీ పెంపొందించటానికి వారి కోసం జీవించటం, మాట్లాడటం, పనిచేయటం, ఊహించటమే సేవ ! స్వీయ పరిత్యాగం అంటే అహం నుండి విముక్తి ! మీ ఇష్టాలను ఎదుటివారిపై రుద్దకుండా ఊండటం, మీ కలలనూ (భవిష్యత్ గురించి), సంప్రదాయాలనూ ఇతరులను అనుసరించమని అనకపోవటం. నేర్పరితనంతో వ్యవహరించ టానికి స్వీయ పరిత్యాగం ఖచ్చితంగా వ్యతిరేకం ! ఇతరుల విజయానికీ, సౌందర్యానికీ ఆనందించి అనుభూతి చెందడం అంటే అసూయ లేని స్థితి ! మీరు ఈ ఆనందం అనుభవించటం ప్రారంభిస్తే మీ పుష్పం వికసిస్తుంది !

సేవ, సేవించగలగడం అనేద స్వీయ అధికారం, అది దైవ వరం ! ప్రపంచం కోసం మనం చేసిన త్యాగాల ఫలితం మన సేవారంగం ! మీరు సేవా క్షేత్రంలో ఉన్నారంటేనే మీరు గతంలో త్యాగాలు చేసివున్నారని అర్థం ! మీ సేవా క్షేత్రంలో గొప్పగా వుంటే త్యాగనియమంలో మీరు గతంలో పట్టా పుచ్చుకున్నారని అర్థం !

ప్రతివాళ్ళూ సౌందర్యం, మంచితనం, నిజాయితీ, ఉల్లాసం, స్వేచ్ఛ, వికాసం, కాంతివైపు వ్యాపించటం, క్రీస్తువైపు ప్రయాణం, దైవం వైపు పయనం మొదలైన వాటి కోసం పడే ఆరాటమే సేవాక్షేత్రం ! భవిష్యత్తులో మీరు సేవకుడిగా వుండాలంటే త్యాగ నియమంలో పట్టా పొంది వుండాలి ! మీరు ఆ త్యాగాన్ని ఋజువు చేసుకోవాలి ! ఊర్ధ్వ లోకపు పర్యవేక్షకులు దానిని చూసి మీకు ఉన్నతి కల్పిస్తారు ! గొప్ప సేవకునికి త్యాగాల చరిత్ర వుంటుంది ! ఎందుకంటే అతను నిజంగా త్యాగశీలి అని నిర్ధారించుకునే వరకూ జీవితం అతనిని ఉన్నతుడిని చేయదు !

మానవజాతి కోసం శిలువ వేయించుకోవడం ద్వారా క్రీస్తు తన త్యాగ సామర్థ్యాన్ని ఋజువు చేసుకున్నాడు. క్రీస్తు 'హీరార్క్' (ఆచార్యాధిపతి) అనే అధికారిక బిరుదును పొంది ఇప్పుడు సప్తకిరణాలు అన్నిటిలోనూ సేవ చేస్తున్నాడు అని 'టిబెట్ గురువులు' చెపుతారు. మనం క్రీస్తులాగా వుండి అతనేం చేస్తాడో అదే చేద్దామా?

"త్యాగం పునరుత్థానానికి దారితీస్తుంది ! శిలువ వేయబడడానికి పూర్వం క్రీస్తు పునరుత్థానం చెందలేదు. ఒక వ్యక్తి చైతన్యాన్ని విస్తరించు కున్న ప్రతిసారీ, దానికి కొంచెం ముందు ఒక త్యాగపూరిత చర్యను చేపట్టటం జరిగింది. కొన్ని నిమిషాల ముందు అతను ఏదో ఒకటి త్యాగం చేశాడు కనుక ఆ వ్యక్తి ఆ నిమిషంలో ఉల్లాసంగా వున్నాడు. అదే గనుక ప్రతి ధ్వని అయితే, అది కొన్ని రోజులు లేదా సంవత్సరాల ముందు త్యాగం నుంచి వచ్చి వుండవచ్చు. ఒక సృజనాత్మక కళాకారుడు తన జీవ విద్యుదయ స్కాంత క్షేత్రాన్ని విస్తరించుకుని మరింత సృజనాత్మకంగా మారటం అనేది సేవ లేదా త్యాగాలతో కూడిన చర్యల తరువాతే జరుగుతుంది.. త్యాగ ఫలితం అభివృద్ధి !

గత జన్మలను గూర్చి తెలుసుకోవడం, వాహకత్వం నెరపటం, మీడి యంగా వ్యవహరించటం లాంటివి చేసేకన్నా ఇంగిత జ్ఞానాన్ని ఉపయోగించి దివ్యబోధనలను సౌందర్యవంతంగా ఉపయోగించటం ముఖ్యం. మనం మురికి కాలువలో ఈదుతున్నాం. ఒక పరిపూర్ణ వ్యక్తి వాహకంగా వ్యవహ రించడు ఎందుకంటే, ఈపాటికే దైవం అతనిలో ఉన్నాడు కనుక. మరి ఇంకా అతను ఎవరికి వాహకంగా ఉంటాడు? "అశరీరులైన అసత్యాలు చెప్పే గుహ ఈ వాహకత్వం" అని గొప్ప ఋషుల వాక్యం. ఒక గురువు ఈ విషయం చెప్తున్నప్పుడు ఆయనను వ్యతిరేకించటానికి మనం ఎవరు?

ప్రస్తుత సేవా క్షేత్రం గతంలోని త్యాగఫలితం ! మీ క్షేత్రం పెరుగుతున్న కొద్దీ మీరు ఎక్కువమందికి సేవ చేస్తారు ! అది స్వీయాధికారం !

గత త్యాగాల ఫలితంగా మీకు ఇవ్వబడిన బహుమతి, మీ స్వీయ పరిత్యాగం, అదుపు, హాని చేయకపోవడం, మీ అహాన్నీ, ఆలోచనలనూ త్యాగం చెయ్యడం ! ఇది ఒక మహాద్భుతమైన పరీక్ష మనకు !

మూర్ఖులైన ప్రజలు మనతో అనుసరిస్తున్న విధానానికి మన కృతజ్ఞతలు, మన సేవాక్షేత్రాన్ని పెంపొందించే ఆ పరిస్థితులను మనమే సృష్టిస్తాం ! వాళ్ళే లేకపోతే మనకు త్యాగమే లేదు ! ఒక మనిషి మిమ్మల్ని ఇబ్బందికి గురిచేశాడు కనుక మీరు మనోవికారాలను అదుపులో వుంచు కోవటం నేర్చుకుంటారు ! ఇవి మీకు మీరు శిక్షణ ఇచ్చుకోవటానికి గొప్ప అవకాశాలు !

కర్మ నియమమే ఏదీ వంచించలేని న్యాయ నియమం ! సరియైనది సరియైనదే ! సరికానిది సరికానిదే ! ఒకవేళ మీరు చేస్తున్నది హాస్యంలా కన్పించినా, అది త్యాగపూరితమైనదైతే అది త్యాగంగానే నమోదు చేయ బడుతుంది.

ఉల్లాసం అనేది తయారు చేయబడేదో లేదా భావమో కాదు. అది చైతన్యం ఉనికిల అంతఃస్థాయి ! నేను బయటకు ఏడుస్తూ వుండవచ్చు. కానీ నా చైతన్యపు అంతఃస్థితి అద్భుతానందం. ఆనందం ఒక భావ వ్యక్తీకరణో, బాహ్యరూపమో లేదా ఫలితమో కాదు ! అది చైతన్యపు స్థాయి, ఉనికి స్థాయి ! క్రీస్తు తన శిష్యులతో... మీకు నేను నా ఆనందాన్ని ఇస్తున్నాను" అని తాను శిలువ వేయబడడానికి ముందు అన్నాడు. కన్పిస్తున్న దానిని చూసి మీ విశ్వాసం కోల్పోవద్దు, అని చెప్పాడు.

ఐదవ ఆభరణం : మీరు ఏం అవ్వాలనుకుంటున్నారో అదే మీరు ! మీరు ఏమిటి అన్నది మీరు ఎలా వుండాలనుకుంటున్నారో అదే తెలిసి గానీ, తెలియక గానీ మిమ్మల్ని మీరు ఎదుర్కుంటూ మీరేమిటో చూడండి !

మనం మన కర్మను పెంచుకుంటూ, పెంపొందించుకుంటున్న విధానం :

మీరు మీ భౌతిక, అనుభూతిక, మానసిక ప్రేరణతో బలవంతంగా వాటి ఆజ్ఞలను అమలు చేస్తుంటే కర్మ పెంచబడి ఇబ్బందులు వస్తాయి ! దీనినే ఐహిక శరీరానికి విధేయతగా ఉండటం అని "న్యూ టెస్ట్‌మెంట్"లో చెప్పారు ! మీరు ఈ ప్రేరణ, బలవంతాన్ని అనుసరిస్తే, క్రమంగా మీరు వలలో చిక్కుకోబడతారు ! మీరు మీ ప్రేరణలనూ, బలవంతాలనూ ఇతరులను వలలో వేయడం కోసం వాడితే, మీరు ఒక వల లోపల ఇంకో వలను సృష్టిస్తున్నారు !

మనము గానీ అసహ్యపడే వ్యసనాలకు లోనైతే మనం చాలా క్లిష్టమైన కర్మను సృష్టించుకుంటాం ! మనం కానీ అపనిందలు వేసినా, అక్కసు పడినా, కాలక్షేపం కబుర్లు చెప్పినా, ద్రోహం చేసినా భారీ సుంకం చెల్లించాల్సి

వుంటుందని క్రీస్తు చెప్పాడు. ఒకళ్ళ ఎదురుగా 'నువ్వు నాకు ఎంతో ప్రియమైన వాడివి' అని చెప్పి వెనుక "వాడెంతో చెడ్డవాడు" అని చెప్పటమే ద్రోహం ! లేకపోతే ఒక స్త్రీని పెళ్ళాడి వేరొకరితో గడపటం ! మనము మన ఆధ్యాత్మిక గురువును నిరాశపరచినా, చిన్నబుచ్చినా మన జీవితాలలో చాలా క్లిష్టమైన కర్మను సృష్టిస్తాం !

మనం మన హక్కులను ఆచరించటంలో న్యాయంగా జీవించకపోతే అంతులేని కర్మను కూడబెట్టుకుంటాం ! మనం పాపరహితంగా జీవించాలి !

పురాతన ఇజ్రాయెల్‌లో సోడామ్ గోమొరాహ్ అనే రెండు నగరాలు వుండేవి. అక్కడ ప్రజలు అవినాశత్వం తోనూ, వెర్రితనం తోనూ వుండే వారు ! ప్రజలు చాలా హీనంగా వుండేసరికి దేవుడు ఆ నగరాలను ధ్వంసం చేయాలనుకుని, వాటిని తగులబెట్టమని తన దేవదూతలను పంపాడు ! ఆ దేవ దూతలు వెళ్ళేసరికి వివేకవంతుడు, మంచివాడు అయిన 'లాట్' తన గుడిసె ముందు కూర్చుని ఉన్నాడు ! వారు అతనితో అక్కడ ఋజువర్తనులైన ప్రజలు ఎవ్వరూలేని కారణంగా ఆ నగరాలను తగులబెట్టబోతున్నామని చెప్పారు. 'లాట్' దేవదూతలతో వాదించి అతను పదిమంది ఋజువర్తనులను కనుగొంటే ఆ నగరాలను వదలివెయ్యవలసిందని అడుగుతాడు ! వాళ్ళు అంగీకరించారు. కానీ 'లాట్' పదిమంది ఋజువర్తనులను కనుగొనలేకపోతాడు, కనుక ఆ నగరాలు తగులబెట్టబడ్డాయి !

సత్య సంధత అనే గుణం ఒక ప్రమాణం ఎన్నుకోబడటానికి కారణము అది అత్యున్నత విధి ! ఆ నగరాలలో సత్య సంధులు లేరు కనుక "స్వర్గం నుంచి అగ్ని వచ్చి వారిని బూడిదగా మార్చింది" అని బైబిల్ చెప్తుంది. నేను 'డెడ్ సీ' కి అవతల ఏమీ: మొలవని బూడిద గుట్టల దగ్గర నివసించాను.

ప్రతి ఒక్కరికీ కర్మ వుంటుంది ! స్వచ్ఛమైన కాంతిలాగే పవిత్రమైన వ్యక్తిని ఒకరిని నాకు ఎవరైనా చూపుతారా? మనం మనుష్యులం, పొరపాట్లు చేస్తాం ! మానసికంగా, అనుభూతిపరంగా, భౌతికంగా పొరపాట్లు చేస్తాం. మనం కర్మను సృష్టించని ఒక స్థాయికి చేరినప్పుడు మనం ఇంతకుముందు చర్చించుకున్న ఐదు ఆభరణాలూ కర్మ క్షయం లోనూ, ప్రక్షాళన లోనూ తోడ్పడతాయి !

ఒక వ్యక్తి కపట స్థాయికి చేరేకొద్దీ కర్మ గుణాత్మక స్థాయిలో పెరుగు తుంది ! అతను భౌతికంగా పొరపాటు చేస్తే అతని కర్మ పదహారుసార్లుకు సమానమవుతుంది అని ఉజ్జాయింపుగా చెప్పుకోవచ్చు ! అదే ఉద్వేగపూరిత మైన పొరపాటు చేస్తే అది అరవై నాలుగుసార్లుకు, అదే బుద్ధిపరమైన తప్పు చేస్తే రెండువందల యాభైసార్లు అనుకోవచ్చు ! ఆ పొరపాటే మనస్సుకు సంబంధించినది అయితే అది ఒక వెయ్యి ఇరవై నాలుగుగా మారుతుంది. ఇలా ప్రతిస్థాయిలోనూ నాలుగుకి నాలుగు, మళ్ళీ నాలుగు, మళ్ళీ నాలుగు రెట్లుగా గుణాత్మకమవుతుంది ! మానసిక కర్మ అనేది ఆత్మ, వ్యక్తిత్వం, అహంతో కూడిన కర్మల మిశ్రమం ! అది గుడ్డిదైపోయిన ఆత్మ ఉద్వేగాలు, మనస్సు, ప్రేరణ, బలవంతాలతో కలసిపోవడం !

ఒకోసారి మనం వ్యక్తులతో కానీ, కుటుంబంతో కానీ గాఢమైన బంధాలలో ఇరుక్కుంటాం. అటువంటి సందర్భాలలో మనం అనుసరించ టానికి రెండు మార్గాలు వున్నాయి. మొదటిది దివ్యత్వంతో అభేదంగా వుండటం, రెండవది వదలి వెళ్ళిపోవటం ! ఈ రెండో ఎంపిక కఠినమైన చర్య అయినప్పటికీ, ఒకోసారి మనం గనుక వెళ్ళకపోతే, మనం ఏదోరకంగా కదిలించబడతాం ! ఆ రెండింటిలో ఎంచుకోవలసి వస్తే నేను దివ్యత్వంతో అభేదంగా వుండటాన్ని ఎంచుకుంటాను. అవతలివారు స్వర్గానికే పోనీ

నరకానికే పోనీ, నేను దివ్యత్వంతో అభేదాన్నే అభివృద్ధి చేసుకుంటాను ! ఎందుకంటే దివ్యత్వంతో అభేదాన్ని నేర్చుకుని ఆచరించటం సహాయం చెయ్యటానికి అతను మాత్రమే సరియైన వ్యక్తి ! జరుగుతున్న దానికి అతుక్కు పోకుండా ఏం జరుగుతున్నదీ ఎలా జరుగుతున్నదీ, దాని ఫలితాలు... అలా అన్నీ గమనించడానికి అది గొప్ప అవకాశం. ఒకవేళ ఈ వ్యక్తి నా సలహాను గానీ, అభిప్రాయాన్ని గానీ అడిగినట్లయితే నువ్వు ఆపదకు ఎదురు వెళ్తున్నావని నిర్వికారంగా చెపుతాను.

ఆధ్యాత్మిక జీవితం క్రమంగా నేర్చుకోవలసినదీ క్లిష్టమైన సన్నివేశాల నుంచి నిర్మించుకోవలసిందీనూ ! మనం ఉన్నత శరీరాలనూ, పనితనాన్నీ తెరుచుకుంటున్నాం, నిర్మించుకుంటున్నాం, ఇది అన్నీ చక్కగా ఉన్న స్థితిలో సాధ్యపడదు ! ఉన్నత శరీరాలూ, పనితనాలూ, అభివృద్ధికి గొప్ప సందర్భాలూ దురదృష్టవశాత్తూ వ్యతిరేకమైనవే ! ఎవరైనా పది సంవత్సరాల క్రితం అనుభ వించిన కష్టమైన సందర్భాన్ని గుర్తుచేసుకుంటే, ఖచ్చితంగా ఆ సందర్భమే అతని అభివృద్ధికీ, ఎరుకలోకి రావటానికీ, వికసించడానికీ మూలం అని చూడగలడు ! తరచుగా ఈ సందర్భాలకు మనం ఉండవలసినంత కృతజ్ఞతతో వుండము.

మీరు వంచనతోకూడిన జీవితాన్ని జీవిస్తే మీరు మీ కర్మను లెక్కింప చేసుకుని పెంచుకుంటారు. మీరు గనుక అసహ్యంగా వుంటే మీరు దానిని దాచిపెట్టటం కంటే ప్రజలకు ఆ విషయం తెలియనివ్వడం మంచిది ! దాచి వుంచటం ద్వారా ఇతరులను తప్పుద్రోవ పట్టిస్తారు ! **మీరు ఉన్నదాని కంటె పవిత్రులుగా నటించకండి**, ఉండగలిగితే మీరు ఏమిటో అలాగే వుండండి.

మనుష్యులు తాము ఇంకా అందంగా వుండాలనుకుంటే నేను ఆనందిస్తాను ! కృతజ్ఞతగా అనిపిస్తుంది ! ఎందుకంటే అది సహజం కానీ అందంగా కనబడటం కోసం ఒక వ్యక్తి తన ఆకారాన్ని మార్చుకుని, ముఖానికి రంగు వేసుకోవటం తనని తాను మోసం చేసుకోవటం ! బాగా వ్యాయామం చేసి శరీరాన్ని మరింత అందంగా చేయటం మంచిదే ! శరీరానికి వయస్సు మీద పడకుండా తీసుకునే సహజమైన చర్యలు కొన్ని వుంటాయి. సరైన పోషకాలున్న సమతుల ఆహారం తీసుకుంటూ, తగినంత విశ్రాంతి, మంచినిద్ర అన్నది ఒక పద్ధతి. అప్పుడు మీ బుగ్గలు అద్దంలా మెరుస్తాయి.

దురాశ, అసూయ, అసహ్యం ఇవే కాకుండా ఉల్లాసం, విశ్వాసం, ఆశ, దాతృత్వం, ప్రేమలు కూడా మీ ముఖాన్ని మారుస్తాయి. ఒక వ్యక్తి **తన అంతరంలో ఎలా వుంటాడో ఖచ్చితంగా దానినే ప్రతిబింబిస్తాడు.** జంతువులు, స్త్రీల లోపలి అవయవాల నుంచి తీసిన రసాయనిక పదార్థాల కోసం డబ్బు ఖర్చుపెట్టే బదులు సహజ పద్ధతులను ఎందుకు కనుక్కో గూడదు? బుద్ధుడు, క్రీస్తు, కృష్ణుడు వీరంతా మనకు సహజంగా వుండమని ప్రబోధించారు. సహజత్వానికి దూరమవటం అనేది స్వయం వినాశకత్వం !

అహం, గర్వం, స్వీయ ఆసక్తుల ఒత్తిడి ప్రకారం మనం నడుచు కుంటే మన కర్మ పెంపొంది, గుణాత్మకమవుతుంది ! మనం చక్కదనం, మంచితనం, ఋజువర్తనం, ఉల్లాసం, స్వేచ్ఛ తీవ్ర కృషి త్యాగంతో కూడిన సేవల కనుగుణంగా ఆలోచించి, మాట్లాడుతూ, ప్రవర్తిస్తే మనం మన కర్మను తగ్గించుకుంటూ క్రమంగా పోగొట్టుకుంటాం ! కర్మ ప్రక్షాళనకు ఈ ఏడు సూత్రాలను అన్వయించుకోవాలి !

సౌందర్యం కర్మను నిర్మించదు ! ఒక వ్యక్తి సౌందర్య విషయంలో పనిచేస్తే అతని దివ్యత్వం రూపుదిద్దుకుంటుంది ! అతను ఏదో ఒక దానిలాగా మారడు ! అతని నిజమైన ఆత్మ వ్యక్తపరచబడుతుంది. సౌందర్య వంతంగా పనిచేయడంలో కర్మ తగ్గింపబడుతూ వస్తుంది. ఎందుకంటే మురికి ద్వారా కర్మ నిర్మింపబడుతుంది ! ఒక వ్యక్తి చేసే ప్రతి మురికి చేష్టా కర్మను సృష్టిస్తుంది.. ప్రతి సౌందర్యవంతమైన చేష్టా కర్మను నశింపు చేస్తుంది ! అంతేకాదు, ఒక వ్యక్తి ప్రకాశవంతంగా మారేకొద్దీ కర్మను గణనీయంగా పోగొట్టుకుంటాడు !

"మరింత అందంగా ఉండు" అన్న బోధ సామాన్యమైనదిలా కన్పించినా, ఒకళ్ళు భౌతికంగా, అనుభూతిపరంగా, మానసికంగా అందంగా వుండి, అందమైన లక్ష్యాలు కలిగివుండటమే కాకుండా అవి దివ్య నియమాలతో ఐక్యతను కలిగి వుండాలి ! మంచితనం, ఋజువర్తన, ఉల్లాసం, స్వేచ్ఛ, గాఢ ప్రయత్నం, త్యాగశీల సేవల విషయంలో కూడా ఇదే సత్యం.

నాకు ఏడేళ్ళ వయస్సు ఉన్నప్పుడు, మా నాన్నగారి మందుల దుకాణంలో వున్నాను. అది ఒక చివర వీధి కానీ, రోడ్డు కానీ లేనిచోట ఉండేది. ఆరు గంటలకు మా నాన్న "ఇక దుకాణం మూసివేసే సమయం అయింది" అన్నారు. ఆ సమయానికి దుకాణదారులందరూ దుకాణాలు మూసివేసి ఇళ్ళకు వెళుతూ వుంటారు. మా నాన్న మా చెల్లెళ్ళ కోసం సంచి తెరిస్తే ఒక బాతు పాడుకుంటూ వచ్చే బొమ్మ కొన్నాడు. నేను దానిని ఎన్నోసార్లు ప్రయత్నించి చూసి బాగానే పనిచేస్తుందని నిర్ధారించుకున్నాను.

ఖచ్చితంగా ఆరోగంట కొట్టగానే, మేం దుకాణం మూసివేస్తుండగా ఒక వ్యక్తి అలసటతో వచ్చి "నేను చాలా అలసిపోయాను, నేను తినడానికి

ఏమైనా వుందా? అని అడుగుతూ వచ్చాడు. మా నాన్న ఆ వ్యక్తిని లోనికి పిలిచి, కొంచెం ఆహారం తయారు చేసి, "ఈ ఆహారం తీసుకుని వెళ్ళండి" అని చెప్పారు. "బయట చాలా చలిగా ఉంది, నేను దీనిని ఇక్కడే కూర్చుని తినవచ్చా?" అని అతను అడిగాడు. మా నాన్న అతనివైపు చూసి, "సరే లోపల కూర్చో" అన్నారు.

నేను అతని ఎదురుగా కూర్చుని అతను తినడాన్ని చూశాను. అతనికి పళ్ళు లేవు అందుకని తినటానికి చాలా సమయం తీసుకుంటున్నాడు. "ఈ రకంగా తింటే ఇతనికి ఇది తింటానికి మూడు గంటలు పడుతుంది" అన్నాను నేను మా నాన్నతో ! మా నాన్న నాతో "అతనిని ఒంటరిగా వదలి పెట్టి, నువ్వు ఆ బొమ్మ సంచితో ఆడుకొమ్మని" చెప్పారు. నేను ఆడు కుంటుండగా మాకు బయట నుంచి మనుష్యుల అరుపులు వినిపించాయి. మా నాన్న తలుపు దగ్గరకు ఉరికి, తెరిచి వెంటనే మూశాడు. "భగవంతుడా, నీకు కృతజ్ఞతలు" అన్నాడు.

ఒక పెద్ద కోపిష్టి ఎద్దు కట్లు తెంచుకుని, వీధిలో ప్రతి ఒక్కరినీ చంపుతోంది. ఆరింటికి దుకాణాలు మూసిన వారందరూ చంపబడ్డారు. అప్పుడు మా నాన్న నాతో, "చూడు ఈ పేదవాడు ఈ రోజు మనకు గొప్ప బహుమతిని ప్రసాదించాడు. కొంచెం రొట్టె, ఆహారం మన జీవితాలను రక్షించాయి" అన్నాడు. అతనికి ఆతిధ్యం ఇవ్వటం ద్వారా మేము మృత్యువును తప్పించుకున్నాం.

ఆ సాయంత్రం మాతోపాటు మా ఇంటికి రమ్మని మా నాన్న ఆ వ్యక్తిని బలవంతపెట్టారు కానీ అతను సంకోచపడ్డాడు. మానాన్న ఒక వృత్తిలో ఉండి కొంచెం ధనం సంపాదిస్తూండటమూ, అతను పేదవాడవ టమూ ఆ సంకోచానికి కారణం. కానీ మా నాన్న అతను కారు దగ్గరకు

రావటానికి సహాయం చేసి, అతనిని మా ఇంటికి తీసుకువెళ్ళాం. మనకు ఒకవిధమైన కర్మ వుండి వుండవచ్చు. కానీ ఒక మంచి పని మన జీవితాన్ని రక్షిస్తుంది !

ఇంకోసారి మేం ఆరుగురం జెరూసలెం నుంచి అమన్‌కు ప్రయాణిస్తు న్నాం. నేను వెనుకసీటులో మధ్యలో కూర్చున్నాను. బాగా చీకటిపడింది. మేం ఒక చోటుకు చేరాం అక్కడ వంతెన వుండాలి అనుకున్నాం, కానీ అది కొట్టుకుపోయింది ! కానీ ఆ విషయం గమనించి కారు ఆపే వ్యవధి డ్రైవరుకు లేకపోయింది. మేం ముప్పై అడుగుల లోతు బురదలో కూరుకుపోయాం. కారులోనికి నీళ్ళు, బురద రావటం మొదలైంది, "రండి బురద లోపలికి వస్తోంది, మనం బయటపడాలి" అని తోటి ప్రయాణీకులతో అన్నాను. కానీ ఎవ్వరూ కదల్లేదు. మాలో ఏ ఒక్కరి మీదా చిన్న గీత కూడా పడక పోయినా, మిగిలిన ఐదుగురు ప్రయాణీకులు మరణించారు. "మరి, నేనెందుకు చనిపోలేదూ" అని మా సూఫీ గురువును అడిగితే నీ **ఖాతాలో పొదుపు వుంది** అని చెప్పారు.

ఒకసారి మా నాన్న మందుల దుకాణానికి ఒక పేద వృద్ధురాలు వచ్చింది. మా నాన్న ఆమె దగ్గర డబ్బులు తీసుకోకుండానే ఆ మందు చీటీపై 'ఇచ్చినట్లు వ్రాశారు. తరువాత ఒక పేదవాడు వస్తే, అతనికీ అదే పని చేశారు. అప్పుడు మా నాన్నని చూడటం కోసం దుకాణానికి వచ్చిన మా అమ్మ "వీటికి ఎవరు కడతారు?" అంది. **"నేను వీళ్ళకు ఏదయితే ఇచ్చానో అది నా కొడుక్కు ఇవ్వబడుతుంది"** అన్నారు నాన్న, నేను అమెరికాకు చేతిలో చిల్లిగవ్వ లేకుండా వచ్చాను. ఇప్పుడు నాకు రెండు పుస్తక కేంద్రాలు, ఎన్నో అచ్చువేయబడిన పుస్తకాలు ఉన్నాయి. నిజంగా నాకు ఇవ్వబడింది.

ఆసుపత్రులు, చెరసాలలు, శరణాలయాలు దర్శిస్తే చెడు కర్మల ఫలితాలను మనం చూడవచ్చు అని బుషులు చెపుతారు. మంచి పనులు, చక్కగా పనిచేయడం, సత్యసంధతలు, ఉల్లాసం, స్వేచ్ఛ, కర్మను గణనీయంగా తగ్గిస్తాయి. ఇతరులకు చెడు చేయవద్దనీ, వారు మనపట్ల చెడుగా ప్రవర్తించి నప్పుడు కూడా చెడు చేయవద్దనీ క్రీస్తు సూచించాడు. ఈ సలహాను అనుసరించి మనం చెడ్డ కర్మను నిర్మించకుండా వుందాం !

ఇతరుల ఆనందాన్ని పెంపొందించండి. మీ ప్రయోజనం కోసం మనుష్యుల్ని విచారానికీ, కోపానికీ, ఆక్రోశానికీ, మోజుకీ గురి చేయకండి ! ఇతరుల ఆనందాన్ని మీరు హరిస్తే, మీరెన్నటికీ ఆనందించలేరు ! మీరు ఆనందాన్ని ఇస్తే మీ ఆనందం పెంపొందుతుంది ! ఇతరుల స్వేచ్ఛను అరి కట్టవద్దు, మీరు వారి స్వేచ్ఛను అరికడితే మీరే స్వేచ్ఛను కోల్పోతారు !

మనం కానీ మన ప్రయోజనాలకు ఇతరులను వాడుకోవటం అనే మనస్తత్వంతో వ్యక్తుల్నీ, సందర్భాలనూ ఉపయోగించుకుంటే కర్మ పెంపొంది మన ఉన్నత శరీరాల అంచులపై అల, తరంగాలను సృష్టిస్తుంది. వ్యక్తులనూ, సందర్భాలనూ మీకు చెందినవైనట్లు ఉపయోగించుకోకండి. కనీసం మీరు ఒక చెట్టుక్రింద కూర్చుని దాని పరిమళం ఆస్వాదించినా, మీరు ఆ ప్రదేశం వదలి వెళ్ళబోయే ముందు దానికి కృతజ్ఞత తెల్పండి, మీరు చెయ్యగలిగితే దానికి సహాయపడేది ఏమైనా చెయ్యండి.

మనం సంభోగ భాగస్వాములను తరచూ మారుస్తుంటే కర్మ గుణాత్మక మవుతుంది ! అది ఆరాను కలుషితం చేస్తుంది ! అది వ్యక్తి కేంద్రాలను బీటలు వారుస్తుంది ! కామం సహజం ! మనకు అది అవసరమే ! కానీ దాని విషయంలో మనం మన బుద్ధినీ, వివేకాన్నీ ఉపయోగించి బుజు

ప్రవర్తనలో పరిశుద్ధంగా వుండాలి ! మనుష్యుల్ని వలలో వేసుకోవటానికి కామాన్ని ఆయుధంగా వాడితే మనం మన కర్మను క్లిష్టతరం చేసు కుంటాం !

ఇది కేవలం సంభోగ చర్యకే కాకుండా, సంభోగపరమైన పగటికలలు, ఊహా చిత్రణ, కల్పన అన్నిటికీ వర్తిస్తుంది. వివిధ వ్యక్తులతో తరచూ సంభోగించటం కన్నా.. ఆ మిగిలిన చర్యలు మరింత ప్రమాదకరమైనవి ! ఎందుకంటే వాటిని మనం మన బుద్ధిని ఉపయోగించి జరుపుతున్నాం !

కామం ద్వారా వ్యక్తులను వలలోకి లాగడం అనేది అన్ని మతాల లోనూ, నీతి నియమాల లోనూ నిషేధించబడినది. ఈ విధంగా చేయడం ద్వారా ఒక వ్యక్తి.

- అసత్యమాడటం, నటించటం !
- అనేక రోగాలు తాను అంటించుకుని ఇతరులకు అంటించటం !
- ప్రేమతత్వం అభివృద్ధి చేసుకోవడంలో విఫలమవటం !
- ఇబ్బందులలో, నేరాలలో చిక్కుకుంటం జరుగుతుంది !

ఇవన్నీ ఆ వ్యక్తికి ఘోరమైన కర్మను సృష్టించి జీవితాన్ని భారంగా చేసి, కాలాన్ని ఆవిరి చేసి, అతని స్వీయ ఆధ్యాత్మిక, సృజనాత్మక లక్ష్యాల కోసం పనిచేయటాన్ని నిరోధిస్తుంది !

కర్మ

హానిచేసే చర్యలు బాధాకర సంఘటనలను తీసుకొస్తాయని తెలియ చేయటానికే కాకుండా అనివారర్యమైన విపత్తు తరంగాలను వివేకం, నియమాల ద్వారా ఏ విధంగా మార్చుకోవచ్చో తెలుసుకోవటంలో ఈ కర్మ నియమం సహాయపడుతుంది.

వివేకం ద్వారా ఈ యాంత్రిక నియమం అదుపు చేయబడి మార్పు చెందుతుంది.

ఒత్తిడి, వ్యతిరేకత, వైరం లేదా ప్రతికూలత అంతా ఒక్కటే ! సందిగ్ధ స్థితిలో ఎప్పుడైనా సరే రెండువైపులా అవకాశం వుంటుంది. గతాన్ని అర్థం చేసుకుని ఒత్తిడిని అధిగమించి దానిని స్నేహంగా మలుచుకుని పరస్పరం సహకారంలోకి మారవచ్చు. ఆ విధంగా కర్మ నిలిపివేయబడుతుంది. ఒక వేళ ఒకవైపు వినాశకర ధోరణితో ఆగ్రహం వున్నా రెండోవైపు "ఏ చెడునూ ప్రతిఘటించకుండా వుండవచ్చు" దాని వలన రెండవవాని కర్మ తీరిపోయి

కొత్త కర్మ చేయబడకుండా వుంటుంది. కాకపోతే ఇది కర్మ సిద్ధాంతం తెలిసిన ఉన్నతస్థాయిలో ప్రవేశించిన వారికి మాత్రమే సాధ్యం !

ఈ విధమైన తర్కం మామూలు మానవుల తర్కానికి పూర్తి భిన్నంగా వుంటుంది. ప్రపంచంలో స్వీయరక్షణ అనేది సుగుణం లాగా కన్పిస్తూ న్యాయమైన హక్కులాగా ఉంటుంది. కానీ ఉన్నత ప్రపంచాల్లో స్వీయరక్షణ అనేది కర్మ నియమాన్ని అతిక్రమించటం.

పునర్జన్మ సిద్ధాంతం గురించి తెలియనివారు కర్మ సిద్ధాంతాన్ని అర్థం చేసుకోలేరు. అదుపులో వుంచుకోలేని ఆలోచన నేరస్తులను, హంతకులను, మోసగాళ్ళను ప్రోత్సహిస్తుందనుకుంటాం. కానీ అది నిజంగా అంతేకాదు. అదుపులో వుంచుకోలేనితనం నేరాలపట్ల ఉత్తేజితమై వున్నవారి తెలివిలోకి కర్మ సిద్ధాంతాన్ని తెచ్చే అవకాశం ఇస్తోంది. చెడును నిరోధించకుండా ఉండడానికి ఎంత శక్తి అవసరమౌతోంది ?

మీరు ఒక శత్రువును చంపగలిగిన స్థితిలో కూడా అతనిని స్నేహితుడిగా చేసుకుందాం అనుకున్నపుడే రసవాదచర్య ప్రారంభమై రూపాంతరం చెందటమనేది సంభవిస్తుంది. రూపాంతరం అనే రసవాద సంభావ్యత – మీరు ఒక వ్యక్తిని కొట్టి, చంపి, చిన్నబుచ్చగల అవకాశం వుంటుంది. కాని మీరు అలా చేయనప్పుడు ఇది సంభవిస్తుంది. మీ శత్రువు మిమ్మల్ని ద్వేషంలోనూ, తగాదాలోనూ దింపగలిగితే మీరు రూపాంతరం చెందగల అద్భుత అవకాశాన్ని కోల్పోతారు.

శత్రువులనేవారు కర్మ ప్రతినిధులుగా మిమ్మల్ని ముట్టడించడం కోసం కలుసుకుంటారు. ఆ ముట్టడిని మీరు పరిహారంగా మార్చుకోవచ్చు. కర్మ వల్ల జరిగే సంఘటనల విషవలయాన్ని క్షణంలో ముగిసిపోయేటట్లు చేయవచ్చు.

శత్రువు నాశనం చేయటం ఒక ఘోరమైన క్రొత్త కర్మ వలయానికి నాంది. అందుకే ప్రపంచ సమస్యలను అంతం చేయడం కోసం యుద్ధంచేసే బదులు మానవ హృదయాలను రూపాంతరం చెందించే ఎన్నో శక్తివంతమైన మార్గాలను ఉపయోగించవచ్చు.

నిరోధం ప్రతికూల శక్తిని సృష్టిస్తుంది. ఎందుకంటే అది శక్తివైపు ప్రసరిస్తుంది. నిరోధం లేకపోవటం అనేది దానిని విడుదల చేస్తుంది.

వివేకం, హృదయ స్వచ్ఛత, అవగాహన మీ శత్రువులను మార్పు చెందించి స్నేహితులుగా చేస్తుంది. అయితే మీరు ఎంత చక్కగా వ్యవహరించి, వారికి మంచి చేసినా శత్రుత్వంలో మిగిలిపోయేవారు కూడా ఉంటారనుకోండి. వాళ్ళని వదలకండి. వారితో స్నేహంగానే మెలగండి, త్వరలోనే వాళ్ళు ఎంత మారిపోయారో మీరు కనుగొంటారు.

పరస్పరం ఋణం వున్న వాళ్ళందరినీ కర్మ నియమం ఒక దగ్గర చేర్చి తామూ, అందరూ ఉన్నత చైతన్యం వైపు చేరే అవకాశాన్ని సామూహిక బాధ్యతగా ఇస్తుంది.

కర్మ సిద్ధాంతం మనస్సాక్షి నియమానికీ, బాధ్యతాయుతంగా ప్రవర్తించటానికీ చోటు ఇస్తుంది. ఇవి కానీ మన జీవితంలో ప్రాముఖ్యత సంతరించుకుంటే, మనం కర్మ సిద్ధాంతాన్ని దాటి గత కర్మలను కూడా వివేకం, అనుభవాలుగా మార్పు చెందించుకుంటాం. ప్రతి విపత్కరస్థితిలోనూ మనకు ఈ అవకాశం ఇవ్వబడుతుంది.

కర్మ సిద్ధాంతం గురించిన యోచన మన మనస్సులోనూ, చైతన్యంలోనూ ఎన్నో ఒత్తిడులను విడుదల చేస్తుంది.

మనుష్యులకు తమను ఇబ్బందికి గురిచేసి, తిట్టి, తమకు వ్యతిరేకంగా అసూయతో ద్రోహం చేసినవారి పట్ల అసహ్యం వుంటుంది. వాళ్ళు అటువంటి వారిపట్ల నిరంతరం వైరంతో ఉంటారు. వాళ్ళు ఆ పనులు చేసిన వాళ్ళని క్షమించటం గానీ, లేదా ఆ పనినే మర్చిపోవటం గానీ జరగదు. ఆ ఒత్తిడులు క్రమంగా ఒకచోట చేరి దెబ్బతిన్నవారి సృజనాత్మకతను నెమ్మదిగా నశింపచేస్తాయి. అంతేకాదు జీవితంలో వివిధ రంగాలలో ఓటమిపాలు చేస్తాయి. అంతేకాదు వాళ్ళ ఆరోగ్యం దెబ్బతింటుంది ! ఇతర వ్యక్తులతో వాళ్ళ సంబంధాలు క్రమంగా ప్రతికూలమైపోతాయి. ఆ ఒత్తిడి నుంచి విడుదల జరిగితే వారి మొత్తం జీవితం పునరుజ్జీవింపబడి వాళ్ళ శ్రమ ఫలిస్తుంది.

ప్రతి వాళ్ళూ కర్మ సిద్ధాంతం గురించి లోతుగా తెలుసుకుని తాను గతంలో ఈ జన్మలోగానీ, ఇతర జన్మలలో చేసిన చర్యలవలనే మనుష్యులు ఇప్పుడు తనతో ఆ విధంగా ప్రవర్తిస్తున్నారని అవగాహన చేసుకోవాలి. అంటే కర్మ సిద్ధాంతం అతనిని గాయపరచేటట్లు ఎదుటివాళ్ళు సహనంతో వ్యవహరించారనీ, లేదా "అతనికి జ్ఞానం పొందడా"నికే సరియైన మార్గంలో నడవటానికీ తోడ్పడ్డారనీ గ్రహించటం.

అంతేకాక తనని ఇబ్బందికి గురిచేసి, గాయపరచినవారు కర్మ నియమపు ఆజ్ఞను పాటించినటులేననీ, వాళ్ళు అతనిని ఎందుకు ఇబ్బందికి గురిచేసి, గాయం చేశారో వారికి కూడా తెలీదనీ అనుకోవాలి.

ఈ క్రమంలో ఆలోచించటం వలన మీ మనస్సులో ఒత్తిడి తగ్గి మీలో ఏర్పడిన ఆ ప్రతిబింబాలు – మీరు మీ సమయాన్నీ, శక్తినీ నిరంతరం వృథా చేసుకుంటూ మోస్తున్న ద్వేషం, కోపం – మీ నుంచి విడుదల అవు

తుంది. అంతేకాదు వాళ్ళపట్ల వ్యతిరేకతతో ఉద్రిక్తత పొందిన మీ స్వీయ ప్రకృతి విషతుల్యంగా మారటం ఆగుతుంది.

మీరు వర్తమానంలో కానీ, గతంలో కానీ ఏ విత్తనాలూ నాటి వుండక పోతే ఏమీ జరగదు. మీకు సంభవిస్తున్న విషయాలు ఎదురుదెబ్బలలాగా వుంటే మీరు విచారించాల్సినపని లేదు. ఎందుకంటే ఈ ఎదురుదెబ్బలే మిమ్మల్ని ఉన్నతులను చేసి గొప్ప విజయాలవైపు నడిపిస్తాయి. ఈ విధంగా మీలోని అనుకూల, సృజనాత్మక శక్తులు మరింతగా ఉద్దీపనమై పనిచేస్తాయి.

కానీ ఇప్పుడు మీరు పొందుతున్న విచార బీజాలు నాటిన వారు మీరే అయినప్పుడు మిమ్మల్ని మీరు ఎలా క్షమించుకుంటారు? ఈ సమస్యకు నిజమైన పరిష్కారం ఆ విత్తనాలు నాటింది మీ నిజతత్వమూ, చైతన్యమూ కాదనీ నిద్రాణ స్థితిలో వుండి ఎరుకలేని మీ వ్యక్తిత్వం ఆ పనిచేసిందనీ గ్రహించటం. మీ గత నిమ్న ఆత్మ కోరికలు, గ్రుడ్డి ప్రేరణలుతో చైతన్యం పొంది వ్యక్తిత్వాన్ని ఒత్తిడిచేసి ఈ పనులు చేయిస్తుంది. మీరు ఎక్కువ యాంత్రికంగా వుండటం వలన కోరికలకు బానిసై అక్కసు, ద్వేషం, పరిసరాల పట్ల భయం వలన వాటిని ఉపకరణాలుగా వాడి ప్రతిస్పందించారు.

అయితే మీరు అన్ని వెధవ పనులు చేసిన మీ గత చైతన్యం పట్ల విచారిస్తారు. కానీ ప్రస్తుతం మీరు అది కాదు, ఇంకా మంచి జీవితాన్ని జీవించాలని తెలుసుకున్న ఎరుకగల వ్యక్తి ! కష్టపడండి, మీ గత చైతన్యం చేసిన ఋణాలనన్నిటినీ ఆనందంగా తీర్చండి.

పూర్తి ఇష్టంతో జాగ్రత్తగా ఎరుకతో గనుక ఈ విధంగా ఆలోచిస్తే అది మీ జీవితంలో కొంత సుఖాన్నీ, కాంతినీ తెస్తుంది.

కర్మను అధిగమించటం ఎలా ?

కర్మ రెండు విధాలుగా అధిగమించవచ్చు మొదటిది పశ్చాత్తాపం ! రెండవది తీవ్రంగా కష్టపడటం !

పశ్చాత్తాపం అంటే మీరు చేసిన చెడ్డ పనుల గురించిన స్పష్టమైన ఎరుక, మీ చెడు చర్యలపట్ల అవమానాన్ని భావించటం ! అంతేకాదు, మీరు ఎవరికి హానిచేశారో వాళ్ళకు పరిహారం చెల్లించటానికి సంసిద్ధత వ్యక్త పరచటం !

పశ్చాత్తాపంలో మీరు ఎక్కడ, ఎప్పుడు, ఎలా తప్పుచేశారో చూసుకుని అటువంటి పనులు ఇంక ఎప్పుడూ చెయ్యగూడదనే ఖచ్చితమైన నిర్ణయానికి వస్తారు.

మీ చెడ్డపనులను సహించని వారిపట్ల అవగాహన, సానుభూతి వుంటాయి.. పశ్చాత్తాపంలో !

పశ్చాత్తాపంలో మీరు హాని చేసినవారికి క్షమాపణ అడిగే ధోరణి వుంటుంది. పశ్చాత్తాప పడుతున్నప్పుడు మీరు మీతో గానీ, ఇతరులతో గానీ అసత్యాలు పలకరు.

నిజమైన పశ్చాత్తాపం గాఢ కర్మను కూడా నాశనం చేసి ఒక సరికొత్త చైతన్యంతో నూతన జీవితాన్ని నిర్మించుకోవటం కోసం మిమ్మల్ని విముక్తుల్ని చేస్తుంది.

మీ చైతన్యాన్ని సౌందర్యం మంచితనం, ఋజువర్తనం, ఉల్లాసం, స్వేచ్ఛ త్యాగంతో కూడిన సేవ, నిరంతరం కష్టపడటం వైపు పెంచుకుంటూ వెళ్ళడమే తీవ్రమైన శ్రమ అంటే ! మీరు కష్టపడే కొలదీ కర్మయొక్క శక్తి తగ్గి కర్మ అనేది మీ జీవిత అభివృద్ధిని నిరోధించలేని స్థాయికి చేరుకుంటారు.

తీవ్రమైన పరిశ్రమ మూడు ప్రపంచాల నుంచి మీ ఆత్మను పైకి లాగి, దానిని శాంతి, ఉత్సాహాలతో కూడిన శాశ్వత తలాలలో ప్రవేశింప చేస్తుంది.

తరచూ మనం కర్మ అనేది గుడ్డి నియమం అనుకుంటాం – తనలో పడిన ప్రతిదానినీ నాశనం చేసే యంత్రం లాగా ! ఇది సత్యం కాదు ! ఈ క్రింది విధాలుగా కర్మ సమతూకంలోకి తేబడుతుంది !

- ఒక చర్య తీసుకోబడిన సందర్భం లేదా పరిస్థితులు !
- తెలీకుండానే ఆ చర్య జరగటం !
- బలవంతంగా తీసుకోవడిన చర్య !
- చర్యను తప్పించుకోవడానికి గల అవకాశాలు !
- గతంలోని చీకటి శక్తులు ఆ చర్యను ప్రేరేపించటం వలన !
- చర్య ఫలితాన్ని దురవగాహన చేసుకోవటం !
- యాంత్రికమైన లేదా అచేతనమైన చర్య !
- నమోదు చేయబడిన చర్యలు పలుమార్లు చేయడం !

ఈ విధానాలన్నీ భౌతిక, ప్రాణమయ, మానసిక తలాలన్నిటిలోనూ కర్మను అనుసంధించడంలో చాలా ఆధునికమైన గణనయంత్రంతో అనుస రింపబడతాయి.

ఐహిక నియమం ఖండించే చాలా చర్యలను పైన చెప్పిన కారణాల స్వభావం వల్ల కర్మ సిద్ధాంతం భరిస్తుంది. మనిషి తయారుచేసిన నియమాలు తప్పనిసరిగా కర్మ నియమాలలో భాగమై వుండనవసరం లేదు !

ఇక్కడ ఇంకో చమత్కారమైన విషయం ఉంది ! తరచుగా మనుష్యులు తమ స్వేచ్ఛా, ఇచ్ఛకు వ్యతిరేకంగా కుటుంబం, సమూహం, దేశపు చర్యలలో బలవంతంగా పాలుపంచుకోవలసి వస్తుంది. కర్మ ఆ సమస్య పట్ల కూడా జాగ్రత్త వహిస్తుంది. కర్మ న్యాయ సిద్ధాంతం మీద ఆధారపడి పనిచేయదు కానీ అది ఋజువర్తనం మీద ఆధారపడి పనిచేస్తుంది. అంటే వాళ్ళ స్వేచ్ఛా ఇచ్ఛలో కానీ, అంతరంలో గానీ లేని చర్యలలో మనుష్యులు పాల్గొన్నా కర్మ దానిని పరిహారం చేస్తుంది. అంతేకాదు, ఋజువర్తనం (సత్యసంధత) కర్మ యొక్క ప్రతిచర్యనీ నియంత్రిస్తుందని దీని అర్థం.

గత జన్మలో కర్మభారం వలన తీవ్రమైన ఒత్తిడి, అలసట, నిస్పృహ విచారం అవమానం ఎదుర్కోవలసిన సమయం కూడా ఉంటుంది. ఒక వ్యక్తి తన కర్మను స్పష్టమైన గమనింపు, ఒప్పుకోలు, గాఢ పశ్చాత్తాపం తోనూ ఇంకోసారి ఆ గోతిలో పడిపోకూడదన్న నిర్ణయంతోనూ అనుభవిస్తే ఆ కర్మ అనుభవించే కాలంలో ఆ లోతైన జ్ఞానం పొంది స్వచ్ఛంగా మారటం జరుగుతుంది !

కర్మ వివిధ తలాల్లో తారసిల్లుతుంది ! భౌతిక, సూక్ష్మ మానసిక అంతే కాదు; ఒకోసారి ఈ మూడు తలాల్లోనూ ఒక్కసారే తారసిల్లుతుంది. దాంతో ఆ వ్యక్తి లోపల అగ్నిగుండం సృష్టించబడుతుంది.

అటువంటి సమయాల్లో ఆత్మ తన కాలుష్యంలో మునిగిపోయి స్వీయ తత్వాన్ని వెతుక్కోవటం లేదా ఎదుర్కొవటం చేసేటపుడు, ఒక స్త్రీ లేదా పురుషుణ్ణి అంతర్యుద్ధం లేదా స్వచ్ఛపరచబడటం జరిగేటప్పుడు ఒంటరిగా వదలి వేయాలి !

కృత్రిమమైన ఓదార్పు ఏ సహాయమూ చెయ్యదు.

ఉదాహరణకు ఒక వ్యక్తి తన కర్మ కుదుపును ఎదుర్కుంటున్నప్పుడు అతనికి ఈ విధంగా చెప్పకూడదు.

– అది అతని తప్పుకాదు !

– అటువంటి దురదృష్టకర సమయం కలలాంటిది.. అదే వెళ్ళి పోతుంది !

– ప్రతి ఒక్కళ్ళకీ తప్పులు ఉంటాయి ! ప్రజల అభిప్రాయాన్ని లెక్క చేయనవసరం లేదు !

– అతను ఆ పనులు చేస్తున్నప్పుడు ఆనందించాడు, కనుక దాన్లో తప్పేముంది?

దానికి బదులు, ఆ ఇబ్బందిపడే వ్యక్తిని ఒంటరిగా వదిలితే తన ఊర్ధ్వాత్మతో లేదా గురువుతో సంప్రదింపులోకి వచ్చి లోతైన జ్ఞానాన్నీ, స్వచ్ఛతనూ పొందగలరు. అతను కారణాలను వెతికే ప్రయత్నంచేసి, తాను ఎక్కడ, ఎప్పుడు, ఎందుకు తప్పుచేశాడో కనుక్కోవాలి. ఈ విధానం ద్వారా అతను విషం లాంటి కర్మను తేనె ఊటగా మార్చుకోగలడు ! కర్మ ప్రవాహం తనంతట అదే విడుదలైనప్పుడు, ఆ వ్యక్తి విశ్వ ప్రకంపనలకు మరింత సున్నితం గానూ, గొప్ప స్వేచ్ఛ తోనూ స్వీకరించగలడు. ఇక్కడు మూడు ముఖ్య విషయాలు వున్నాయి :

1. సహన నియమము లేదా శుద్ధ ఆత్మ లేదా దైవం కర్మ నియమాల కంటె ఉన్నతమైనది !

2. కారణ – పరిణామ నియమం నుంచి ఎవ్వరూ తప్పించుకోలేరు !

3. తీవ్రంగా కష్టపడుతూ శుద్ధాత్మగా మారటం ద్వారా ఎవరైనా తమ కర్మను మార్చుకోవచ్చు !

ఈ విషయాలు పరస్పర విరుద్ధంగా ఉన్నట్లు అన్పించినా, అవి విరుద్ధం కావు !

1. మీరు దైవానికి పూర్తిగా అధీనమైతే, ఆయన తాను చెయ్యాలను కున్నది ఏదైనా – మీ గతం, భవిష్యత్తులతో సంబంధం లేకుండా – చెయ్య గలడు !

2. మీరు భౌతికంగా, ప్రాణమయంగా, మానసికంగా చేసిన చెడ్డ పనులు అన్నిటికీ మీ చైతన్యం ఈ తలాలలో ఉన్నంతవరకు మీరు తిరిగి తీర్చాల్సిందే !

3. మీరు త్రిగుణాతీతులై ఆత్మగా జీవిస్తున్నట్లయితే, మీకు కర్మ నియ మాన్ని అదుపుచేసే శక్తి కలిగి వుండటం, లేదా జరుగుతున్న సంఘటనలకు మీ శారీరక ప్రతిస్పందనను అదుపు చేయకలిగి వుంటారు !

ఆకాశం వైపుకి విసిరివేయబడి తిరిగి క్రింద పడిన వస్తువులాగా కర్మ పనిచేస్తుంది. కానీ ఒక వ్యక్తి తన అజ్ఞానాన్ని రూపుమాపుకుంటే.. అతను తన గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని మార్పుచేసి విమానాలనూ, ఉపగ్రహాలనూ సృష్టించగలడు !

మానవ అభివృద్ధిలోని ప్రతిస్థాయినీ కర్మ సిద్ధాంతం అదుపుచేస్తుందని మనుష్యులు అనుకుంటారు ! ఇది సత్యం కాదు ! పరిణామంలోని ప్రతిస్థాయి లోనూ ఒక ప్రత్యేక నియమం గానీ, కొన్ని నియమాల సమూహం గానీ మీపై పనిచేస్తూ వుంటుంది !

అదే నియమం పరిణామపు ఇంకొక స్థాయిలో శక్తిహీనం, నియమాలు కొన్ని ప్రదేశాలకూ, తలాలకూ మాత్రమే పరిమితం !

మనం కర్మ సిద్ధాంతం గురించి మాట్లాడుకునేటప్పుడు, ఆ సిద్ధాంతం ఒక ప్రత్యేక పరిధిలో ఆ సమయంలో మాత్రమే వర్తిస్తుందనే ఎరుక కలిగి వుండాలి. కోట్లాది జన్మలలో నిరంతర జనన మరణ చక్రంలో తిరగటమే ఆ పరిధి ! దానిని అధిగమించి పనిచేసే అవకాశం వుండటం దానిలోని అద్భుతం !

కర్మ - మినహాయింపులు

కర్మ అంటే పని అనే అర్థం చెప్పుకోవచ్చు. మనం కర్మ గురించి మాట్లాడుకునే ప్రతిసారీ పని గురించి మాట్లాడతాం. భౌతిక, ప్రాణామయ మానసిక తలాల్లో మన పనుల ద్వారానే కర్మ తయారవుతుంది.

కానీ ఇదే మొత్తం కథ కాదు ! కథలో పట్టించుకోబడని భాగం కూడా వుంది ! అది ఏమిటంటే మనం ఏమీ చేయకపోవటం వలనా, నిర్లక్ష్యం, తిరస్కారం, పట్టించుకోకపోవటం, అశ్రద్ధ, మినహాయింపు లేదా బుద్ధి హీనతలు వలనా కూడా కర్మ నిర్మించబడుతుంది !

మనం కల్పించుకుని, సరిచేసే, బదులు లేదా ప్రతిచర్య చేయవలసిన అవసరం వున్న సందర్భాల్లో మనం శారీరకంగా, మానసికంగా, ప్రాణశక్తి పరంగా చురుకుగా లేకపోతే మనం పెద్ద మొత్తంలో కర్మను సృష్టిస్తాం.

ఉదాహరణకు ఒక వ్యక్తి ఇంటి చుట్టూ క్రిములు, వీధిలో నేరాలు, సామూహిక ఘోరాలు, దేశ ద్రోహమూ పెరుగుతుంటే అతనికి ఏమవుతుంది?

ఒక వ్యక్తి చీకట్లోకి వెలుగును తీసుకురాకపోతే చీకటి అతనిని మింగేస్తుంది. ఒక మనిషి అజ్ఞానాన్ని వదలివేయకపోతే అజ్ఞానం అతనిని ముంచేసి అతని భవిష్యత్తుని నాశనం చేస్తుంది.

మా పొరుగువానికి చెందిన చిన్న సరస్సు ఉంది. దాన్లో కొన్ని విష పూరిత మొక్కలు పెరగటం ప్రారంభమైందని అతనికి నేను చెప్పాను. అతను నా మాటలపట్ల ఆసక్తి కలగలేదు. ఒక సంవత్సరం తర్వాత ఆ మొక్కలు ఆ సరస్సును మాయం చేశాయి. అతను ఆ సరస్సును శుభ్రపరచ టానికి ఎంతో సమయమూ, ధనమూ వృధా చేశాడు. ఆ శుభ్రపరచే పని జరుగుతుండగానే అతడు మరణించాడు.

ఒక వైద్యుడు ఒక వ్యక్తికి తన ఇంటి చుట్టూ స్థలంలో వున్న కొన్ని విషక్రిములను వదిలించుకోమని చెప్పాడు. అతను ఆ సూచనని పట్టించుకో లేదు, అతని కుటుంబ సభ్యులు అందరూ వాటి దాడివలనే చనిపోయారు.

కొన్ని దేశాలు తమ ప్రక్క దేశాల్లోని అజ్ఞానాన్నీ, నేరాలనూ, లంచగొండి తనాన్నీ చూసినప్పుడు ఆనందిస్తాయి. కానీ కొన్ని దశాబ్దాల తరువాత అనేక మార్గాలు, విధానాల ద్వారా ఆ పొరుగు వాళ్ళు గొప్ప ప్రమాదంగా మారి వీళ్ళు బ్రతికి ఉండటమే కష్టమైపోతుంది. వీళ్ళు తమని తాము రక్షించుకోడానికి సిద్ధంగా లేకపోతే పొరుగువాడు వీళ్ళను బానిసలుగా అయినా మారుస్తాడు లేకపోతే నాశనమయినా చేస్తాడు.

మీ పొరుగువాళ్ళు చీకట్లో ఉంటే, వారికి జ్ఞానం పొందే అవకాశాన్ని కలుగజేయి లేకపోతే వాళ్ళ సరికాని పద్ధతీ, ప్రవర్తనా తొందరలోనే నీ సామ్రాజ్యాన్ని కలుషితం చేస్తుంది !

మనుష్యులు సహనం గురించి మాట్లాడుకుంటారు. చీకటి శక్తులు చాలా తెలివిగా ఈ మాటలను తమకోసం ఉపయోగించుకుంటాయి.

సహనం అంటే మనుష్యులు మీ ఆనందాన్నీ, ఆరోగ్యాన్నీ, స్వేచ్ఛనీ పాడు చేసి, మీ ఆహారాన్నీ, మీ ఇంటినీ, గౌరవాన్నీ, హక్కులనూ నాశనం చేయటం, అని అర్థం కాదు ! మీరు వాళ్ళని అలా చేయనిస్తే తీవ్ర కర్మను సృష్టిస్తారు !

నేరాలు పెరగటానికి బాధ్యత ఈ ఉదాసీనత్వమే ! దీనివల్లనే, ఈ పట్టించుకోని తనం వల్లనే లంచగొండితనం పెరిగి, నైతిక విలువలు పడి పోతాయి.

మనం మన ఇంట్లోకి చెదపురుగులు ప్రవేశించి నాశనం చేయటానికి అనుమతించాయి. మనుష్యులు మన నియమాలనూ, దృక్పధాలనూ, ఆరాధనా మూర్తులనూ నాశనం చేయడానికి అనుమతించాము. దీనివలన మన జీవితాలలో నుంచి పవిత్రత ఆవిరైపోయింది !

సహనము, ఓర్పు అనే పదాలను వాటి అసలైన అర్థానికి వ్యతిరేకంగా ఎలా ఉపయోగించాలో తెలిసిన వాళ్ళు కొందరు వాడతారు. మానవుల చర్యలు చక్కగా, మంచితనంతో, సత్య సంధతతో ఉంటే.. ఉల్లాసంగా, స్వేచ్ఛ, తీవ్రమైన ఆకాంక్ష, త్యాగంతో కూడిన సేవలు కనుక మానవుల పనులను నియంత్రిస్తే **సహనం** అనేది అమలు జరుపబడుతుంది !

తనకు గుచ్చుకున్న బాణాలను గురించి విచారపడవలసిన ఆవశ్యకత లేని శక్తి స్థాయి కలిగిన చైతన్య స్థితిలో ఉండటమే **సహనం** !

చెడు దాని చర్యల ద్వారానే సమాధి పొందటం కోసం దానిని వదలి వెయ్యాలి అని కోరుకునే వ్యక్తి యొక్క చైతన్యస్థాయి **సహనం** !

ప్రకృతి నియమాలు తన గాఢ ఆకాంక్షకు, శ్రమకు తగిన భవిష్యత్తును తన కోసం తెస్తాయి అని తెలుసుకున్న వ్యక్తి యొక్క చైతన్యస్థాయి **సహనం**.

సహనంగా వుండటం అంటే మనం చెడు కోరల్లో చిక్కి చనిపోయే టంత వరకూ ఎదురు చూడటం అని అర్థం కాదు !

మనుష్యులు సహనాన్ని కాలంతో ముడిపెట్టి కొలుస్తారు. తద్విరుద్ధంగా, అవసర సందర్భాలలో సహనం కాంతి కంటే వేగంగా పనిచేస్తుంది !

మీరు కాంతి యుద్ధంలోకి ప్రవేశించే ముందే సర్వసన్నద్ధంగా వుండటం కోసం సహనం ఉపయోగపడుతుంది !

మానవజాతి విరోధులు మనకు సహనం గురించి సరికాని అభిప్రాయం కలిగించారు. ఇంకొంచెం ఆగండి, సహనంగా వుండండి అని వాళ్ళు చెపుతూ ఆ సమయంలో మీ పునాదిని నాశనం చేస్తారు !

అపార్థం చేసుకోబడిన సుగుణం, దుర్గుణం కంటె ఎక్కువ హానికరం !

ఇలా, మీరు అకర్ములుగా వుంటే కూడా కర్మ సృష్టింపబడుతుంది. **మనం చేయకూడని పనులు చేయటం వలన కంటే చేయవలసిన పనులు చేయకపోవటం వల్ల మరింత ఎక్కువ కర్మను తయారు చేస్తాం.**

కర్మ - ఒక అవకాశం

ఐక్యతా నియమం పరిశీలన ద్వారా మనుష్యులు తమ శ్రద్ధను సమూహ కర్మవైపు మళ్ళిస్తారు.

ఇప్పుడు, వర్తమానంలో మనుష్యులు వ్యక్తిగత కర్మను గురించి మాట్లాడుతూ తమ స్వీయ సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తారు. కానీ భవిష్యత్తులో మనుష్యులు సమూహ కర్మపట్ల గాఢమైన ఆసక్తి కలిగి సామూహిక సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తారు.

మానవజాతి ఆరోగ్య ఆనందాలు నిర్ణయాత్మకంగా ఈ గ్రహం మొత్తాన్నీ ప్రభావితం చేస్తాయి. ఎలాగైతే ఒక వ్యక్తి గాఢమైన శ్రమ అతని శరీరం మొత్తాన్నీ ప్రభావితం చేసినట్లు మన గ్రహం చుట్టూ తీవ్రంగా వ్యాపించిన ప్రకృతి ప్రళయాలూ, వ్యాధులూ, చంపటాలూ మన గ్రహంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. మానవజాతి పరిస్థితి, పెరుగుతున్న నేరాలూ, హత్యలు, మనిషి లోలోన పొందే భయం, పగ, దురాశ లాంటి అలజడులు మన గ్రహం అనారోగ్యంతో వున్నట్లు నిర్ధారిస్తాయి ! మానవ మనస్సులలో,

ఈ భూగ్రహంపై, గాలిలో, నీటిలో మానవజాతి నైతిక విలువలలో జరిగే వినాశనపు తీవ్రతను తగ్గించటానికి మనకి వీలయినన్ని అసాధారణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది !

మనకు ఆరోగ్య, ఆనందాలను ఇవ్వటంలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి సరియైన న్యాయం చెయ్యలేదు !

ప్రపంచం దుఃఖస్థితిలో ఉంది ! ప్రపంచంలోని ధనంలో ఎక్కువశాతం యుద్ధాలకూ, హింసకూ, నీతిబాహ్యమైన ఆనందాలకూ వాడబడుతోంది.

ఇటువంటి పరిస్థితిలో మానవజాతి ఎలా మనుగడ సాగిస్తుంది?

కొన్ని కారణాల పరిణామాలే సంఘటనలు ! ఒక వ్యక్తిగానీ అటువంటి సంఘటనలో ఇమిడి వున్నాడంటే, ఆ సంఘటన పట్ల -అతని ధోరణి వలన; ఆ ధోరణి - గత కర్మ ప్రభావం వల్ల ! అంతేకానీ, ఆ సంఘటన కారణం కాదు !

ముగ్గురి జీవితాల్లో సంభవిస్తున్న ఒకే సంఘటన మూడు విభిన్న విధాలుగా ప్రతిస్పందిస్తుంది.

1. ఒకరు ఆ సంఘటనను తన కర్మ అనుకుని పాఠం నేర్చుకుంటారు !

2. రెండోవారు ఆ సంఘటన కొన్ని కారణాల ఫలితం అని భావించి, ఆ కారణాలను అన్వేషించాలనుకుంటారు !

3. మూడోవారు ఆ సంఘటనను పూర్తిగా విస్మరిస్తారు !

మూడు రకాల ధోరణులు ఇవి - ఆ సంఘటన ఉద్దేశ్యాన్ని అనువదించుకోవడం.

మన ప్రతిస్పందన లేదా ప్రతిచర్య, ధోరణి గతంలో మనం చలనంలోకి తెచ్చిన దానిమీద ఆధారపడి వుంటుంది.

సంఘటనలకు సామూహిక కారణాలు వుంటాయి కానీ ఒక సంఘటన పట్ల మన ధోరణిని మాత్రం స్వయంగా మనమే నిర్మించుకుంటాం !

ఈ ముగ్గురు వ్యక్తులూ ముగ్గురు అలల మీద తేలేవాళ్ళు ! అలలు పైకి లేస్తాయి ! ఒకరు అల మీద తేలుతూ ఒడ్డును చేరుకుంటారు ! ఇంకొకరు సముద్రంలో పడతారు కానీ జీవితాన్ని రక్షించుకుంటారు ! మూడవ వారు నశిస్తారు !

ఈదే నైపుణ్యం, కండరాల పటుత్వం, ఈదటంలో నేర్పు అనేవి వారి వ్యక్తిగత కర్మకు చెందివుంటే; అలల ఉధృతి స్థాయికి మాత్రం కారణం సామూహిక కర్మ !

ఒకోసారి మనం ఎవరితోనైనా ఒత్తిడితో కూడిన బంధంలో వుంటే; దానిని మనం “అది నా కర్మలే” అని అనుకుంటూ ఆ పరిస్థితికి న్యాయం చేస్తాము.

కానీ మీ స్వీయ, వ్యక్తిగత కర్మ అన్ని విపత్కర సందర్భాలలోనూ అనుకూలంగా వుంటే మీరు స్వస్థత పొందడానికీ, మారటానికీ చిక్కుకోకుండా ఆ పరిస్థితిలో మునగ కుండా నడవడానికి ఒక అవకాశాన్ని కనుగొంటారు !

మనుష్యులకు బాధ, ఇబ్బందీ సామూహిక కర్మవల్ల కలుగుతాయి. అయితే కొంతమంది ఆ సందర్భాలలో నాశనం అవుతారు ! కొంతమంది ఆ సందర్భాన్ని తమ అంతర్గత శక్తులను ఉపయోగించుకునే అవకాశంగా ఉపయోగించుకుంటారు. ఇంకొందరు ఆ సందర్భాన్ని అరుదైనదిగా భావించి పూర్తిగా ఉపయోగించుకుని తమని తాము సంపూర్తిగా మార్చుకుంటారు !

మనుష్యుల చర్యలు, భావాలు ఆలోచనలను శాశ్వతంగా నమోదు చేసే శాశ్వత పరమాణువుల ద్వారా కర్మ అధిపతులు పనిచేస్తారు ! అది భౌతిక శరీరం మరణించినా సరే కొనసాగే జ్ఞాపక కణాలు. ఒక వ్యక్తి జన్మ తీసుకునేటప్పుడు ఈ శాశ్వత పరమాణువులు ఆ నమోదుకు అనుగుణంగా రూపం తీసుకుంటాయి !

ఈ నమోదులను ఉపయోగించి ఒక వ్యక్తి జీవితంలో కర్మకు అనుగుణంగా నడుపుతారు. ప్రతి శాశ్వత పరమాణువూ మన జీవితపు అన్ని కోణాలనూ నమోదు చేసే అమరికగల నిర్మాణం !

కర్మ సమాచారం అందించే ఇంకొకరు, పూర్ణాత్మ - ఈయన కర్మ అధిపతులతో ప్రత్యక్ష సంబంధంలో వుంటాడు !

మన కదలికలు, జీవితం మొత్తం ఉనికీ అంతా ఒక అతీత శక్తి సమక్షంలో జరుగుతుంది ! ఎటువంటిదైనా, ఏదైనాసరే దాయలేం ! ఆ దివ్య ప్రత్యక్షతకు మనందరి జీవితాలూ తెరచిన పుస్తకాలు !

ప్రకృతిలో నిజమైన గుప్తత ఉండదు ! భౌతిక విజ్ఞాన శాస్త్రాలు త్వరలో ఏ విధమైన రహస్యమైనా అసంభవం చేస్తాయి ! అందరి ఆసక్తుల ఐక్యతతో జీవితాన్ని గడపగలగటమే నిజంగా వున్న ఒకే ఒక రహస్యం !

మన శరీరంలో నిర్మించబడే లక్షణాలన్నీ మన మంచి సృజనాత్మక భావాలు, ఉద్వేగాలు, చర్యల పరిణామాలు. మూడు తలాల్లోనూ నమోదు చేయబడిన మంచిపనులు శాశ్వత పరమాణువులోకి పోగుచేయబడి మన మూడు వాహకాల్లోనూ, సద్గుణాలు గానూ, దివ్య లక్షణాలు గానూ మారతాయి ! ఇటువంటి నమోదులు పోగయ్యేకొద్దీ, ఇంకా ఎక్కువ అయ్యేకొద్దీ మన మూలం నుంచి ఉల్లాసం విడుదలై ఆ ప్రకాశం మన శరీరమంతా పాకుతుంది.

తాము అంతకుముందు హింసించినవారికి సహాయం చేయడంలో మనుష్యులు తరచు విఫలమౌతారు. ఇది పరిశీలనలో కనుగొనబడిన కొత్త వాస్తవం. వాళ్ళు అవతలి వారికి చేసిన హాని ఎంత విస్తారమైనదో గుర్తించి, ఆ విషయానికి విచారపడనంత వరకు గత కర్మ వాళ్ళను నిరోధిస్తూ వుంటుంది.

అందుకే ఏ వ్యక్తయినా మీకు ఇబ్బంది కలిగిస్తున్నా, మీరు తిరిగి వాళ్ళకు అదే పని చేయకండి. దానివలన తరువాత అతనికి సహాయం చేసే అవకాశం మీకు ఇవ్వబడుతుంది. మీ మీద ఘోరంగా దాడిచేసే వారందరూ మీ సహాయం అవసరం అయిన వాళ్ళు అని గుర్తుంచుకోండి. వాళ్ళు మీ పట్ల ప్రవర్తించినట్లే మీరు కూడా వాళ్ళపట్ల చేస్తే.. మీరు భవిష్యత్తులో వారికి సహాయం చేయడానికి ఇవ్వబడే అవకాశం కోల్పోతారు.

ఎవరిపట్లనైనా మనుష్యులు హానిచేసే చర్య.. వాళ్ళ మధ్య చాలా కాలంగా వున్న సహజ బంధాల్ని పగలగొడుతుంది. కర్మ నియమం తాను హాని చేసిన వాళ్ళమీద ఆధారపడేటట్లు చేసేవరకూ ఇది కొనసాగుతుంది.

కర్మ సిద్ధాంతం చూడడానికి చాలా క్లిష్టంగా కన్పిస్తుంది. కానీ వాస్తవంలో అది చాలా సాధారణమైనది. దాన్లో చిక్కుకోకుండా వుండే ఉత్తమ మార్గం దానిని అధిగమించుకుండా వుండటమే. నువ్వు ఎవరికీ హాని చెయ్యకుండా, ఇతరులకు సేవచేస్తూ జీవితం గడిపినట్లయితే మీరు కర్మ నియమం అతిక్రమించారు.

ఈ రెండు నియమాలు మిమ్మల్ని కర్మ నియమపు దాడుల నుంచీ దాదాపు ఖచ్చితంగా రక్షిస్తాయి.

సౌందర్యం, మంచితనం సత్యసంధత, ఉల్లాసం, స్వేచ్ఛ, తీవ్రమైన పరిశ్రమ, త్యాగంతో కూడిన, సేవలతో నిండిన జీవితం మీ గత కర్మలో

చాలా భాగాన్ని పోగొడుతుంది. అంతేకాకుండా భవిష్యత్తులో మీరు కర్మ నిర్మించుకోని స్థాయిని పొందుతారు.

మన కర్మలను, మన జీవితం మీద దాని మీద ప్రభావాన్నీ తగ్గించు కోవాలంటే మనం మానవజాతికి ఎక్కువ సేవ చెయ్యాలి. మనం ఎక్కువ సేవ చేసేకొద్దీ కర్మ పద్దులు తీర్చడానికి మన దగ్గర ఎక్కువ సంపదపోగై మనం వాటిని తేలికగా తీర్చగలం.

సేవ, శ్రమ మన కర్మను సమతూకంలోకి తేవటమే కాకుండా కర్మ బలాన్ని సృజనాత్మక బలంగా మార్చే శక్తిని కూడా మనలో సృష్టించి మన గత కర్మల వలన ఏర్పడిన సంఘటనలను ధైర్య వివేకాల వనరులుగా ఉపయోగిస్తుంది.

మనం మన కర్మను ఎరుకతో ఎదుర్కొంటే, మనం శీలాన్ని నిర్మించు కోవటమూ, ఇబ్బందులనూ అడ్డంకులనూ అధిగమించే ధోరణినీ పొంది, దాని ద్వారా పరిపూర్ణత యొక్క నూతన స్థాయికి బాటలు వేస్తాం.

కర్మ సిద్ధాంతానికి ఒక్కటే పెద్ద లక్ష్యం వుంది. అది మానవ ఆత్మను తన గమ్యానికి చేర్చటం అదే వయోరహిత వివేక ముద్ర అని పిలవడు తుంది.

ఒక స్థాయి నుంచి ఇంకొక స్థాయిలో కర్మ నియమం మానవునిలో ఈ ముద్రను గురించిన ఎరుకను నిద్రలేపితే, అది క్రమంగా మానవుని శ్రద్ధనంతా పీల్చుకుంటుంది.

ఎవరైనా ఈ ముద్ర గురించీ, ముద్ర స్వభావం గురించీ యోచించ వచ్చు. ఈ ముద్ర గురించి వ్రాయవచ్చు, మాట్లాడవచ్చు ! కానీ ఆ ముద్రను

అనుభూతి చెందనంతవరకూ ముద్రగా మారటం అనేది మీ జీవితంలో ఒక తీయని స్వప్నంలా మిగిలి వుంటుంది.

అనుభవం అంటే ఒక చర్యకు భౌతిక, అనుభూతిక, మానసిక ప్రతి స్పందన లేదా ప్రతిచర్య కాదు ! అది ఉనికిగా రూపాంతరం చెందే ప్రక్రియ !

మనిషి క్రమంగా రూపాంతరం చెందేటట్లు చేసేదే కర్మ సిద్ధాంతం !

కర్మ - క్షమ

మన ఉనికి వున్న అన్ని తలాలలో మన అన్ని చర్యలూ కర్మ గణన యంత్రంలో నమోదు చేయబడతాయని మనకు చెప్పబడింది. అలా అయితే క్షమ యొక్క చోటు ఏది?

1. "క్షమించటం వలన మీరు తనకు తాను చెడ్డ కర్మను సృష్టించుకునే వాళ్ళలో కలవరు అన్నది మొదటి సమాధానం !"

2. "క్షమించటం ద్వారా ఆ వ్యక్తి ప్రతికూల చర్యలను కొనసాగించకుండా మనుష్యులపట్ల తన ధోరణిని మార్చుకునే అవకాశం మీరు ఇస్తున్నారు అనేది రెండవది !"

కొందరు వ్యక్తులు క్షమించబడినప్పటికీ తమ పూర్వ జీవిత విధానం వైపే మళ్ళీ జీవితాన్ని నాశనం చేసుకుంటారు. ఈ సంగతి క్షమించే విషయంలో మనుష్యుల్ని నిరుత్సాహపరచకూడదు. ఎందుకంటే ఆ వ్యక్తులు క్షమింపబడినప్పటికీ, వాళ్ళ చేష్టలు ఆ గణన యంత్రంలో ఇంకా వుంటాయి.

3. "క్షమించబడిన వ్యక్తి తాలూకు ప్రతికూల ఆలోచనలు మీ మనోమయ కోశ పరిధిలోకి వచ్చి మీకు ప్రతికూల భావాలు ఏర్పడకుండా నిరోధించే ఒక తొడుగును మీ క్షమాపణ మీ చుట్టూ నిర్మిస్తుంది !"

4. "క్షమించినవాడే క్షమింపబడతాడు అన్న నియమం నాలుగోది ! మనం నిజంగా క్షమించిన ప్రతిసారీ మన ఖాతాలో పొదుపుచేసి అవసరమై నపుడు వాడుకుంటాం" అని దాని అర్థం.

5. "క్షమించేవాళ్ళు చెడ్డ జీవితం గడుపుతున్న వారి పూర్ణాత్మలతో సహకరిస్తారు. తమ ఉన్నత ఆలోచనలతో మిగిలిన వాళ్ళని ప్రభావితం చేయడానికి పూర్ణాత్మలు క్షమించే వ్యక్తులను ఉపయోగిస్తారు" అన్నది అయిదవది.

6. "క్షమించటం అనేది మన శరీరంరలో మత్తును కలిగిస్తుంది. దాని వలన మనలో ఉద్విగ్నత చికాకులు, ముప్పు తెచ్చుకునే చర్యలు తయారవటం నిరోధింపబడుతుంది."

❖ ❖ ❖

కానీ ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే క్షమించేశాం గదా అని ఆ వ్యక్తిని గమనించకుండా ఉండటమూ అతను హానిచేసే అవకాశాలను గుర్తించకుండా అజాగ్రత్తగా వుండడము చేయకూడదు. వాళ్ళ సరికాని ప్రవర్తనను నిర్లక్ష్యం చేసి నిదురపోకూడదు.

క్షమించే ప్రతి వ్యక్తీ నిఘా ధోరణిని అభివృద్ధి చేసుకుని, ఆ క్షమాపణ పొందిన వ్యక్తి కదలికలను గమనించాలి.

❖ ❖ ❖

7. "ఏడోది – క్షమించటం మిమ్మల్ని మీ స్వలాభం నుంచీ బయటకు తెచ్చి, మీ ప్రేమా సహనాలను వృద్ధి పొందించటంతో పాటు, మీరు జీవితాన్నీ, వ్యక్తుల్నీ ఉన్నతంగా అర్థం చేసుకోవటంలో సహాయపడుతుంది."

8. "క్షమించటం, మీ కర్మ ఫలితాల సుంకాన్ని తగ్గిస్తుంది. మీరు క్షమించినప్పుడు కర్మఫలం (ఫలితం) అనుభవించేప్పుడు తక్కువ దండనకు గురవుతారు."

9. "మిమ్మల్ని ఇబ్బందికి గురిచేసిన వ్యక్తిపట్ల కోపాన్నీ, అసహ్యాన్నీ భావించిన ప్రతిసారీ, మీ ఇద్దరి మధ్యా ఒక కాలువను నిర్మించబడి, ఆ కుళ్ళు మీలోకి ప్రవహించి మీ ఆరాను కలుషితం చేస్తుంది. చాలా మంది మనుష్యులు ఖచ్చితంగా తాము అసహ్యించుకునే వాళ్ళ లాగానే తయా రవుతారు !"

అసలు సమస్యను కర్మ అధిపతులకు వదలివేయడమనేది మరింత వివేకమైన విషయం ! వాళ్ళు ఒక విషయాన్ని మీకంటె బాగా పరిష్కరించగల రని తెలుసుకోవటమే వివేకం !

కర్మ - స్థాయి

మీ పరిణామ పథంలో మిమ్మల్ని ముందుకు సాగనీయకుండా వుంటే మీరు సౌందర్య సముద్రం తోనూ, జ్ఞానం తోనూ కళల తోనూ చుట్టు ముట్టబడి వున్నప్పటికీ వాటిలో మూత తీయని సీసాలాగా పడి వుంటారు. అటువంటి కర్మ మీ పరిణామంలో అభివృద్ధి చెందడానికి సహాయ పడే శక్తి ప్రవాహం కోసం తెరచుకుని, శక్తిని కూడబెట్టుకోవడాన్ని నిరోధిస్తుంది.

మీకు అద్భుతమైన గురువులు వుండవచ్చు.. మంచి బోధ చేయవచ్చు! కానీ, అది మీ హృదయంలోకి చొచ్చుకునిపోదు. అంతేకాదు, ఎప్పుడైనా ఆ గురువు కానీ, ఆ బోధకానీ మీ స్వీయ ఆసక్తులకు విరుద్ధంగా కానీ, వ్యతిరేకంగా కానీ వుంటే మీరు వాటికి / వారికి చీకటి శత్రువులుగా మారతారు. ఇదేం సూచిస్తుందంటే గతంలో మనుష్యులు ఈ బోధనలు వినకుండా మీరు నిరోధించి అయినా వుండాలి, లేదా వాళ్ళ బోధనల వల్ల వాళ్ళను పీడింపు గురిచేసి వాళ్ళ జీవితాన్ని దుఃఖ భాజనం అయినా చేసి వుండాలి. జన్మ పరంపరల గతంలో మీరు ఏం చేశారో అటువంటి పరిస్థితులలోనే మీరు ప్రవేశపెట్టబడతారు.

ఇక్కడ ఇంకొక విధంగా కూడా జరుగవచ్చు. మీ దుర్గుణాల మూలంగా మీరు ఆ బోధకుడిని లేదా బోధనలకు వ్యతిరేకంగా వాడటానికి చీకటి శక్తులు మిమ్మల్ని ఆక్రమించుకుంటారు.

అటువంటి సందర్భాల్లో, ఆ బోధపట్ల మీ ధోరణి మీ పాత ప్రత్యక్ష దాడి వల్లన కాదు. మీ కుళ్ళిపోయిన జీవితంవల్ల ! మీరు చీకటి శక్తుల చేతిలో కీలుబొమ్మగా మారి మిమ్మల్ని ఉపకరణగా వాడి ఆ బోధనపై దాడి చేయటానికి అనుమతించారు. ఒక్కోసారి రెండు విషయాలూ, ధోరణి, స్వభావం కలిసి వుండి ఆ వ్యక్తిని ద్రోహిగా మారుస్తాయి !

తాము హిప్నాసిస్‌కు గురైనప్పుడు, ఆక్రమించుకోబడినప్పుడు తమ ద్వారా చెడ్డపనులు జరిగితే తమను నిందించటం గానీ, శిక్షించటం గానీ చేయకూడదు అని కొందరు అంటారు. అది సరియైన నిర్ధారణ కాదు. ఒక వ్యక్తి తన గత చర్యలకు, చీకటి శక్తులతో కలసి వుండి వారికి సేవ చేసినందుకు శిక్షింప బడతాడు. మీ యొక్క, ఇతరుల యొక్క పరిణామాన్ని నిలిపివేసే లక్ష్యంతో వున్న చీకటి శక్తుల వలలో మీరు పడటం అనే ఆ చర్యలో దానికి అదే పెద్ద శిక్ష. మీరు అసత్యమాడుతున్నా, దొంగతనం చేస్తున్నా, చంపుతున్నా మోసం చేస్తున్నా, మనుష్యులను అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తున్నా అవన్నీ నిజంగా మీకు శిక్షలు. మీరు పదివేల రూపాయలు దొంగిలిస్తే ఆ నేరం చేయటం ద్వారా మిమ్మల్ని మీరే శిక్షించుకుంటారు. ఆ ఫలితాల వలలో మీకు మీరే చిక్కుకుంటున్నారు.

ఆ బోధను ఏదో రకంగా నిరోధించిన వారు, ఆ బోధ ద్వారా మానవ జాతి, లేదా ఎన్నో రకాలుగా ఆ బోధను సహాయం చేసిన వారిని పీడించినా, తమ గత కర్మల ద్వారా ఆ విధంగా ఆ పాత్ర పోషించవలసి వచ్చినా,

క్రమ క్రమంగా వాళ్ళు వాస్తవాలు గుర్తించి తమ జీవిత విషవలయాలను ఛేదిస్తారు. తరచుగా ఆ గోడును పగులగొట్టుకొనడానికి కొన్ని జన్మలు పడుతుంది.

మనం బోధకుడు, బోధ గురించి మాట్లాడితే చాలామంది మతం గురించి ఆలోచిస్తారు. కానీ సత్యం ఏమిటంటే బోధ అనే జీవిత నియమం, ప్రేమ సూత్రం, సహనం, స్వచ్ఛత, సేవ, ఐక్యత. ఈ నియమం ఏ క్షేత్రంలో అయినా అతిక్రమించబడితే, మీరు నీతికి వ్యతిరేకులుగా మారి నీతి బాహ్యమైన జీవితం గడుపుతారు !

మీ స్వార్థపరత్వం కోసం నియమాలను అతిక్రమిస్తే, మీరు మిమ్మల్ని న్యాయానికి శత్రువుగా తయారు చేసుకుంటారు. ఈ విధంగా మిమ్మల్ని మీరు శిక్షించుకుంటారు.

మీ గత సేవలకు ప్రతిఫలంగా మీకు తమ శీలాన్ని శుద్ధి చేసుకుని, సద్గుణాలను పెంపొందించుకుని తమలోని దివ్య శక్తులను వెలికి తెచ్చుకోవడంలో మనుష్యులకు సహాయపడే స్థితి ఇవ్వబడుతుంది. మీ గత ఉపయోగ కర చర్యలకు బహుకృతిగా ఇటువంటి సేవ మీకు అందివ్వబడింది.

ఒక అధికార క్రతువులోనే బోధకుడు తన అనుచరులతో అంకిత భావంతో కూడిన సేవ, బాధ్యత అనే తాళ్ళతో మిమ్మల్ని మీరు కట్టివేసుకోవడానికి సిద్ధంగా వున్నారు. ఆ రకమైన జీవన విధానం మీ జీవితంలో ఆధ్యాత్మిక సంపదకు మూలం. ఇది మీ కోసం. జీవితం ద్వారా ఇవ్వబడింది. ఈ బహుమతిని వర్ధిల్లచేసే ప్రయత్నం చెయ్యండి. ఎటువంటి బలహీనత, విపత్కర పరిస్థితి మీ నుంచి ఈ బహుమతిని పోగొట్టకుండా చూడండి."

కర్మ మీ సేవామార్గాన్నీ, పరిశీలననూ అవరోధించటమే కాకుండా, మీ అవగాహనను దారితీయగల శ్రమించే శక్తిని కూడా మిమ్మలను చేరకుండా నిరోధిస్తుంది.

మీరు దుర్గుణాలూ, ద్వేషాలూ, అసూయలూ, అపనిందలతో సమయం వృధా చేయకండి ! మిమ్మల్ని మీరు కాల్చుకోవడానికి కట్టెలను పోగు చేసుకోండి !

"ద్రోహుల జన్మ పరంపరను తెలుసుకోగలిగితే ఎంత బాధాకరంగా వాళ్ళు ఆ కర్మ ఋణాలను తీరుస్తారో చూస్తాం" అని ఉపదేశిస్తారు.

కర్మ ఊహాతీతమైన విధాల్లో పనిచేస్తుంది. ఉదాహరణకు గతంలో మీరు ఎవరికైనా అపకారం చేస్తే ఈ జన్మలో మీరు అతనికి సహాయం చెయ్యవలసిన పరిస్థితిలో ఉంటారు. లేకపోతే మీరు అతనికి మంచి సేవకుడి గానో, సహాయకుడుగానో వుంటారు. ఇంకా ఏం చెప్పారంటే – ఉపదేశంలో మీకు ఒకస్థాయి ఇవ్వబడి, మీరు సేవ చేస్తారు ! ఒకవేళ మీరు చేస్తున్న దానిని నమ్మకపోయినా మీరు సేవ చేస్తారు !

ఒక రోజు మా గురువు ఆ మఠంలో శిల్పి, కోశాధికారీ అయిన వ్యక్తిని చూపిస్తూ "ఆయన ఈ మఠాన్ని నిర్మించారు ! ఇంకా ఎన్నిటినో నిర్మించారు ! కానీ, ఆయన ఎన్నడూ ఉపదేశాలను నమ్మలేదు ! ఆయన ఎన్నో విషయాలలో విశ్వాసంతో, స్వచ్ఛంగా వుంటారు. కానీ ఆధ్యాత్మిక పథంపై ఆసక్తి లేదు. ఆయన తన గత కర్మ ఋణాన్ని తీర్చుకోవటం కోసం ఈ పనులన్నీ చేశారు" అని చెప్పారు.

"దాని గురించి ఆయనకు తెలుసా? "

అంతరంలో ఆయనకు తెలుసు ! కానీ, ఆయన మెదడుకి దాని గురించిన ఎరుక ఇంకా లేదు. అతనికి తన పనులలో విశ్వాసం ఉన్నంత కాలమూ అతనిని ఆ స్థితిలో ఉంచి తన కర్మను తీర్చుకునేలా చెయ్యడం నా విధి."

"ఈ మఠంలో ఆయన వుండటం వలన ఉపదేశాల విలువ తగ్గటం కానీ మన నిబద్ధత బలహీనపడటం గానీ జరుగుతుందా?"

"అలా జరగవచ్చు, కొన్ని ప్రమాణాలు లేదా నియమాలు అతని వల్ల ప్రభావితమైతే అది మంచిదే ! ఎందుకంటే, దానివలన అత్యంత బాధ్యతాయుతమైన పనులు ఎవరికి అప్పచెప్పకూడదో అది మనకు తెలుస్తుంది. అంతేకాక కొంతమంది అతనివల్ల ప్రభావితులైతే వాళ్ళలో సందేశానికీ, అంకిత భావానికీ మధ్య అంతర్యుద్ధం మొదలవుతుంది. అటు వంటి యుద్ధాల వల్లనే నిజమైన అంకిత భావం గెలిచి, వ్యక్తీకరించబడు తుంది. వాస్తవంలో అతనేమీ ప్రమాదకర వ్యక్తి కాదు ! ఎందుకంటే తన గత జన్మల బాకీలను ఇప్పుడు తీరుస్తానని హృదయంలో అతనికి తెలుసు !

" అలా అయితే అతను మిగిలిన మార్గాలలో ఎందుకు శిక్షింపబడదు? ఇది అతనికి విరామ కాలం లాగా వుంది."

" గతంలో అతను ఉపదేశానికి వ్యతిరేకంగా పనిచేసినట్లు కన్పిస్తోంది. ఎరుకతో కూడిన లక్ష్యం లేకనే దానివల్ల లబ్ధి పొందాడు. బహుశా అతడు తన కర్మను గత జన్మలోనే చాలావరకు తీర్చేసి వుంటాడు. ఈ జన్మలో, ఆ కర్మ కాస్త ఏమైనా మిగిలి వుంటే దానినంతా తీర్చటానికి దాదాపు సిద్ధమవ టమేకాక మళ్ళీ, ఉపదేశ మార్గంలోకి వచ్చి అవకాశం కోసం చూస్తున్నాడు."

మా గురువు చెప్పిందంతా వాస్తవమేనని నాకు తెలుసు. మా మార్గంలో ఎన్ని ఇబ్బందులు, చిక్కులు వున్నా ఎంత నెమ్మదిగా, అద్భుతంగా ఉపదేశం

ఇవ్వబడ్డానో నేను చూసే వున్నాను. ఎన్నిరకాల సమస్యలూ, ఇబ్బందులూ వున్నా బోధకుడిగా మార్మమూ దానిని నిలిపి వుంచుకోవటమే జీవితంలో మనం పొందే అత్యద్భుత బహుమతి ! మనల్ని ఆరోగ్యం, ఆనందం, సంపద, త్యాగంతో కూడిన సేవలవైపు తీసుకు వెళ్ళేది. బోధ చేయటం (ఉపదేశించుట) మాత్రమే ! అంతేకాదు బోధన అనేది నీ నిజతత్వపు కాంతి ! దీర్ఘ కాలంలో దాని నుంచి ఎవ్వరమూ వేరుగా ఉండలేము !

కొంతమంది మనుష్యులు చాలా జన్మల తరువాత ఇతరులకు తాము చేసిన హానిని గుర్తించి తాము కల్పించిన లోటును పూడ్చటానికి వస్తారు ! ఇంకా కొందరు గతంలో కొందరు వ్యక్తులమధ్య నిర్మించిన అడ్డుగోడలు పగులగొట్టటానికి వస్తారు. ఇంకొంతమంది, గతంలో తాము తమ స్వార్థ పూరిత ఆలోచనలతో తయారుచేసిన నియమాలను మార్చటానికి వస్తారు.

ఒకసారి శాసన నిర్మాణాధికారితో ఒక వ్యక్తి ఇలా అనటం నేను విన్నాను.

"మీ స్వల్పకాలిక లక్ష్యాలను తీర్చటానికి మీరు ఈ చట్టాలు తయారు చేసి మనుష్యుల మీద భారం వేస్తారు. కానీ, ఈ చట్టాలవల్ల మీ పిల్లలు, పిల్లల పిల్లలే ఇబ్బంది పడతారు !"

"సరే, వాళ్ళకి ఇష్టం లేకపోతే, వాళ్ళు ఈ చట్టాలను మళ్ళీ మారుస్తారు."

"గతంలో మీరు చేసిన ఈ చట్టం మార్చటం కోసం మీరే విచారంగా తిరిగి వెనకకు వస్తారని నేను నమ్ముతాను. ఈ పనులను ఆలస్యం లేకుండా చేయటం మంచిది. అలాకాకుండా మీరు ఎక్కువకాలం ఎదురుచూస్తే, మీ స్వీయ శాసనాలను మార్చటం కోసం మీరు మరింత ఎక్కువ శ్రమపడాలి."

మనుష్యులే పనులు చేసేదీ, మళ్ళీ వాటిని చెయ్యనిది కూడా. ఈ చెయ్యక పోవటం అనేది మార్పుచెందటానికీ, కర్మ పద్దు తీర్చటానికీ ఒక అవకాశం !

ఒకసారి మా గురువు – పట్టా తీసుకుని యుక్త వయస్సులో ఉన్న వాళ్ళకి బోధించే పాఠశాలలో పనిచేయబోయే వానితో "నేను నీకు ఈ పట్టాను నువ్వు చేసే పనియొక్క ప్రాముఖ్యతను గుర్తించటం కోసం ఇస్తున్నాను. తరచుగా మనం మన పనికంటే తక్కువ చిన్నవాళ్ళమే ! జాగ్రత్తగా వుండు ! నీ అహంకారం, అతిశయం, స్వలాభాల కోసం నా పని ఏ విలువల కోసం నిలబడుతోందో వాటినీ, ఆ పనినీ ఇబ్బందికి గురిచేయకు. చాలా బలహీనతలు, దుర్గుణాలు నిన్ను పాఠశాల నియమాలను అతిక్రమించటానికి ప్రలోభపెట్టినా, ధైర్యంగా పోరాడి నీ వ్యక్తిత్వపు ఆసక్తులకంటే పని ఉన్నతంగా ఉంటేటట్లు చూడు !"

ఆయన ఈ మాటలు ఎంత శక్తివంతంగా చెప్పారండి ! తరువాత యాభై ఏళ్ళపాటు నేను వాటిని మర్చిపోలేదు ! అంతేకాక మనుష్యులు తమ ఆనందాలు, దురాశ, అసూయ మొదలైన వాటికోసం తమ పనుల ప్రతిష్టను ఎంత దిగజారుస్తారో చాలాసార్లు నేను గుర్తించాను.

మీ స్వీయ ఆసక్తులు, ఆనందాలకన్నా కర్మ నియమం ప్రకారం మీ పని ఎంతో ముఖ్యమైనది. పని అనేది ఒక ప్రమాణం, సేవకు కేంద్రంగా నెలకొల్పబడింది. ఉదాహరణకు, తంత్రితనం, తల్లితనం, నాయకత్వం సాధ్యమైనంత ఉన్నత ప్రమాణాలతో సాకారం చేయబడిన పనులే !

ఒక గురువు వున్న స్థాయే కార్యాలయం ! సైనిక దళం లోనూ, ప్రభుత్వం లోనూ ఉన్న కార్యాలయాలు ఉన్నత నియమాలకు కేంద్రాలు ఒక న్యాయమూర్తి ఉన్నత కార్యాలయమే ! కర్మ ప్రకారం మిమ్మల్ని మీరు ఇబ్బంది పెట్టుకున్నా మీ కార్యాలయాన్ని ఇబ్బంది పెట్టకూడదు !

తమను తాము ఇబ్బంది పెట్టుకునే వాళ్ళకంటె పనికి ద్రోహం చేసే వాళ్ళకు కర్మ తీవ్రంగా వుంటుంది. ఎన్నో బలహీనతలున్నా తమ జీవితాలను పణంగాపెట్టి కార్యాలయాన్ని రక్షించి, వృద్ధిచేసే వాళ్ళకు కర్మ ఎక్కువగా బహుమానాలిస్తుంది.

ఒక పనికి ఎన్నుకోబడిన వ్యక్తి తన ప్రవర్తన, భావాలు, మాటలు, చేతల ద్వారా ఆ కార్యాలయానికి ప్రతినిధిగా ఇమిడి పోవాలి.

కార్యాలయం కొన్ని ప్రమాణాలు, నియమాలు, విధులు, బాధ్యతల వ్యక్తీకరణ ఆ కార్యాలయపు అధిపతి, ఆ కార్యాలయపు చైతన్యాన్ని తన నిండా పుణికి పుచ్చుకుని వుండాలి ! పనికి గౌరవం పెంచే ప్రయత్నంలో ఒక వ్యక్తి తన జీవితాన్ని సైతం మార్చుకుంటాడు !

చాలామంది ఉన్నతమైన పనుల ప్రతినిధులుగా ఉండటానికి సంసిద్ధత చూపరు. కానీ ఒక్కసారి నిజాయితీగా, అవ్యాజంగా తమ జీవితాన్ని అంకితం చేసి ఈ పనియొక్క చైతన్యపు ప్రతినిధిగా వ్యవహరించే ప్రయత్నం చేస్తే, అద్భుతమైన మార్పు అంతరంలో జరుగుతుంది. అది అతనికి తాను తన అంతర్ ప్రకాశపు నీడలో వున్నట్లూ, మానవాతీత చైతన్య అధీనంలో వున్నట్లూ అనిపిస్తుంది.

మీ ప్రకృతిని మార్చుకోవటానికీ, భవిష్యత్ కోసం చక్కటి కర్మను నిర్మించుకోవడానికీ ఒక ఉన్నత కార్యాలయపు ఉద్యోగ నిబద్ధత దగ్గర దారి !

మానవ మెదడులో ఒక భాగం మనం ఎప్పుడూ తెరవని అద్భుతమైన గణన యంత్రం అని మనుష్యులు క్రమంగా అవగాహన చేసుకుంటారు.

మన కర్మల నమోదు ప్రయత్నం. ప్రతి మాటా, ప్రతి చర్యా, ప్రతి అనుభూతి, ప్రతి ఆలోచనా ఆ గణన యంత్రంలోకి విద్యుత్తరంగాలను పంపిస్తే, అవి అక్కడ నమోదు అవుతాయి. ఈ నమోదులు వాటిలోని విషయాలనుబట్టి మానవ జీవితాన్ని జీవిత చక్రాలుగా అదుపు చేస్తాయి.

కర్మ గణన యంత్రంలో నిలిచి వుంటుంది. ప్రతి జన్మలోనూ వ్యక్తి అదృశ్య కర్మ అధీనంలో పుట్టి, పెంచబడతాడు. కర్మ, నిరంతరచర్య, మనిషి తన జీవన విధానం (జీవితం, అనుభూతి, మాటలు, ఆలోచన) ద్వారా భవిష్యత్తుని నిర్మించుకుంటాడు. ఒకసారి కర్మ సిద్ధాంతం అవగాహన అయిన తర్వాత మనుష్యులు ప్రేమలో, గౌరవంతో జీవిస్తూ ఉన్నత జీవితం కోసం పరస్పరం సహాయం చేసుకుంటారు.

కర్మ సిద్ధాంతం ప్రాచీనులచే ఇవ్వబడింది ! **"నువ్వు ఏ విత్తనం వేస్తే ఆ పంటనే కోసుకుంటావు"**. ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ప్రాథమిక పాఠశాల నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకూ ఈ విషయం నేర్పబడాలి. ఈ నియమాన్ని మనం ఎంత బాగా అర్థం చేసుకుంటే, భూమి మీద మన జీవితం అంత బాగుంటుంది.

కర్మ సిద్ధాంతం అంటే ఒక చర్య ! దానికి చెందిన ప్రతి చర్యల నియమము. భూమి మీద జీవితం ఈ నియమంతోనే నిర్మించబడుతుంది. ఈ నియమాన్ని ఎవరైనా తమ జీవితాన్ని ఆశీర్వాదంగా ఉండటానికి ఉపయోగించుకోవచ్చు లేదా ఈ నియమాన్ని నిర్లక్ష్యం చేసి బాధలు, ఇబ్బందులతో కూడిన జీవితానికి సిద్ధం కావచ్చు !

మనం చరిత్రను జాగ్రత్తగా చదివితే, ఈ నియమం వ్యక్తిపరంగానే కాకుండా, జాతులు, గోళాలు స్థాయిలో కూడా ఎలా పనిచేస్తుందో చూడగలం.

స్వార్థం, అహంకారం, వంచన, విభజన, హత్య, అన్యాయం వంటి వాటిలో జీవిస్తే ఆనందంలేని, బాధ, ఇబ్బందులతో కూడిన జీవితాన్ని తెస్తాయి. ఇబ్బందులకు గురిచేయని ప్రేమ, సంతోషం, సేవ, సత్యసంధత, మంచితనం, చక్కదనాలతో జీవించటం మానసిక, ఆధ్యాత్మిక శిఖరాన్ని సృష్టిస్తుంది. మన గ్రహం యొక్క జీవం అనేది గతంలో వ్యక్తులు గానూ, జాతులు గానూ ఎలా జీవించాం అన్న దాని వ్యక్తీకరణ !

మన విశ్వవిద్యాలయాలు కొన్నిటిలో వివిధ రంగాల్లో ప్రత్యేక పరిశోధనలు జరుగుతుంటాయి. కానీ వాటిలో ఎవరికీ ఇబ్బందులకూ, బాధలకూ, యుద్ధాలకూ, నేరాలకూ, ప్రకృతి వైపరీత్యాలకూ, అతిగా వ్యాపించిన లంచ గొండితనానికీ కారణాన్ని పరిశోధించే రంగం లేకపోవటం ఆసక్తికరమైన విషయం. అటువంటి పరిశోధన జరిగితే దాని ఫలితం ఏమిటో చూడడం అనేది ఆసక్తిదాయకం. ఇప్పటికిప్పుడు అన్ని వనరులూ మన చేతుల్లోనే ఉన్నాయి కదా !

మానవజాతి ఈ గ్రహాన్ని ఆనందోత్సాహాల నిలయంగా మార్పు చెందించాలనే నిర్ణయం తీసుకోదా?

మనకు అన్ని రకాల సాంకేతిక పరిజ్ఞానం ఉంది ! లేనిదల్లా సరియైన మానవ సంబంధాలు విశ్వం తోనూ, దాని మూలంతోనూ లేకపోవడమే !

కారణం - కర్మ

ఒక కారణం అనేది దాని వ్యతిరేకతల వలనే ఉనికిలోకి వస్తుందనీ, ఆ వ్యతిరేకతలతో అది ఒక పరిణామాన్ని సృష్టిస్తుందనీ కాలరహిత వివేకంలో మనం నేర్చుకుంటాం ! ఈ నియమము కేవలం విజ్ఞాన తత్వశాస్త్రాలలోనే కానీ, మానవుడు పాటుపడే ఏడు క్షేత్రాల్లోనూ వర్తిస్తుంది.

మనుష్యులు కారణం గురించి ఆలోచిస్తారు. కానీ, ఆ కారణానికి దారితీసిన దాని వ్యతిరేకతను మరచిపోతారు. ప్రపంచంలోకి ఈ కారణ భూతమైన చర్యలు వాటి వ్యతిరేకతల వల్ల ఉనికిలోకి వస్తాయి. అవి అప్పుడు పరిణామాలను సృష్టిస్తాయి. ఈ వ్యతిరేకతలు పరస్పరం వైరంతో వుండవు. కానీ అనుకూల, ప్రతికూల దారాల లాగా మీ బ్యాటరీని కారణ, పరిణామ ఫలితాలు ఇచ్చేటట్టు పనిచేయిస్తాయి !

వ్యతిరేకతల జత దాటి వెళ్ళడం గురించి ఉపదేశించబడేటప్పుడు ఈ త్రికోణం ముక్త స్థితిలోని మానవ ఆత్మ యొక్క స్వేచ్ఛను నియంత్రించని ఉనికి స్థాయిని గురించి చెప్తుంది !

మహా ఎలుగుబంటిని వ్యతిరేకతలు గానూ, ఏడూ సౌర కుటుంబాలను సృష్టించిన కృత్తికా నక్షత్రము గానూ ఉపదేశం సూచిస్తుంది ! ఇది పరిణామము ఈ పరిణామం గురించి మనకు అతి తక్కువగా మాత్రమే తెలుసు ! ఈ మహా ఎలుగుబంటి నుంచి వచ్చిన ఋషి కృత్తికా నక్షత్రము తోనూ భూలోకంపై అవతరించిన దేవుని మాటతోనూ త్రిభుజంగా ఏర్పడితే అప్పుడు కర్మను గురించిన రహస్యాలన్నీ విప్పబడతాయని టిబెట్ గురువు సూచించారు !

సూర్యుని నుంచి అవతరించిన దేవుని కర్మ అతిశక్తివంతమైన నక్షత్ర సముదాయాలను తన మూడంచెల వ్యక్తిత్వపు వాహకాలుగా ఉపయోగించే ఒక అతి ప్రత్యేక పురుషుని దగ్గర దాగి వుంది !

మనుష్యులు కర్మ అనేది ఈ త్రికోణ నియమపు ఫలితం !

మనుష్యులలో కూడా మనకు ఈ రకమైన త్రిభుజమే వుంది ! మనకూ మహా ఎలుగుబంటి తలంలో ఏడు కేంద్రాలూ, కృత్తికా నక్షత్రం సూక్ష్మ శరీరంలోని ఏడు కేంద్రాలూ, వీటి ఫలితంగా ఏడు సూర్య కుటుంబాలూ, ఇంకా మన కర్మ ఫలితంగా 777 జన్మలు !

777 జన్మల గురించి టిబెట్ గురువు మాట్లాడుతూ “777 జన్మలు గడచిన తరువాత ఒక మనిషి ఉపదేశ ద్వారం గుండా వెళ్ళి క్లుప్తమైన సంధానాత్మక ప్రక్రియలోగానీ, లేకపోతే మొదటి రెండు సమావేశ ప్రాంతాల్లోనూ అనుభవాల సారాన్ని స్వీకరించి జ్ఞానాన్ని వివేకంగా రూపాంతరం చెందించుకుని, విషయాల నీడలను వాటి అసలైన శక్తిగా చూడగల.. క్రింద తనను బంధించిన అన్ని రూపాల నుంచి అంతిమ ముక్తి సాధించే చివరి దశకి చేరతాడు !

కమలపు రేకులు విచ్చుకోవటం అనేది మానవ ఆత్మ తీసుకున్న జన్మలు పొందిన అనుభవాలు, జ్ఞానంతో అనుసంధించబడి వుంటుంది.

ఉదాహరణకు మన కలశంలో క్రింద వున్న రేకులు విచ్చుకోటానికి (చైతన్యపరచుకోవటానికి) 700 జన్మలు అవసరమవుతాయని మనకు చెప్పారు. తరువాత రెండవ వలయం రేకులు, ప్రేమ రేకులు విచ్చుకోటానికి 70 జన్మలు. ఆ తరువాత 7 జన్మలు త్యాగానికి చెందిన రేకులు. “రెండు బాహ్య వలయాల రేకులు సంభావ్య అనుచరునిగా, చైతన్యంలో క్రొత్త ప్రత్యేక చర్యతో మనో శరీరం చైతన్యవంతమై ఉత్తేజం పొంది, త్యాగానికి చెందిన రెండు రేకులు అనుసంధించబడి ఒక్కటే అతి ముఖ్యమైన దానికి ఎరుకలోకి తెచ్చి విచ్చుకుంటుంది,” అని టిబెట్ గురువులు చెపుతారు !

మనం జాతి కర్మను గురించి మాట్లాడుకునేటప్పుడు, ఆ జాతిలో జన్మించిన వివిధ అంశాలను అవి పరిగణనలోకి తీసుకున్నారు !

జాతులన్నీ ఒకేవిధమైన అంశాలతో ఏర్పడవు. అది చిన్నపాయలన్నీ చేరి సంపూర్ణమైన నదిగా మారినట్లు వాస్తవం అనేది అనేక మానవ అంశాల మిశ్రమం !

ప్రతిజాతీ ప్రతివారూ భౌతిక, ఉద్వేగ, మానసిక మూడు తలాల్లో పరస్పరం శత్రువులైన వారితోనూ అంతేకాక తమకూ, విడిపోవాలని చేసే వారికీ ఆజ్యం పోసే వారికీ మధ్య చర్చలు జరిపే అంశాలలోనూ తయారవు తుంది. ప్రతి దేశమూ, జాతి మొత్తం మానవజాతీ దీనికి ఉదాహరణ ! కనుక ఒక దేశపు కర్మ రెండు విరుద్ధ శక్తుల, రెండు అంశాల జోక్యం ! మానవజాతి విషయంలో కూడా అదే సత్యం !

ఇటువంటి క్లిష్ట పరిస్థితి నుంచి విడుదల లేదా స్వేచ్ఛను కలుగజేసేది అయిదవ కారణాంశం ! ఇది మన ఆత్మకు చెందిన కారణాంశం ! మతాలూ, మూఢ విశ్వాసాలూ, మత గ్రంథాల గురించి నేను చెప్పటం లేదు ! ఈ అయిదవ అంశం మిగిలిన నాలుగు అంశాలనూ ఒక లక్ష్యం కోసం ఉపయోగించి, ఈ నాలుగు అంశాల జీవిత లక్ష్యాన్ని నెరవేర్చే దశకు చేర్చుతుంది !

అయితే, ఆ కారణాంశం ఏమిటి? అది వ్యక్తి జీవిత లక్ష్యాన్ని గుర్తించటం.

మన జీవితాన్ని నడపవలసింది కర్మ కాదు. కానీ, మన జీవిత లక్ష్యం గ్రహం యొక్క జీవితాన్ని నడపాలి !

కారణమూ, పరిణామమూ ద్వంద్వాలుగా కనిపిస్తాయి. కానీ వాస్తవంలో ఈ సూత్రత్రయం మీద ఆధారపడి వుంది. మనకు వ్యతిరేకతను ఉత్పత్తిచేయని పరిణామం సంభవింప చేయగల కారణం వుంది.

ఉదాహరణకు శక్తి అనేది పదార్థం లేకుండానే పరిణామాన్ని తయారుచేస్తుంది. ఇచ్ఛాశక్తి అనేది ఏ వాహకమూ లేకుండానే పరిణామాన్ని తీసుకువస్తుంది. మానసిక పదార్థం లేకుండా ఒక అభిప్రాయం పరిణామాన్ని తేలేదు. కనుక మనకు మూడు ఉండాలి. కారణమూ, పదార్థమూ పరిణామం !

మన కర్మ మన భవిష్యత్తుకు కారణం ! మన భవిష్యత్తు మన చర్యలు ఆలోచనలు, అనుభూతుల ద్వారా పనిచేసే కర్మ పరిణామం. ఇవి లేకుండా కర్మ ఏర్పడదు.

కర్మ లేకుండా చెయ్యాలంటే మనం ఆలోచనలు, అనుభూతిక క్రియలను అధిగమించాలి. నిర్వాణంలో ప్రవేశించటం అంటే అదే !

ఇతరులకు, ఇతరుల కోసం మనం చేసే పనులు మాత్రమే కర్మను సృష్టించవు. ఇతరులకు ఇతరుల కోసం మనం చెయ్యని పనులు కూడా కర్మను సృష్టిస్తాయి.

ఎప్పుడూ మనందరమూ మన స్వీయ ఆసక్తులలో పడి మన పొరుగు వారిని కాంతివంతమూ వారి జీవితాలను సంపన్నవంతం చేయకపోతే; వాళ్ళు క్రమంగా అంధకారం మరి పేదరికాలు ఆయుధాలుగా మనపై దాడి చేస్తాయి. అప్పుడు మనం వారి చర్యలను నిందిస్తాం !

కర్మ అనేది మన క్రియల, నిష్క్రియల ఫలితం !

చాలా దేశాలు ప్రపంచానికి వాటి జోక్యపు ఆవశ్యకత వున్నా స్పష్టమైన తటస్థతను ఎంచుకుని కర్మను సృష్టిస్తాయి.

నేను కష్టపడి చెప్తున్నదంతా నా స్వీయ పరిశోధన. వ్యక్తులు, సమూహాలు, దేశాల మధ్య బంధాలను ప్రత్యక్షీకరించే సూత్రాలు, నియమాలను, భౌతిక, ప్రాణమయ, మానసిక జీవితాలను జీవిత లక్ష్యానికి మధ్య ఉండే సంబంధాన్నీ అధ్యయనం చెయ్యడమే నా పరిశోధన ! ఎలా అయితే ప్రతి విత్తనమూ తనదైన రీతిలో తెరుచుకుని ఎదుగుతుందో, అలానే జీవితం మనని అంతి లక్ష్యం వైపు నడిపిస్తుందని నేను అనుకుంటాను !

ఒక విషయం సాధించబడే నియమాలూ, సూత్రాలూ, పద్ధతి పరిశీలించే ప్రయత్నం చేశాను నేను !

కర్మ - ఇతర లోకాలు

ఇతర లోకాలు అంటే ఏమిటి? మనకు ఈ భూమి, భూగోళం వుంది. భూగోళం చుట్టూ దాని ఆకాశ శరీరం అనబడే విద్యుదయస్కాంత క్షేత్రం వుంది. ఈ విద్యుదయస్కాంత క్షేత్రం ఏం చేస్తుంది? అది సూర్యకుటుంబం నుంచీ, ఇంకా నక్షత్ర వీధుల (గెలాక్సీలు) నుంచీ సామర్థ్యాలను గ్రహించి, శుద్ధిచేసి, సరిచేసి గ్రహములో ముఖ్య భాగానికి అందిస్తుంది. సూర్యునిలో పెంపుదలనూ, అభివృద్ధినీ, వివేకాన్నీ, మేధస్సునూ, కాంతినీ సృష్టించే ఎన్నో సామర్థ్యాలు ఉన్నాయి. ఇవన్నీ సూర్యుని నుండే వస్తాయి. ఆకాశ శరీరం మన గ్రహపు ప్రవేశ కేంద్రము. మీ ప్రాణమయ శరీరం విషయంలో కూడా ఇంతే. మీ ప్రాణమయ శరీరం శక్తిని గ్రహించి దానిని భౌతిక శరీ రానికి పంపుతుంది. మీకు గానీ ప్రాణమయ శరీరం లేకపోతే మీ శరీరం లోకి శక్తిని పంపే వ్యవస్థే వుండదు.

మీ అందరికీ సూక్ష్మ శరీరం వుంది. "భౌతిక దేహానికి వచ్చే అనారోగ్యాలలో చాలావాటికి సూక్ష్మ శరీరంలోని అలజడి ఫలితం అని భవిష్యత్తులో

మనుష్యులు తెలుసుకుంటారు"అని సూక్ష్మ శరీరం గురించి చెపుతూ గొప్ప బోధకులు అన్నారు. మీకూ, మీ గ్రహానికీ, జీవంతో వున్న దేనికైనా సూక్ష్మ శరీరం ఎంతో ముఖ్యమైనది. కనీసం ఒక ఆకుకు కూడా సూక్ష్మ శరీరం వుంటుంది. ఉదాహరణకు, కిర్లియన్ ఫోటోగ్రఫీ ద్వారా ఆకుల విద్యుదయస్కాంత క్షేత్రాలు ఫోటో తీసినప్పుడు వాటిలో కొన్ని ఆరోగ్యం గానూ, కొన్ని అనారోగ్యకరం గానూ వున్నట్లు చూశాం. సూక్ష్మ శరీరం ఆరోగ్యంగా లేకపోతే దాని భౌతిక భాగం కూడా ఆరోగ్యంగా వుండదు.

సూక్ష్మ శరీరంలో ఎన్నో కేంద్రాలు వుంటాయి. భూగోళంపై ఎన్నో శక్తి కేంద్రాలు, శక్తి సుడులు (తుఫానులాగా శక్తి వర్షించబడే స్థలం) నిజానికి ఏడు కేంద్రాలు, ఎన్నో చిన్న కేంద్రాలు వున్నాయి ! ఈ కేంద్రాలు సూక్ష్మ తత్వాలతో నిర్మించబడ్డాయి. ఈ ఆకాశగోళంలో నివసించే తత్వాలు సామూహిక నిర్మాణ కేంద్రాలు. వాటిలో కొన్ని తలలోని కేంద్రాన్ని నిర్మిస్తాయి. ఇవన్నీ కేంద్రాలు, అయితే ఈ ఆకాశ కేంద్రాలు గ్రహం యొక్క ఆకాశ శరీరంలోని చిన్న జీవ భాగాలతో తయారు చేయబడ్డాయి.

ఆకాశ తలంలో చాలా ఎక్కువ మానవ ఉనికి ఉంది. మనుష్యులు తమ భౌతిక శరీరం వదలినప్పుడు, కొంతమంది సూటిగా అక్కడకు వెళతారు. ఆత్మహత్య చేసుకున్నవారు, హఠాత్తుగా మరణించినవారు, హత్యచేయబడిన వారు ఎక్కువగా ఆకాశతలంలోకి వెళ్తారు. తెలుసుకోవలసిన ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే ఈ ఆకాశ తలంలోని ప్రజలలో ఒక భాగం.. గర్భ స్రావాలవల్ల ఏర్పడిన పిల్లలు ! గర్భస్రావం చేయించుకున్న వారికి ఇది చాలా చెడ్డవార్త. ఈ పిల్లలు అక్కడ డెబ్భై, ఎనభై, తొంభై సంవత్సరాలపాటు అతుక్కుని వుండిపోతారు.

కర్మ మీ చేతల, ఉద్వేగాల, ఆలోచనల ఫలితాలను నిర్ణయించే శక్తి, నియమం ! అది ఎంతో క్లిష్టమైన నియమం ! అంతేగాక విశ్వగణన యంత్రపు మొదటి కార్యక్రమం. అది చాలా పెద్ద కార్యక్రమం కానీ, అతి సూక్ష్మ వివరణలతో వుంటుంది. అది చాలా అభివృద్ధి చెందింది. ఏ చిన్న విషయాన్నీ వదిలిపెట్టదు. మీ భావాలు, ఉద్వేగాలు చేతలు కలసి కాంతిలో ప్రేమ సౌందర్యాలలో నిండకపోతే మీరు శరీరం వదిలిపెట్టినప్పుడు మీరు ఆకాశ తలంలోకి వెళతారు. అక్కడ ఏం చేస్తారు? మీరు నిజంగా అక్కడ అతుక్కు పోతారు: అక్కడ ఏమీ చెయ్యలేరు. మనం భౌతిక తలంలో ప్రారంభించని దేనినీ సూక్ష్మ శరీరంలోనూ, ప్రాణమయ శరీరంలోనూ, మనోమయ శరీరంలోనూ చెయ్యలేము. మీరు భౌతిక తలంలో ప్రారంభించిన ఏ పనయినా ఇతర లోకాల్లో మీరు కొనసాగించవచ్చు.. మీరు ఒక స్థాయి వరకు ఎరుకను పొందితే !

కర్మ మూడు సామర్థ్యాల్లో అలజడికి కారణమౌతుంది. మీరు ప్రేమ, కాంతి సౌందర్య నియమాల్లో అలజడి సృష్టిస్తే వెనుకకు తిరిగి రావలసి ఉంటుంది. ఎన్ని కోట్లసార్లు ప్రేమ నియమానికి వ్యతిరేకంగా చరించారో ఊహించుకోండి. మీరు అసహ్యాన్ని భావించిన వెంటనే ప్రేమకు ప్రతికూల మౌతారు. మీకు స్వార్థపూరితమైన, వేరు చేసే తత్వం లేదా ప్రేమకు వ్యతి రేకంగా ఎన్నో దుర్గుణాలు వుంటే మీరు విశ్వనియమాలైన కాంతి, ప్రేమ, సౌందర్య నియమాలలో అలజడి కలిగించారు. కనుక మీరు వెనుకకు తిరిగి రావలసి వుంటుంది.

ఈ గ్రహం పెద్ద పాఠశాల ! మనం పరిపూర్ణులుగా మారటానికి భగవంతుడు ఈ పాఠశాలను సృష్టించాడు. పరిపూర్ణత్వం పొందేది ఎలా? మన పనులనూ, ఉద్వేగాలనూ ఆలోచనల ఫలితాలనూ పరిశీలించటం

ద్వారా. మన చర్యల ఫలితాలను చూడకపోతే మనం ఎప్పటికీ అభివృద్ధి చెందం. ఇతర లోకాలు అద్దాలలాంటివి ! ఆ అద్దంలో మనం ఈ భౌతిక తలంమీద ఎలా జీవించామో, ఖచ్చితంగా అదే చూస్తాం. సాధారణంగా ఇతర లోకాల్లో దేనినీ మార్చలేదు. ఏ క్రొత్త విషయాన్నీ మొదలు పెట్టలేరు. కాకపోతే కొన్నిసార్లు ఎప్పుడైనా ఓ క్షణం మెలకువలు తెచ్చుకుని తాము భూమి మీద చేసిన పనుల ఫలితాలను చూస్తే తప్ప !

ఐదు రకాల వ్యక్తులు ప్రయాణం చేస్తారు. మనోతలమంతా ప్రయా ణించి పిపినికాయ (పట్టు పురుగు ఉండేది) లాగా వెనుకకు తిరిగి వచ్చే వాళ్ళు ఉంటారు. జరుగుతున్న వాటిపట్ల వాళ్ళకు ఎరుకలేదు. మానవ జాతిలో దాదాపు ఎనభై శాతం ఆ స్థాయిలో వున్నారు. వాళ్ళు చస్తారు, వీళ్ళు చచ్చారు. అక్కడ ఏ మాత్రం చైతన్యమూ లేదు. వాళ్ళు ఆకాశతలంలోకి అనుభూతిక తలంలోకి, మానసిక తలంలోకి వెళ్లారు. ఆ నియమం వారిని వెనుకకు పంపిస్తుంది. దానివలన భూమిమీద ఎరుక పొందుతారు. మీరు భూమిమీద రెండు శాతం ఎరుకను పొందితే ఇతర లోకాల్లోనూ రెండు శాతమే ఎరుక పొందుతారు. అది భౌతికతలం మీద మీ జీవితంపై ఆధారపడి వుంటుంది. మీరు ఇతర లోకాల్లో కాంతిని పొందలేరు. ఇతర లోకాల్లో అధిపతిగా అవలేరు. మీ పరిణామాన్ని ఇతర లోకాల్లో కొనసాగించలేరు. మీ పరిణామం కేవలం భౌతిక తలం మీదే కొనసాగుతుంది.

రెండోరకం వాళ్ళు ఇతర లోకాల్లో ప్రయాణించేటప్పుడు ఈ తలాల్లో క్షణకాలం పాటు ఎరుక పొందేవారు. ఆ క్షణంలో వాళ్ళు తమ చర్యల, మాటల, ఆలోచనల ఫలితాలను చూస్తారు. నరకం అంటే అదే ! ఉదాహరణకు మీరు ఒక పనిచేసి ఎంతో ఆనందంగా వుంటారు. కానీ ఆకాశతలంలో మీరు ఎన్ని నియమాలలో అలజడి లేపారో, ఎంతమందికి

కీడు చేశారో చూస్తారు. దానిని మీరు ఇక్కడ చూడలేరు. ఉదాహరణకు మీరొక బాణాన్ని సంధిస్తే అది పొలాల్లోకి దూసుకుపోయిందనుకోండి. అది ఎన్ని కీటకాలను చంపింది, ఎన్ని పూలను తెంపింది, ఎన్ని మొక్కలను నాశనం చేసింది? క్రమంగా అది ఎక్కడికో చేరుతుంది. ఇక అది పూర్తయింది అని మీరు అనుకుంటారు. కానీ మీ మాటలూ, చేతలూ, ఆలోచనలూ హానికరం గానీ వినాశకరమైనవి గానీ అయితే నిరంతరం నష్టం కలిగిస్తూనే ఉంటాయి. చైతన్యం పొందిన వ్యక్తి ఇతర లోకాల్లో తన చర్యల ఫలితాలను చూస్తాడు.

ఎరుకతో జీవించటం అంటే మీరు చేస్తున్న వాటి ఫలితం ఏమిటో తెలుసుకోవటం. అది ఎంతో ముఖ్యమైనది, కానీ మనుష్యులు అరుదుగా ఎరుకతో జీవిస్తారు. వాళ్ళు అప్రయత్నంగా పనులు చేస్తారు, అనుభూతి పొందుతారు, ఆలోచిస్తారు, తమ చర్యల ఫలితమేమిటో తెలుసుకోకుండానే జీవిస్తారు. వాళ్ళ చర్యల ఫలితం ఎంతో మందికి, ఎన్నో నియమాలకూ, ఎన్నో సూత్రాలకూ, ఎన్నో ప్రమాణాలకూ అలజడి కలిగిస్తుంది. కానీ వాళ్ళు తాము చిన్న అబద్ధం చెపుతున్నామనో, కొద్దిపాటి మోసమే గదా చేసింది అనో అనుకుంటారు. ఇక్కడ మీరు చెప్పిన అబద్ధం ఇతర లోకాల్లోకి నిజంలాగా చేరి అక్కడ అనూహ్యంగా పెరిగి ఒక రాక్షసిలా మారుతుంది. అది మనోతలాన్ని చేరినప్పుడు ఈ నియమము దానిని వెనుకకు తరుము తుంది. అప్పుడు మీరు ఏదోరకంగా నొప్పికీ, బాధకూ గురవుతారు.

మూడవ రకం, ఎరుక పొందిన వాళ్ళు. వాళ్ళు డెబ్బై శాతం ఎరుక పొందారు. వాళ్ళు నిద్రించిన లేదా మరణించిన వెంటనే ఆకాశతలంలో సూక్ష్మ తలంలో మనోతలలో వుంటారు. వాళ్ళకు ఏం జరుగుతుంది? వాళ్ళు ఆకాశతలాన్ని దర్శించి అక్కడ అనేక శాస్త్రాలు – కారణ, పరిణామ

శాస్త్రం జరుగుతున్న విషయాల కారణం జరిగిన విషయాల పరిణామం నేర్చుకుంటారు. ఇది విజ్ఞాన శాస్త్రం. విజ్ఞానం – కారణం పరిణామాల గురించి తెలుసుకుని మీ జీవితాన్ని ఒక పరిణామంగా కాక కారణంగా వుండగలిగేటట్లు కార్యక్రమం రూపొందించుకోవటం.

ఎరుక పొందిన ఆత్మ సూక్ష్మ తలాల్లోకి వెళ్ళి అతి గొప్ప విషయాలు నేర్చుకుంటుంది. సూత్రాలూ, నియమాలూ చర్యలూ జరుగుతూ వుండే అతి ఉన్నత విశ్వవిద్యాలయం సూక్ష్మలోకం ! కానీ అక్కడ నిద్రపోవటం వల్ల మీకే ఉపయోగమూ ఉండదు. మీరు విమానం ఎక్కి నిద్రపోయి ఏమీ చూడకుండా లేదా ఏ అనుభూతీ పొందకుండా తిరిగి రావటం లాంటిది.

ఎరుక పొందిన ఆత్మ మనోతలంలోకి కూడా ప్రవేశించి ఆశ్రమాలూ, సమూహాలూ అద్భుతమైన శాస్త్రవేత్తలూ, విశ్వనియమాలూ వర్తించే విధానమూ ప్రతిదీ ఉనికిలోకి వచ్చిన కారణమూ, ఒక చిన్న ఆకు నుండి కీటకాలుగా కోతిగా, మానవునిగా, విశ్వంగా పరిణామం చెందిన తీరూ చూస్తుంది.

ఇతర లోకాల్లో ఎరుక పొందిన వాళ్ళు యాత్రచేసి చాలా విషయాలు నేర్చుకుంటారు కనుక మేధావులుగా తిరిగి వస్తారు. అతను ఇతర లోకాల్లోని ఏదో ఒక తలంలో ముప్పై ఏళ్ళపాటు వుంటే, ఆ ముప్పై ఏళ్ళు భూమి మీద మూడువేల సంవత్సరాలతో సమానం. ఉన్నత తలాల్లో నేర్చుకోవడం చాలా వేగం. ఉదాహరణకు మీకొక కల వుంది. అప్పుడు సమయం తొమ్మిది ముప్ఫై అని చెప్పి మీరు నిద్రపోతారు. మీరు తొమ్మిది ముప్ఫై రెండుకు నిద్రలేస్తారు. మీరు రెండు నిమిషాలు కలగనవచ్చు. అక్కడ కాలం, ప్రదేశం వుండవు. ఆకాశతలంలో భౌతిక తలం కంటే సమయం వేగంగా వుంటుంది. కానీ ఆకాశతలం కంటే అనుభూతి తలంలో కాలం మరింత వేగంగా

వుంటే, మనోతలంలో కాలం అనుభూతిక ఉద్వేగ తలం కంటె వేగంగా వుంటుంది. మీ కల కనుక మనోతలంలో వుంటే మీ కలలో మీరు దాదాపు మూడువందల సంవత్సరాలను దాటుతారు. అదే అనుభూతిక తలంలో వుంటే ముప్పై సంవత్సరాలకు చెందిన కలను, ఆకాశతలంలో అయితే పది సంవత్సరాల విషయాన్ని ఆ కలలో పొందుపరచగలరు. ఈ లెక్కలు కేవలం సంజ్ఞలు. మీరు ఉన్నతంగా వెళ్ళేకొద్దీ మీ వేగం పెరుగుతుంది, కాల రహిత స్థితి సంభవిస్తుంది. ఇంకా వుంది అక్కడ, కానీ మీరు ఉన్నత తలాల్లో వున్నప్పుడు అక్కడ కాలం దాదాపు వుండదు (లేదు).

నాలుగవ రకం మనుష్యులు ఉన్నత లోకాలకు గానీ, ఉన్నత లోకాలను దాటిగానీ వెళ్ళి తిరిగి రానివారు. వాళ్ళ కర్మ తీరింది, వాళ్ళ బంధాలు, బాధ్యతలూ తీరాయి. వాళ్ళు స్వచ్ఛతను పొంది చిన్నపిల్లలుండే గదిలాటి మీ గృహానికి వీడ్కోలు చెప్పారు. వాళ్ళ పరిణితికి ఈ చిన్న పిల్లలుండే చోటు ఏమాత్రం ఉపయోగపడదు కనుక వాళ్ళు ఎప్పుడూ వెనుకకు రారు. వాళ్ళకు ఇతర గ్రహాలు, ఇతర విశ్వవిద్యాలయాలు, ఇతర నక్షత్ర వీధులు అవసరం. అక్కడకు వెళ్ళి "ఓ స్వీయ బహిర్గతమైన నిన్ను నాతో బహిర్గతం చెయ్యి" అన్న విషయం నేర్చుకుని, వాస్తవీకరించుకుంటారు.

ఈ విద్యాలయాలు, దర్శనాలు అనీ **ఆ దైవం మీరే** అని క్రమంగా గుర్తించి, వాస్తవీకరించుకోవటంలో మీకు సహాయపడతాయి. మీరు ఈ శరీరంకాదు, ఒక నలభై, ఏభై ఏళ్ళ తర్వాత మిమ్మల్ని పూడ్చటమో, కాల్చటమో చూస్తారు. అక్కడితో అది ముగుస్తుంది. మీరు మళ్ళీ పసిపాపగా తిరిగి వస్తారు.

ఐదవరకం మనుష్యులు ఉన్నత లోకాలకు వెళ్ళి ఒక ప్రత్యేకమైన పనిమీద తిరిగివచ్చేవారు. అయితే వాళ్ళను భూమి మీదకు తెచ్చేది కర్మ కాదు. వాళ్ళ కార్యభారం వాళ్ళను వెనుకకు తెచ్చింది.

మిమ్మల్ని వెనుకకు తీసుకు వచ్చే విషయాలు మూడు అవి: కర్మ, కార్యం, బాధ్యత ! అంటే మీరు తప్పించుకోలేనిదీ, బలవంతంగా రావలసి వచ్చేది. కార్యం అంటే మీరు భూమి మీద మనుష్యులను చూసి "నేను మళ్ళీ ఇంకొకసారి వెళ్ళి వాళ్ళపై గొప్ప కాంతిని ప్రసరిస్తాను. ఇంకొక్కసారి అక్కడకు వెళ్ళి వాళ్ళకు ఉదాహరణలా నిలుస్తాను. ఒకసారి వెనుకకు వెళ్ళి వాళ్ళను వినాశనం నుంచి కాపాడతాను" అనుకుంటారు. ఉదాహరణకు అట్లేషియన్ల కాలంలో భూకంపంలో అగ్ని రగుల్కుని అట్లాంటిస్ మొత్తం ముక్కలైపోతున్న సమయంలో, ఒక గొప్ప వ్యక్తి వచ్చి కొంతమంది ప్రజలను పోగుచేసి వాళ్ళను హిమాలయాలకు తీసుకువెళ్ళాడు. అతనికి రావలసిన అవసరం లేదు. కానీ అతని ప్రేమా బాధ్యతలవల్ల, ఉన్నత శక్తులు అతనికి అప్పగించిన కార్యంవల్ల అతను తిరిగి వచ్చారు.

ఉదాహరణకు మీరు ఉన్నత లోకాల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మీరు విశ్వంలో విశ్వ ధర్మాల బాధ్యతలో వున్నారు. అపుడు మీ అధిపతి మీతో "క్రిందికి వెళ్ళి, ఓడను నిర్మించి, కొన్ని కోట్లమందిని జలప్రళయం నుంచి రక్షించి హిమాలయాలకు తీసుకు వెళ్ళమని చెపుతారు. ఇదొక కార్యం.

ఈ కార్యం మీకు ఉన్నత శక్తులచే అప్పజెప్పబడింది. బాధ్యత అనేది నువ్వు భావించవలసింది. కర్మ నియమం మీరు విత్తుకున్న ఫలాలే కోసు కునేటట్లు చేస్తుంది.

మీరు భౌతికతలంపై వున్నప్పుడు మూడు రకాల పొరపాట్లు చేస్తారు. వీటినే మతం పాపాలు అంటుంది. మనం దానిని కర్మ అంటాం. కర్మ అంటే ఎప్పుడూ ప్రతిచర్యను ఉత్పత్తిచేసే చర్య. ఆ మూడు రకాల పొరపాట్లు ఏవంటే, ఆలోచనలో పొరపాటు. భావాలలో పొరపాట్లు, మాటలలో పొరపాట్లు, చర్యలలో పొరపాట్లు. ఆలోచన మాట, అనుభూతి, చర్య లేకుండా ఏదీ చలించదు నేను మాట్లాడుతున్నప్పుడు ఈ మాటలు విశ్వమంతా ప్రయాణించి విశ్వంలో ఒక ఫలితాన్ని సృష్టిస్తున్నాయి. మీరు కొన్ని ఫలితాలను స్వీకరించినప్పుడు మీరు కూడా కొన్ని కారణాలను సృష్టిస్తారు. ఉదాహరణకు "ఇక మీదట దొంగతనం చేయవద్దు" అని నేను మీకు చెప్తే, మీరు "నేను చెయ్యను" అన్నారనుకోండి. ఆ నియమాన్ని పాటించడం ద్వారా మీరు ఒక కారణంగా మారారు. ఆ తరువాత మీరు ఎన్నడూ దొంగిలించ లేదు ! ఒక కారణంగా మారారు. మీరు ఆ పరిణామాన్ని తీసుకుని, దానిని అవగాహన చేసుకుని దానిని కారణంగా మార్చారు. దాంతో మీరు కొత్త కారణంతో మీరు మీ జీవితాన్ని మార్చుతుంటారు.

ఈ గ్రహం మీద మీకు ఆలోచనలు, ఉద్వేగాలు, క్రియలు వుంటాయి. ఇవన్నీ మానవ బంధాలను ఏర్పరుస్తాయి. మనం పరస్పరం సమాచారం ఎలా నెరుపుతాం? ఈ మూడిటి ద్వారానే. మీ చర్యలు కర్మను తయారు చేస్తే మీరు దానిని తీర్చాలి. కర్మ ఫలితాలను ఆకాశతలంలో మీరు చూస్తారు. ఈ ఆకాశతలంలో మీరు చూస్తారు. ఈ ఆకాశతలం నిజంగా కలుషితమైనప్పుడు మీకు "భూకంపాలూ, జలప్రళయాలూ" సంభవిస్తాయి. మీ శరీరపు విద్యుదయస్కాంత గోళం చలిస్తూ ప్రకృతి శక్తులను ప్రసరణ చేసి మార్పు చెందించటంలో చాలా అలజడి తోనూ, తిరస్కారం తోనూ వ్యవహరిచటం వల్ల మీరు మీకు ప్రకృతి శక్తులకు మధ్య ఒత్తిడిని సృష్టిస్తారు. అనారోగ్యం

ఆ విధంగా వస్తుంది. ఒక కోటిమంది మనుష్యులు అలా వున్నట్లయితే ఆ ప్రాంతం భూకంపానికి లోనవుతుంది. అక్కడ నుంచి తప్పించుకోండి. ఉదాహరణకు, సోడోం, గోమొరాహ్‌లలో ముగ్గురు వ్యక్తులు వచ్చి "మేము సోడోంను, గోమొరాహ్‌ను తగులబెట్టబోతున్నాం" అని చెప్పినప్పుడు వాళ్ళని "ఎందుకు చేస్తున్నారు ఈ పని?" అని అడిగారు. దానికి వాళ్ళు "ఇక్కడ ఋజువర్తనులైన మనుష్యులు లేరు కనుక" అని చెప్పారు.

"ఋజువర్తనులైన మనుష్యులు" అంటే ఏమిటి? మనుష్యులు దీనిని మతపరంగా తీసుకుంటారు కానీ, మనం దానిని శాస్త్రీయంగా తీసుకోవాలి ! ప్రకృతి నియమాలతో ఏకత్వంతో వుండే వారే ఋజువర్తనులు. ఋజువర్తనం లేనివారు అంటే ప్రకృతి నియమాలతో ఒత్తిడిలో వున్నవాడు. అతను తమకు ప్రకృతి నియమాలకు మధ్య ఒత్తిడిని సృష్టిస్తున్నాడు. దానివలన ఉన్నతులు వచ్చి "మేము భూకంపాలతోనూ, జలప్రళయాలతోనూ నగరాన్ని తగులబెడు తున్నాం" అని చెపుతారు. ఇప్పుడు మన దగ్గర ఇలాంటి సంఘటనలు కోకొల్లలు. అందుకే "మేము నీకు వరదలను పంపించాం. అగ్నినీ పంపించాం, భూకంపాలనూ పంపించాం. అయినా మీరు ఎన్నడూ మేలుకోలేదు. మీరు చేస్తున్న పనులనే కొనసాగిస్తున్నారు. మత్తులో వుండటం, జీవించటం, కూడబెట్టడం, పరస్పరం మోసాలు, పరస్పరం దొంగిలించటాలూ ఇంతే.

"సూక్ష్మ శరీరం అతి సున్నితమైనది."

"మీకు గానీ దివ్యదృష్టి వుంటే చలిస్తున్న (పనిచేస్తున్న) ఒక మనిషిని చూడండి ! అతని సూక్ష్మ శరీరాన్ని పరిశీలించండి ! అతని అనుభూతులు, ఆలోచన, ఊహ, దృశ్య దర్శనం అన్నీ అతని జీవ విద్యుదయస్కాంత క్షేత్రాన్నీ, సూక్ష్మ శరీరపు రంగు, రూపును క్షణక్షణానికీ ఎలా మార్పు చెందుతాయో

అద్భుతంగా చూడవచ్చు" అని గొప్ప ఋషులు చెపుతారు. మన ఆరోగ్య, అనారోగ్యాలు చాలావరకు మన సూక్ష్మ శరీరం మీదా, జీవ విద్యుదయస్కాంత క్షేత్రం మీదా ఆధారపడి వుంటాయి.

మన జీవితం అంతా జీవ విద్యుదయస్కాంత క్షేత్ర ప్రతిబింబమే. భవిష్యత్తులో మనకు జరుగబోతున్న దానిని ఆరా చూపిస్తుంది. ఉదాహరణకు, నేను నీ గురించి చెడుగా ఆలోచించాను. అది ఒక చర్య ! మీ శరీరంలో వేలకొలది అణువులూ, కణాలూ అలజడి చెంది, మీరు నీరసంగా వుండి మరునాడు మీ పనికి వెళ్ళలేరు. పనికి ఇబ్బంది కలిగింది. సరే, మీ బదులు అక్కడ ఉండటానికి వచ్చేసరికి ఒక ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదం వలన మీ యజమానికి 15,000 రూపాయలు నష్టం వాటిల్లింది, దాంతో వాడికి పిచ్చికోపం వచ్చి ఇంకొకళ్ళని కొడతాడు. అతను ఆ మనిషిని గాయపరచినప్పుడు దాన్ని సరిచేయటానికి ఎంతోమంది న్యాయవాదులు అసత్యం చెప్పటం ద్వారా ధనం పొందారు. ఆ ధనం వాళ్ళ పిల్లలకు ఇవ్వబడింది, ఆ పిల్లలు ఆ న్యాయవాదులు అసత్యం చెప్పటం ద్వారా తెచ్చిన ధనంతో జీవించారు ! ఆ జీవితంలో వాస్తవికత లేదు. మీరు ఇప్పుడు దీనిని జీవితంలో ప్రత్యక్షీకరించబడకముందే ఆకాశతలంలో చూడ గలరు. మీరు అంత గొప్ప శాస్త్రవేత్త కాగలరు, కాకపోతే చూడగల కన్ను దివ్యదృష్టిని అభివృద్ధి చేసుకోవాలి.

జీవితపు ముఖ్యమైన లక్ష్యం ధనం సంపాదించటం, తినటం, త్రాగటం కాదు ! అవన్నీ మంచివే, మీకు శరీరాలు వున్నాయి కనుక అవి అవసరమే ! కనీసం ఒక్క క్షణమైనా దివ్య దృష్టితో చూసి, ఎరుకతో వుండటమే జీవితపు అసలైన లక్ష్యం. మీరు ఆకాశతలం చేరిన వెంటనే మీ చర్యల ఫలితంగా ఇక్కడ ఏం జరుగు తున్నదో దానిని చూస్తారు. సూక్ష్మతలంలోనూ,

మనోతలంలోనూ కూడా అదే సత్యం ! ఆ తలాల్లో నుంచి మీ చర్యల, ఉద్వేగాల, భావాల ఫలితాలు చూడాలంటే మీరు ఎరుక కలిగి వుండాలి. కానీ మీరు మరణించినప్పుడు మీ జీవిత ఫలితాలు ఆకాశతలాన్ని ప్రభావితం చేస్తాయి.

ఒక వ్యక్తి ఎలా మేలుకుని వుంటాడు? ఎరుకను ఎలా పొందుతారు? భౌతికతలం మీద మీరు "నేను ఎప్పుడూ మెలకువతోనే ఉన్నాను" అని చెపుతారు. కానీ మీరు నిజంగా మేలుకొని, ఎరుకతో లేరు. మీ భౌతిక శరీరం, ప్రాణమయ శరీరం, మనోమయ శరీరం మిమ్మల్ని అదుపుచేస్తూ వుంటుంది. కనుక నిజంగా మీరు మేలుకుని లేరు, నిద్రిస్తున్నారు. మీ భౌతిక, ఉద్వేగ, మానసిక శక్తులు, ప్రవాహాలు, చర్యలు, ప్రతిచర్యల చేతిలో మీరు కీలుబొమ్మలు. మీరు మేలుకొని ఎరుకతో లేరు. మీరు భౌతిక తలంపై పదిశాతం ఎరుకతో వుంటే ఉన్నత తలాల్లో కూడా పదిశాతం ఎరుకతోనే వుంటారు.

మీరు ఉద్వేగానికి గురై ఎవరినైనా ద్వేషిస్తుంటే.. ప్రేమ నియమాన్ని అతిక్రమిస్తున్నారు. ఉదాహరణకు ఒక రాణి ఇంకో రాణిని ద్వేషిస్తుంది. ఆమెపై అసూయతో తన రాజును ఆమె పై యుద్ధానికి పురిగొల్పుతుంది. క్రమంగా యుద్ధం సంభవించి విషయాలు చెయ్యిదాటిపోతాయి. ఆ రాణి మరణించినప్పుడు, ప్రాణమయ తలంలో తన అసూయ, అబద్ధం, ద్వేషం, కోపం, భయం, వంచన, ప్రతీకారాల ఫలితాన్ని ఒక రోజు దర్శిస్తుంది. ఆమె మళ్ళీ జన్మ తీసుకునేప్పుడు ఎక్కువ సూచనలను పొంది "నేను ప్రాణమయ తలంలో నీ చర్యల యొక్క భయంకర ఫలితాలను చూశాను. ఇప్పుడు నేను అసూయతోనూ, వినాశకర ధోరణితోనూ జీవించాలను కోవటం లేదు" అని చెప్తుంది.

భౌతిక తలం మీద కోటి మందిలో మీరెంత అందంగా వున్నారో అనుకుంటారు. కానీ మీరు వంచిస్తున్నారనీ, అబద్ధాలు చెపుతున్నారనీ, అసూయ పడుతున్నారనీ, ద్వేషిస్తున్నారనీ భయం, మిశ్రమ ఉద్వేగాలు, ఇలాంటివన్నీ మీలో వున్నాయని మీకు అంతరంలో తెలుసు ! కానీ ఈ దుర్గుణాలు ఎవ్వరూ చూడలేరు ! మనుష్యులు వస్త్రధారణ ఎంత అందంగా వుందీ, మీ మాటలు ఎంత మధురంగా వున్నాయో అవే చూస్తారు. కానీ మీరు ప్రాణమయ తలంలోకి పూర్తి నగ్నంగా కాలుపెడతారు. అక్కడ నివసించేవాళ్ళు మీ అనుభూతిక శరీరంలో మీరేం చేశారో చూస్తారు. అది మరీ భయంకరం. అది ఇంకో నరకం. మీరు మిమ్మల్ని ఎంత మాత్రమూ దాచుకోలేరు. ఉదాహరణకు ఒక మనిషికి తన శరీరంపై చాలా గాయాలు వుండి, శరీరం ఛిద్రమైనా అతను చక్కగా దుస్తులు ధరిస్తే ఆ గాయాలు ఎవరికీ కన్పించవు. కానీ దుస్తులు తీస్తే ప్రతి ఒక్కరూ ఆ శరీరాన్ని చూస్తారు. అనుభూతిక తలంలో వుండేవారికి అనుభూతిక విషయమంతా తెలియ చేస్తుంది. అది చాలా మందికి ఘోరమైన ఆవిష్కరణము.

ఆర్మీనియన్ చర్చిలో ఒక ప్రార్థన వుంది ! చాలాకాలం వరకూ నేను ఆ ప్రార్థనను అర్థం చేసుకోలేకపోయాను. చివరకు అర్థమైంది. "భగవంతుడా నాకు దీర్ఘ జీవితాన్ని ఇవ్వు ! దానివలన నేను మరణించే లోపల పశ్చాత్తాపం పొంది నన్ను నేను స్వచ్ఛపరచుకుంటాను" అని చెప్తుంది అది. ఒక మనిషికి ఎనభై సంవత్సరాలున్నాయి. అతను ఇలా ప్రార్థిస్తున్నాడు. నాకు ఇంకో పది సంవత్సరాలు ఇవ్వు. దాంతో రాబోయే పది సంవత్సరాలలో నేను నీ ఖాతాను, నా ఇంటిని స్వచ్ఛపరచుకుంటాను. ప్రజలతో నేను అబద్ధాలాడాననీ, దొంగిలించాననీ, కోటి సరికాని పనులు చేశాననీ చెపుతాను" అని. ఈ పది సంవత్సరాలలో మీరు స్వచ్ఛత పొందడానికి చేయ

గలిగిన ప్రతి చర్యనూ చేసి ఇతరలోకాల్లోకి వీలైనంత తక్కువ బరువుతో వెళతారు.

మీ జీవితంలో మీరు వాస్తవంగా ఉన్నదానికంటే భిన్నంగా కనపడ తారు. కానీ మీ ఆలోచనలలో మీరు ద్వేషిస్తారు, వేర్పాటు లక్షణంతో, పూర్తి అహంతో, పొగరుతో వుంటారు. మీరు దురాశాపరులు, మీకు చెడ్డ లక్ష్యాలూ, చెడు ప్రణాళికలూ వుంటాయి. మీ మనస్సులో ఉన్నవన్నీ మీరు చనిపోయిన తరువాత మనోతలంలో కన్పిస్తాయి. కానీ మీరు నిద్రిస్తూ వుంటే మీరు వాటిగుండా వెళ్ళినా మిమ్మల్ని మీరు విస్తరించుకోకుండా, మీ చైతన్యాన్ని వ్యాపింపచేసుకోకుండా, మీ గతం నుంచి లబ్ధిపొందకుండానే వెనుతిరిగి వస్తారు. చనిపోవటం, తిరిగి వెనుకకు రావటం దానివల్ల కాలం నష్టపోవటం. అది మీరు పరిణితిని నెమ్మది చేసుకోవటంవల్ల పొందే శిక్ష మినహా ఇంకేం కాదు.

మీరు ఒకటి లేదా రెండవ విభాగంలో వుంటే, మీరు ఇతర లోకాల్లోని ఏ విషయాన్నీ చూడలేరు. కాకపోతే కొన్నిసార్లు ఒకటి లేదా రెండు నిముషాలు మీ మార్గదర్శి మిమ్మల్ని మేల్కొలిపినప్పుడు మీరు మీ చర్యల ఫలితాలను చూస్తారు. ఒకోసారి మీ పూర్ణాత్మ మిమ్మల్ని ఉన్నత తలాల్లోకి తీసుకువెళ్ళి, రక్షించి, మళ్ళీ మీ విధులూ, బాధ్యతల కోసం మిమ్మల్ని వెనుకకు భూమి మీదకు తెస్తుంది. మీరు అభివృద్ధి చెందిన వ్యక్తులైతే, మీరు చాలా అందమైన తల్లిదండ్రులకు, మీలో దాగివున్న నైపుణ్యాలన్నిటినీ నిద్రలేపి వెలికి తీయగల పరిస్థితులలోనూ జన్మ తీసుకుంటారు.

మీరు ఇతర లోకాల్లో ఒకటి రెండు క్షణాలపాటు ఎరుక పొందినా, అక్కడ మీరు ఏ మార్పూ చెందరు. మీరు భూమిమీద వుండగా చేసిన

పనుల ఫలితాలను చూసి, మళ్ళీ భూమిమీదకు వచ్చినప్పుడు అవి పునరావృతం చెయ్యరు. మీరు మీ జీవితాన్ని మారుస్తారు. కొంతమంది మరణించి, ఇతర లోకాల్లో పూర్ణాత్మ వాళ్ళను ఒకటి రెండు క్షణాలు మేలుకొలిపి గతంలో భూమిపై వాళ్ళు సృష్టించిన గందరగోళాన్ని చూసిన తరువాత తిరిగి వస్తారు. వాళ్ళు, తిరిగి వచ్చిన తరువాత, అవే పనులు చేయటానికి ఎంతో భయపడి అప్రయత్నంగానే వాటిని తిరస్కరిస్తారు.

కర్మ ప్రతిచోటా పనిచేస్తుంది. కానీ ఇతర లోకాల్లోని చర్యలు కర్మను సృష్టించవు, ఎందుకంటే కర్మ ఫలితం వల్లనే మీరు అక్కడ వున్నారు. మీరు ఎరుకలో వుంటే తప్ప అక్కడ కొత్త కర్మను సృష్టించలేరు. మీరు కేవలం ఒక స్వీయ చలన యంత్రం ! మీ కర్మ భూమిమీద సృష్టించబడింది ! అందుకే, మీ కర్మను అర్థంచేసుకుని, పరిష్కరించటానికీ, కర్మను సరిచేసుకోటానికీ, కర్మ ఋణం తీర్చుకోటానికీ మీరు భూమి మీదకు మళ్ళీ మళ్ళీ వస్తారు. ఇతర లోకాల్లో మీ కర్మ ఫలితాలు ఉంటాయి. మీరు భూమిపై చేసిన కర్మ వలన అక్కడ ఉన్నారు కాబట్టి అక్కడ కొత్త కర్మ తయారు చెయ్యలేరు. అక్కడ మీకు స్వేచ్ఛా, ఇచ్ఛ లేదు !

ఇతర లోకాల్లో మీరు కర్మను సృష్టించలేరు. మీరుగానీ ఎరుకలోకి వస్తే మీరు ఇతర లోకాలోనే కాకుండా, మీ భౌతిక జీవితాన్ని కూడా ప్రభావితం చేసే కర్మను సృష్టిస్తారు.

కర్మ నియమం సర్దుకుపోవడానికి, ఏకత్వంలో వ్యవహరించి, దుర దృష్టానికి దారితీసే కర్మ కొనసాగింపును తీసివేయడానికీ సహాయం చేస్తుంది. మీ గత కర్మను అధిగమించటానికి కర్మతో సహకరించటమే అత్యుత్తమ మార్గం.

కర్మ నియమం అనేది అంతిమంగా మనకు మంచి చేయటం కోసమే. ఎందుకంటే అది మనుష్యులు మన మార్గంలో కల్పించిన ఇబ్బందులన్నిటినీ తొలగించి మన పరిపూర్ణతకు బాటలు వేస్తుంది.

మనుష్యులతో మన బంధాలను సృష్టించేది, మన కర్మే ! ఉపదేశం తోనూ, బోధకులతోనూ కూడా అంతే ! మనం గనుక గతంలో గురువుల (బోధకుల)ను కలవటం సంభవిస్తే... తరువాత కలిసినప్పుడు మనం వారి బోధను, వారిని గురువులు గానూ అంగీకరిస్తాం.

అంతేకాదు, మనం మన శత్రువులనూ, చిహ్నాలనూ కనుగొంటాం. మనం మన కర్మను తీర్చుకోవటంలో చాలా జాగ్రత్తగా వుండి వాళ్ళను మన స్నేహితులుగా సహోద్యోగులుగా చేసుకునే ప్రయత్నం చేస్తాం.

మనం చాలా వ్యక్తిత్వాలను సృష్టించాం, రాబోయే కాలంలో మరిన్ని సృష్టిస్తాం ! అవి మన కర్మ ఫలితాలు, మన ఎరుక కలిగిన క్షణాల పరిణామాలు !

ఒక్కో వ్యక్తిత్వమూ విభిన్న అవసరాలూ, కర్తవ్యాలకూ అనుగుణంగా ఇమిడే రూపం ధరిస్తూ మనం చైతన్యంలో ఆత్మ ఆచార్యాధిపతుల ప్రణాళిక కోసం తగిన వ్యక్తిత్వాలను సృష్టించి ఉపయోగించేవరకూ ఇది కొనసాగు తుంది.

సూక్ష్మ లోకాల్లో చైతన్య వికాసం దాదాపు అసంభవం. "ఇక్కడ భూమి మీద తెలుసుకోనిది ఏదీ సూక్ష్మ లోకాల్లో గుర్తించబడదు" అని హెలెనా రోరిచ్ చెప్తారు.

" భూమిమీద జీవితంలో మనం ఆకాంక్ష బీజాలను నాటితే అవి సూక్ష్మ లోకాల్లో జ్ఞానంగా రూపాంతరం చెందుతాం" అని కూడా ఆవిడ చెపుతారు.

" భూమి మీద ఉనికి మాత్రమే మన పరిణితికి సూక్ష్మ లోకాల్లో ఎరుకలో వుండడానికి పునాది నిర్మిస్తుంది."

" సూక్ష్మ లోకాల్లో వ్యసనాలతో వుండడం అసాధ్యం....! భూమిమీద మాత్రమే మనం క్రొత్త శక్తి పాతాలను గ్రహించి, వాటిని తిరిగి ఉత్పత్తి చేయటమో లేదా ఉన్నత ప్రత్యక్షీకరణలుగా రూపాంతరం చెందించటమో చేస్తాం ! కానీ సూక్ష్మ లోకాల్లో, మార్గదర్శకుల సహాయంతో తెలియనివాటి పట్ల వ్యామోహం కలగచేసే కీడును గ్రహించి, ఆ జ్ఞానాన్ని సూక్ష్మ కేంద్రాలపై ముద్రిస్తాయి. దాని వలన తిరిగి భూమిమీద జన్మించినప్పుడు ఆ వ్యసనం పట్ల ఆకర్షణను అధిగమించటం తేలిక అవుతుంది."

" మన శక్తినీ – వ్యామోహాలనూ రూపాంతరం చెందించుకుని మార్పు చేసుకోవడానికి – మనకు భూమిపైన అన్ని లోకాల మూలాలను ఏకం చేసి రూపాంతరం చెందించే భౌతిక ప్రయోగశాల అవసరం."

" మనిషి సూక్ష్మతలాల్లో ప్రవేశించినప్పుడు తన మంచి లక్షణాలూ, వ్యసనాలూ అన్నిటితో కూడిన తన స్వభావాన్ని పూర్తిగా నిలిపి వుంచుకుంటాడు. చైతన్యపు గాయాలు భూమిమీదే వదిలించుకోనట్లయితే అవి సూక్ష్మలోకాలకు తీసుకుని పోబడతాయి."

"విత్తనాలు జల్లటం ఇక్కడ, పంట కోసుకోవటం అక్కడ !" మానవ జాతి ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు వాళ్ళకు కర్మ సిద్ధాంతం, పునర్జన్మల జ్ఞానం అందచేయటం ద్వారా పరిష్కరింపబడతాయి. మనుష్యులు ఈ రెండు నియమాలపట్లా జ్ఞానం పొందితే వ్యక్తిగత, దేశ, అంతర్జాతీయ నేరాలు అదృశ్యమవుతాయి.

అయితే, ఈ రెండు నియమాలు ప్రకృతి యొక్క అన్ని శాఖలలోనూ బోధించబడాలి. భూమిమీద జీవితాన్ని మార్చే నిజమైన శక్తివంతమైన సాధనంగా ఉపకరించటానికి ముఖ్యంగా వైద్యరంగంలో వీటిని వాడాలి.

ప్రశ్నలు - జవాబులు

ప్రశ్న : కార్యానికీ, బాధ్యతకూ గల తేడా ఏమిటి?

జవాబు : బాధ్యత అనేది ప్రజలందరి శ్రేయస్సు కోసమూ మీకు మీరుగా చేపట్టాలనుకునే చర్య ! కార్యం అనేది ఉన్నత ఆధిపత్యం నుంచి మీకు అప్ప జెప్పబడేది."

ప్రశ్న : మనం ఒక కార్యం కోసం తిరిగి వచ్చినప్పుడు, కర్మ సృష్టించడం సాధ్యమా?

జవాబు : "అవును, సాధ్యమే ! ఎందుకంటే మీరు ఈ భౌతిక తలంపై "చైతన్యం"తో చేస్తున్నారు. ఒకోసారి ఇతర లోకాల్లో పొందిన వివేకాన్ని ఉపయోగిస్తారు. ఒకోసారి వివిధ ప్రభావాల వలలో పడి, మీ వివేకాన్ని అనుభవాన్నీ వాడరు. ఒకోసారి అప్పటి జీవితం మిమ్మల్ని ఎంతో ప్రతికూలంగా ప్రభావితం చేయటం వలన ఆ జన్మలో మీరు విషాదాన్నీ, అస్థిత్వాన్నీ ప్రదర్శిస్తారు !"

ప్రశ్న : మీరు కర్మ చక్రం దాటిన తరువాత, మీకు తిరిగి రావలసిన అవసరం వుండదు. అయినా ఒక కార్యం మీద తిరిగి వచ్చారు, అప్పుడు మళ్ళీ కర్మను సృష్టించే ప్రమాదం ఉందా, లేక ఇక అది గతమేనా?

జవాబు : మీరు విశ్వంతో శృతి చేయబడి, విశ్వనియమాలకు ఎన్నడూ హాని చేయనంత స్వచ్ఛంగా వుంటే, మీరు కర్మ నుంచి వేరుగా వుంటారు.

ప్రశ్న : రెండు జన్మల మధ్య మనం గడిపే కాలాన్ని నడిపే సమయ నియమం ఏమిటి?

జవాబు : "ఆ కాలం అనేది మీరు భూమి మీద వున్నప్పుడు మీరు చేసిన చర్యల తీవ్రత మీద ఆధారపడి వుంటుంది. సగటు కంటె తక్కువ వాళ్ళు వెంటనే తిరిగి వస్తారు. ఎక్కువ కర్మను సృష్టించే తెలివైనవాళ్ళు ఇతర లోకాల్లో ఎక్కువ కాలం ఉంటారు. చాలా అభివృద్ధి చెందిన వాళ్ళు ఇతర లోకాల్లో చాలా తక్కువ కాలం కానీ, ఇప్పుడే రావద్దు అని నిర్ణయించుకుంటే చాలా ఎక్కువ కాలం గానీ ఉంటారు."

ప్రశ్న : ఆకాశతలం సూర్యుని నుంచి శక్తిని గ్రహిస్తే, ఆ తలంలో నేరస్థులు, ఆత్మహత్యలు, గర్భస్రావాలవల్ల మరణించిన వ్యక్తులు వుంటారు గదా ! అప్పుడది మరింత ఎక్కువ జనాభాతో ఉండటం గానీ లేదా విస్తరించటంగానీ కదులుతూ వస్తున్న శక్తి ప్రవాహంలో అది జోక్యం చేసుకుంటుందా?

జవాబు : "ఇది నిజమే ! ఈ ఆకాశ శరీరం నుంచి గ్రహం మీదకు వచ్చీ, పోయే శక్తి చాలా కలుషితమైనది ! దానివల్ల గ్రహం నశించటం మొదలవుతుంది ! ఆకాశ శరీరం పూర్తిగా కలుషితమైనప్పుడు కొన్ని గ్రహాలు పూర్తిగా అంతర్ధానమౌతాయి. ఆ గ్రహం అదుపు తప్పిన స్థితిలోకి ప్రవేశిస్తుంది."

ఒక చక్కటి గ్రహాన్ని మనం ఏ విధంగా సృష్టించబోతున్నాం? మానవ జాతి మొత్తం తాము చేస్తున్న పనుల ఫలితాలను చూసి అందరూ కలిసి ఒక అందమైన గ్రహాన్ని స్థాపించాలి అని అనుకుంటే అదే స్వర్గం ! దానిని మనం చేయగలం ! శూన్య మహా సముద్రంలో ఇది అందమైన గోళం ! దానిని మనం మన భవిష్యత్ అభివృద్ధి కోసం అందమైన, అద్భుతమైన విశ్వవిద్యాలయంగా తయారు చేయవచ్చు.

ప్రశ్న : సూక్ష్మతలంలో ప్రవేశించిన తరువాత కొందరు నిద్రించటమూ, కొందరు మెలకువ (ఎరుక)తో వుండి తమ చర్యలు తెలుసుకోవటమూ ఎలా సాధ్యం ?

జవాబు : "సూక్ష్మతలంలో మీరు ఎప్పుడూ మెలకువలోనే వుంటారు. ఎందుకంటే అక్కడ సూక్ష్మ మెదడు వుంటుంది. మీరు మీ భౌతిక మెదడు నుంచి బయటకు వచ్చినప్పుడు, మీరు హఠాత్తుగా మరణిస్తే తప్పకుండా అక్కడ అది పని చేస్తుంది. హఠాత్తుగా ఒక రాకెట్ వచ్చి మిమ్మల్ని చంపుతుంది. అప్పుడు అక్కడకు నిద్రించటానికి వెళ్ళారు. అక్కడ వున్నవారు చాలామంది మెలకువ తోనే వుంటారు. మనోతలం.. భౌతిక తలానికి చాలా దూరంగా ఉంటుంది కనుక, చైతన్యంతో లేకపోతే నిద్రపోతారు !"

ప్రశ్న : ఆకాశతలంలోని ఇబ్బందులు మీ తెలివితేటలు పెంచటం నిజమేనా?

జవాబు : "కాదు ! ఎందుకంటే అక్కడ వుండే ప్రజల ఇబ్బందుల నుంచి ఏమి నేర్చుకోరు. వాళ్ళు చూస్తారు కానీ నేర్చుకోరు. ఒక హత్య చేసిన వాడిని చెరసాలలో వుంచటంలాంటిదే అది ! తరువాత మీరు వాడిని విడుదల చేస్తారు, వాడు ఇంకో పదిమందిని చంపుతాడు ! చెరసాల అతనికి బోధించదు కాబట్టి అతను నేర్చుకోవటం లేదు. అలాగే ఆకాశతలం కూడా ఏమీ బోధించదు ! సూక్ష్మతలం నీకు బోధిస్తుంది ! మనోతలం బోధిస్తుంది ! ఆకాశ తలం అనేది శక్తి ప్రవాహాల వలయం ! అక్కడకు వెళ్ళి మీ స్వీయ అక్షంపై తిరుగుతూ వుంటారు. అక్కడ మీరు అస్తవ్యస్త ఆకారంలో వుంటారు, ముఖ్యంగా మీరు నేరస్థులైతే. మీరు ఎవరినైనా హత్యచేస్తే, మీరు మరణించి ఆకాశ తలం చేరినప్పుడు, ఆ మనిషిని చంపటాన్ని ప్రతిరోజూ ప్రతి నిమిషం హత్యచేస్తూ వుంటారు. దానివల్ల క్రమంగా అది మీకు ఒక కలలాగా మారుతుంది. వాళ్ళు మాట్లాడుతున్న నరకం అదే !"

ప్రశ్న : మనం మన మెదడులో కొన్ని నమూనాలను మార్పు చేసి పాతవాటిని ఇక మీదట అనుసరించకుండా వుండాలంటే ఏం చేయాలి?

జవాబు : "మనం మరణించడానికి ముందు మన సూక్ష్మ శరీరాల్లోని కొన్ని నమూనాలను మార్పు చేయాలంటే మనం ఊహా చిత్ర పద్ధతిని ఉపయో గించాలి ! ఉదాహరణకు, ఊహాచిత్రణ ఆకాశ, మానసిక తలాలను ప్రభావి తం చేస్తుంది ! ఊహించబడిన చర్య, ఆకాశ నమూనాలను మార్చుతుంది. రేఖా చిత్రాలు గానూ, శబ్దం తోనూ కూడిన ఊహా చిత్రణ మానసిక పదార్థంలో మార్పులు చేస్తుంది."

కల్పన సూక్ష్మతలాన్ని ప్రభావితం చేస్తుంది. కల్పన బాధ తోనూ, ఆనందం తోనూ ముడిపడుతుంది.

పగటి కలలు కనటం.. ఆకాశ, సూక్ష్మ తలాల నిమ్న, ఉప తలాలను ప్రభావితం చేస్తుంది, అది తిరిగి భౌతిక శరీరంపై ప్రభావం చూపుతుంది !

మీరు ఊహా చిత్ర పద్ధతిని ఉపయోగించవచ్చు. మీరు ఏం కావాలను కుంటున్నారో దానిని తెలివిగా ఊహాచిత్రణ చెయ్యండి. చాలామంది శిష్యులు అనుచరులు తమ జీవితాన్ని మెరుగుపరచుకోవటానికీ, పరిమితులను అధిగ మించటానికీ భవిష్యత్తులో ఒక మంచి జన్మను పొందటానికే ఊహా చిత్రణను ఉపయోగిస్తారు.

ప్రశ్న : ప్రజలు ఇతర లోకాల విభాగాల్లోకి అమాయకంగా అడుగుపెడతారా నిజంగా?

జవాబు : "ఔను ! రెండు రకాలవాళ్ళు ! ఒకటి పూర్తిగా అది మానవులు, రెండోది గాఢ ఉన్నతిని పొందినవారు ! వాళ్ళు గనుక ఆది మానవులయితే

కర్మ నియమం వాళ్ళను వెనుకకు తెచ్చి జన్మలో ప్రవేశింపచేసి అభివృద్ధి చెందడానికి అనుమతి ఇస్తుంది."

ప్రశ్న : మనుష్యులు ఇతర లోకాల్లో తమ భౌతిక జీవిత విధానాన్ని కొన సాగిస్తారా?

జవాబు : "ఖచ్చితంగా ! ఉదాహరణకు, మీరు సగం మెలకువలో వుండి, సూక్ష్మ తలానికి వెళ్తున్నారు ! గతంలో మీరు పాదరక్షలు తయారు చేసేవారు ! మీకు ఒక క్షణం మెలకువ వచ్చింది. మీరు మీ పాదరక్షలు తయారు చేసే వ్యాపారాన్ని అక్కడ కొనసాగిస్తారు ! మీరు ఒక స్థలాన్ని కొనుక్కుని కర్మాగారం నిర్మించుకుంటారు. ఎందుకంటే సూక్ష్మతలంలో మీరు ఊహించిన వెంటనే నిర్మించబడుతుంది. " ఒకోసారి మనం సూక్ష్మ తలాలకు వెళ్ళి మనుష్యులు ఇళ్ళు నిర్మించుకోవడం లోనూ, వ్యాపారాలలో, ధనానికి చెందిన వ్యవహారాలో ఎలా మునిగివున్నారో చూసి వినోదిస్తాం ! వాళ్ళకు ఏదీ అవసరం లేదు ! వాళ్ళు ఇళ్ళు నిర్మిస్తున్నారు కానీ వాళ్ళు ఆత్మలు కనుక వారికి ఇళ్ళ అవసరం లేదు ! కానీ భౌతిక జీవితపు ముద్ర యొక్క గాఢత వల్ల వాళ్ళకి అంతకంటే ప్రత్యామ్నాయం లేకుండా పోయింది ! వాళ్ళు తమ గతానికి బానిసలు ! అందుకనే వివేకపు అనుచరులు " జీవితం అశాశ్వమైనదే, తాము మెరుపులాంటి వాళ్ళమూ, వాళ్ళు శక్తితరంగాల, వలయాలనీ" ప్రతిరోజూ అనుకుంటూ వుంటారు. మెరుగైన ఉపదేశం చెప్పేది అదే !"

ప్రశ్న : మీరు దయ పెంచుకుని, మానవజాతి అభివృద్ధిపై ఆసక్తితో గుర్తింపు పొందితే, ఆ క్షణంలో మీ కర్మను రూపాంతరం చెందుతుందా?

జవాబు : "ఈ విధంగా చెప్పుకుందాం ! మీరు తక్కువ కర్మను సృష్టించారు ! మీ దయవలన మీలో మీరు ఒక బాధ్యతను సృష్టించారు ! దయ బాధ్యతగా

మారుతుంది. ఆ బాధ్యత మీతో రకరకాల పనులు చేయిస్తుంది. దయ బాధ్యతగా మారకపోతే అది దయే కాదు. "ఈ భూమిమీద ఏం జరుగ బోతోంది?" అని దయ మీతో అంటే మీరు " ఇప్పుడు నేను దాని నుంచి విమోచన పొందాను. నేనే మాత్రం లక్ష్యపెట్టను. దాని చావు అది చావనీ" అంటారు. కానీ మళ్ళీ "అలా కాదు, నేను తిరిగి రావాలి" అనుకుంటారు. మీరు శాస్త్రవేత్తో, కళాకారుడో, సంగీతాన్ని కూర్చేవారుగానో మారి గొప్పగా మీ వెలుగును ప్రసరిస్తారు. వాళ్ళు మీకు మళ్ళీ శిలువ వేస్తారు. మీరు వెనుకకు వెళ్ళి "పిచ్చోడా అక్కడకు ఎందుకు వెళ్ళావు?" అనుకుంటారు. వాళ్ళు మీకు శిలువ వేశారు కనుక కొన్ని శతాబ్దాలపాటు మీరు దానిని గురించి ఆలోచించి, దానిని అర్థం చేసుకుంటారు. మూడు శతాబ్దాల తరువాత, "వాళ్ళేం చేశారన్నది పట్టించుకునే సంగతి కాదు, నేను తిరిగి భూమిపైకి వెళ్ళాను అంటారు. అవతార పురుషులు చేసేది అదే ! వెనుకకు రావటం, వాళ్ళు ఎందుకు వస్తున్నారు? క్రీస్తు వెనుకకు వస్తున్నాడు. అతను మనతో విసిగిపోలేదా? మనం అతనికి మళ్ళీ శిలువ వేస్తాం. మరి ఎలా?"

ప్రశ్న : సూక్ష్మ, మనోతలాల్లో మెలకువతో ఉండటం నేర్చుకోవటం ఎలా?

జవాబు : "ధ్యానం, ఎరుకతో జీవించడం ద్వారా నేర్చుకోవచ్చు. మనలో చాలా మంది ఎరుకతో జీవించటం లేదు. ఎరుకతో జీవించటం అంటే మన నియమాలకు అనుగుణంగా, మనం ఏంచేస్తున్నామో, మనం దేని గురించి మాట్లాడుతున్నామో, ఏం ఆలోచిస్తున్నామో వాటి పరిణామాలు ఏమిటో తెలుసుకోవటం, మీరు పరిణామాన్నీ, కారణాన్నీ తెలుసుకుంటే మీరు మెలకువ (ఎరుక)తో ఉన్నట్లే !"

ఉదాహరణకు, "మీరు హఠాత్తుగా గాలి కబుర్లు (కాలక్షేపం మాటలు) చెప్పటం, అపనిందలు వేయటం చేసి చెత్త సృష్టిస్తారు. అప్పుడు కొంత

మంది మనుష్యులు మీతో "అలా అనటానికి అవమానంగా లేదూ, అలా అనకు !" అని చెపుతారు. కానీ అది అయిపోయింది. మీరు దానిని ఈపాటికే చేశారు. మీరు అలా ఎందుకు చేశారు? మీరు నిద్రించటం వలన మనలో చాలా మంది నిద్రాస్థితిలోనే వున్నారు. మనం చేసే పనుల్లో చాలావరకు నిద్రలో నడుస్తున్నవాళ్ళు చేసే పనులలాగా చేస్తున్నాం. మీరు నిద్రలో నడిచే వాళ్ళను ఎప్పుడూ చూడలేదు. నేను చూశాను. మా ఇంట్లో ఒక అమ్మాయి ఉండేది. ఆమె రాత్రిపూట లేచి, వంటచేసి, ఫ్రిజ్‌లోపెట్టి, గిన్నెలు శుభ్రం చేసి మళ్ళీ నిద్రపోయేది ! మనం ఉదయమే ఆమె చేసిన పనులు చెపితే ఆమెకు అది తెలిసేది కాదు. మనం కూడా అదే నిద్రలో నడిచే వాళ్ళం."

ప్రశ్న : కొంతమంది ఆకాశతలంలో డెబ్భై, ఎనభై, తొంభై సంవత్సరాలు ఉంటారని చెప్పారు. వారు అక్కడి నుంచి బయట పడటానికి ఏం చేస్తారు?

జవాబు : "కర్మ నియమం వాళ్ళని ఇంకో పర్యాయం వెనుకకు పంపుతుంది ! వాళ్ళు మళ్ళీ వచ్చినప్పుడు వాళ్ళు ఉపదేశం కోసం వస్తారు. వాళ్ళు ఉపదేశాలను చదవాలి, ధ్యానం మొదలు పెట్టాలి ! శిక్షణ మొదలు పెట్టాలి ! మీ మోక్షం అనేది మీ లోపల నుంచి రావాలి. " ఇవాళ నేను ఈ పుస్తకం చదివి, దాని గురించి ఆలోచించి, కొంత శిక్షణ పొందాలి ! తినటం, త్రాగటం, సంభోగం తగ్గించుకోవాలి." అని ప్రతిరోజూ చెప్పాలి ! క్రమక్రమంగా మీరు మీ మీద అదుపు సాధిస్తారు. మీ మీద అదుపు సాధించేకొద్దీ మీరు మరింత, మరింత మెలకువ సాధిస్తారు ! ఎందుకంటే అదుపూ, మెలకువ పరస్పర సంబంధంతో వుంటాయి. మనలో ప్రతి ఒక్కరూ కొంతమంది మనుష్యుల సహాయం పొంది వుంటాము. ప్రకృతి అవకాశాలను కల్పిస్తుంది, కానీ మీరు వాటిని అందుకోగలగాలి."

మనం తరచుగా ఉపయోగించే మంత్రాన్ని ఈ విధంగా వివరించ వచ్చు.

ఓ దైవమా, నన్ను నడిపించు !

తమసోమా జ్యోతిర్గమయ –

చీకటి నుండి వెలుగులోకి ..భౌతిక, ఆకాశ తలాల నుంచి మేధోయుత జీవనానికి..!

అసతోమా సద్గమయ – అసత్యం నుంచి సత్యంవైపు (సూక్ష్మ వ్యామోహాల నుంచి వాస్తవానికి..! **మృత్యోర్మా అమృతంగమయ** – మరణం నుంచి చిరంజీవత్వంలోకి మానసిక తలం నుంచి కలశం వైపు..!

ఓం శాంతిః శాంతిః శాంతిః

అవ్యక్తత నుంచి ప్రశాంతత వైపు ..భౌతిక, సూక్ష్మ, మనోతలాల నుంచి అంతర్ జ్ఞాన తలం వైపు..!

ప్రశ్న : సూక్ష్మ లోకాల్లో కర్మ సృష్టించబడదని చెప్పారు కదా?

జవాబు : అది నిజం ! ఇతర లోకాలు ఎక్కువ మందికి పరిణామ ప్రపంచం ! ఎవరైనా ఎరుకతో వుంటే తప్ప ఇతర లోకాల్లో కారణాలు సృష్టించబడవు. ఈ భూమి మీద మనం ఏ విత్తనాలు జల్లితే ఆ ఫలాలను ఇతర లోకాల్లో కోసుకుంటాం. కాని ఒక ఎరుక కలిగిన చైతన్యం ఇతర లోకాల్లో పని చేస్తున్నప్పుడు అతను కారణాలు సృష్టించవచ్చు గానీ అతను బాధ్యత వహించ వలసిన కర్మను కాదు ! ఎరుక పొందిన వాళ్ళెవరూ తమను బద్ధులుగా చేసే కర్మను సృష్టించరు !

రెండు రకాల కారణాలూ, రెండు రకాల పరిణామాలూ ఉన్నాయి. ఒక కారణం కర్మను సృష్టించదు. కానీ రెండోది కర్మ సృష్టిస్తుంది. మీరు

మీ జీవితాన్ని ఇతరుల కోసం త్యాగం చేసినప్పుడు కర్మ సృష్టించరు. మీరు యుక్తమైన పరిణామాన్ని సృష్టిస్తారు !

మీరు మనుష్యుల్ని అసహ్యించుకున్నా, కొట్టినా కర్మను సృష్టిస్తారు ! కర్మ అంటే పని ! ఒక పని విశ్వనియమాల తోనూ, సూత్రాల తోనూ ఏకత్వం తోనూ ఉంటే, ఇంకొకటి ఉండదు. ఆ ఉండనిది కర్మను సృష్టిస్తుంది !

వ్యక్తిగత కర్మ సృష్టించని సందర్భం ఒకటి వుంది. ఒక మహోన్నతుడు ఒక ప్రత్యేక కార్యం కోసం ముందుకు తోసినప్పుడు (తిట్టడం, కొట్టడం) అది సంభవిస్తుంది ! ఆ తోసినదానివల్ల ఏది జరిగినా, అది అతని 'కర్మ'గా నమోదు చేయబడదు !

మనుష్యులు సాధారణంగా కలలాంటి స్థితిలో జీవిస్తారు ! వాళ్ళకు తమ ఇష్టం ప్రకారం జీవించే స్వేచ్ఛా – ఇచ్ఛ లేదు. ఎందుకంటే వాళ్ళ చర్యలకు కారణాలు భౌతికతలంపై వాళ్ళ జీవితం ద్వారా ఉద్భవిస్తాయి. వాళ్ళు తమ కర్మ తీర్చుకోవటానికి తిరిగి జన్మిస్తారు. ఇతర లోకాల్లో కర్మ తీర్చ బడదు.

భౌతిక శరీరంతో భౌతిక తలం మీద వుండగా చేసిన చర్యల ఫలితాలను ఇతర లోకాల్లో చూస్తాం ! మన చర్యలలో చాలా భాగం ఆకాశ తలం మీద ప్రతిబింబిస్తాయి ! మన ఉద్వేగ చర్యల్లో చాలా భాగం నిమ్న లేదా ఉన్నత సూక్ష్మ తలాల నుంచి దర్శించవచ్చు ! మన మానసిక చర్యల్లో చాలావరకు నిమ్న లేదా ఉన్నత మానసిక తలాల నుంచి చూడవచ్చు. కానీ వాస్తవంలో ఈ చర్యలన్నీ ఒకదానిలో ఒకటి కరిగిపోతాయి. కానీ వాటికి చెందిన తలాల్లో ప్రాముఖ్యత సంతరించుకుంటాయి.

మనం భౌతికతలం మీద ఎరుకతో వుంటే ఆకాశతలం మీద కూడా ఎరుకతో వుంటామనేది చాలా ఆసక్తికరమైనది. మనం జన్మ తీసుకుని

వుండగా, సూక్ష్మ తలాల్లో ఎరుకతో వుంటే మనకు అక్కడ స్వచ్ఛమైన దృష్టి వుంటుంది. అరుదుగా మనోతలంలో కూడా ఇదే సత్యం.

మానవ గమ్యాల లక్ష్యం అన్ని తలాల్లోనూ మనుష్యులను ఎరుకతో వుంచడం. ఈ ఎరుక పొందే ప్రక్రియనే ఉపదేశ ప్రక్రియ అని అంటారు.

ప్రశ్న : కర్మ ఉనికిలోకి ఎలా వచ్చింది?

జవాబు : "విశ్వనియమాలు, సూత్రాల ప్రతిచర్యే కర్మ ! ఈ నియమాలూ సూత్రాలూ, అతిక్రమించబడినప్పుడు కర్మ ఉనికిలోకి వస్తుంది. మూడు ముఖ్యమైన అతిక్రమణలు వున్నాయి. కాంతిని అతిక్రమించటం, సౌందర్యం, ఏకత్వాలను అతిక్రమించటం. అంతేకాదు కర్మ కాంతి ద్వారా, ప్రేమ ద్వారా, సౌందర్య, ఏకత్వాల ద్వారా తీర్చబడుతుంది."

"మీకు కర్మ తక్కువ వుంటే, ఇతర లోకాల్లో మెలకువగా ఉండే క్షణాలు ఎక్కువ ఇవ్వబడతాయి. మెలకువతో ఉన్న క్షణం ఇతర లోకాల్లో పరిణామాన్ని సృష్టించదు. మీ చైతన్యంలో మెలకువతో ఉన్న క్షణం జ్ఞప్తిలో వుంటే మీరు జన్మ తీసుకున్న తరువాత భౌతిక జీవితంలో అద్భుతమైన మార్పులు సృష్టిస్తారు."

ప్రశ్న : కొన్ని ఉదాహరణలు ఇవ్వగలరా?

జవాబు : "ఆ ఇతర లోకాల్లో క్షణమాత్రపు ఎరుక, కర్మ నియమం పట్ల అవగాహన మీకు చిరంజీవత్వం అనుభూతినీ, అనంతత్వపు అనుభూతినీ పదార్థానికీ, చైతన్యానికీ మధ్య సమతుల్యతా భావం, జీవితం వైపు ఉన్నత దిశానిర్దేశాన్నీ.. లక్ష్యమూ, అంకిత భావాలనూ, మీ అలవాట్ల మీద అదుపు సాధించే శక్తినీ ఇచ్చి ఒక కొత్త ప్రతిబింబాన్ని సృష్టిస్తుంది ! ఈ మార్పులన్నీ మీరు జన్మ తీసుకున్న తర్వాత మీ ఉన్నత మెదడు మీ ఆలోచనలనూ, నిర్ణయాలనూ అధీనంలో వుంచుకుని ప్రభావితం చేయడం వలన క్రమంగా

మార్పు చెందుతాయి. ఆ నూతన మార్పులు మీరు ఇతరలోకాల్లో నిద్రిస్తున్నప్పుడు కూడా ఎరుక కలిగివుండే క్షణాలు ఉండే అవకాశం కలుగజేస్తుంది."

"ధ్యానం కూడా మిమ్మల్ని ఇతర లోకాల్లో ఎరుకలో వుండేందుకు సిద్ధం చేస్తుంది ! మీరు శరీరంలో వున్నప్పుడూ, శరీరం బయట వున్నప్పుడూ రెండుసార్లూ కూడా !"

ప్రశ్న : ఇతర లోకాల్లో మెలకువతో ఉన్న క్షణాలు మన స్వీయ ప్రతిబింబంలో మార్పుకు కారణమౌతాయా?

జవాబు : "ఔను ! అది జన్మతో వుండగా జరుగుతుంది. ఇతర లోకాల్లో మెలకువతో ఉన్న క్షణాల్లో సృష్టించబడిన స్వీయ ప్రతిబింబం మన జీవితంలో ఒక చైతన్యరహిత ప్రతిబింబంగా తయారై భూమిమీద మన స్వీయ ప్రతిబింబాన్ని మార్చటానికీ లేదా సర్దుబాటుకీ ఒత్తిడి చేస్తుంది."

ఇతర లోకాల్లో మెలకువతో ఉన్న క్షణం మనకు భూమి మీద ఉండగా నిరంతర ఉత్తేజానికీ, ఆకాంక్షా కారణానికీ ఆధారమవుతుంది !

ప్రశ్న : మీరు నాకొక ఉదాహరణ ఇవ్వగలరా?

జవాబు : ఆ ఉదాహరణకు "మీరు మీ జీవితమంతా మురికివాడల్లో గడిపారనుకోండి, అయినా మనుష్యులకు సహాయం చేశారు. దానివలన మీకు ప్రతిఫలమిద్దామని ఒక వ్యక్తి అద్భుతమైన భవనంలో జరుగుతున్న గొప్పవాళ్ళ విందుకు తీసుకు వెళ్ళాడు. అక్కడ నుంచి వచ్చిన తరువాత మీరు ఇక ఆ మురికివాడలలో ఇమడలేరు. మీరు మీ జీవితాన్ని మార్చాలి. లేకపోతే, మీరు ఇతర లోకాల్లో మీ భౌతిక జీవిత పరిణామాలను చూసినప్పుడు, భూమి మీద ఎంత జాగ్రత్తగా జీవించాలో తెలుసుకుంటారు.

ఇతర లోకాల్లో క్షణమాత్రపు మెలకువ వల్ల పొందిన అనుభవం మీ జీవిత మొత్తాన్ని యాంత్రిక జీవనం నుంచి ఎరుకతో జీవించటానికి మళ్ళిస్తుంది.

శరీరం వెలుపల ఉన్నప్పుడు ఇతర లోకాల్లో మెలకువతో ఉంటే సమయాలు పెరిగే కొద్దీ, మీరు భౌతిక శరీరంలో ఉండగానే ఎక్కువ కాంతి గల కలలు కంటారు.

ప్రశ్న : మనుష్యులు ఇతర లోకాల్లో క్షణం మెలకువ వల్ల పొందిన అవగాహనను జన్మ తీసుకున్న తర్వాత తిరస్కరించటం సాధ్యమేనా?

జవాబు : "అదీ నిజమే ! కొంతమంది మనుష్యులు క్రింద ఉన్న జీవిత వ్యామోహపు వలలో పడి, నియమాలు, సూత్రాలు, సలహాలను తెలిసి కూడా, రకరకాల తర్కాలు ఉపయోగించి తమ తమ అంతర్వాణిని ధిక్కరిస్తారు. అలాంటి వాళ్ళను మనం " తమ స్వీయ అభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేసే వారు" అంటాం.

వ్యక్తి కర్మ, కుటుంబ కర్మ, సమూహ కర్మ, దేశ కర్మ, గోళ కర్మ లాంటి వన్నీ ఉంటాయని మీకు తెలుసు !

" ఒక వలయంలో మనం ఒక కర్మచక్రాన్ని పూర్తి చేసినప్పుడు, మనం ఇతర తలాల్లో లోకాల్లో, ఇంకో చక్రాన్ని మొదలు పెడతాం" అని హెలెనా రోరిచ్ చెప్పారు.

ప్రశ్న : కర్మ సిద్ధాంతాన్ని మన విద్యాలయాల్లో బోధించాలని మీరు అనుకుంటున్నారా?

జవాబు : అవును ! మీరు చెయ్యగలిగితే ! రాబోయే శతాబ్దాలలో ప్రాథమిక పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కర్మ సిద్ధాంతం బోధించబడుతుంది. " కర్మ సిద్ధాంతం" అనే క్రొత్త విభాగం కూడా ప్రారంభించబడి అభివృద్ధి చెందిన వ్యక్తులు కర్మ సిద్ధాంతాన్ని వీలయినన్ని ఎక్కువ కోణాల్లో పరిశోధిస్తారు.

కర్మకు సంబంధించిన ఏ విషయమైనా ఉపదేశాల నుంచి సేకరించి, దానిని వివిధ స్థాయిలుగా విభజించి ప్రాథమిక స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు చెప్పగలిగితే ఉపాధ్యాయులకు చాలా ఉపయుక్తం ! ఆ విధమైన బోధనాంశాలు ఎనభై శాతం నేరాలను ఆపి అందరి మేలుకోసమూ పనిచేసే నియమంతో సహకరించే ఎరుక పొందుతారు !

<u>దానిలో వుండబోయే అంశాలు :</u>

1. కర్మ సిద్ధాంతపు నిర్వచనం !
2. నియమం యొక్క విధి, వాస్తవ ఉదాహరణలు !
3. మన జీవితంలో కర్మ తెచ్చే ప్రాముఖ్యత !
4. అది నిరపాయకరంగా ఎలా దారితీస్తుంది !
5. మన స్వయంగా సృష్టించుకున్న సమస్యలు, అవరోధాలను మన మనస్సు నుంచి అది ఎలా తొలగిస్తుంది !
6. అది మన కర్తవ్యాలు, బాధ్యతలు, నిర్బంధాలపట్ల లోతైన అవగాహనను పెంచే విధానం !
7. అది ఇతరులకు సేవ చేసే తీరు !
8. కర్మ మనల్ని స్వేచ్ఛవైపు, సేవవైపు మళ్ళించే విధానం, కర్మ సిద్ధాంతాన్ని అవగాహన చేసుకుని వినియోగించుకోగల విధానం.

9. మన చైతన్యం యొక్క ఉన్నత స్థితులలోకి కర్మ ఎలా దారి చూపు తుంది !

10. అవకాశాలను త్రోసిపుచ్చటం చీకటి కర్మను సృష్టించే విధానం !

11. వ్యక్తి, కుటుంబ, సమూహ, దేశ బంధాల్లో కర్మ !

12. అంతర్జాతీయ సంబంధాల్లో కర్మ !

13. కర్మను తప్పించుకోవాలని ప్రయత్నం చేయడం ఎంత విపత్కరమో !

14. శక్తితోనూ, సైన్యంతోనూ కర్మను ఎదిరించాలనుకోవటం ఎంత దుర దృష్టం !

15. చైతన్యాన్ని అభివృద్ధి పరచుకుని మన కర్మను ఎదుర్కోవడం, కర్మ తీర్చుకోవడానికి సంసిద్ధమవడం యొక్క ప్రాముఖ్యత !

16. కర్మ సూక్ష్మ తలాలు !

17. కర్మ - జన్మ పరంపర !

18. సమూహ కర్మ !

19. దేశ కర్మ !

20. అంతర్జాతీయ కర్మ !

21. కర్మను పోగొట్టుకోవడంలో స్వీయ సహాయం !

22. మంచి చేయడం - కర్మ !

23. కర్మ - భయం - భయ రాహిత్యం !

ఈ విధంగా దీన్లో ఇంకో వంద అంశాలను చేర్చవచ్చు.

దేవుని, భయమూ పరస్పరం అంగీకారాలు కావు. దైవం అంటే సంపూర్ణమైన దయ, క్షమ ! ఆయనను చూసి భయపడవలసిది ఏదీ లేదు. ఒక్క కర్మ సిద్ధాంతం తప్ప. క్రమక్రమంగా మానవ జాతికి కర్మను అధిగమించే విధానం, తమను తాము ఆధ్యాత్మికంగా మలచుకుని జీవితంలో అత్యున్నత ఏకత్వంతో వుండటాన్ని నేర్పడానికి "కర్మ సిద్ధాంతం" సృష్టించబడింది.

కర్మ విభజన

జ్ఞానం పొందిన వ్యక్తికి "నా కర్మ", "అతని కర్మ" అనేది వుండదు అన్న సంగతిని ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ! అది ఒకే కర్మ. గ్రహం యొక్క జీవాన్ని పెంపొందించడం కోసం మనం చేసే ఏదయినా మనకు మంచి కర్మే ! మనకే కాదు మొత్తం కర్మకూ మంచిదే !

మనం ప్రతి నిమిషమూ ఇతరుల కర్మను పంచుకుంటాం ! మనమే కాదు, మిగిలిన మనుష్యులందరూ కూడా అదే చేస్తారు ! మంచి చర్యల ద్వారా మనం మన జీవిత పరిస్థితులను మెరుగుపరచుకుంటాం ! మిగిలిన వాళ్ళూ అదే చేస్తారు ! మనం మన సరికాని చర్యల ద్వారా ప్రపంచపు దుఃఖాన్ని పెంచుతాం ! ఇతరులూ అంతే !

ప్రపంచపు కర్మను మనమందరమూ పంచుకుంటున్నామని ఒకసారి మనకు అర్థమైతే మనలో ప్రతి ఒక్కరూ మన గ్రహపు అభివృద్ధికి మనం చేయగలిగినంతగా చేస్తాం.

కర్మయొక్క ఏకత్వం ఏమి తెలుపుతుందంటే వాళ్ళని నాశనం చేయడం ద్వారా వాళ్ళను తప్పించుకోలేం ! మనం వాళ్ళ కర్మను పంచుకుంటాం అని అర్థం చేసుకుంటాం ! అలానే వాళ్ళు మన కర్మను పంచుకుంటారు ! దీర్ఘ కాల అనుభవాలతో మనం వీటిని అవగాహన చేసుకుంటాం, నేర్చుకుంటాం, వాటికి జ్ఞానం ఇవ్వటం, మనం అందరం నివసించే ఈ గ్రహాన్ని అత్యుత్తమ ప్రదేశంగా మలిచే నియమాలకు సేవ చేయటం !

మనం మన కుటుంబపు, సమూహపు కర్మను కూడా పంచుకుంటాం. ఒక సమూహం కనుక ఉన్నత నియమాలకు అంకితమైవుంటే అది ప్రపంచపు కర్మను భౌతిక, ప్రాణమయ మానసిక తలాల్లో కర్మను శుద్ధిచేసే కేంద్రంగా మారుతుంది. అటువంటి సమూహం మానవజాతి హృదయాలలో ఉన్న అత్యుత్తమమైన దానిని వెలికి తీసుకురావడం కోసం ఎరుకతో కర్మను ఉపయోగించేవారికి దగ్గర అవుతుంది.

ప్రపంచపు కర్మను సాధ్యమైనంత తగ్గించి, సహకారం, నమ్మకం, సరియైన మానవ సంబంధాలను, ఐక్యతను పెంపొందించటానికి మన చర్యలన్నిటిమీద అదుపు సాధించాలని ఇది బోధిస్తుంది.

పాఠశాలలన్నింటిలోనూ మన పిల్లలందరి మీదా ఈ అభిప్రాయాలు ముద్రించుకునేటట్లు చేయడం ముఖ్యం ఇటువంటి శిక్షణ ద్వారా నిజమైన ప్రపంచ పౌరసత్వం సిద్ధిస్తుంది !

"ప్రపంచ పౌరసత్వం" అనే మాటకు మనుష్యులు తరచు భయపడ తారు. ప్రపంచ పౌరసత్వం అంటే మన అస్తిత్వాన్నీ, ప్రత్యేక మతాన్నీ, జాతి, వర్ణ, తెగ, లింగ భేదాలు కోల్పోవటం కాదు. దాని అర్థం సరియైన మానవ సంబంధాలు మన బాధలలోనూ, ఇబ్బందులనూ, సమస్యలనూ

చాలా వరకూ తొలగిస్తాయి. అది ఒక విజ్ఞానశాస్త్రం ! అభివృద్ధి చెందన మానవులు ఆ శాస్త్రాన్ని తర్జుమాచేసి జీవితపు అన్ని కోణాలలోనూ అన్వయింప చేయగలరు.

మనం గానీ మన గ్రహపు ఇబ్బందిని తొలగించాలనుకుంటే సరియైన మానవ సంబంధాల వివరణలు వాటిని అభ్యసించే విధానాల శాస్త్రాన్ని ప్రపంచంలోని పిల్లలందరికీ మొట్టమొదటి పాఠంగా బోధించాలి. భూమి మీద కాలుష్యాలన్నింటినీ శుభ్రపరచి దేశాలు, వ్యక్తుల మధ్య శత్రుత్వాన్ని నాశనం చేసే శాస్త్రం ఇది. అది విశ్వ సహకారానికి బాటలు వేస్తుంది.

ఏళ్ళ తరబడి కూడబెట్టి కర్మను సరియైన మానవ సంబంధ శాస్త్ర అభ్యాసం కరిగిస్తుంది. సరియైన మానవ సంబంధాలతో జీవించే ప్రతి మనిషీ మానవజాతి యొక్క దట్టమైన కర్మలో కొంత భాగాన్ని తీసివేయటం ద్వారా మానవాళికి గొప్ప సేవ చేస్తాడు.

చరిత్రలో ప్రపంచం ప్రపంచ సంఘంగా మారుతున్న ఈ సమయంలో, ప్రజలు ప్రపంచానికి నూతన రాజ్యాంగాన్ని అభివృద్ధి చేసుకోవడం తప్పనిసరి. ఆ నూతన రాజ్యాంగం సరియైన మానవ సంబంధాల మీద ఆధారపడి ఏర్పాటు చేసుకోబడుతుంది.

సరియైన మానవ సంబంధ శాస్త్రం క్రమక్రమంగా మానవజాతి ఐక్యతను తెలియపరచడమే కాక, ఈ గ్రహంపై మానవ జీవిత లక్ష్యాన్ని, ఆ లక్ష్యం చేరుకోవటానికి సహాయ పడటంలో సిద్ధాంతం యొక్క పాత్రను విశదీకరిస్తుంది.

ఋణం చెల్లింపులు

మన జీవితంలో "ఋణం చెల్లింపు" అని పిలిచే నియమం ఒకటి ఉంది. మీ దగ్గర నుంచి ఎవరైనా ఇవి తీసుకుంటే..

1. వారికి ఇచ్చింది...!
2. మూల్యం చెల్లింపబడని శ్రమ..!
3. భౌతికంగా, అనుభూతికంగా, మానసికంగా తీసుకోబడిన ఏ సహాయమైనా..!

అపుడు ఆ వ్యక్తి మీకు ఋణపడి వుంటాడు.

అదే విధంగా, ఎవరైనా

1. భౌతికంగా, అనుభూతికంగా, మానసికంగా మీకు కీడుచేస్తే.. !
2. తిడితే..!
3. మీ ఆధ్యాత్మిక ప్రగతిని అవరోధిస్తే..!

4. మిమ్మల్ని కలతపెడితే..!

5. అవమానిస్తే..!

ఆ వ్యక్తి మీకు ఋణపడి ఉంటాడు / ఉంటుంది.

సలహా, వివేకం, ప్రోత్సాహం, ఉన్నతికి తోడ్పడటం, గమ్య నిర్దేశం, స్పష్టత, రక్షణ వీటిలో దేనిని మీ నుంచి పొందినా వాళ్ళు మీకు ఋణపడి ఉంటారు.

అలానే, హాని కలిగించేవారు, తిట్టినవారు, మోసగించిన వాళ్ళు కూడా అంతే ఋణపడి వుంటారు.

వాళ్ళు మీకు ఎంత ఎక్కువ హానిచేస్తే, అంత ఎక్కువ ఋణపడి వుంటారు. మిమ్మల్ని ఎంత ఎక్కువ తిట్టి అవమానపరిస్తే వాళ్ళు అంత ఎక్కువ ఋణం తీర్చాలి. అందుకే ఎవరికైనా, ఏమైనా ఇచ్చినప్పుడు విచార పడవద్దని సలహా ఇస్తారు. అది వాళ్ళు మీకు బ్యాంక్‌లో దాచిపెట్టిన ధనం లాంటిది. అది జీవితపు అత్యవసర సమయాలలో అందుబాటులోకి వస్తుంది.

అందుకనే ఇతరులు మిమ్మల్ని హింసకు గురిచేసినా, తిట్టినా విచార పడకూడదు. వాళ్ళు వారి చర్యలన్నిటికీ నూరు శాతం ఎక్కువ ఋణం తీర్చుకుంటారు భవిష్యత్తులో.

ఈ జన్మలో మనకు ఎక్కువ సహాయం చేసేవాళ్ళు గతంలో మనని గాయపరచిన వాళ్ళు గానీ, మనం చేసిన సేవకు ఋణపడి వున్న వాళ్ళు గానీ అయి వుంటారు. మీరు మీ తల్లినో, తండ్రినో, గురువునో ధిక్కరిస్తే, భవిష్యత్తులో వారికోసం మీ జీవితాన్ని త్యాగం చేయవలసి వుంటుంది.

భవిష్యత్తులో ఎవరికైనా సేవకుడిగా ఉండాలంటే ఉత్తమ మార్గం వాళ్ళను తిట్టడమే ! ఎవరికైనా ఋణపడటానికి ఉత్తమ మార్గం వాళ్ళ

నుంచి చాలా ఆశీర్వాదాలు పొంది, కృతజ్ఞత లేకుండా ఉండటమే ! జీవితం ఇటువంటి నియమాలతో పనిచేస్తుంది.

పుస్తకాలలో చర్చించబడని నియమాలలో సౌందర్యాన్నీ, సేవనూ గుర్తించటానికి తిరస్కరిస్తే ఈ నియమము వాళ్ళను నేర్పుగా దెబ్బతీస్తుంది. తమ స్వీయ ఆసక్తి, బుద్ధిలేనితనం వాటి ప్రోద్బలం వల్ల వాళ్ళు తమకు సహాయం చేసిన వాళ్ళను గుర్తించి అభినందించడానికి నిరాకరిస్తారు.

మీ చుట్టూ వున్న కాంతిని నిరాకరించటం అనేది గొప్ప అతిక్రమణ. మీ చుట్టూ ఉన్న అద్భుత సౌందర్యాన్ని తిట్టుకోవటం ఎంతో గొప్ప నేరం. మీ దగ్గర నిండా పళ్ళతో ఉన్న చెట్టును కొట్టివేయడమో, ఎండగొట్టడమో చేయడం అతి పెద్ద నేరం.

మీరు విలువలకు స్పందించకపోతే, మీరు అసూయతో కలుషిత మయ్యారని అర్థం ! ఇతరుల విలువలపై ఉన్న అసూయ మిమ్మల్ని వాళ్ళకు వ్యతిరేకులుగా మారుస్తుంది. విలువల కోసం నిలబడే మీ అంతరాత్మ ముందు మీకు మీరే నిష్ఫలులుగా నిలబడడం అనేది మీ చైతన్యపు అత్యంత దయనీయ స్థితి. ఇతరులోని విలువలను తిరస్కరించటం అంటే మీలోని జీవ మూలాన్ని తిరస్కరించటమే.

కర్మ - ఇచ్ఛాశక్తి

మనం ఉల్లాసం గురించి మాట్లాడుకునేటప్పుడు, ఉత్సాహం కేవలం అభివృద్ధి చెందిన ఇచ్ఛాశక్తి ద్వారా మాత్రమే నిలిపి వుంచబడుతుందన్న విషయం మరచిపోగూడదు.

ఇచ్ఛాశక్తి అనేది ఉల్లాసం (తెరచాపను నిలిపి, జీవిత) అనే చాప జీవిత నావను ముందుకు తోసుకుపోయే గాలి !

ఇచ్ఛాశక్తి కలతపెట్టే విషయాలను మన జీవ విద్యుదయస్కాంత క్షేత్రం లోనికి చొచ్చుకుపోనివ్వకుండా నిరోధించే కవచం !

ఇచ్ఛాశక్తి ఒక కొలనులోకి నిరంతరం ప్రవహిస్తూ దానిని అనంత స్వచ్ఛంగా ఉంచే నీటిధార.

మరి క్రమశిక్షణగల ఇచ్ఛాశక్తి అంటే ఏమిటి?

బాహ్య ఉత్ప్రేరకాల నుంచి మూడు శరీరాలను అసంకల్పిత ప్రతి చర్యలను అదుపుచేసే సామర్థ్యం అని దాని అర్థం. అది స్వయంచాలిత చర్యలను నిలుపు చేయటం.

ఇచ్ఛాశక్తి అనేది మనం చేకూర్చుకునే లక్షణం. మనం ఒక అడ్డంకును అధిగమించినా, ఒక సమస్యను నిస్వార్థంగా నిర్మాణాత్మకంగా పరిష్కరించినా, కష్టాన్ని అధిగమించినా, శత్రుత్వాన్ని కరిగించినా, అలవాటును అదుపులో వుంచిన ప్రతిసారీ మనం ఇచ్ఛాశక్తిని సమకూర్చుకుంటాం. అంతేకాదు మరెన్నో సందర్భాలలో మోహం యొక్క అదుపు నుండి, వెకిలితనం నుంచి, మన అంతఃశ్చైతన్యపు గ్రుడ్డి కోరికల వెనుక పరుగుతీయకపోవటం, మన పంచేంద్రియాలు వాటిని సంతోషాన్ని చేకూర్చే సంగతుల వలలో పడక పోవటం, సుదీర్ఘ శ్రమకు ప్రతికూలతను తట్టుకుని నిలబడడం ఇవన్నీ మన చైతన్యపు మరి ఉనికి యొక్క స్థాయిలను మార్చగలిగినప్పుడు - అప్పుడు మనం మన ఇచ్ఛాశక్తిని ఉపయోగిస్తున్నామని ఋజువు చేస్తాం !

ఈ విజయాలన్నీ కలిసి మన అంతరంలో ఇచ్ఛాశక్తి అనే దివ్యత్వాన్ని తట్టి లేపే ఒత్తిడిని సృష్టిస్తాయి.

మన ఇచ్ఛాశక్తి పెంపొందే కొద్దీ ఉల్లాసం పెరుగుతుంది. ఉల్లాసం అనేది నశింపశక్యం కాని ఎరుకా, నిరంతరం ఉండేదీ, నాశనం చేయ బడనిదీ !

ఇచ్ఛాశక్తి లేనివాళ్ళు పరీక్షలు, మోహాలు, ఇబ్బందులు, శత్రుత్వాలు అపాయాలు, ఎదురుదాడుల సుదూర పరుగుపందెం నుంచి పారిపోతారు !

తమ అపజయాలు పొరపాట్లు, అవమానాల నుండి కోలుకోని వాళ్ళు పరుగు నుంచి పారిపోతారు.

తమ గురువుల ప్రగాఢ హెచ్చరిక తరువాత కూడా స్వయంశక్తితో నిలబడలేని వాళ్ళు పరుగుతీయలేరు.

బంగారు ముద్దలూ విభేదాల సుడుల ముందు ఆసక్తిగా వంగే వాళ్ళు పరుగులో పాల్గొనలేరు.

ప్రపంచ సేవ, పరిపూర్ణత అనే సుదూర పరుగు తమ ఇచ్ఛాశక్తిని అభివృద్ధిని చేసుకున్న వారివల్ల మాత్రమే సాధ్యం.

కర్మ స్థాయిలు

కర్మ అనేది సంస్కృత పదం ! దాని అర్థం చర్య ! అంటే.. అది కారణ పరిణామాలు రెండింటి కలయిక ! కారణము లేని పరిణామమే వుండదు ! అలానే పరిణామాలు సృష్టించినప్పుడు మాత్రమే దానిని కారణం అంటాము ! రాత్రిని పగలు, పగలు రాత్రిని అనుసరించినట్లు కారణ, పరిణామాలు పరస్పరం అనుసరించుకుంటాయి ! ఈ విధానాన్నే కర్మ, కారణ పరిణామ సిద్ధాంతం లేదా చర్య ప్రతిచర్యల నియమం అంటాం !

ఈ నియమం అన్ని తలాలలోనూ పనిచేస్తుంది. ఇది భౌతిక, ప్రాణమయ, మానసిక తలాలు అన్నిటిలోనూ పనిచేస్తుంది. నిజానికి ఈ మూడు క్షేత్రాలు కర్మ సిద్ధాంతం అనే ఏక క్షేత్రమే ! ఒక భౌతిక చర్యకు మానసిక ప్రతిచర్య, ఒక మానసిక చర్యకు అనుభూతిక ప్రతిచర్య లేదా భౌతిక చర్యా...ఇలా వుంటాయి.

మనం, అంతరిక్ష ప్రదేశంలో నివసిస్తున్నాం ! అది శూన్యప్రదేశం కాదు ! అది విద్యుదయస్కాంత శక్తితోనూ, తరంగాలతోనూ పూర్తిగా నిండి

వుంది. మనం ఒక వ్రేలును కదిలించిన ప్రతిసారీ, మనం కొన్ని తరంగాలను పనిచేయిస్తాం ! మనం ఏదైనా మానసిక ఉద్వేగ చర్య జరిపిన ప్రతిసారీ మనం జీవిస్తూ, చలిస్తూన్న విద్యుదయస్కాంత క్షేత్రాన్ని ప్రభావితం చేస్తాం ! మన చర్యలు అన్నీ, అన్ని స్థాయిలలోనూ, విద్యుత్ తరంగాలను సృష్టిస్తాయి. అంతేకాదు మన మాటలు, పాటలు నృత్యాల ద్వారా మనం విద్యుత్ తరంగాలను పంపుతాం, అవి అంతరిక్ష ప్రదేశపు శక్తి క్షేత్రంలో కొన్ని చర్యలు, ప్రతిచర్యలను సృష్టిస్తాయి !

కర్మ సిద్ధాంతమే ఖచ్చితమైన న్యాయ నియమం ! " మనం ఏది విత్తితే ఆ ఫలాలే కోసుకుంటాం " అని దీనిని అనువదించుకోవచ్చు. ఈ శక్తి క్షేత్రంలో మనం సృష్టించే ప్రతిచర్య మన చర్యకు సమానంగా వుంటుంది. ఒకోసారి ఈ చర్య మూడు తలాలో శక్తివంతమవుతుంది, భౌతిక, ప్రాణమయ మానసిక తలాలలో కలిసి. ఒకోసారి ఒకటి, లేదా రెండు స్థాయిలలోనే శక్తి చేకూర్చబడుతుంది. ఒకోసారి దాని శక్తి తీవ్రత ఎక్కువ పౌనఃపున్యంతో వుంటే కొన్నిసార్లు తక్కువ పౌనఃపున్యంలో వుంటుంది. సందర్భం ఏదయినా నియమం మారదు, మనం ఏమి ఇస్తే దానినే పొందుతాం.

కర్మ సిద్ధాంతం మన కాల సమీకరణపు పరిమితులను మార్పు చెందిస్తుంది. చర్యకు మూడు తలాల ప్రతిస్పందన – భౌతిక, మానసిక, అనుభూతిక – మనల్ని వివిధ సమయాలలో చేరుతుంది. ఉదాహరణకు, ఒక చర్యకు భౌతిక ప్రతిచర్య రెండువేల సంవత్సరాల తరువాత రావచ్చు. మన ప్రాణమయ ప్రకృతిలో ఆ ప్రతిస్పందన భౌతిక స్థాయికంటె కొన్ని శతాబ్దాల ముందు రావచ్చు. అదే మన మనో ప్రకృతిలో అయితే ఒక పదిహేను సంవత్సరాలలో రావచ్చు లేదా వెంటనే సంభవించవచ్చు. ఒకోసారి ఈ మూడు ప్రతి చర్యలూ మన వ్యక్తిత్వంలో ఒక్కసారిగా సంభవించ

వచ్చు. ఎవ్వరూ తమ చర్యల ఫలితాల నుంచి తప్పించుకోలేరన్నదే సూత్రం !

ఒక చర్య గనుక మంచిదైతే, అది మన మార్గంలో – గొప్ప ఉల్లాసాన్నీ అద్భుత సౌందర్యాన్నీ, మరింత మంచితనాన్నీ అమితమైన ఏకతను, గొప్ప ఆధిపత్యాన్నీ విశేష జ్ఞానాన్నీ ప్రతిచర్యలుగా తీసుకు వస్తుంది. అదే గనుక చెడ్డదైతే మన జీవిత మార్గంలోకి కష్టాలనూ, సమస్యలనూ తీసుకువస్తుంది, దాని వలన క్రమంగా మంచి చర్యలు చేపట్టడాన్ని నేర్చుకుంటాం, మనం !

మన శరీరంలో ఒక పరమాణువు యొక్క సరియైన చర్య ఒక ప్రత్యేక కాలం వరకూ మన శరీరాన్ని నిలిపి వుంచడం అనేది ఎలా జరుగుతుందో, ఆ విధంగానే మనం ఏ 'దివ్య జీవం'లో పరమాణువులు లాగా ఉన్నామో ఆ 'దివ్య జీవం'తో ఏకత్వం కలిగిన చర్యలు సరియైనవి మరి మంచి చర్యలు !

మనం మాట్లాడే మాటలు, మనకున్న భావాలు, ఆలోచనలు, భౌతికంగా మనం చేసే పనులు అన్నీ శాశ్వతంగా మన శక్తి క్షేత్రంలో నమోదై వుంటాయి. అయితే అది మాటలు అక్షరాల రూపంలో కాక విద్యుత్ ప్రకంపనలు నిదానంగానో, వేగంగానో ప్రయాణిస్తాయి. కొంత దూరం తర్వాత అవి భిన్నమైన శక్తి చేకూర్చబడి వెనుకకు తిరిగి క్రమంగా వాటి ఉత్పత్తికి మూలమైన చోటుకు చేరతాయి.

ఆ ఉత్పత్తి మూలం ఉన్నత తలమా నిమ్న తలమా అన్న దానినిబట్టి ప్రతిస్పందన జరిగే విధానంలో మార్పు వుంటుంది. ఉత్పత్తి మూలంలో ఎప్పటికప్పుడు జరిగే ప్రతిస్పందనల మార్పుకు అనుగుణంగా ప్రతిచర్యలు నిరంతరమూ నియంత్రించబడతాయి. ఆ ప్రతిస్పందన భావపు తీవ్రతను పెంచవచ్చు; మార్చవచ్చు మరి తేలికగా కరిగించనూవచ్చు.

మన కర్మ నుంచి మనం తప్పించుకోలేం అని సనాతన ఋషులు చెప్పారు. ఇప్పుడు మనం చేస్తున్నది చర్య ఏదైనా అది మనకూ, ఇతరులకూ చేస్తున్నాం. మనం పనిచెయ్యని క్షణమే మన జీవితంలో ఉండదు. మనం ఏమీ చేయని స్థితిలో ఉన్నా ఎప్పుడూ ఏదో చేస్తూనే ఉంటాం. దీని అర్థం – మనిషి నిద్రపోతున్నా, మెలకువలో వున్నా, మరణించినా, బ్రతికినా నిరంతర చర్యల ద్వారా శక్తి మూలాన్ని ఉత్పత్తి చేస్తాడు. మనం ఎప్పుడు చేసినా, చేసిందంతా ఏదో ఒక రోజు మన్నించి తీరుతుంది!

ఆవలి తీరం మన పాత గీతాలన్నిటినీ ప్రతిధ్వనిస్తుంది. దీన్నే ఇంకో రకంగా చెప్పాలంటే, మనం మన ప్రతిధ్వనుల మొత్తాల సమూహం! పాత చర్యల ఉత్పత్తి కాడిన ప్రతిచర్యలన్నీ ఒక నూతన వ్యక్తిత్వాన్ని సృష్టిస్తాయి! ఈ వ్యక్తిత్వం అన్ని ప్రతిచర్యల న్యూనీకరణ! అందుకే వర్తమానంలో మన అనుభూతులు, ఆలోచనలు, చేష్టలే మన భవిష్యత్తు!

ఈ జ్ఞాన ప్రకాశంలో, మన భవిష్యత్ జీవితం ఎలా వుండాలన్నది మనం ప్రణాళిక వేసుకోవచ్చు! ఒక పెద్ద భవంతి నిర్మించటానికి ప్రణాళిక ఎలా వేసుకుంటామో అచ్చంగా అలాగే మన భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మనం జీవించాలి. మన ఆత్మజ్వాలను ఉపయోగించి, మనోశక్తిని పనిచేయిస్తే మన వర్తమాన కర్మను మార్చటం కష్టమేగానీ అసాధ్యం మాత్రం కాదు.

కర్మ అనేది వ్యక్తిగతమైనది మాత్రమేనని మనుష్యులు అప్పుడప్పుడూ అనుకుంటారు! పరిశీలనా లోపాల ఫలితమే ఈ విధమైన ఆలోచన! మనకు ప్రతి పరమాణువు యొక్క కర్మ, అన్ని పరమాణువుల సామూహిక కర్మ వుంటుంది! అంటే, మనం అన్ని తలాలలో మన జీవన విధానం

ద్వారా పరస్పరం ప్రభావితమవుతాం. అంతేకాదు, మన చర్యలకే గాక, ఇతరుల చర్యలకు కూడా బాధ్యులం! ఎందుకంటే వాళ్ళు ఆ విధంగా వుండే కారణాన్ని మన చర్యల ద్వారా కలుగచేశాం!

వ్యక్తి కర్మ, దేశకర్మ, గోళ కర్మలు ఉంటాయి. "ఆ దేశపు చావును దాన్ని చావనీయండి, మనం మన దేశాన్ని రక్షించుకుందాం" అనే రోజులు పోయాయి. ఇప్పటి పరిస్థితులూ మన గతకాలపు అమాయకత్వపు ఫలం. భవిష్యత్తులో "ఘన పూర్ణత్వం వ్యక్తిని ప్రభావితం చేస్తుంది" అన్న ఎరుకలో వుంటాం మనం. అందువల్ల విద్యాధిక్యత వున్న దేశాలకు మిగిలిన దేశాల అభివృద్ధి, సంక్షేమం, పురోగతిల కోసం పనిచేయవలసిన గురుతర బాధ్యత వుంది. ఒక మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతునిగా ఉండాలంటే నోరు, కళ్ళు, కాళ్ళూ మరి చేతులు మిగిలిన అన్ని భాగాల గురించి జాగ్రత్త తీసుకుంటేనే అది సాధ్యం, అలాగే దేశాలు కూడా!

కొత్త ధర్మం కర్మ పునాదిగా నిర్మించబడుతుంది.

మనలో ప్రతివాళ్ళమూ మానవజాతి కర్మనూ, మన వ్యక్తిగత కర్మనూ తీర్చుతాం. ఇక్కడ మనం ఇంకోసారి గుర్తుతెచ్చుకోవాల్సిన విషయం మనం మంచి, చెడ్డ రెండు కర్మల గురించీ మాట్లాడుకుంటున్నాం. మనం ఇతరులంతా చేసిన మంచినీ, అలాగే మానవజాతి మొత్తం చేసిన చెడునీ పంచుకుంటాం. ప్రతి మనిషి యొక్క ప్రగాఢ వాంఛ, విజయాలు మిగిలిన వాళ్ళు మరింత పరిణితి పొందటానికే! మరి ఇంకా గొప్ప విజయాలు సాధించటానికే సహాయ పడుతుంది. మన మంచి పనులు, ఆలోచనలు, ప్రేమ, కృతజ్ఞత అనుభూతులు మానవజాతి మొత్తం మీద ఆశీస్సుల మేఘాన్ని తయారు చేస్తాయి. ఆ గుంపు నుంచి వ్యక్తులు, సమూహాలు ఉత్తేజితమై

లక్ష్యాలు నిర్దేశించుకుని పరిణామ మార్గంలో ఇంకో మెట్టు పైకి ఎక్కుతారు.

అలా మనం కర్మ గురించి మాట్లాడుకునేటప్పుడు అది ఓ పెద్ద గణన యంత్రం - విద్యుత్‌శక్తి తోనూ, అయస్కాంత శక్తి తోనూ సమాచారం నింపి తయారు చేసినట్లే అది పెద్ద మానవాతీత గణనయంత్రం వ్యక్తులకు, సమూహాలకు, దేశాలకు, గోళానికి చెందిన సత్యమైన సంగతులన్నీ పొందుపరచుకుని ఉంటుంది.

మన ప్రతి మాటా, ప్రతి చేష్టా, ప్రతి ఆలోచనా, ఒక్కటి కూడా అంతరిక్ష ప్రదేశం నుంచి తప్పించుకోలేదు. అన్నీ గణనయంత్రంలో ఉంటాయి. ఈ గణన యంత్రాన్ని పనిచేయించేవాళ్ళు సూర్యుని ఉనికికి చెంది, మానవుల ఊహకు కూడా అందనంత అభివృద్ధి చెందినవారని మనం ఆది భౌతిక గ్రంథాల్లో చదువుతాం !

కర్మ అనుకూల, ప్రతికూల చర్యల ద్వారా మాత్రమే సమత్వంలోకి తేబడదు; అది సాహసోపేతమైన చర్యల ద్వారానూ, గొప్ప త్యాగాల ద్వారానూ కూడా తీర్చబడి, ముగుస్తుంది ! "శక్తి, ఇచ్ఛ రెండూ కర్మకు అధి పతులు ! స్వీయపరిత్యాగం పొందినవారూ, అందరికోసం ఆకాక్షించేవారూ, యుద్ధానికి అంకితమైనవాడూ, శ్రమలకోర్చేవాడూ అర్హతుడిగా జ్ఞానాన్ని వెంటనే పొంది తన కర్మ అధిపతిగా మారతాడు" అని గొప్ప ఋషులు చెపుతారు.

కర్మ చక్రాన్ని తిప్పే ఇరుసు స్వీయ పరిత్యాగం, కర్మ సిద్ధాంతపు లక్ష్యం మనకు స్వీయ పరిత్యాగాన్ని బోధించటం ఒక్కసారి 'నేను' అన్నది వదలుకుంటే మనిషి దేవుడిగా మారతాడు, లేదా తన కర్మకు అధిపతి అవుతాడు.

కర్మకు దగ్గరయే మార్గాలు రెండు వున్నాయి:

1. కర్మ మిమ్మల్ని నియంత్రించేటప్పుడు.. !
2. మీరు మీ కర్మను నియంత్రించినప్పుడు.. !

విభజించే లక్ష్యాలు, చర్యలు అన్నీ మన ఉనికిలో నుంచి బయటకు తోసివేయబడి, మన జీవిత సర్వస్వం అందరి మంచి కోసమే అంకితమైనప్పుడు కర్మ నియంత్రణ సాధిస్తాం.

"కూడబెట్టబడిన మొత్తం కర్మసంతా ఒకళ్ళుగానీ స్వీకరిస్తే", అప్పుడు కూడా అది సాధ్యమే ! మానవజాతి యొక్క అత్యంత భారమైన కర్మను, గుంపులు గుంపులుగా మనుష్యులు కూడబెట్టిన కర్మగుట్టలను అవతార పురుషులు వచ్చి స్వీకరిస్తారు. దాని పరిణామాలన్నిటినీ ఎరుకతో, ఇష్టంతో ఆనందంగా భరిస్తారు వాళ్ళు.

కర్మ అనేది గడ్డకట్టబడిన ఘన చిత్రం కాదు, అది నిరంతరం శక్తి తరంగాలను స్వీకరిస్తూ మార్పుచెందే ద్రవం. దానిని మనం మార్పుచేయవచ్చు, ఈ మార్పు అనేది మన త్యాగశక్తి మీద అందరికోసం పాటుపడాలన్న ఆకాంక్ష మీద ఆధారపడి వుంటుంది. మనంచేసే పనులు పర్యవసానాన్ని గుర్తించి, వాటిని సరిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటే తప్ప మన కర్మలో చాలా భాగం మార్పు చెందదు. అందుకే గొప్ప బోధకులు అందరూ మన చర్యలు, ఆలోచనలు, భావాలను ప్రతిరోజూ సమీక్షించుకోమని చెప్తారు. ఒక్కసారి కనుక మనకర్మపై ఆధిపత్యం సాధించటం మొదటి మెట్టు ఎక్కినట్లే - ఎందుకంటే అప్పుడు మనం ఆ కర్మ ఋణమైనా తీరుస్తాం లేదా మన మంచి పనుల నిల్వనైనా పెంచుతాం.

మంచి మాటలు, మంచి చేతలు, అనుకూల ఉద్వేగాలు, సవ్యమైన ఆలోచన, సరియైన ఆధ్యాత్మిక లక్ష్యమూ, ఆకాంక్షా ఇవన్నీ మీ కర్మ బ్యాంక్‌లో పొదుపు పద్దును పెంచుతాయి. అప్పుడు, ఎప్పుడైనా పూర్వకర్మ ఋణం తీర్చబడని పద్దును చూపితే మన బాంక్ అప్రయత్నంగా ఆ పద్దును తీర్చుతుంది. తద్వారా మనం గొప్ప అపాయాన్నుంచి తప్పించుకుంటాం.

1944లో అనుకుంటా, నాకు బాగా గుర్తు ! చాలామంది స్నేహితులం కారులో 'జెరూసలెం'కు వెళుతున్నాం. హఠాత్తుగా కారు ఒక వంతెన మీద నుండి జారి ఇరవై అడుగుల క్రిందకు నేలమీద పడింది ! వెనుక సీటులో ముగ్గురు మనుష్యులు కూర్చున్నాం. మధ్యలో వ్యక్తి (నేను) తన శరీరంలో ఏ భాగానికైనా దెబ్బతగిలిందేమోనని చూసుకోవటానికి కదిలాడు. బాగానే వున్నాను అనుకున్నాడు, రెండు ప్రక్కన ఉన్న స్నేహితులతో బయటకు గెంతమని చెప్పాడు. ఏ జవాబూ వినపడక, ఎలాగో కారు నుండి బయట పడ్డాడు. తన సహచరులిద్దరూ మరణించారని గుర్తించి భయోద్వేగాలతో కంపించాడు. పొదుపు ఖాతా నుంచి కర్మ తీర్చబడి నిజమైన అపాయాన్ని తప్పించుకోవటానికి ఇదొక ఉదాహరణ.

మనందరికీ ఎప్పుడో అప్పుడు కొద్ది క్షణాల్లో అపాయం నుంచి తప్పించుకోవడం తెలుసు ! అలాగే దానికి పూర్తి వ్యతిరేకంగా కూడా జరగవచ్చు. లాస్‌ఏంజల్స్‌లో పెద్ద భూకంపం సంభవించినప్పుడు, ఆ తరువాత కుదుపులు నగరాన్ని నాశనం చేస్తాయేమోనని భయపడిన ఒక కుటుంబం ఇంకో రాష్ట్రానికి వెళ్ళాలని నిశ్చయించుకుంటుంది. వాళ్ళు తమ పెద్ద వ్యానులో వెళ్తుండగా ఘోర ప్రమాదానికి గురై మొత్తం కుటుంబంలోని వారు అందరూ మరణించారు.

"మనం కర్మను మళ్ళించాలనుకుంటే, అది వారి వైపే ప్రతి స్పందిస్తుంది. ఆత్మ దుర్భరస్థితిని ఎదుర్కోవటం అనేది నిచ్చెన ద్వారా పైకెక్కటంలాగా దగ్గరదారి. ఒక పది సంవత్సరాలపాటు పడవలసిన కష్టం కొంతమంది ఎన్నుకున్నవారి జీవితంలో ఒక్కరోజే చుట్టుముడుతుంది.

కర్మ నుంచి ఎవ్వరూ తప్పించుకోలేరు, కర్మను ఎదుర్కోవటంలో ఉత్తమ మార్గం మంచి కర్మలు చేసుకుంటు నిల్వ పెంచుకోవటమే !

కర్మ తీర్చుకునే విధానం శుద్ధిచేయటం, అది మన వ్యక్తిత్వాన్ని స్వచ్ఛంగా చేస్తుంది. మన ఋణాలను తీర్చి అతి గొప్ప జ్ఞాన మార్గం వైపు ఆనందంతో అడుగులువేసే క్రొత్త అవకాశాన్ని ఇస్తుంది. చాలా గ్రంథాల్లో బాధ, ఇబ్బందులను "దేవుని వరాలు" అని లేదా "సువార్తను తెచ్చే దేవదూత" లని అనేవారు. సువార్త అంటే దేవుని ఇచ్ఛతో ఏకత్వం లేని మన గత చర్యల నుంచి విముక్తి ! "నువ్వు అతనిపై ఆధారపడవచ్చు, అతడు తన తల తీసివేయబడకుండానే బాధ ఇబ్బందులను అధిగమించాడు" అన్న వాక్యాన్ని ప్రాచ్యంలో వింటాం.

మనం బాధకు అర్హత పొంది వుండకపోతే మనల్ని ఎవరైనా ఇబ్బంది పెట్టగలరా ! అలాగే సహాయం పొందే అర్హత లేకుండా, ఎవరైనా సహాయపడటం సాధ్యమేనా? ఒకవేళ మనుష్యులు ఉద్దేశపూర్వకంగా మనల్ని ఇబ్బంది పెట్టినా, వాళ్ళు మన సేవను నియంత్రించాలనుకుంటున్న చీకటి శక్తుల ప్రభావం వలన ఆ విధంగా ప్రవర్తిస్తున్నానుకోవచ్చు. మనము ఒక గొప్ప పనిలో ఉపయోగించబడటాన్ని నిరోధిస్తూ, మానవజాతికి చేస్తున్న సహాయాన్ని అడ్డుకోవటం కోసం ఆ విధంగా చేస్తున్నారు అన్నదే సమాధానం. వాళ్ళు మనకు కలుగచేస్తున్న నష్టమంతా మన కర్మ బ్యాంక్‌లో నిల్వగా

జమ అవుతుంది. తరువాతి కాలంలో ఈ నిల్వే మనల్ని పెద్ద దాడుల నుంచి రక్షిస్తుంది. అలాకాక మనం ఎవరి దగ్గర నుంచైనా సహాయం పొందితే అది తిన్నగా మన బాకీగా తయారవుతుంది. దానిని గనుక మనం సేవ రూపంలో గానీ, సహాయం రూపంలో గానీ ఎవ్వరికీ తిరిగి ఇవ్వకపోతే, లేదా ఆ సహాయం చేసిన వ్యక్తికే తిరిగి సహాయమో, సేవో చెయ్యకపోతే అది మన భుజాలమీద భారంగా మారుతుంది.

ఒకోసారి కొంతమంది మనకు పరోక్షంగా సహాయం చెయ్యటం కూడా సంభవిస్తుంది. ఉదాహరణకు బెతోవిన్ ఇచ్చిన సంగీతం కానీ, ఎడిసన్ నుంచి విద్యుత్ బల్బ్ వచ్చినా, క్రీస్తు ఉపదేశం ఒక ప్రత్యేక దేశానికి గానీ, మానవజాతి మొత్తానికి గానీ ఇవ్వబడినా మనమందరం ఆ లాభాలను పంచుకుంటున్నాం. ఇవి మానవజాతి కర్మ లేదా సమూహ కర్మ మనం కొంచెం ఎక్కువో తక్కువో పంచుకునే వీటి ఉదాహరణలు ! మనకు ఇవ్వబడిన సహాయాన్ని మన స్వీయ సృజనాత్మక కార్యక్రమాలు చేయటం, వీటిని మానవజాతి సంక్షేమానికి అంకితం చేయటానికి ఉపయోగించవచ్చు !

మనకు ప్రత్యక్షంగా ఎవరైనా హాని గానీ, మేలు గానీ చేస్తే అది మన కర్మ కాదా అన్న దానిని మనం తేల్చుకోవటం అసాధ్యం. మనకి కాస్త స్పష్టమైన అవగాహన కోసం మనం ఉపయోగించవలసిన ఒకే సూచన ఏమిటంటే మనం మనకర్మ లేకుండా గాయాలపాలైతే మనం త్వరగా కోలుకుని ఆ నష్టం లాభంగా మారుతుంది. అది మనకు వికసించడానికి గొప్ప అవకాశాలను తెరుస్తుంది. అది మన పరిణామానికి తోడ్పడుతుంది లేదా మనకు పెద్ద ఆస్తిగా మారుతుంది.

కర్మ లేకుండా ప్రత్యక్ష సహాయం పొందినప్పుడు, అది మనకు అంతః సంతృప్తిని ఇవ్వకపోగా మన భుజాలమీద భారంగా మారుతుంది. అది

మన ఫలితం కాకపోతే ఆ సహాయాన్ని మనం హృదయపూర్వకంగా స్వీకరించలేము. ఉదాహరణకు, కొంతమంది ఊరికే (అకారణంగా) డబ్బులు ఇస్తే మనకు బాగానే వుంటుంది. కానీ ఆ డబ్బును మనం కష్టపడి స్వయంగా సంపాదిస్తే అది మనకు ఎక్కువ ఆనందాన్నీ, సంతృప్తినీ ఇస్తుంది.

ఏ రకమైన దాడినైనా తప్పించుకునే మార్గం మానవజాతికి సేవ చెయ్యాలన్న ఖచ్చితమైన, నిజాయితీతో కూడిన అంకిత భావం కలిగి, మంచి ఆలోచనలతో పద్ధతులతో, కూడిన జీవితాన్ని జీవించటం.

మేము నివసిస్తున్న పట్టణంలో కలరా అంటువ్యాధిలా వ్యాపించింది. అప్పుడు మా నాన్నగారు హాస్పిటల్‌లో పనిచేస్తూ వుండేవారు. ప్రతిరోజూ ముప్పై, నలభైమందిని కొలిమిలోవేసి కాల్చేశారు. "నాన్నా, కలరా వస్తుందేమోనని భయం వెయ్యటం లేదా?" అని అడిగాను నేను.

" లేదు ! నేను వాళ్ళకు సేవ చెయ్యటానికి నా జీవితాన్ని అంకింతం చేసుకున్నాను ! కనుక, నీకు ఏ హానీ జరగదు" అని చెప్పాడు ఆయన. అలానే ఆయనకు ఏమీ జరగలేదు. ఆయన దీర్ఘకాలం జీవించారు. మా నాన్నకు విశ్వాసం ఉంది. విశ్వాసం అంటే సహజావ బోధన ద్వారా ఒక, విషయాన్ని అంటే ఇంకా మానసిక తలంలోకి తర్జుమా చేయబడని విషయాన్ని గ్రహించ గల గుప్తజ్ఞానం వుండేది . అది వుందని మాకు తెలుసు.

కర్మ అంటే చర్యలకు ప్రతిచర్యల ద్వారా ఏర్పడి ప్రేమ నియమాన్ని త్రుంచే విషయం. ప్రేమ నియమానికి వ్యతిరేకంగా జరిపే ఏ చర్యలైనా కాలక్రమంలో హింసాత్మక ప్రతిచర్యలు తెస్తాయి. మానవ జాతి చరిత్ర అంతటిలో ఈ విషయాన్ని గమనించవచ్చు.

మన కర్మ ఖాతాకు దోహదం చేసే రెండు ముఖ్య విభాగాలు విమర్శ, ఆసక్తులు ! విమర్శ ఇతరుల కర్మలో పాలుపంచుకుని, హింసాత్మక ప్రతి చర్యలను సృష్టిస్తుంది. మనం విమర్శిస్తున్నామంటే ఇతరులమీద మన ఇష్టాన్ని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయటం. మనం గానీ వాళ్ళు మనం చెప్పిందే చేసేటట్టు చెయ్యగలిగితే వాళ్ళ తప్పుల తాలూకూ లెక్కలన్నీ మన పద్దులోకే వస్తాయి. మన గర్వం, అసూయ, అహంకారాల ఫలితమే విమర్శ. మనం ఈ అవలక్షణాలను మనలో దాచేసి, మనం ఉన్నత మానవులుగా చూపించుకుంటాం !

విమర్శ వ్యక్తిత్వ లోపాలను పెంపొందించి విమర్శించబడిన వాడిని స్వీయ రక్షణలోకి నెడుతుంది. అది మనుష్యుల మధ్య బంధాలను తెంచు తుంది. ఒక గురువు లేదా నాయకుడు ఒక విషయాన్ని గానీ సంఘటనను గానీ విశదీకరించి శిష్యుల శ్రద్ధను అటువైపు మళ్ళించటం అనేది వాళ్ళు ఆ స్థాయికి సంసిద్ధులయ్యారు అని ఆయన అనుకున్న తర్వాత మాత్రమే జరుగుతుంది. గురువు తన శిష్యుల శ్రద్ధని.. వాళ్ళ లోపాలు, పొరపాట్ల వైపు మళ్ళించడు ! ముఖ్యంగా వాళ్ళ హృదయాలలో మంచి ఉద్దేశ్యాలను చూసినపుడు !

విమర్శించే వాళ్ళు ఇతరులను ఏమని విమర్శిస్తారో ఆ లక్షణాలే తమలో అభివృద్ధి చేసుకుంటారు. ఇంకో వ్యక్తి జీవితంలోని పొరపాటును తీసివేయాలంటే, అతను వాటిని వదిలించుకోవాలన్న కోరిక తోనూ, సంసిద్ధత తోనూ వుంటే అతని చైతన్యాన్ని తన పరిమితులను దర్శించగలిగేటంతగా అభివృద్ధిచేసి స్వయంగా వాటిని తీసివేసేటట్లు చేయటం. అతని మంచి లక్షణాలవైపు దృష్టి సారించండి, విమర్శించాల్సిన వాటివైపు కాదు. గురువు ఒక సందర్భాన్ని వివరిస్తే అది వ్యక్తులను చిన్నబుచ్చేటట్లుగానీ, వాళ్ళ పొర

పాట్లమీద దృష్టిపెట్టినట్లుగానీ ఉండదు. ఆ లక్ష్యం వైపు మాత్రమే దృష్టిపెట్టి దానిని గుర్తుచేస్తూ, దానికోసం పాటుపడే విధంగా ప్రోత్సహించి, క్రిందిస్థాయి నుంచి పైకి లాగుతారు.

ఒక సందర్భాన్ని వివరించేటప్పుడు ఎప్పుడూ కాంతి, ప్రేమ శక్తులను వాడండి. మనం విమర్శిస్తే మన గర్వం, అహంకారం, అసూయ అనే లక్ష్యాలను అంతరంలో దాచి వుంచి వాటి బలాన్ని ఉపయోగించి విమర్శిస్తు న్నాం. ఆ శక్తులు గనుక చలనంలోకి వస్తే అవి కర్మను గానీ హింసాత్మక ప్రతి చర్యలను గానీ సృష్టిస్తాయి.

"అయినా ప్రియ వృద్ధ సోదరా, నువ్వు చెప్పేదే సరి అయినదనీ, నువ్వు దర్శించే కోణమే తప్పునిసరిగా సవ్యమైనదనీ, నువ్వు అంతగట్టిగా ఎలా చెప్ప గలవు? జీవితం పట్ల నీ ఏటవాలు దృక్పథమూ, ఒక సన్నివేశం పట్ల నీ వివరణా తిరిగి సరిచేసుకోవలసిన అవసరం వుందేమో ! లేకపోతే నీ లక్ష్యాలూ, ధోరణులూ మరింత ఉన్నతంగానూ, స్వచ్ఛంగానూ ఉండ లేవా? అయినా అవి అలా వున్నా నీకు – ఏ సమయంలోనైనా నువ్వు సాధించగల అత్యుత్తమమైన, ఉన్నతమైనది, నీ సంగతి నువ్వు చూసుకుని, నీ సోదరుని సంగతి అతనికి వదలివేయి "స్వధర్మో నిగుణ శ్రేయః పరధర్మో భయావహః" అని భగవద్గీతలో చెప్పబడిన ధర్మం. శిష్యుణ్ణి తన స్వంత సంగతి చూసుకోమని చెప్తుంది !"

"...శిష్య సమూహాలు అంటే తమ స్వీయ ఆసక్తులను సేవలో లయం చేసి మానవజాతి ఔన్నత్యానికీ, దివ్యవారసత్వానికీ కట్టుబడిన స్వేచ్ఛా, స్వతంత్ర ఆత్మ సమూహాలు. నువ్వు నీ స్వీయ క్రమశిక్షణలో కొనసాగుతూ మిగిలిన వారిది వారికి వదిలివేయి"– అని బోధిస్తాడు గురువు.

ఇక రెండో విషయం ఆసక్తి : ఉపదేశం ఏం చెపుతుందంటే 'నీ సంగతి నవ్వు చూసుకో !' ఇతరుల వ్యక్తిగత విషయాలలోకి అడుగుపెట్టకు ! అది కర్మను సృష్టిస్తుంది. మన అత్యాసక్తితో మనం ఇతరుల తోనూ వాళ్ళ ఇష్టాల తోనూ, బలహీనతల తోనూ, భ్రమల తోనూ కల్పించుకుని వాళ్ళ తప్పులు వెతికే గుణాన్ని పెంపొందించుకుంటాము. ఇది మళ్ళీ ఇంకో రకంగా మన ఇష్టాన్ని ఎదుటి వారిపై రుద్దటమే.

ప్రతివాళ్ళూ తమ స్వంత పాఠాలు నేర్చుకుంటూ తమ వ్యక్తిగత జీవితాన్ని వాళ్ళ ఇష్టానికి అనుగుణంగా నడుపుకుంటారు. వాళ్ళు జీవించే విధానం వారి స్వీయ ప్రయోగం.

ఆసక్తి అనేది విమర్శకంటె భిన్నమైనది. అది ఇతరుల గురించి సమాచారం సేకరించి, ఆ తరువాత దానిని వాళ్ళకు వ్యతిరేకంగా ఉపయోగించటం, లేదా వాళ్ళ పొరపాట్లను, వైఫల్యాలను మన స్వీయ అభివృద్ధికి ఉపయోగించుకోవటం. ఒకోసారి దానిని మానసికమైన వంచన అంటారు. "నాకు తెలిసినంతలో ఇతరుల దారిలోకి వెళ్ళటం కంటే దారుణ మైన పని ఇంకొకటి లేదు" అని గొప్ప ఋషి చెప్తారు.

గొప్ప బోధకులు ప్రేమ సూత్రాన్ని నొక్కి వక్కాణించేటప్పుడు వాళ్ళు మనకు ఆరోగ్యం, సంపద, ఉల్లాసం, అవగాహన, ఏకత్వాల తాళం చెవిని ఇస్తున్నారు. ఈ విషయం చెపుతూ ఒక గొప్ప గురువు" ప్రేమ అనేది కలయికకు ప్రతిస్పందన. ఇది మానవునిలో అవగాహన, పోల్చుకోవ టం, చేర్చుకోవటం అని అర్థం. వివేకం అంటే అభివృద్ధి చెందిన ప్రేమ ! అవగాహనల కాంతి నుంచి ఉద్భవించే నైపుణ్యమైన చర్య ! అది మనకు కావలసిన దానిపట్ల ఎరుక ! దానిని పొందటానికి అవసరమైనదానికి

చేరువ చేసే సామర్థ్యం, సేవ చేస్తున్న శిష్యుని ఆత్మ కిరణానికి అనుగుణంగా ఒకటి లేదా ఏడు కిరణాల ప్రభావపు నీడలో ప్రేమ, వివేకాల శాస్త్రీయ ప్రకటనా విధానమే మౌలికంగా సేవ !

ప్రేమ నియమాన్ని ఉల్లంఘించటం సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యలను సృష్టించి వ్యతిరేక పరిణామాలు తేవటమే కాకుండా మన ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేసే అవకాశం వుంది ! ఆరోగ్యాన్ని పరిరక్షించటం, సాంఘిక ఐకమత్యం అనేవి ప్రపంచం మొత్తం మీద ఈ గొప్ప ఋషులు చెప్పిన మార్గం ద్వారా మాత్రమే సాధ్యం !

కర్మ ఋణాలను తీర్చే సత్వర, సౌకర్య మార్గం ప్రేమ ! ప్రేమ మన ఖాతాలో మూడురెట్ల వడ్డీని సృష్టించటమే కాకుండా ఏ ప్రతికూల కర్మనూ ఉత్పత్తి చేయదు. కాకపోతే కొందరు వికల మనస్కులు తమ ద్వేషాన్నీ విషపూరిత చర్యలనూ ప్రేమ అనే పేరుతో ప్రకటించటం మనకు తెలిసిన సంగతే !

గొప్ప త్యాగ గాథ పశ్చాత్తాపం, మిక్కిలి అణకువల ద్వారా గొప్ప ప్రేమ ఋజువవుతుంది. మానవజాతికి మనం చేయగలిగిన అత్యంత సేవ చేసినపుడు మనం అత్యంత ఆనందాన్ని పొందగలుగుతాం. ఎందుకంటే ఆ క్షణం సూర్యుని లక్ష్యంలో మన అంతరంగం ఏకమైన క్షణం. కేవలం అటువంటి క్షణాల ద్వారానే మనం గొప్ప కర్మను తీర్చుకుని మన భుజాల మీద బరువు దించుకుంటాం. అందుకే మనం అంత ఆనందం పొందగలం.

కొంతమంది శిలువ దృశ్యాలలో ఘోర అకృత్యాలన్నీ, రక్తపాతం, బాధ, హింస, దుఃఖం చూస్తారు. కానీ క్రీస్తుకు సంబంధించినంతవరకు ఆ క్షణం అత్యంత ఆశీర్వాదకరమూ, అద్భుత సౌందర్యవంతమూ. అతను

ఉన్నదంతా ఇచ్చేయగలిగినంత దివ్యత్వం పొందాడు. అతను ప్రపంచం యొక్క విముక్తి కోసం వున్నాడు. శిలువ చర్యను గురించి క్రొత్త నిబంధన గ్రంథంలో నమోదయిన విషయాలు వాస్తవానికి అనుగుణమైనవి కావు. మానవజాతి కోసం ప్రేమతో రక్తం ఓడ్చిన అతను ఆ శిలువపై ఉన్నప్పుడు ఉన్నంత ప్రకాశం తోనూ, ఆనందం తోనూ అంతకుముందు ఎన్నడూ లేడు.

అన్ని మతాల లోనూ, జాతుల లోనూ నిజమైన నాయకుల రక్షకుల హృదయాలలో అదే త్యాగనిరతి కనిపిస్తుంది. మానవ నిర్మిత చెరసాలలు దుఃఖాల నుంచి మానవజాతి విమోచన చెయ్యడానికి వారి జీవితాలు.. కారణాలు, మార్గాలు, ప్రత్యక్ష నిదర్శనాలు !

మార్పుచెందే దాని మధ్యలో వుండి మార్పు చెందకుండా ఉండటం ఎలాగో కర్మ బోధిస్తుంది. ఇది చూడటానికి వింతలాగా అన్పించినా, మనం జాగ్రత్తగా గమనించి చూస్తే మనం నేర్చుకోవలసిన గొప్ప అంశం నిరంతరం మారుతున్న ఈ ప్రపంచంలో మారకుండా వుండటమే ! ఆ మార్పులేనిది ఒకే ఒక్కటి ఏమిటంటే మన ఆత్మ మూలం ! అదే వాస్తవంగా ఆత్మ !

ఆకర్షణ వికర్షణకు గురి అవుతుందనీ, కూడబెట్టడం పంచడానికి దారితీస్తుందనీ; అధికారం బలహీనతలో అంతమవుతుందనీ; కర్మ మనకు క్రమంగా తెలియచేస్తుంది ! మార్పు అనే అరణ్యంలో నుంచి మార్పుచెందని మూలంలోకి మార్గాలను కనుగొనే విధంగా కర్మ మనకు వివేకాన్ని ఇస్తుంది.

"మన శరీరంలో వుండే ఆత్మ ఎప్పుడూ పుట్టనిది, అది ఎన్నడూ చావనిది. దానికి ఉనికి లేదు అనటం అసత్యం ! అది ఉనికిలోకి వస్తుంది లేదా రాకుండానూ ఉంటుంది. అది మళ్ళీ నిలిచిపోయినట్లు వుంటుంది. అది పుట్టనిది శాశ్వతమైనది, మార్పుచెందనిదీ, ఆత్మ...!"

కర్మ బంధంలో చిక్కుకుని వున్నంత కాలమూ మనమూ ఆ మార్పు చెందని స్థితికి చేరం. మన స్వీయ ఆత్మను చేరే మార్గానికి దానిని తీర్చటం మాత్రమే విముక్తి కలిగిస్తుంది ! మన తత్వం నుంచి తప్పించుకోవటం. వస్తువులతోనూ వాటి వ్యామోహాల సుడిలోనూ చిక్కుకుని ఉన్నంత కాలమూ మనము మన తత్వం నుంచి వేరుపడలేము.

జీవిత పాఠశాలలో మనం ఇదంతా నేర్చుకుంటాము. ఆ పాఠశాల పాఠ్యాంశాలు కర్మ విమోచనా మార్గాలు తప్ప మరేవీ కావు.

కర్మ విషయంలో క్షమ పాత్ర ఏమిటి? ముందుగా, క్షమ అంటే మన సర్వస్వాన్నీ ఇతరులకు ఇచ్చివేయటం అని అర్థం. అది మనం ఏమిటో వాటినన్నిటినీ వదలి ఘన పూర్ణత్వాన్ని చేరటం. ఎవరినైనా క్షమించటం అనేది క్షమించబడినవాని అతనితో వున్న భౌతిక మానసిక, అనుభూతిక బంధ క్షేత్రాలను త్రెంచి మన మనోద్వేగ శక్తులను అటువైపు ప్రసరించ కుండా చేస్తుంది. మనవైపు నుంచి క్షమ అనేది ప్రేమ పూర్వక చర్య.

క్షమించబడిన వ్యక్తి మాత్రం తన కర్మను తాను తీర్చగలిగినంత ఉత్తమ మార్గంలో తీర్చేవరకూ తనను తాను క్షమించుకోలేడు. కాకపోతే ఆ రెండవ వ్యక్తి అతని కర్మను తన భుజాలపై వేసుకుంటే తప్ప. అటువంటి క్షమాపణ తరువాత, రెండవదాని కర్మ సంగతిని మినహాయిస్తే మనం అద్భుతమైన గమనింపులో ఉండటమే కాక మార్పు రెండు, మూడింతలు ఉంటుంది.

క్షమ అనేది మనవైపు నుంచి మన ప్రతికూల కర్మ పెంపొందకుండా నిరోధిస్తుంది. మనకు ఎవరైనా హానిచేసినా, మనం వాళ్ళకు మేలు చేస్తాం. అటువంటి చర్యల ద్వారా మాత్రమే చెడ్డ కర్మ వలలో పడకుండా రక్షించుకో గలం. అలా తప్పించుకోవటం సాధ్యమే, కానీ కష్టం.

క్షమ అనేది నిజమైన ప్రేమ యొక్క చర్య. మనల్ని మనం అవతలి వ్యక్తికి అత్యుత్తమ సంభవాలను పొందగల కృషి చేసే ఆకాంక్ష గల స్థితిలో ఉంచుకోవటం. ప్రేమలో మనం మన మంచి కర్మను లేదా పొదుపును పెంచుకుంటాం.

కర్మ మనకు ఇంకో ఆసక్తికర విషయాన్ని నేర్పుతుంది. అది మనకేం బోధిస్తుంటే మన మూర్తిమత్వం అంతా మన శ్రమ ఫలితమే. మన దగ్గర నైపుణ్యం ఉందంటే మన స్వీయ వికాసం కోసం మనం కష్టపడి పని చేశాం. మనం మేధావులమైతే, మనం ఎన్నో జన్మలపాటు తీవ్రంగా మరింత తీవ్రంగా కష్టపడి స్వీయ విభజన శక్తినీ, సౌందర్యాన్నీ పొందాము. విశ్వంలో ఏ కష్టమూ లేకుండా ఏదీ పొందబడలేదు.

ఇది సృష్టియొక్క న్యాయాన్ని, ప్రతిచోటా మనుష్యుల మధ్యగల భేదాలనూ వివరిస్తుంది. మన కఠోర పరిశ్రమల పర్యవసానమే మనం. మన స్వీయ వికాసం కోసం మనం పనిచేయకపోతే, కష్టపడకపోతే మనలను సృజనాత్మకంగా చేసేవారు ఎవ్వరూ ఉండరు. అభివృద్ధికిగానీ విజయానికి కానీ కావలసినది పదార్థాలను కూడబెట్టడమూ, మన అభిప్రాయాల్ని ఎదుటి వారిపై రుద్దటమో కాదు. అది తెరుచుకోవడం, వికసించే ప్రక్రియ, రూపాంతరం చెందే విధానం !

కర్మ సిద్ధాంతం నుంచి మనం నేర్చుకోగలిగిన గొప్ప పాఠం కష్టపడి పనిచేయటం. ప్రగాఢ ఆకాంక్ష, తీవ్రంగా కష్టపడటం ద్వారానే మనం మన పరిమితులను అధిగమించి మనలను మనం దాటిపోవాలి.

కర్మను ఎదుర్కోవటం

మనం ప్రతి క్షణమూ మన గత కర్మ తరంగాలను ఎదుర్కోవటం అనివార్యం. "కర్మ ప్రవాహం వడిగా ప్రవహిస్తుంటే, ఈ అలను ఎరుక పవిత్ర ఆనంద ప్రవాహంగా మారుస్తుంది" అని గొప్ప ఋషులు చెప్పారు.

కర్మ సందేశాన్ని గుర్తించి దానిని చిత్తశుద్ధితో, వాస్తవికంగా సత్యవంతంగా ఎదుర్కున్నప్పుడు మార్పు సంభవిస్తుంది.

మన కర్మ యొక్క కారణాలను, వాటి పరిణామాలను చూడటంవల్ల మన చైతన్యాన్ని మార్చుకుంటాం. దానివలన రెండు విధాల కారణాలను సృష్టించబడతాయి, మన చైతన్యాన్ని విస్తరించుకోవడమూ, అందరకూ సేవ చేసే అవకాశాలను కల్పించటం. ఈ పద్ధతిలో మనం మనలో నిక్షిప్తమై వున్న అత్యంత సౌందర్యాన్నీ, ఇమిడివున్న శక్తినీ విడుదల చేస్తాం. దానికి బదులుగా కర్మ నియమంతో పోరాటంచేస్తే బాధనూ, ఇబ్బందులనూ, పరిమితులనూ ఆహ్వానిస్తాం.

మన చైతన్యాన్ని సౌందర్యం, సవ్యం, నిజాయితీ, ఉల్లాసం, ఆకాంక్ష, స్వేచ్ఛ, త్యాగం, సేవలవైపు మళ్ళించటం అనేది మనల్ని మన కర్మ ప్రవాహంలో కొట్టుకుని పోవటం నుంచి రక్షిస్తుంది.

ఒక వ్యక్తి కర్మ పరిమితులను అధిగమించి తన కర్మానుభవాలన్నింటినీ త్యాగనిరతితో కూడిన సేవను ఉపయోగిస్తే, సౌందర్యం ప్రత్యక్షీకరించబడటం సత్యం. త్యాగంతో కూడిన జీవితం గడపటం ద్వారా ఒక వ్యక్తి అగణితమైన సౌందర్యాలను సృష్టించవచ్చు. ఈ ప్రపంచం అనుభవించే సౌందర్యమంతా కర్మప్రవాహాలను ఎరుకతో పరిష్కరించి వ్యక్తుల సమూహాల, మానవజాతి వ్యక్తీకరణల బహుమానమే.

కర్మను నూతన చైతన్యంతో ఎదుర్కొని, మానవజాతిని కర్మప్రవాహాల నుంచి విమోచన చేయడానికి కృషిచెయ్యటం. మానవ జీవితంలో అన్ని కోణాలలోనూ నాయకులను సృష్టిస్తుంది. మనుష్యుల్ని తమ పంజరాల్లోంచి విడుదలచేసి వారికి నూతన స్వేచ్ఛాయుత దిశల గురించి వెల్లడి చేసిన క్షణంలో సౌందర్యం ఉద్భవిస్తుంది.

మన దివ్యత్వాన్ని పనిచేయించటం కోసం కర్మ సిద్ధాంతం వుంది. మన దివ్యత్వ ప్రత్యక్షీకరణ పెరిగే కొద్దీ ఉనికిలో మరింత సౌందర్యం వస్తుంది.

చాలామంది తమకు చాలా అన్యాయం జరిగింది అని అనుకుని తమ కర్మతో పోట్లాడుతూ వుంటారు. వాళ్ళు తమ కర్మ పరిస్థితులను అవగాహన చేసుకోక పోవటం వలనగానీ, తమ చైతన్యాన్ని ఉపయోగించపోవటం వలనగానీ తమ కర్మకు విరుద్ధంగా పోరాడతారు.

ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని చైతన్యంతో జీవించలేరు. మన చైతన్యం విస్తరించేకొద్దీ మనం అనుభవించవలసిన కర్మ తగ్గటమే కాకుండా, మిగిలిన వారికి కూడా తక్కువ కర్మను సృష్టించటం నేర్పుతారు.

మనం చైతన్యాన్ని విస్తరించుకునే కొద్దీ మనం ఈ నియమ రహస్యాలను తెలుసుకుని ఆ నియమాన్నే సౌందర్యాన్ని సృష్టించడం కోసం ఉపయోగిస్తాం. సౌందర్యం, సవ్యం, చిత్తశుద్ధి, ఉల్లాసం, స్వేచ్ఛ, పరిపూర్ణత్వం కోసం ఆకాంక్ష, త్యాగనిరతితో కూడిన సేవ అన్నీ కర్మ ప్రవాహంలో వున్న వారి బహుమానాలే. ఇప్పుడు వాళ్ళు ఈ ప్రవాహాల్ని సౌందర్య వాహినిగా మార్చారు ! సౌందర్య బీజాలను నాటి ఈ నియమాన్ని ఫలవంతం చెందించి, బలోపేతం చేసి ప్రపంచంలో అందరికోసమూ ఈ సౌందర్యాన్ని వృద్ధి పొందించారు. ప్రతి సౌందర్యమూ కర్మ మీద విజయ ఫలితమే !

కర్మ పరిమితులు అధిగమించకుండా, కర్మ పరిమితుల కారణాలను తెలుసుకోకుండా ఏమీ పొందలేం.

అన్ని తలాలలోనూ కర్మఫలాన్ని దాటి నిలవటానికి ఒక వ్యక్తి తన చర్యలను అదుపు చేసుకునే కొద్దీ, అతను విశ్వ అయస్కాంతానికి గ్రాహకంగా మారతాడు. విశ్వ అయస్కాంతం మనిషిని సౌందర్యంలో జీవించేటట్లు ఉత్తేజపరుస్తుంది. విశ్వ అయస్కాంతంలో ఉన్న ప్రతిబంధమూ, విశ్వ అయస్కాంత శక్తితో తీసుకోబడిన ప్రతిచర్యా మన ఉనికిలో మన జీవిత వ్యక్తీకరణలో, మన సృజనాత్మకత చర్యలలో సౌందర్యాన్ని ఉద్భవింపచేస్తుంది. కర్మ ప్రవాహం మన జీవితాన్ని నియంత్రించటాన్ని నిలిపి, విశ్వ అయస్కాంత ప్రవాహాల ద్వారా ప్రత్యక్షీకరించబడిన విజయాలను ప్రతిఫలించునట్లుగా విశ్వ అయస్కాంతం మన జీవితాన్ని ఒక స్థాయికి చేరుస్తుంది.

విశ్వ అయస్కాంతం కిరణాల ద్వారా ప్రకాశవంతమైన గత కర్మ అంతా సౌందర్యంగానూ, చిత్రాలుగానూ, నాటకం, పద్యాలు, సంగీతం, అన్నిటినీ దాటి జీవితంలోకి – కర్మ నియమవు వివేకాన్ని ప్రత్యక్షీకరించుకునే జీవితంలోకి రూపాంతరం చెందుతాయి.

బాధను ఆశీర్వాదంగా, అజ్ఞానాన్ని ప్రకాశవంతంగా, బలహీనతను శక్తిగా మార్చాలంటే మనం శక్తివంతమైన కర్మ ప్రవాహాలను పరిష్కరించటం నేర్చుకోవాలి. ప్రతి గొప్ప విజయమూ కర్మపై విజయం సాధించటం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. కర్మ మన జీవితాన్ని పరిమితం చేసి కాలాంతరంలో మనని అవాస్తవ చక్రంలో బంధిస్తుంది. ఈ పరిమితిని అధిగమించి, అవాస్తవికపు యాంత్రికత్వం నుండి మనల్ని విడుదల చేసుకోవటానికి గొప్ప శక్తి, ఆకాంక్ష, నిశ్చయత్వం అవసరం. మనం కర్మను మేధస్సుతో ఎదుర్కొంటూ, కర్మ సిద్ధాంతంలో దాగి వున్న సందేశాన్ని అర్థం చేసుకుంటున్నప్పుడు మాత్రమే ఇవన్నీ సాధ్యం.

మన గత కర్మల పరిణామాలను ఎదుర్కోవటానికి నాయకత్వ లక్షణాలు, కర్మ తరంగాల మీద తేలియాడ గల స్థైర్యం సంసిద్ధత ఉన్న నాయకుడు అవసరం.

ఒక గజ ఈతగాడిని చూసిన ప్రతిసారీ నేను కర్మ తరంగాలపై సౌందర్యం సృష్టించే వారి గురించీ అలలకు ఎదురు నిలుస్తూ, వాటి వలనే ప్రగతి సాధించగలవారి గురించి ఆలోచించేవాడిని.

మనం మన కర్మను నైరాశ్యంతో, భయంతో, కోపంతో ఎదుర్కోగూడదు. కానీ దానిని ఉన్నత తలాల నుంచి మన మూలం నుంచి మనం బయటపడటమూ కర్మ తరంగాలను ఒక ఈతగానివలె గమనిస్తూ,

ఆ తరంగాలలో మునిగిపోకుండా వుండటమూ నేర్చుకోవటానికి ప్రయత్నించాలి.

ఈ ప్రపంచంలో మనం నేర్చుకునేదంతా మన కర్మకు ఎదుర్కొనే మార్గం, తప్ప సౌందర్య వారధులను, సోపానాలను నిర్మిస్తూ దానికి మార్చుకోవటమూ తప్ప మరేమీ లేదు !

కర్మ సిద్ధాంతం మనని పరిణామంగా మారటం కంటే కారణంగా ఉండటంలో సహాయం చేస్తుంది. మనం చైతన్యంతో జీవించనంత వరకూ, కారణ పరిణామాలుగా జీవిస్తాం. కర్మ సిద్ధాంతం మనల్ని నిద్రలేపి కారణంగా వుండే అవకాశాన్ని ఇస్తుంది.

కారణం కర్మ ప్రవాహంతో అనుసంధించి, విశ్వ అయస్కాంతంతో ఐక్యతతో వుండే జీవితాన్ని సృష్టిస్తుంది.

“మిమ్మల్ని నియంత్రిస్తున్న వారు ఎవరో, లేక మీరు ఎవరికి బానిసలో లేక మీరు ఎవరికి సేవ చేస్తున్నారో చూడడానికి ప్రయత్నించండి” అని మా గురువులు తరచూ చెప్తూండేవారు.

మనల్ని ఉపయోగించుకుంటున్న, మనపై చాతుర్యం ప్రదర్శిస్తున్న, మనల్ని స్వలాభం కోసం వాడుకుంటున్న కారణాలను దర్శించటం ఎంతో శక్తివంతం. స్వేచ్ఛపొందిన మానవులు అతికొద్ది మందే వుంటారు, వారే మానవజాతి ఆశా, భవిష్యత్తూనూ !

కర్మను త్రిప్పికొట్టటం

మనుష్యులు – తాము ఒక ప్రత్యేక కుటుంబంలో ఎందుకు జన్మించారో, ప్రత్యేక సమూహం సభ్యులుగా ఎందుకున్నారో, ఒక ప్రత్యేక దేశంలో ఎందుకు పుట్టారో అని ఆశ్చర్యపడుతుంటారు. వాళ్ళు ఎక్కడున్నా, ఎలావున్నా, ఒంటరిగా నిలబడిన భావం ఎందుకుంటుందో ఎవరితోనూ, వ్యక్తులు, సమూహం, దేశం, దేనితో అనుబంధం లేకుండా ఎలా వున్నామా అని కూడా ఆశ్చర్యపడతారు !

మనుష్యుల రెండు రకాల కర్మ దగ్గర చేరుస్తుంది :

1. పరస్పరం హాని చేసుకునే చర్యల వలన నిర్మించబడిన కర్మ !
2. సేవ, సహకారాల ద్వారా నిర్మింబడిన కర్మ !

సమూహాలన్నీ ఈ రెండు రకాల కర్మ ఫలితాలే !

హానికర చర్యలు వివిధ భాగాలుగా విభజించబడ్డాయి !

1. భౌతికమైన హాని !
2. అనుభూతిపరమైన ఇబ్బంది !
3. మానసిక హాని !
4. ఇతరుల ఆధ్యాత్మిక అభివృద్ధిని నిరోధించే చర్యలు !

ఈ రకమైన చర్యలు మనుష్యుల్ని తమ కర్మ బాహ్యంగా పనిచేయటానికి లాగుతాయి – తమ కర్మ పద్దు తీర్చుకోవటానికి గానీ, స్వీకరించటానికి లేదా తమ గత చర్యల పద్దుల విషయమో.

సేవ లేదా సహకార చర్యల మంచి ఫలితంగా ఏర్పడిన కర్మ కూడా వివిధ రకాలుగా విభజించవచ్చు :

1. భౌతిక తలానికి సంబంధించిన సేవ !
2. అనుభూతిక తలానికి చెందిన సేవ !
3. మనుష్యుల ఆధ్యాత్మిక అవసరాలకు సంబంధించిన సేవ !
4. మనుష్యుల జ్ఞాన ప్రకాశాన్ని అందించి, రక్షించి, నాయకత్వం వహించటానికి అవసరమైన సహకారం !

ఇటువంటి చర్యలు ఒక శక్తివంతమైన వ్యక్తిత్వాన్ని నిర్మిస్తాయి, లేదా మనుష్యుల మధ్య ఆధ్యాత్మిక బంధాలను నిర్మిస్తాయి ! జన్మ పరంపరలో అది వారిని దగ్గరచేసి, సమూహంగా తయారుచేసి మానవజాతికి, దివ్య ప్రణాళికకు సేవచేయటానికి సిద్ధం చేస్తుంది.

మనుష్యులను దగ్గర చేసే ఇంకో విషయం ఒకే బోధన లేదా గురువు పట్ల గల అంకిత భావపు నిర్దేశం ! ఇది మనుష్యుల మధ్య గాఢమైన

బంధాలను సృష్టిస్తుంది. శతాబ్దాలు, జన్మల తరబడి పరస్పర ప్రయోజనాలను పెంపొందిస్తూ అభివృద్ధి చెందుతుంది. ఉదాహరణకు, ఎవరైతే చాలాకాలం ఆశ్రమాలలో వుంటారో వాళ్ళు అదే గురువును, అదే సిద్ధాంతాలను, అవే ఉపదేశాలను అనుసరిస్తాయి.

ద్వేషం, నేరం, హానిచేసే చర్యల వలన ఏర్పడిన కర్మ ఎన్నో విషయాలను చేరువ చేస్తుంది. సాధారణంగా మనుష్యులు తమపట్ల ఇతరులు ఎట్లా ప్రవర్తిస్తారో, తామూ ఇతరులకు అదే చేస్తారు. కుటుంబాలలో సమూహాలలో, దేశాలలో దీనిని మనం చూస్తాం. దేశాల మధ్య తగాదాలు, యుద్ధాలు గత కారణాలవల్ల ఉద్భవిస్తాయి. ఒకోసారి యుద్ధభూమిలో యుద్ధ కారణం కరిగిపోతుంది ! ఆ దేశాలు గానీ ఋషులతో నడపబడి కర్మను తలక్రిందులు చేయాలనుకుంటే !

కర్మను తలక్రిందులు చేయటం అనేది చాలా ఆసక్తికరమైన సత్యం. "మీకు హాని చేసినవారి కోసం ప్రార్థించండి" అని చెప్పినప్పుడు క్రీస్తు ఈ రహస్యాన్ని విప్పాడు. బుద్ధుడు కూడా దానితో సమానమైనదే చెప్పాడు. "ద్వేషం ద్వేషంవల్ల కరిగించబడదు. అయితే ద్వేషం ప్రేమలో కరిగిపోతుంది". ఇది సమూహాలు, కుటుంబం వ్యక్తుల విషయాలలోనూ వర్తిస్తుంది. ఈ ఉపదేశం నుంచి పొందిన జ్ఞానం వల్లనే మనుష్యులు "కంటికి కన్ను" అనే సూత్రాన్ని ఉపయోగించకుండా ప్రేమ, అవగాహన, శక్తులను ఉపయోగించి అటువంటి కర్మ పునరుత్పత్తి అవకుండా చూస్తారు.

సేవ, సహకారాల వల్ల సృష్టించబడిన కర్మ ప్రపంచం అంతా మానవ జాతికి జ్ఞాన ప్రకాశాన్నీ, సౌందర్యాన్నీ తెచ్చే సమూహాలను కలసి జన్మ తీసుకునేటట్లు జన్మపరంపరలో సృష్టిస్తాయి.

తరచుగా వాళ్ళు ఒక ప్రాంతంలో సమూహాలుగా వుంటారు. ఒకోసారి వ్యక్తులు, సమూహాలుగా ప్రపంచం అంతా అక్కడక్కడా వుంటారు. మానవ ప్రయత్నం వున్న ఏడు క్షేత్రాలలోనూ వాళ్ళ ఐక్య సహకార శ్రమ ఫలితాన్ని చూస్తారు. అటువంటి వ్యక్తులు, సమూహాలుగా ప్రపంచం అంతా అక్కడక్కడా వుంటారు. మానవ జాతి భీభత్సం నుంచి సౌందర్యానికి నడిపిస్తారు.

మనుష్యులు సేవలోనూ, సహకారంలోనూ పురోగతి సాధిస్తే, వాళ్ళ వాళ్ళ ఆశ్రమాల కాంతి మూలానికి సమీపంగా వెళ్తారు. క్రమంగా వాళ్ళు సేవా, సహకారాల వల్ల వాళ్ళు తమను సూటిగా ఆశ్రమాల్లోకి, ఆశ్రమ సేవల్లోకి చేర్చే కర్మను నిర్మించుకుంటారు. ఈ స్థితిలో వాళ్ళు సేవా, సహకారాలను వుపయోగించి కర్మను నిర్మించే వారికి ఉత్తేజ మూలాలు గానూ, ముద్రలు గానూ మారతారు.

మానవజాతికి అత్యున్నత మంచి కోసం సేవ చేసే సమూహంలో భాగంగా మారటం అన్నది మన జీవితంలో అతి గొప్ప విజయం.

కర్మ, అనుకూల మరి ప్రతికూల లేదా ప్రతికూల సమూహాలను మాత్రమే సృష్టించదు. ఒంటరితనాన్నీ, వైరాగ్యాన్నీ, విభిన్నంగా సమూహం లోపలైనా, బయటైనా వుండే మనుష్యులను కొన్ని సంఘటనలను సృష్టిస్తుంది.

ఇటువంటి పరిస్థితి అపరిమితంగా కొనసాగుతుందా? అది జరుగవచ్చు జరగకపోవచ్చు అని ఉపదేశం బోధిస్తోంది. ఒక వ్యక్తి తనకు తాను నిరంతరంగా ఒంటరితనాన్ని అనుభవిస్తూ మానవజాతి శరీరానికి వ్రణం తయారుచేస్తే అది సంభవిస్తుంది. తీర్పురోజు నాడు అతను శస్త్రచికిత్స జరుపబడి అరాచకశక్తులలోకి విసిరివేయబడతాడు. ఒంటరిగా జీవించటం

లోని బాధ, ఒత్తిడులవలన అది సంభవించింది. అతడు వినాశకర ధోరణితో కానీ, సహకార ధోరణితో కానీ మనుష్యులకు దగ్గరైనప్పుడు అది సంభవించదు.

సూక్ష్మ, మనో తలాల్లో కూడా ఇదే నియమం వర్తిస్తుంది. మనుష్యులు ఈ మూడు శిబిరాలుగా విభజించబడ్డారు. ఉన్నత మనోతలాల్లో అన్ని సమూహాలు సహకారంతో పనిచేయటంలో నిమగ్నమై వుంటారు. నిమ్న మనోతలాల్లోని వారు తమ భేదాలకు కారణాలు చూడరు కనుక అక్కడ విభాగాలు ఉంటాయి.

ఉన్నత సూక్ష్మ తలాల్లో ఉల్లాసానికీ, ఆనందానికీ, ప్రేమకూ సమూహాలు వుంటాయి. నిమ్న సూక్ష్మతలాల్లో వ్యతిరేకతలు ఉంటాయి.

ఆకాశ తలాల్లో తరచూ ఒంటరిగా వుండేవాళ్ళు కన్పిస్తారు. ఒంటరితనం వారి చుట్టూ ఒక శక్తి క్షేత్రాన్ని సృష్టిస్తుంది. ఆ క్షేత్రం ఉన్నత తలాల ఆకర్షణను నిరోధిస్తుంది. వాళ్ళ పొగరు, అహంకారం వారి చుట్టూ ఒక గోడ కడుతుంది. ఈ గోడ వాళ్ళ భవిష్యత్ ఇబ్బందుల నుంచి బైటకు రాలేక పోవడానికి కారణం అవుతుంది.

సాధారణంగా గోడను చీల్చుకు రాగలిగిన ఒంటరివాళ్ళు మానవజాతి ఔన్నత్యానికి వుపయోగపడే గొప్ప జ్ఞానాన్నీ, వివేకాన్నీ కూడబెడితే తిన్నగా ఉన్నత మనోతలాలకు చేరతారు.

మనుష్యులు కర్మ పద్దు అంతా చెల్లిస్తేనే కర్మ మారుతుంది అనుకుంటారు. ఇది వినటానికి బాగానే అన్పిస్తుంది కానీ పద్దు చెల్లించటం అనేది అనేక విధాలుగా జరుగుతుంది. ఉదాహరణకు ఒకానొక జన్మలో మీరు నన్ను హత్య చేశారు. మనం ఇంకో జన్మలో దానిని సరిచేసుకోటానికి మళ్ళీ కలిశాం – దాన్లో మిమ్మల్ని చంపాలన్న కోరిక నా అంతరంలో

వుంటుంది. కానీ దానికి బదులు నేను మీలోని కోరిక, నేరాభిలాషను చంపుతాను. నేను మీకు జ్ఞానాన్ని అందించి మీ నేరాభిలాషను, ముట్టడి చెయ్యాలన్న కోరికనూ పారద్రోలుతాను.

కర్మను తలక్రిందులు చేయగలగటంకంటే ఉన్నతమైన చర్య ఏదీ లేదు. అందుకే క్రీస్తు "మీ శత్రువులను ప్రేమించండి" అని చెప్పాడు. కానీ ఆ పదాలు సరిగ్గా అనువదించబడలేదు. ఒక శత్రువు వున్నాడంటే అర్థం అతనిని జ్ఞానవంతుని చేయడం ద్వారా కర్మను తలక్రిందులు చెయ్యమని. అతనిలో మంచి గుణాలను పెంపొందించటం ద్వారా అతని చైతన్యాన్ని విస్తరించటం మీ కోసం తన స్వీయ కర్మను తానే ధీరోదాత్త త్యాగాల ద్వారా తీర్చుకుని చిత్తశుద్ధి నియమానికి అనుగుణంగా వర్తించే స్థాయికి అతని చైతన్యాన్ని తీసుకురావటం. కర్మను తలక్రిందులు చేసిన వ్యక్తుల మధ్య ఉత్తమ స్నేహం నెలకొంటుంది. అది అంతంలేని స్నేహం.

నీకు చెడు చేసిన వారికి మేలు చెయ్యి. మన మంచి చేతల ద్వారా అన్ని తలాలలోనూ అంతా అభివృద్ధి, ఉన్నతత్వమూ పొందుతాము. మన బాధ, ఇబ్బంది, ఓటమి, ప్రతికూల ఫలితం అన్నీ మన పాత చెడ్డ కర్మ ఫలితాలే !

"మీ భవిష్యతకు మంచిది ఏదో, చెడ్డది ఏదో మీరు నిర్ణయించుకునే శక్తి మీకు లేనప్పుడు మీ జ్ఞానం, సమాచారం, స్థాయి, సంపద, సర్టిఫికెట్లు ఇవేవీ మీకు ఉపయోగపడవు. ఈ విచక్షణే మీరు ప్రతిక్షణం ఎరుకతో సంసిద్ధతో ఉండేటట్లు చేసి మిమ్మల్ని మంచి మార్గంలో ఉంచుతుంది.

- మీకు మంచిదైనది !
- ఇతరులకు మంచిది !

● అన్ని చైతన్యం గల జీవులన్నిటికీ మంచిది !

"ఈ విచక్షణ, మంచిని ఎంచుకోవడం అనేవే నీ పరిణామక్రమంలో మీరు సాధించిన స్థాయిని నిర్ణయిస్తాయి. ఒకసారి సవ్యమార్గం ఎంచుకున్న తర్వాత మీ సుగుణాలూ, విజయాలూ అన్నీ మిమ్మల్ని అత్యుత్తమ ఆశీర్వాదంలోకి నడిపించడానికి సహకరిస్తాయి."

" కానీ మీరు చెడు మార్గం ఎన్నుకుంటే మీ చదువులూ, జ్ఞానాలూ, స్థాయిలూ మిమ్మల్ని ప్రకాశత్వంలోకి ఉల్లాస, ఆశీర్వాద మార్గంలోకి తీసుకు రాలేవు" అని ఒకరోజు మా శిష్య బృందానికి గురువుగారు బోధించారు.

ఆ తరువాత ఆయన మనం చేసే ప్రతి పనిలో, మాట్లాడే దానిలో, అనుభూతిలో, ఆలోచనలో విచక్షణను ఎలా పెంపొందించుకోవాలో చెప్పారు.

మొట్టమొదటగా మనం నేర్చుకోవలసిందీ, బోధించవలసిందీ "కర్మ సిద్ధాంతం". ఒకసారి మనం దాని గురించి తెలుసుకుంటే మనం మనల్ని విమోచన చేసే చర్యలను ఎంచుకుని, మన చైతన్యాన్ని విస్తరించుకుని, విశ్వంతో అనంతమైన సంబంధాన్ని నెరుపుతాం.

కర్మసారం

కర్మకు రెండు ముఖ్య విభాగాలు వున్నాయి ! ఒకటి కారణ పరిణామము ! మీ జీవితం యొక్క పరిణామము ! రెండోది దేవుని కర్మ, దైవ లక్ష్యం, దైవ ఉద్దేశ్యం ! ఇక్కడ చిన్న వివరణ అవసరం. దేవునికి ఒక లక్ష్యం వుంది దానికి వ్యతిరేకంగా వుండే ప్రతిదీ త్వరలోనే, ఆలస్యంగానో నశించిపోవడానికే ఉంది. ఈ కర్మ మీ ఆత్మతో సంబంధం కలిగి వుంటుంది. ఈ నియమం మీ ఆత్మను ఆ నియమంతో ఏకత కలిగివుండేటట్లు చేసి, కాలాంతరంలో మీ ఆత్మ అభివృద్ధి చెంది దైవ లక్ష్యపు సౌందర్యాలను విర జిమ్ముతుంది. ఈ కర్మ ఎన్నటికీ తెగగొట్టబడదు, కానీ దానికి వ్యతిరేకంగా వున్న ప్రతిదీ క్రమంగా క్షీణించి, నశిస్తుంది.

ఈ ప్రపంచంలో మనకు తెలిసిన జీవితం ఈ రెండు కర్మలకూ దగ్గరగా వుంటుంది. నిజానికి మొదటి కర్మ దైవ కర్మ వల్లనే, దైవ లక్ష్యం వల్లనే వస్తుంది. ఆ శక్తులు, నియమాలు కర్మ సిద్ధాంతమూ భూమి యొక్క కర్మను స్వచ్ఛపరిచే ప్రయత్నంచేసి, కారణాల పరిణామాలను సృష్టిస్తుంది.

పరిణామం అనేది స్వచ్ఛపరిచే విధానం. అది క్రమంగా దానిని సృష్టించిన వారిని క్రమబద్ధీకరించి అతని జీవితాన్ని దివ్య లక్ష్యానికి అనుగుణంగా బలోపేతం చేస్తుంది.

దైవేచ్ఛ అనే ఘనమైన ఉనికిలో వ్యక్తి కర్మ, మానవజాతి కర్మ ఉన్నాయని ఇప్పుడు మనం చూశాం. ఈ కర్మ కాలాంతరంలో దేవుని లక్ష్యపు శక్తులతో దెబ్బతీయబడి, క్రమంగా దైవేచ్ఛతో సమత్వానికీ, ఏకత్వానికీ దారితీస్తుంది.

మనిషికి తనలో తాను ఈ ద్వంద్వ కర్మ వుంటుంది. అతని సారం దైవకర్మను ప్రతినిధిగా వుంటుంది. సారానికి భిన్నమైనది ఏదైనా భూ కర్మను సృష్టించి దైవేచ్ఛకు వ్యతిరేకంగా పనిచేయడం, దైవకర్మకు వ్యతిరేకంగా పనిచేయడం ఈ రెండూ శక్తులూ పరస్పరం కలహించుకుంటూ వుంటాయి – భూమి మీద కర్మతీరే వరకూ !

దైవ కర్మకు విరుద్ధమైన పరిణామాన్ని తయారుచేసే కారణాన్ని మనిషి సృష్టిస్తే భూమిమీద కర్మ, కర్మసారం రెండూ కొట్లాడుకుంటాయి అని చెప్ప వచ్చు.

మనిషి అనుసరించాల్సిన క్రమశిక్షణ ఏమిటంటే తన జీవిత చర్యలు కర్మసారానికి విరుద్ధమైన పరిణామాలను సృష్టించకుండా చూసుకోవటం, అలా చేయమని ప్రతి కర్మా కర్మసారంతో బయటకు నెట్టివేయబడుతుంది.

దైవ కర్మకు రెండు భాగాలున్నాయి. ఒకటి ప్రపంచ కర్మ, రెండవది దైవపు కర్మసారాన్ని సృష్టించడంలో సహాయపడటానికి ఉపదేశాన్ని పొంద టం. గత అనుభవాల సారాంశమూ, ఒకే లక్ష్యం కోసం కేంద్రీకరించబడిన విషయాలే దైవ కర్మసారం.

శరీరాల నిర్మాణం

ప్రతి జన్మలోనూ మనల్ని మనం పునఃసృష్టించుకుంటామనేది ఆది భౌతిక సత్యం ! మన ఆలోచనా విధానం ద్వారా మనోమయ శరీరాన్ని సృష్టిస్తాం ! మన ఉద్వేగాల ప్రదర్శించటం లేదా అనుభవించటం ద్వారా అనుభూతిక శరీరాన్ని సృష్టిస్తాం ! మనం పనిచేసే విధంగా భౌతిక శరీరాన్ని సృష్టిస్తాం ! మనకి ఉన్న శరీరాన్ని మన ప్రత్యక్షీకరణే నిర్మిస్తుంది. అది అనారోగ్యంగా ఉందంటే మన దగ్గర ఆరోగ్యాన్ని తయారుచేసే ప్రత్యక్షీకరణ లేదని అర్థం.

ఒక అందమైన, సృజనాత్మక, ఆరోగ్యకరమైన మనస్సు కావాలంటే మనం ప్రకాశవంతమైన ఆలోచనలు చేసి, ప్రకాశవంతమైన ఆలోచనలను పంచుకోవాలి. గొప్ప అభిప్రాయాల గురించి వ్రాసి మన మనస్సును గట్టి పడకుండా కొత్త ఆకాంక్షలకూ, ముద్రలకూ వదలివేయాలి. ఇదంతా భావి మనస్సును నిర్మిస్తుంది. మనం హాయిగా వుండి ఇతరుల సేవకు ఉపయోగ పడతాం.

నిత్య నూతనంగా వుండే అనుభూతిక శరీరం కావాలంటే మన భావాలు, ఉద్వేగాలు అన్నీ అత్యున్నత ప్రేమ - సహనాలతో కూడి ఉండాలి. అది సహజావబోధ, పరమాణు తలాల నుంచి ఉన్నత లక్ష్యాలను మనపై ప్రతిబింబించే అద్దాన్ని సృష్టిస్తుంది.

గొప్ప శక్తి సామర్థ్యం కలిగి ఆరోగ్యకరమైన, చురుకైన శరీరం కావాలంటే మనం మన చర్యలన్నిటినీ అందం మంచికోసం అందరి ఆసక్తులతో ఏకతతో ఉంచాలి. స్వలాభం, దురాశ, అసహ్యం, వంచనలతో కూడిన చర్యలను ఒప్పుకోకుండా ఉండాలి. ఈ నాల్గిటినీ మనరక్షణ వలయాన్ని చేధించే నాలుగు వినాశకర శక్తులు అని పిలుస్తారు.

ఈ నియమాలతో జీవించబడిన జీవితం శారీరక, మానసిక, చైతన్య జ్వాలలను అదుపులో వుంచి ఆదర్శ మానవుని సృష్టిస్తుంది.

పదార్థ జ్వాలలు ప్రాణమయ త్రిభుజంలో కూడుకుంటాయి. ఈ అగ్ని త్రిభుజం, మనోత్రిభుజంతో కలసి క్రింద, మూలాధారంలో ఉంటుంది. ఈ సమ్మిళిత జ్వాల శిరస్సుపైకి ఎక్కి ఆత్మజ్వాలతో కలసి ప్రకాశాన్ని సృష్టిస్తుంది. మనిషి జీవ విద్యుదయస్కాంత క్షేత్రం అంతా ఒక తొడుగు. దాన్లో కేంద్రాలు, ఇంద్రియాలు, గ్రంథులు తమ శక్తిమేర పనిచేసి ఆరోగ్యాన్నీ స్థిరత్వాన్నీ, సృజనాత్మకతనూ, సహనశీలతనూ పరిరక్షిస్తుంటాయి.

ఈ విధంగా మానవజాతి భవిష్యత్ నాయకుడు బీజ రూపంగా సృష్టించబడతాడు.

మూడు తలాల్లో మీరు జీవించే జీవితం మీ భవిష్యత్ శరీరాలను నిర్మించి , మీరు మానవజాతికి ఏ రంగంలో అత్యుత్తమ సేవ చేయగలరో నిర్ధారిస్తుంది.

కర్మ - చైతన్యం

ఒక మనిషి మనో శరీరం కరిగి సహజావబోధ తలంలో ప్రవేశించినప్పటికీ చైతన్యం కొనసాగుతుంది. అంతేకాక మళ్ళీ జన్మ తీసుకునేటప్పుడు మన మనోశరీరాన్ని వెంటతెచ్చుకున్నప్పుడు, మెదడు దానిని నమోదు చేయకపోయినా అతని చైతన్యం అలాగే నిలిచి వుంటుంది. మరి చైతన్యం అలాగే నిలిచివుంటే, మళ్ళీ జన్మించినప్పుడు మనకు పాత జన్మ ఎందుకు గుర్తులేదు?

తలలోని ఏడు సూక్ష్మ కేంద్రాలు వెలిగించబడినప్పుడు మాత్రమే మనం గుర్తుంచుకోగలుగుతామని గురువులు చెపుతారు. మనిషి శరీరం వదలి సూక్ష్మ, మనోతలాలకు చేరినప్పుడు ప్రాపంచిక జీవితపు ముద్రలు క్రమంగా మాయమై దుర్బలమైన ముద్రలు మాత్రం మిగులుతాయి. ఈ దుర్బలమైన ముద్రలు ఉన్నత కేంద్రాల జ్వాల లేనిదే మెదడులో ముద్రించబడవు. ఈ జ్వాల జ్ఞాపకాన్ని పైకి తెచ్చి మెదడును ప్రభావితం చేస్తుంది.

తమ గత జన్మల్ని గుర్తుంచుకున్న వారికి అంతరిక్ష జ్వాల ప్రసరించే కేంద్రాలు ఖచ్చితంగా జ్వలిస్తూ వుండి చైతన్యంలో జరుగుతున్న సంఘటనల కొనసాగింపును సాధ్యం చేస్తుంది. ఈ జ్వాలే చైతన్యం లోనూ, అంతరిక్షం లోనూ కూడబెట్టబడిన జ్ఞాపకాలన్నిటినీ రక్షించి వాటిని సరియైన క్రమంలో అనుసంధిస్తుంది.

భౌతిక, ప్రాణమయ, మానసిక తలాలలో మనకు ఒక్కటే చైతన్యం ఉంటుంది. ముందు అవి వేర్వేరు చైతన్యాలుగా కనిపిస్తాయి, కానీ మన పరిణితి పెంపొందే కొద్దీ అవన్నీ మన ఏక చైతన్యంలో భాగాలేనని మనం గుర్తిస్తాం.

మన భూ చైతన్యాన్ని సూక్ష్మ తలాల్లోకి పైకి తీసుకు వెళ్ళటం సూక్ష్మ తలాల్లోని చైతన్యాన్ని భూ చైతన్యంలోకి దించటం కంటే తేలిక. మనం పైకి సూక్ష్మ తలాల్లోకిపోయే కొద్దీ మనకు పదార్థం, దేహ స్వభావాల నుంచి ఎక్కువ స్వేచ్ఛ వుండటమే దీనికి కారణం. అలాకాక మనం క్రిందకు వచ్చే కొద్దీ మన చైతన్యం పదార్థం తోనూ, దేహం తోనూ కలవటం వలన ఆ నమోదులు తమ స్వచ్ఛతనూ, స్పష్టతనూ నిలుపుకోలేవు.

మానవ ఆత్మ సహజావబోధ తలంలో పనిచేయడానికి నిశ్చయించు కున్నప్పుడు మాత్రమే చైతన్యపు ఏకత్వం సాధ్యపడుతుంది. అక్కడ, మనో శరీరంలోని ప్రకాశవంతమైన భాగం, చైతన్య వలయం సహజావబోధ తలానికి వదలివేయబడి, తనమీద ముద్రించబడినదంతా ఎన్నో జన్మల నుంచీ జరిగినట్లు దర్శిస్తుంది. ఈ దశలో కాలాంతరం నుంచీ తన చైతన్య వలయం తన స్వీయ కాంతి గోళం మినహా మరేమీ కాదని ఆత్మ గుర్తిస్తుంది.

సహజావబోధ తలంలో, ఈ కాంతి గోళం చైతన్యం అని పిలువ కుండా, 'ఎరుక క్షేత్రం' అని పిలువబడుతుంది. మానవ ఆత్మ తన ఎరుక

క్షేత్రాన్ని ప్రభావితం చేసే ప్రతి దాని గురించీ ఎరుకతో వుంటుంది. అంతరిక్ష, సూక్ష్మ, మానసిక, సహజావబోధ తలాల నుంచీ ముద్రలు ఈ క్షేత్రాన్ని చేరతాయి.

చైతన్యానికీ, ఎరుకకూ తేడా ఏమిటంటే చైతన్యం ద్వంద్వం. అది అంతర్ మార్గదర్శకుని మేధాకిరణం తోనూ, మానవ ఆత్మ తోనూ సృష్టించ బడింది. ఆత్మ పరిణితి పొందే కొద్దీ మార్గదర్శకుడు తన కాంతి కిరణాన్ని వెనక్కు తీసుకుంటాడు ! మనోతలం మీద ఆత్మకాంతి మాత్రమే ప్రకాశిస్తుంది. సహజావబోధ తలపు సరిహద్దులు దాటినప్పుడు, ఈ కాంతి ఆ తలంలో వదలివేయబడి మానవ ఆత్మక్షేత్ర ప్రకాశం మాత్రమే వుంటుంది. అప్పుడు ఇక దానికి ద్వంద్వత్వం ఉండదు. ఏకత పొందిన పూర్ణత్వంగా మారు తుంది ! ఆ పూర్ణత్వంలో విషయాలు, పోరాటాలు, పోలికలు, కొలతలు, తర్కాల వలన కాకుండా సూటిగా యధాతథంగా అవగాహన చేయబడతాయి.

భౌతిక, ప్రాణమయ, మానసిక శరీరాలు మార్పుచెందినా, క్రమం కోల్పోయినా, ఒత్తిడికి గురైనా చైతన్యం మార్పు చెందటం అనేది ఇంకో భేదం ! మూడు నిమ్న లోకాలలో జరిగే ప్రతిదాని వల్లా చైతన్యం ప్రభావితం చేయ బడుతుంది. కానీ మూడు నిమ్న శరీరాలలో మార్పులు వచ్చిన ఎరుక మాత్రం అలాగే వుంటుంది.

ఎవరైనా కోరుకుంటే ఈ ఎరుక క్షేత్రంలో అన్ని జ్ఞాపకాలూ వుంటాయి.

సహజావబోధ తలానికి ఆవల మనిషి విశ్వానికి ఎరుక క్షేత్రం ద్వారా అనుసంధించబడడు. ఉనికిగా వుండటం ద్వారా లేదా ఐక్యత ద్వారా అను సంధించబడతాడు. చైతన్య క్షేత్రం ఎరుక క్షేత్రంగా మారి, పరిపూర్ణత్వం పొందుతున్న ఆత్మలో ఎరుక క్షేత్రం కరిగిపోయి తానే చైతన్యం లేదా ఎరుక

అని గుర్తిస్తుంది. విషయాలను అద్దంలో నుంచి చూసే బదులు అతను తనను తాను స్వయంగా దర్శించుకుంటాడు. ఆ విధంగా మానవ ఆత్మ భిన్న స్థితుల నుంచి ఏకత్వానికి ప్రయాణం చేస్తుంది.

కొంత ఎరుకను అభివృద్ధి చేసుకున్న వాళ్ళు తమ గత జన్మలు గుర్తు తెచ్చుకుంటారు. ఆత్మజ్వాల శిరో కేంద్రాలను శక్తివంతం చేసి మనో చైతన్యాన్ని సహజావబోధ ఎరుకతో కలిపి భౌతిక మెదడును, సూక్ష్మ మెదడును మిళితంచేసి మానసిక శాశ్వత పరమాణువును సహజావబోధ శాశ్వత పరమాణువుతో అనుసంధించినప్పుడు ఎరుక పెంపొందుతుంది.

పన్నెండు దళాల కమలం విచ్చుకోవటం మొదలై పూర్ణాత్మ ఆ ఆభరణాన్నీ, ఆత్మనూ సహజావబోధ స్థాయికి లాగితే ఎరుక మొదలవుతుంది.

పరిపూర్ణతా మార్గంలో కర్మ సిద్ధాంతం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కర్మ అలలను సమత్వంలోకి తేకుండా ఏ ముందడుగూ వెయ్యబడదు. ప్రతి మెట్టు మీదా మనం చేసిన చెడ్డపనులు బాకీ తీరుస్తాం. ప్రతి మెట్టు మీదా మన మంచిపనులు రక్షణ పొందుతాం.

మంచి, చెడులు అనేవి మానవుల కొలమానంతో నిర్ణయించబడేవి కావు. మన ఆధ్యాత్మిక వికాసానికి దారితీసే విద్యుత్ తరంగాలు మంచి విష యాలు. మన శక్తినీ, సమయాన్నీ వృథాచేసి మన పరిణితిని నెమ్మదిపరచే విద్యుత్ తరంగాలు చెడువి.

కర్మ శక్తి తరంగాలు అంతరిక్షంలో విస్తరిస్తాయి. అవి గోళాల్లోని కొన్ని పొరలను తాకినప్పుడు అవి తాము సృష్టించబడిన చోటుకు వెనుకకు తిరిగి వెళతాయి. వాటిలో శ్వేత, శ్యామ తరంగాలు ఉంటాయి. ఒకోసారి అవి కలసి వెనుకకు తిరిగి వస్తాయి. ఒకోసారి వేరు వేరుగా వస్తాయి. ఇవి

మన చర్యలు, ఉద్వేగాలు, ఆలోచనలచే ఏర్పడిన తరంగాలే ! ఈ తరంగాలన్నిటికీ వాటి నీడలుంటాయి. శ్వేత తరంగాలు వేగంగా ప్రయాణించి ఎక్కువ దూరాలు వెళతాయి. శ్యామ తరంగాలు కొంత దూరం తరువాత వెనుదిరిగి వస్తాయి. ఈ తరంగాలు మన భౌతికమైన ఉనికిలో రావటమే కాక మనం సూక్ష్మ, మనో తలాల్లో ఉన్నప్పుడు సూక్ష్మ ఉనికిలో కూడా వస్తాయి.

ఎక్కువ శ్వేత తరంగాలను తక్కువ శ్యామ మరి తరంగాలను ఉత్పత్తి చేయ టం ద్వారా మనిషి పరిణితి సాధిస్తాడు.

కాంతి, ప్రేమ, సేవలలో ఎక్కువగా జీవించడం ద్వారా ఒక వ్యక్తి వివేకం పెంపొందించుకుంటాడు. అటువంటి జీవితం ఎక్కువ కాంతి తరంగాలను వెదజల్లుతూ చీకటి తరంగాలను నాశనం చేయటం కానీ, సమత్వంలోకి తేవటం కానీ మనల్ని చాలా చీకటి క్షణాల్లో ఉన్నప్పుడు ఈ కాంతి తరంగాలు మనల్ని రక్షిస్తాయి.

అంతరిక్ష యాంత్రిక గతి శాస్త్రంలో ఒక్క ప్రేమ, కాంతి, సేవా కిరణం కూడా కోల్పోబడదు. ఇవి మనిషికి గొప్ప శక్తిని తీసుకువచ్చి అతని మనస్సును అవసరమయంలో దివ్యజ్ఞానంతో నింపుతాయి.

శ్యామ తరంగాలు అవరోధాలుగా పనిచేస్తాయి. అవి మన పరిణితిని ఆలస్యం చేసి చాలా శక్తి కోల్పోయేటట్లు చేస్తాయి. శ్వేత తరంగాల ద్వారా మనం పరిణితి చెందటమేకాక, ఒకోసారి అవి మనల్ని తాడుగు[illegible] ముట్టి రాబోయే వ్యతిరేక కిరణాల నుంచి రక్షిస్తాయి.

మానవ ఆత్మ అభివృద్ధి చెందేకొద్దీ అతను శ్వేత, శ్యామ కర్మ తరంగాల గుండా ప్రయాణిస్తాడు. ప్రతిమెట్టు మీదా అతను పరీక్షింపబడతాడు ! ఆ

ఆ పరీక్షలో నెగ్గితే అతని చైతన్యం విస్తరించి, సహజావబోధనా తలంలోకి ఎరుక బీజాలను విరజిమ్ముతుంది.

సహజావబోధ ఎరుక కావాలంటే, ప్రతివాళ్ళూ తమ శ్యామ కర్మ తరంగాలను శుభ్రపరచుకోవాలి. మనం మన ఉనికి అనే పర్వతాన్ని ఎక్కాలని ప్రయత్నించేటప్పుడు మనం భారాలను పెంచుకోగూడదని చెప్పేది అందుకే.

ఆలోచన, మనోశక్తుల ద్వారా కర్మ మార్చబడటం లేదా నశింపచేయబడటం జరుగుతుందని ఉపదేశం చెప్తుంది. మన ఆలోచనా ప్రకాశం ద్వారా మనం మన శ్యామ కర్మ తరంగాలతో పోరాడటం లేదా నాశనం చేయటం సాధ్యమవుతుంది. దానివలన గతంలో మన చెడ్డ చర్యల ద్వారా ఏర్పడిన కర్మను కాంతి, సేవల ద్వారా పోగొట్టుకుంటాం. లేకపోతే వాటి వలన మనం లోపాలకు గురి అయ్యే ప్రమాదం నుంచి తప్పించుకుంటాం. ఆలోచనా శక్తి వలన స్వచ్ఛత పొందే పద్ధతి చైతన్యము, ఎరుక విస్తృతంగా వ్యాకోచం చెందటానికి మార్గమవుతుంది. కాకపోతే శ్యామ తరంగాలు నాశనం చేయబడినప్పుడు మనం చాలా జాగ్రత్తగా ఉంటూ మళ్ళీ శ్యామ తరంగాలను ఉత్పత్తి చేయకుండా చూసుకోవాలి. లేనట్లయితే ఈ క్రొత్త శ్యామ తరంగాలు ఆ నాశనమైన శ్యామ తరంగ మూలకాలను తట్టిలేపి మన మార్గంలో భీభత్సాన్ని సృష్టిస్తాయి. అందుకే మనిషి మళ్ళీ మన దుర్గుణాల వైపు మళ్ళకూడదు !

అధిరోహణా మార్గంలో ఉన్న ప్రయాణీకుడికి స్వచ్ఛత అనేది కవచం లాంటిది. స్వచ్ఛమైన ఆలోచనల ద్వారా ఒక సున్నితమైన సన్నని తీగలాంటి బంధం ఏర్పడుతుంది. మనస్సుకు ఏర్పడే ఈ తీగలు ఊహా శకలాలు

కాదు. నిజమైన ప్రతి జిజ్ఞాసువుకూ విభిన్న తలాలకు చొచ్చుకుపోయి, భిన్న జ్ఞానులను భావ ప్రసారం చేసే ఈ తీగ బంధం వుంటుంది. జ్ఞానులకు వివిధ దిశల నుంచి ఆలోచనలనూ, భావాలనూ గ్రహించగలిగే ఏడురెట్ల సామర్థ్యం గల తీగబంధం వుంటుందని ఉపదేశం బోధిస్తుంది.

మీరేదైనా సృజనాత్మక క్రియలో నిమగ్నమవబోయే ముందు ఈ తీగ బంధాలను విస్తరించుకోవటం చాలా ఉపయోగకరం. మీ మెదడు నుంచి ఒక అతి సున్నితమైన కాంతిరేఖ అంతరిక్షం వరకు విస్తరించటాన్ని సృజనాత్మక భావాలను మీ చైతన్యంలోకి ప్రసారం చేయటాన్ని ఊహాచిత్రణ చెయ్యండి. క్రమంగా మీ తీగ బంధాన్ని భిన్న ప్రాంతాలకు ప్రసరించి, అనేక కాంతి స్థావరాల నుంచి భిన్న ఆలోచనా పొరలను గ్రహించటం నేర్చుకుంటారు.

మనం అభివృద్ధి చెందే కొద్దీ వివిధ కాంతి కేంద్రాలతో అనుసంధానం ఏర్పరచుకుని కావలసిన సమాచారాన్నీ, జ్ఞానాన్నీ ప్రసారం చేసుకోగలగడం సాధ్యమవుతుంది. దానివలన ఒక ఎలక్ట్రికల్ ఇంజనీరుకు తత్వశాస్త్రం గురించి కానీ, ఇంకా అతనికి అవసరమైన వేరే విషయాలను గురించి కానీ సమాచారం గ్రహించటం సాధ్యమవుతుంది. సాధారణ మానవుల కంటే జ్ఞానంలో శక్తిలో బాగా అభివృద్ధి చెందిన వాళ్ళు సభ్యులుగా వున్న నలభైతొమ్మిది దివ్య వారసత్వ ఆశ్రమాలే ఈ కాంతి కేంద్రాలు !

వివిధ పరిస్థితులలో మన చైతన్యమే కాదు, మన ఆలోచనలు కూడా మార్పు చెందుతాయి. మన చైతన్యాన్నీ, ఆలోచననూ బాహ్య అంతర పరిస్థితులు రెండూ తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. కొండలు, పర్వతాలు, చెరువులు, నదుల సమీపంలో మనం భిన్నంగా ఆలోచిస్తాము. నగరాలు,

రెస్టారెంట్లు, వీధులలో మనం విభిన్నంగా ఆలోచిస్తాం. మనం ఒంటరిగా వున్నప్పుడు, విందులో ఉన్నప్పుడు వేరుగా ఆలోచిస్తాం.

మనలో ఏ పరిస్థితులో అత్యున్నతమైన భావాలు ఉత్పన్నమౌతున్నాయో కనుక్కోవాలి. అయితే ఆ పరిస్థితిలోనే ఎవ్వరూ ఎక్కువ సమయం ఉండలేరు కానీ, ఇచ్ఛాశక్తితో ఎవరైనా అటువంటి పరిస్థితులను తరచూ సృష్టించుకుని ప్రకాశవంతమైన ఆలోచనలను స్పృశిస్తారు.

పరస్పర విరుద్ధ భావాలు ఒకదానితో ఒకటి సంఘర్షించనిచోట చైతన్యం మరింత విస్తృతంగా వ్యాపించి, పనిచేస్తుంది.

విస్తరిస్తున్న చైతన్యం నుంచి ఉన్నతమైన, స్వచ్ఛమైన భావాలు ఉద్భవిస్తాయి.

భవిష్యత్తులో ఇటువంటి మూలం (ఉత్పత్తి కేంద్రం)ల నుంచి తక్షణ సహాయం పొందటం సాధ్యమవుతుంది. ఉదాహరణకు ఒక శస్త్ర చికిత్సా నిపుణుడు దివ్య వారసత్వ ఆశ్రమంలోని వైద్యుని ఆహ్వానించి ఏ రకమైన శస్త్రచికిత్స గురించైనా మరింత అభివృద్ధి చెందిన జ్ఞానాన్ని పొందవచ్చు.

కర్మ తరచుగా విషయాలలో కల్పించుకోవటం అన్నది ఇంకో ముఖ్య విషయం. అది మన చైతన్యాన్ని కొన్ని సందర్భాలలో నిలువరిస్తుంది, కొన్ని సందర్భాలలో తేజోవంతం చేస్తుంది. ఉదాహరణకు ఒక తెలివైన వ్యక్తి తన కర్మ మూలాన విజయం పొందకూడదు అనుకోండి ! అతను తన ప్రణాళికలో ముఖ్యమైన విషయాన్ని మరచిపోయి దానివలన అపజయం పొందుతాడు. వేరే విధంగా అయితే ఆ విజయం తాలూకు భవిష్యత్ చీకటిగా కన్పించినా, అతను పూర్తి ఆశ్చర్యకరమైన విజయం పొందే చర్యలు తీసుకుంటారు.

దీనిని మనం చాలా సందర్భాల్లో చూస్తాం. ఉదాహరణకు ఒక వ్యక్తి తన కర్మ వశాన చనిపోబోతే, అతను ఏదో పొరపాటు చేసి మరణిస్తాడు. లేనట్లయితే, అత్యంత ప్రమాదకర స్థితిలో కూడా అతనికి సహాయం అందజేయబడుతుంది.

ఒకోసారి ఒక వ్యక్తి మరణిస్తాడు లేదా గొప్ప ఆపద ఎదుర్కోబోతున్నాడు అని తెలిసి అతని అంతర్ మార్గదర్శి దాని కోసం ప్రత్యేక ఏర్పాటు చేసేవిధంగా ఉత్తేజ పరుస్తాడు ! ఆరోగ్యంగా వుండటం వలన అతను తన మరణం గురించి ఆలోచించడు కానీ భవిష్యత్ కోసం ఏదోరకమైన ఏర్పాటు చేసి కొద్ది రోజుల్లో మరణిస్తాడు.

వ్యక్తి మనస్సులో ఎప్పుడూ ఆలోచనలతో నిండి వుండటం వలన, కలలు, చైతన్యస్థాయి వలన అంతర్ మార్గదర్శి యొక్క ఎరుక ఒకోసారి మానవ చైతన్యంలో నమోదు కాదు.

వ్యక్తులు తమ ప్రవర్తనలోని మార్పులను గమనించుకోకుండా అచేతనంగా తమ అంతర్ మార్గదర్శి ప్రణాళికను అనుసరిస్తున్నారేమో తెలుసుకోవటానికి మానవ ప్రవర్తనను గమనించటం అవసరం. ఒక వ్యక్తి ద్వారా పని చేస్తున్న మానవ చైతన్యానికీ, అంతర్ మార్గదర్శకుని చర్యలకూ మధ్య తేడాను నిశిత పరిశీలకుడు గుర్తించగలుగుతాడు.

చాలా తరచుగా మన ఉన్నత శరీరాల అద్దాలలో మన భవిష్యత్తు ప్రతిబింబిస్తుంది, కానీ వాటిని చేరటానికి గానీ, అనువదించటానికి గానీ కావలసిన స్థాయిని మన చైతన్యం ఇంకా చేరుకోలేదు. ఒకోసారి మన చైతన్యంలో కర్మ దాగి వుంటుంది, దాంతో దానికి వ్యతిరేకంగా మనం ఏ పనీ చేయలేం.

ఉదాహరణకు, ఒక మనిషికి తన కర్మ వశాత్తూ ఒక అరగంటలో ప్రమాదంలో మరణిస్తానని తెలిస్తే, అతను వాహనం నడపటం మాని ప్రమాదం తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు. కానీ అతని కర్మ అతను జీవించాలని కోరుకుంటే అతను ప్రమాదంలో గాయపడకపోవటం కానీ, ప్రమాదానికి కొన్ని నిమిషాల తరువాతే ఆ ప్రాంతానికి చేరుకోవటం గానీ జరుగుతుంది.

చాలాకాలం క్రితం మా బోధకులలో ఒకరు ఫలానా తేదీన ఆయన మరణిస్తాడు అని తెలుసుకున్నాడు. ఆ తేదీకి కొన్ని రోజుల ముందు అతను అనారోగ్యానికి గురయ్యాడు. మా నాన్న తన మందులపెట్టెను తీసుకుని వాళ్ళ ఇంటికి పరుగు పెట్టాడు.

మా గురువు శరీరాన్ని వదలిపెట్టడానికి మంచి ఘడియల కోసం ఎదురు చూస్తున్నారు. మా నాన్నగారు ఎంత అభ్యర్థించినా సలహా ఇచ్చినా ఆయన మందు తీసుకోవడానికి నిరాకరించారు. కొన్ని గంటల తరువాత ఆయన ఒక అదృశ్య వ్యక్తికి, అభివాదం చేస్తున్నట్లు చేయి ఊపి, అతను క్రీస్తు అని చెప్పి, మరణించాడు.

కర్మ సిద్ధాంతంతో వ్యక్తులు చైతన్యంతో పనిచేస్తారనటానికి ఇలాంటివి ఇంకెన్నో ఉదాహరణలు వున్నాయి. అక్బరు చక్రవర్తి చాలా ప్రమాదభరిత మైన పనులు చేస్తూ వుండేవాడు. "మీ జీవితాన్ని ఇబ్బందులలో పెట్టుకుంటు న్నారు ఎందుకు?" అని అడిగితే **"నేను దైవంతో రక్షింపబడుతున్నంత వరకూ నాకేమీ కాదు. అలా కాకపోతే జరిగేది జరగనివ్వండి"** అని బదులిచ్చాడు.

మన కర్మపట్ల ఎరుక కలిగి దానితో సంపూర్ణంగా సహకరించగలిగిన స్థాయికి మన చైతన్యాన్ని విస్తరించుకోగలగటం సాధ్యమే. ఒకసారి మనం

మన కర్మను తెలుసుకునే స్థాయికి చేరిన తరువాత ఖచ్చితమైన అవసరం గానీ వస్తే ప్రకాశవంతమైన ఆలోచనలతో దానిని మార్చుకోవటం కూడా సాధ్యమే.

మనుష్యులు చాలాసార్లు కర్మను మార్చలేనిది అంటూ వుంటారు కానీ మన చైతన్యాన్ని రూపాంతరం చెందించటం ద్వారానూ, ప్రకాశవంత మైన ఆలోచనల ద్వారానూ దానిని మార్చగలగటమన్నది వాస్తవం. అటు వంటి మార్పు ప్రారంభమవటం గానీ, ఆ మార్పుకి ప్రోత్సహించటం గానీ భయం వలన గానీ, వ్యక్తిగత ఆసక్తుల వలన గానీ సంభవించదు ! కేవలం త్యాగంతో కూడిన సేవ పట్ల గల తీవ్రమైన అవసరం. దీని అర్థం ఆ నియ మాన్ని ఉల్లంఘించటం కాదు, దానిని ఇంకో రకంగా తీర్చుకోవటం.

గొప్ప ప్రళయాలు సంభవించినప్పుడు కర్మ ప్రతి ఒక్కరి పట్లా ఎలా వర్తించబడుతుందో అందరికీ తెలుసు ! ఆ ఉత్పాతం సంభవించబోయే ప్రాంతం, సమయం గురించి తెలిసిన వారు ఎవ్వరూ దాని గురించి ఆ కర్మలో చిక్కుకుని నశించబోయే వారికి ఒక్కమాట కూడా చెప్పరు ! ఇది ఉపదేశపు పరీక్షలలో ఒకటి ! వాళ్ళు కర్మ నియమంలో కల్పించుకోరు ! ఒకోసారి వాళ్ళు ఆ ఉత్పాతం జరిగే ప్రాంతంలోనే వుండమని ఆజ్ఞాపించ బడతారు. అందువలన ప్రజలు వాళ్ళను అనుసరించి దూరంగా వెళ్ళి ఆ ఉత్పాతం నుంచి తమ కర్మ నుంచి తప్పించుకోకుండా చూడటం కోసం. చాలామంది మనుష్యులు హెచ్చరించబడినా, వారు ఎంతో తీరిక లేకుండా వుండి ఆ హెచ్చరికను లక్ష్యపెట్టరు. వాళ్ళ చర్యల ద్వారా వాళ్ళ చైతన్యం నిలువరించబడుతుంది.

చైతన్యం విస్తరించుకోవటం ద్వారా మాత్రమే ఎవరైనా ప్రకృతి నియ మాలతో సహకరించగలిగిన సామర్థ్యం పొందుతారు. మీకు తెలిసిన దాని

మీద, మీకు వున్నదాని మీద ఆధారపడి మీ కర్మ నిర్ణయించబడదు. కానీ మీరేం చేశారు. మీరేమిటి అన్నది మాత్రమే నిర్ధారిస్తుంది.

ఆలోచన, చైతన్యంతో మానవజాతి ద్విజ్మండలాన్ని విస్తరించుకోవడానికి తీగె బంధాలను నిర్మించుకోవటం ఎలాగో తెలిపే సూచనలు త్వరలో మానవులకు ఇవ్వబడుతాయి.

కర్మ-ఎంపిక

"కర్మ అనేది ఎంపిక చేసుకున్న పరిస్థితే !"

మన ఆలోచనలూ, అనుభూతులు, చర్యలూ అన్నిటిలోనూ మన పరిణామానికి వీలు కల్పించే వాటికీ, కర్మను సృష్టించే వాటికీ మధ్య మనమే ఎంపిక చేసుకుంటున్నాం. ఈ స్థాయిలన్నిటిలోనూ సరికాని చర్యలు కర్మను సృష్టిస్తాయి. మనం సరికాని చర్యలనూ ఎంపిక చేసుకోవచ్చు, సరియైన చర్యలను ఎంచుకునే శక్తీ మనకు వుంది.

చాలాసార్లు మన పనులన్నీ యాంత్రికంగా వుంటాయి, కానీ అవి వాటి పరిణామాలను సృష్టిస్తాయి, ఆ పరిణామాలు కర్మగా మారతాయి.

ఇప్పుడు మనం తరచూ యాంత్రికంగా చేసే పనులు మనం గతంలో ఎరుకతో పదే పదే చేసిన పనులే ! అవి ఇప్పుడు అసంకల్పితంగా మారేటంత అలవాటుగా గతంలో ఆ పనులను వాటిని మనం చేశాం. ఏమైనప్పటికి

వాటి పరిణామం వలన అవి కర్మను తయారుచేశాయి. కారణం పరిణామాన్ని ఉత్పత్తి చేస్తుంది. పరిణామాలు కారణాలుగా మారి నిత్య జీవితంలో మన బంధాలను నియంత్రిస్తూ మనతో క్షణక్షణం సంచరిస్తాయి.

మనలను లోబరుచుకుని, నియంత్రించి బలవంతంచేసే చర్యల గురించి కూడా మనుష్యులు మాట్లాడతారు. అటువంటి పనులకు మనం బాధ్యులమా? పరోక్షంగా మనమే. ఆ లోబరచుకోవడానికీ, నియంత్రణకూ ఆకర్షించే పరిస్థితులకు మన జీవితంలో మనమే వీలు కల్పించాం. అందుకే **"...ఏదీ యాదృచ్ఛికంగా సంభవించదు"** అని గురువులు చెపుతారు.

మనం ఎదుర్కొనే దాడులు, అపాయాలలో కొన్ని మన కర్మ వలన సంభవించవు. మనం ఒక ప్రత్యేక మార్గానికి అంకితమై వుండడం వలన సంభవిస్తాయి. మనల్ని ఆ మార్గం నుంచి నిరోధించటానికి చీకటి శక్తులు అనేక అడ్డంకులు సృష్టిస్తాయి. కానీ దివ్యకాంతి వాటినన్నిటినీ వదలివెళ్ళేట్లు చేస్తుంది.

అటువంటి దాడుల ద్వారా మనం ఎంతో నేర్చుకుని, అలాంటి అపాయాలలో చిక్కుకున్న వారిని రక్షించటానికి ఆ జ్ఞానాన్ని ఉపయోగిస్తాం.

కాంతి, సౌందర్యాల కోసం మన తపన ఒకోసారి అనేక భౌతిక, ప్రాణమయ మానసిక సమస్యలను సృష్టిస్తుంది. ఆ సమస్యలు చీకటి శక్తులవల్ల సృష్టించబడినవి కాదు, మన గత కర్మ ఫలితాలు. గతంలో మనం మన ప్రకృతిలో కొంత చెత్తను పోగేసి వుంటాం. ఇప్పుడు మన ఆధ్యాత్మిక శక్తులు చైతన్యవంతమవాలంటే దానిని స్వచ్ఛపరచటం అవసరం.

మన కర్మ చిట్టా నుంచి ఎదురయ్యే అడ్డంకులు త్వరలోనే తీర్చబడి మన మార్గం తిరిగి సుగమమవుతుంది.

"కర్మ మనపై ఆధిపత్యం వహించినా, మనకు అపరిచిత వ్యక్తుల కోసం స్వచ్ఛంద త్యాగం చేయటం ద్వారా దాని లక్షణం మార్పు చెంద వచ్చు" అని మహర్షులు చెప్పారు.

"అపరిచిత వ్యక్తులు" అనే పదం చాలా ప్రాధాన్యత కలది. మనుష్యులు తమ కుటుంబ సభ్యుల కోసమో, గాఢ స్నేహితుల కోసమో త్యాగం చేస్తారు. తమ సన్నిహితుల కోసం చేసే త్యాగం, సహాయం లాంటిదే కనుక ఇది నిరపాయకరమైన త్యాగం అనిపిస్తుంది. తమ సన్నిహితులతో గుర్తించుకోవటం అనేది వ్యక్తులను సన్నిహితులలో భాగంగా చేస్తుంది.

తరచుగా మనం కలలు గానీ, దృశ్యాలు గానీ చూస్తూ వుంటాం. అవి మనల్ని హెచ్చరించటానికి గానీ ప్రోత్సహించటానికి గానీ రావచ్చు. కాకపోతే అవి మన కర్మను అతిక్రమించకుండా ఉండేటట్లు మనకు ఇవ్వబడతాయి. మనం మన స్వేచ్ఛా ఇచ్ఛను ఉపయోగించి మన కలనుగానీ లోతుగా దర్శించి దీని ప్రకారం నడుచుకోవాలని నిర్ణయించుకుంటాం. లేదా మనం ఆ హెచ్చరికను గానీ, ప్రోత్సాహాన్ని గానీ విస్మరిస్తాం.

మన పరిపూర్ణాత్మ మన కర్మ పరిధిలో చొరబడదు కానీ మనకు సూచనలు, హెచ్చరికలు, గుర్తింపులు పంపిస్తూ వుంటుంది. అటువంటి అవకాశాలను మనం క్రమంగా ఉపయోగించుకుంటూ మన కర్మను ఉన్నతంగా చేసుకోవచ్చు.

"గుర్తుంచుకో! మార్గదర్శకత్వం కర్మను మీరకూడదు అనే షరతుపై మాత్రమే లభిస్తుంది" అని గొప్ప ఋషులు చెప్పారు.

అభివృద్ధి చెందిన శిష్యులు సూటిగా సలహాను ఇవ్వరు, లేదా తమ ఇష్టాన్నీ, సమాచారాన్నీ, జ్ఞానాన్నీ ఇతరులపై రుద్దని పనివారుగా వ్యవహరి

స్తారు. తీవ్రమైన చర్చలు జరుగుతున్న క్షణాల్లో కూడా వాళ్ళు తమ అభిప్రాయాలు, భావాల నుంచి విడిపడే వుంటారు. వాళ్ళు మనుష్యుల చైతన్యస్థాయిపట్ల ప్రగాఢమైన ఎరుకతో వుండి, వాళ్ళ కర్మ ప్రకారం వాళ్ళ విషయాలను నిర్ణయించుకోనిస్తారు.

నిజమైన గురువు వివేకాన్ని కనుగొని విస్తరించే మార్గాలను అవకాశాలను బోధిస్తాడు. మిగిలింది శిష్యుడి వంతు. కానీ, శిష్యుడి చైతన్య స్థాయిని బట్టి అతను ఉత్తేజింపబడతాడు అన్నది మాత్రం సత్యం.

మనం కర్మను ఇప్పుడు సృష్టించినా అది ఎప్పుడు ప్రత్యక్షీకరించ బడుతుందీ అన్న సంగతిని మాత్రం కాలనియమం నిర్ణయిస్తుంది. ప్రతి ఒక్క చర్యకూ ప్రతిచర్య వెంటనే ఏర్పడదు, లేదా ప్రతి కారణానికీ పరిణామం వెంటనే ఉత్పన్నమవదు. కర్మలో అంతర్లీనంగా వున్న కాలనియమం అనేది సమయాన్ని నిర్ణయిస్తుంది. కర్మ అనేది ఒకోసారి ఐదు జన్మల తర్వాత తీర్చబడవచ్చు ! ఒకోసారి మూడు నెలలో అవవచ్చు. ఒకోసారి వెంటనే సంభవించవచ్చు. కర్మ ప్రత్యక్షీకరించబడే కాలాన్ని తెలుసుకోవటమనేది మన సామర్థ్యానికి మించిన పని. అది సమూహ, దేశ, గోళ విశ్వ కర్మలను కూడా కలిపి మన వ్యక్తిగత కర్మను గణించే గణనయంత్రంలోకి చేరి వుంటుంది. కనుక దానిని మనం గణన చేయలేం.

కర్మ అనేది చివరిది అని, దానిని మార్చగలిగేది ఏదీ లేదని ఒక అభిప్రాయం వుంది ! కానీ అది మూఢ భావన ! మనం మన కర్మను మార్చుకోవచ్చు ! దానిని మెరుగుపరచుకోవచ్చు ! త్యాగపూరిత, సాహసోపేత చర్యలతో దానిని సమూలంగా తుడిచిపెట్టవచ్చు ! మీరు కనుక వివేకంతో, త్యాగంతో జీవిస్తే తీవ్రమైన చెడ్డ కర్మతో కూడుకున్న భయంకర సందర్భం కూడా మృదువైన స్నేహ పరిష్వంగంలా కన్పిస్తుంది.

మన కర్మను రసాయనిక మిశ్రమం లాగా అనుకోవచ్చు. ఆ మిశ్రమంలో దానిని మార్చగల, ఆవిరి చేయగల లేదా ఉపయుక్తంగా చేయగల రసాయనాలు చేర్చి దాని అమరికను ఎలా మార్చగలమో మన కర్మ కూడా అలానే.

రసాయనాలు అనేవి భౌతిక పదార్థాలు మాత్రమే కాదు ! అవి సాహసోపేతమైన చర్యలు, త్యాగం, భక్తి, అంకిత భావం, ప్రకాశవంతమైన ఆలోచన, షరతులు లేని ప్రేమ, పరిమితులు కాని భావాలు, ఉన్నత ఆకాంక్షలు కూడా ! ఆ రసాయనాలకు కర్మను మార్పు చెందించే శక్తి వుంది !

మానవ ఆత్మ అతను / ఆమె అంతరాత్మ ప్రబోధం గుర్తించినప్పుడు మాత్రమే చిరంజీవత్వం పొందుతుంది. అంతర్మాతలో వున్న ఆత్మే చిరంజీవి.

ఆత్మ మనోతలంలో బుద్ధతత్వంలో మిళితమైనప్పుడు కాంతిని విరజిమ్ముతుంది ! దీనినే సంస్కృతంలో తేజస్సు అంటారు ! ప్రకాశం అంటే అదే ! అయితే అది ప్రకాశం మాత్రమే, ఉనికి కాదు ! మనోతలంలోని ఆత్మ బుద్ధతలంలో చేరేవరకూ అది ప్రకాశం మాత్రమే ! అక్కడ మాత్రమే అతని ఎరుకతో కూడిన చిరంజీవత్వం ప్రారంభమవుతుంది. మనో శరీరంలో ఆకాంక్షిస్తున్న అంతఃప్రబోధ కాంతిగా తేజస్సును నిర్వచించవచ్చు.

మనం శరీరం వదిలిపెట్టినప్పుడు మన కర్మను ఎదుర్కొంటామని మనం అనుకుంటాం ! కానీ ఇది నిజం కాదు ! మనం భౌతిక తలంలో మళ్ళీ జన్మ తీసుకున్నప్పుడు మన గత కర్మను తీర్చుకుంటాం. మన మరణం తరువాత మన త్యాగాల ఫలాలను ఆస్వాదిస్తాం. గతించిన జీవితంలోని గుర్తింపు పొందని త్యాగాల ఫలితాలు మరణానంతరం గ్రహిస్తారని ఉపదేశం చెప్తుంది.

"పూర్తిగా పదార్ధవాదులకైనా సరే, వాళ్ళు పొందవలసిన ప్రతిఫలం ఏదీ లేక, చైతన్య రహితంగా ఆశీర్వాదాన్నీ, విశ్రాంతినీ కోల్పోవటమనేదే శిక్ష !

కర్మకు కూడా అసాధారణమైన అర్ధం వుంది. మనం చేసే పనులు, మన దేశం, మానవజాతి చర్యలే మన కర్మగా మారతాయని మనం తరచు అనుకుంటాం. కానీ ఆ నిర్ధారణ సంపూర్ణం కాదు. పరిపూర్ణాత్మ లక్ష్యానికి అనుగుణంగా మన కర్మ విశ్వగమ్యపు మర్గంలో నిరంతరం అభివృద్ధి చెందుతూ కొనసాగుతూనే ఉండాలి. ఇది అతి ముఖ్యమైన కర్మ. మనలో ప్రతి ఒక్కరమూ దానితో కలిసే వుంటూ, ఎవ్వరమూ దాని నుంచి ఎవ్వరూ తప్పించుకోలేనిది ఈ కర్మ. పరిపూర్ణాత్మ లక్ష్యాన్ని చేరటమే మన పనీ, పరిశ్రమానూ.

"అధిరోహణా శ్రమ ఆద్యంతరహితమూ, అలసత్వం లేనిదీ ! ఈ నిరంతర చలనమే మీ కర్మ" అని మహర్షులు చెప్తారు.

ఈ చలనం విశ్వ అయస్కాంతపు ఇచ్ఛ అనే ఇచ్ఛతో అనుసంధించ బడి వున్న మీ ఇచ్ఛా ప్రవాహంతో దర్శకత్వం నెరపబడుతూ వుంటుంది. అప్పుడు ఈ కర్మలో అంతా అభివృద్ధి చెందుతారు. ఈ కర్మను నిరోధించిన వారు స్వీయ పరిత్యాగం లాంటి క్షోభకు గురి అవుతారు.

మనం సృష్టించుకున్న కర్మే త్వరగానో, ఆలస్యంగానో మనవైపు తిరుగు తుంది. అంతేకాక మనం ఇతరుల కర్మను అతిక్రమించినప్పుడు మనకు బాధా, నొప్పీ కలిగించుకుంటాం. అంతేకాని ప్రతి వ్యక్తి మీదా ముద్రించ బడిన కర్మ లేశం (కొంచెం) కూడా తగిన పరిణామాలు లేకుండా నిరోధించ బడదు. ఆ కర్మ గాఢ ఆకాంక్షకు, పరిణామానికీ, శాశ్వతత్వానికీ, అనంతమైన

అభివృద్ధి యొక్క మెరుగుదల, ప్రత్యక్షీకరణలకు పునాది. ముందే నిర్ణయించ బడిన గమ్యం పట్ల ప్రగాఢ వాంఛ కూడా మన కర్మే.

మనుష్యుల పురోగమన మార్గంలో సహాయపడుతూ, వారికి చేయూతకై ఏర్పడిన ఆధ్యాత్మిక లేదా అతీంద్రియ సమూహంలో భాగం పంచుకోవడమనేది తేలికగానే సంభవించే సంగతి అనుకుంటారు. కానీ ఆ ఆలోచన సరియైనది కాదు. ఒక ఆధ్యాత్మిక సంస్థలో భాగస్థునిగా ఉండటమనేది వ్యక్తిగత కర్మ ఋణాలపై ఆధారపడి వుంటుంది. మీ వ్యక్తి గత కర్మ కనీసం డెబ్బై శాతం తీరకపోతే మీరు ఆధ్యాత్మిక సేవలో వుండటం కానీ, ఆధ్యాత్మిక సమూహాలలో భాగస్థులవటం కానీ జరగదు.

అయితే, నీ స్వీయ ఆసక్తులను ప్రత్యక్షీకరించుకోవడానికీ, ఆ సమూహానికి అపకీర్తి తేవడానికో లేదా దూషించటం కోసమో అదీ కాక పోతే వినాశకర, వికృతశక్తుల ప్రతినిధిగానో నువ్వు ఒక సమూహంలో చొర బడవచ్చు. కానీ నీ ఆత్మకు చెందినంత వరకూ ఆ సమూహంలో నువ్వు విలువ వున్న సభ్యుడివి కాదు. అటువంటి వ్యక్తులకు తాము తమ వ్యక్తిగత ఆసక్తుల కోసం అక్కడ వున్నాం తప్ప నిజమైన సభ్యులం కాదని వారి హృదయాలలో తెలుసు. వీరు ఆ సమూహపు క్రమశిక్షణ, బోధనల నుంచి ఏమీ లబ్ధిపొందరు. వాళ్ళేమైనా చదివినా ఆ బోధ వారి అంతరంలోకి చొరబడదు.

వాళ్ళలో చాలామందికి వాస్తవం తెలుసు కానీ వాళ్ళు తమను తాము అధీనంలో ఉంచుకోలేకపోవటం వలన కేవలం విషయాన్ని తొంగి చూసే వారు గానో, వీక్షకులు గానో వుంటారు.

ఆ సమూహంలో వాస్తవ భాగస్వామ్యం నుంచి వారిని నిరోధించేది వారి కర్మే ! ఒక విషయానికి కట్టుబడిన సభ్యుడిగా వుండటం నుంచి

వారిని వారి కర్మ అడ్డుకుంటుంది. అటువంటి వాళ్ళు త్వరగానో, ఆలస్యంగానో ఆ ఆధ్యాత్మిక సమూహాన్ని ప్రశాంతంగా వదలి వెళతారు లేదా సందిగ్ధాన్ని సృష్టిస్తారు. కానీ వాళ్ళు ఆ సమూహాన్ని వదిలిన తర్వాత వాళ్ళ వ్యక్తిగత కర్మభారం వాళ్ళపై అధికంగా పడుతుంది.

సమూహంలోని ప్రతివ్యక్తీ కర్మను పంచుకోవడం ద్వారా ఎవరి కర్మ నైనా తేలికపరుస్తారు. ఆ పంచుకోవటం ఆగిపోతే, వ్యక్తిగత కర్మ తాలూకు పూర్తి ఒత్తిడి అతనిమీదే షడుతుంది. ఆధ్యాత్మిక సమూహాలలో వుండి కూడా అంకిత భావం లేకుండా తమ బాధ్యతలనూ, పనులనూ నిర్వర్తించని వారు తమ కర్మ వలన బయటకు నెట్టివేయబడతారు, ఒకోసారి బాధకూ నొప్పి లకూ గురి అవుతారు !

ఎప్పుడైతే ఒక వ్యక్తి గాఢ ఆకాంక్షగల సమూహానికి మాట ఇస్తాడో ఆ వ్యక్తి కష్టాలలో వున్నవారికి సహకరించాలని ఆ సమూహ ఆత్మ ఎదురు చూస్తుంది. అలా జరగనప్పుడు ఆ వ్యక్తిని తన స్వీయ కర్మ అనుభవించు కొమ్మని ఆ సమూహ ఆత్మ బయటకు నెట్టివేస్తుంది.

అలా ఒక అభివృద్ధి చెందుతున్న సేవా సమూహంలో భాగంగా వుండాలంటే అవగాహన, మేధస్సు, హృదయ నైర్మల్యం, అంకిత భావం, త్యాగశీలత కొంతయినా అవసరం. మన భుజాల మీద కర్మభారం అధికంగా వుంటే ఈ లక్షణాలు మన దగ్గరకు రావు.

సేవా సమూహం లోనూ, గాఢ ఆకాంక్షల లోనూ భాగం పంచుకోవా లంటే ఎవ్వరైనా సరే తమ స్వీయ కర్మ భారం నుంచి చాలావరకు విడుదల అవ్వాలి.

ప్రశ్నలు - సమాధానాలు

ప్రశ్న : ఉద్వేగ శరీరంలోని స్ఫటికాలు ఒక తీవ్ర ఉత్పాతంవల్ల గానీ హృదయంలో తీవ్ర ఆకాంక్షవల్ల గానీ మాత్రమే పగులగొట్టబడుతాయి అన్నారు. మనకోసం ఈ పని చెయ్యటానికి ఎవ్వరూ లేకపోతే నీకు నువ్వు ఎలా చేస్తావు?

జవాబు : "నీకు మార్పు చెందే సమయం ఆసన్నమైన నీ జీవితంలోకి ఒక వ్యక్తి ప్రవేశించి నీ కోసం ఆ పని చేస్తాం !"

ప్రశ్న : శరీర భాగాలను మార్చటం (క్రొత్తవి అమర్చటం) గురించి మీరేం అనుకుంటారు?

జవాబు : నిజం చెప్పాలంటే నేను వాటికి వ్యతిరేకిని ! ధన సంపాదనలో అత్యంత గర్హించదగిన చర్య అది ! అది కర్మకు వ్యతిరేకంగా పనిచేస్తుంది ! ఆ వ్యక్తిని మరిణించనిస్తే చక్కటి శరీరంతో మళ్ళీ వస్తాడు ! ఒక మనిషి హృదయానికి కోతి గుండెను అతికించటం నేరం ! అతను తీవ్రమైన చెడు కర్మ ఎదుర్కోవలసి వుంటుంది ! భగవంతుడు మనకు శరీర భాగాలను రక్షించుకుంటూ ఉపయోగించుకోవటానికి ఇచ్చాడు !

ప్రశ్న : మరి రక్త మార్పిడి సంగతి ఏమిటి?

జవాబు : "ఎవరి నుంచీ రక్తాన్ని స్వీకరించవద్దని మహర్షులు చెప్పారు. అనారోగ్యానికి గురి అవకపోవటం ఉత్తమ మార్గం."

ప్రశ్న : మనం గుప్త చిత్రాల (ఆకాశిక్ రికార్డ్స్) గురించి మాట్లాడుకుందామా?

జవాబు : "గుప్త చిత్రాలు అనేవి సనత్కుమారుని అతని కుమారుల యొక్క దృశ్య యంత్రం. వాళ్ళు దానిని నిరంతరం వీక్షిస్తుంటారు. సనత్కుమారుడు

తన అద్దంలో భూమిమీద జరిగే ప్రతి దానినీ గమనిస్తూ వుంటాడు అని "లెజెండ్ ఆఫ్ శంబాలా"లో చెప్పబడింది. గుప్త చిత్రాలు అనేవి జరిగిన ప్రతి విషయపు చిత్రాన్నీ నమోదు చేసిన చిట్టాలు. ఉదాహరణకు, ఒక వ్యక్తి ప్రమాదంలో మరణించి " దేవుడా, నువ్వు దీనికి ఎలా సమ్మతించావు? నేను ఎంతో మంచి వాడినే " అన్నాడనుకోండి. " ఇక్కడకు వచ్చి చూడు.. వెర్రివాడా, నీ చిట్టా చూసుకో " అంటాడు భగవంతుడు. తాను గతంలో ఏం చేశాడో చూసుకుని "అయ్యో, ఎంత పని జరిగింది, నన్ను క్షమించు" అంటాడు. అది స్వీయ గుర్తింపు, మీరు మీ ఆత్మతో కలవటం వలన మీకు జీవిత న్యాయం చూప బడుతుంది. జీవితం క్రమబద్ధీకరించబడిన న్యాయమే.

మనం సరియైన నిర్ణయాన్ని తీసుకోవటానికి సందేహిస్తే మన కర్మ చంచలమవుతుంది. ఒక సరికాని నిర్ణయపు విలువ ఒకటి లేదా చాలా జన్మలు. ఒక నిర్ణయం తీసుకునేటప్పుడు మీరేం నిర్ణయించుకుంటున్నారో తెలుసుకోవటం ముఖ్యం. జీవిత నిర్ణయంలో తప్పు జరిగితే మీరు కర్మ చిక్కులలో పడతారు. సూటియైన, సరియైన జ్ఞానాన్ని పొందటం కానీ, అంతర్యాణిని వినటం కానీ అలవాటు చేసుకుని సరియైన సమయం గురించీ, చేయవలసిన దానిని గురించీ హృదయంలో అనుభూతి చెందాలి. విషయాలు మీ మీద ఆధారపడేటట్లు గానీ, మిమ్మల్ని పట్టుకుని వ్రేలాడేటట్లు గానీ చేస్తే కర్మతో మీరు చేయగలిగిన హీనమైన పని చేస్తున్నట్లు. మీరు ఆలస్యం చేస్తున్న ప్రతిక్షణమూ మిమ్మల్ని సంవత్సరాలకాలపు శిక్షకు గురి చేస్తుంది.

క్రమం తప్పకుండా, నిరంతరంగా, పద్ధతిగా చేసే ధ్యానం ద్వారా సరియైన జ్ఞానమూ, అంతరాత్మ ప్రబోధమూ సాధ్యమవుతాయి. అవి లేనట్లయితే మీరు సరికాని ఎంపికలు చేస్తారు. అంతేకాక మీతో మీరు

నిజాయితీగా ఉండటం కూడా ముఖ్యమైనదే. మీరు నిజాయితీపరులైతే, ఉన్నతశక్తులు మీ కోసం పనిచేస్తాయి. కనుక మీ ఎంపికలు మీలోని ప్రబోధాలు సరియైనవే అవుతాయి. ఒకవేళ పొరపాటున మీరు సరికాని నిర్ణయం చేసినా మీరు సరియైన మార్గంలోనే వున్నట్లు మీరు కనుగొంటారు. మంచి వాళ్ళకు సరికాని దారి కూడా సరియైనదారిగా మారుతుందని చైనీయులు అంటారు.

మనం ఇతరులను పట్టుకుని వ్రేలాడుతూ, వాళ్ళని ప్రేమతో బంధిస్తూ వుంటే మనం చెడ్డ కర్మను సృష్టిస్తాం. అది పూర్తిగా స్వీయ ఆసక్తికి చెంది ప్రమాదభరితమైనది.

ప్రశ్న : మనల్ని ఎవరైనా బంధిస్తే (ప్రేమతో) దానిని తెంచటం సరియైనదేనా?

జవాబు : "దానిని త్రెంచనవసరం లేదు ! "మీ ధోరణి నాకు నచ్చుటం లేదు. మీరిలా ఎందుకు చేస్తున్నారు? ఇది మీకు మంచిది కాదు, శక్తిహీనం చేయ బడటం నాకు ఇష్టం లేదు ! జలగలాగా నన్ను అంటిపెట్టుకుని నా రక్తం పీలుస్తూ నన్ను ప్రేమిస్తున్నానని చెపుతున్నారు. ఇదే రకమైన ప్రేమ?" అని చెప్పవచ్చు ! ఇలా మనుష్యులు పరస్పరం అంటుకుపోయే బంధాలు లక్షల కొలదీ వున్నాయి. దాని అవతలి అంచు కపటం, వంచన, స్వీయ ఆసక్తి, అహమూ, ఇవేమీ పనిచెయ్యదు. కర్మకు ఈ సంగతులన్నీ తెలుసు, అది మిమ్మల్ని దెబ్బతీస్తుంది."

"ఎవరికీ అతుక్కుపోకండి ! స్వంత కాళ్ళపై నిలబడి మీ జీవితాన్ని పరిరక్షించుకోండి ! వాస్తవం వాస్తవమే ! విషయం విషయమే !"

ప్రశ్న : దివ్యత్వంలో అభేదమూ, బంధరాహిత్యమూ ఒకటేనా?

జవాబు : "బంధరాహిత్యం అనేది ఒక ముందడుగు, మీరు ప్రతి దానినీ త్రెంచి, మరిచిపోతారు. దివ్యత్వంతో అభేదం అంటే సందర్భంలో పాలు పంచుకోకుండా గ్రద్ధలాగా పై నుంచి చూస్తూ వుంటారు."

కర్మ-పూర్ణాత్మ

పూర్ణాత్మ తన ప్రణాళికలను ఒక వ్యక్తియొక్క కర్మ చిట్టాలు, అతను వ్యక్తపరచబోయే ధైర్యస్థైర్యాలు అనుసరించి తయారు చేస్తుంది. కనుక వ్యక్తి కర్మకు, పూర్ణాత్మ ప్రణాళికకు మధ్య భేదం ఏర్పడదు. కాకపోతే వివిధ ప్రభావాలవల్ల అది సంభవించవచ్చు, అంటే ఒక వ్యక్తి అనూహ్యమైన పనులు చేసినప్పుడు పూర్ణాత్మ ప్రణాళికతో విభిన్నంగా వుండి ఆ ప్రణాళికను పరిపూర్తి చేయలేకపోవచ్చును.

గతంలోని దుర్గుణాలూ, క్రూరత్వాలనూ అధిగమించి శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవటంలో సహాయపడటమే పూర్ణాత్మ ప్రణాళిక ! మీరు దివ్య ప్రణాళికలో ఎరుకతో భాగస్వామ్యం వహించేటట్లు చేయటమే పూర్ణాత్మ ప్రణాళిక ! పూర్ణాత్మ ఆచార్యాధిపత్యపు సభ్యురాలు ! పరమ గురువుల ప్రణాళికకు తోడ్పడుతుంది అన్న విషయం మనం గుర్తుతెచ్చు కోవాలి !

శిష్యులుగా అంగీకరించబడినప్పుడు వాళ్ళు ఎక్కువగా పరమ గురువుల అధీనంలో వుండి, మానవజాతికి సామూహిక పూర్ణాత్మలలాగా వ్యవహరిస్తారు.

పరమ గురువులు ఒక శిష్యుడ్ని త్యాగశీలునిగా చేసి మరణానికి కూడా సిద్ధపరుస్తారు. కానీ అటువంటి శిష్యుడు శరీరం లోపల వున్నా, వెలుపల వున్నా ఎప్పుడూ ఎరుకతో వుండాలి. మరణానంతరం అతను ఆత్మహత్య చేసుకున్న వాళ్ళలాగా క్రిందిస్థాయి నరకాలలో దిగబడిపోనవసరం లేదు, దానికి బదులు గొప్ప దివ్యజ్ఞానంతో ఉన్నత తలాలకు పురోగమిస్తాడు. ఒకోసారి ఒకో శిష్యుడు తన శక్తినీ, సమయాన్నీ అంతటినీ తన సంగతిని మరిచిపోయి ఎదుటివారికి సహాయం చెయ్యటానికి ఉపయోగిస్తాడు. కానీ అలా చేయటంలో తన స్వీయ ఆత్మాభివృద్ధిని కుంటుపరచుకోడు. అతను మరణించినపుడు ప్రత్యేక బోధకులు అతనిపట్ల శ్రద్ధ వహించి అతను మానవజాతి కోసం త్యాగంచేసి జీవిత కాలంలో నేర్చుకుని అవగాహన చేసుకోగలిగినదంతా కొన్ని సంవత్సరాలలో బోధించి అవగాహన కలిగిస్తారు. ఉన్నత లోకాలలో సంపూర్ణమైన ధర్మబద్ధత వుంటుంది. “దాహంతో ఉన్నవారికి ఇవ్వబడిన గ్లాసు నీళ్ళ”కు కూడా తిరిగి నీకు ఇవ్వబడుతుంది.

ఒకోసారి మూర్ఖులు నాయకులు గానో, శిష్యులు గానో కన్పిస్తారు. తేడా ఏమిటంటే వాళ్ళు ముట్టడి చేసినవాళ్ళనో, అధీనంలో ఉంచుకున్న వాళ్ళనో అనుసరిస్తూ వుంటారు. లేకపోతే వాళ్ళ భ్రమలు, మోహాలతో నియంత్రించబడుతూ వుంటారు. చాలామంది మూర్ఖులకు ఎరుక కొనసాగింపు అనేది వుండదు.

పరమగురు మండలి శిష్యులకు ప్రణాళికను ఇచ్చి దానికి అమలుపరచటంలో స్వేచ్ఛను ఇస్తుంది. అంతేకాకుండా వాళ్ళ బుద్ధికుశలతను, నిర్మలత్వాన్ని ఇష్టం వచ్చిన విధంగా ఉపయోగించుకునేటట్లు వారిని వదిలివేస్తుంది.

పూర్తిగా తీవ్రవాదం, హింసాప్రవృత్తి, వినాశకర ధోరణులకు అంకితమైన చైతన్యాలు వారి పూర్ణాత్మలచే విడిచిపెట్టబడినవారు. వాళ్ళు పూర్తిగా విషతుల్యులు ! మృగప్రాయులు ! మానవ చరిత్రలో అటువంటి వారిని ముట్టడించబడిన దాఖలాలు వున్నాయి. వీళ్ళు నరమేధం సాగిస్తూ మొత్తం సంస్కృతినీ, నాగరికతనూ నాశనం చేయడానికి ప్రయత్నించారు.

పూర్ణాత్మలు లేని మనుష్యులు రెండు రకాలు.

1. తమ గత మానవ అవతారంలోనే తమ లోపలి కాంతిశక్తితో ప్రత్యేకతను సాధించినవారు !
2. ఈ గోళంపై పూర్ణాత్మను కలిగివుండి కూడా దానిని కోల్పోయినవారు !

విశ్వం నుంచి కొంతమంది వ్యక్తులు తమ విద్యను కొనసాగించటానికి పూర్ణాత్మలు లేకుండానే ఈ భూమిపైకి వస్తారు ! వాళ్ళు గొప్ప మేధాశక్తితో ప్రగాఢ మనస్తత్వాన్ని వ్యక్తీకరిస్తారు. వాళ్ళు కొట్లాటలను, వేర్పాటు వాదాన్ని ఉపయోగించే పదార్థవాదులు. స్వార్థపరత్వం, విభేదాలను కల్పించటంతో సహగమనం చేస్తూ అన్ని దేశాలలోనూ చెల్లాచెదురుగా వుంటారు. సగటు మానవుడిలో సందిగ్ధతను రేకెత్తించే చర్యలు చేస్తుంటారు. వాళ్ళు ఒక దేశానికో, జాతికో పరిమితమై వుండరు. అన్ని జాతులకూ చెంది వుంటారు. వాళ్ళు తమ స్వార్థం, వక్రబుద్ధి, లోబరుచుకునే శక్తి పదార్థవాదం, అణచివేత ధోరణిల ద్వారా గుర్తింపబడతారు. ఒక్కోసారి వాళ్ళు పూర్ణాత్మలు ఉన్న కుటుంబాలలో కూడా జన్మిస్తారు.

పూర్ణాత్మలను కోల్పోయిన వాళ్ళు ప్రాథమికంగా వినాశకర వ్యక్తులు. వాళ్ళకి గానీ ఒక అవకావం ఇస్తే ప్రపంచాన్ని తగలబెట్టి ఆ వినాశనాన్ని ఉత్సవంగా మలుస్తారు. అదృష్టవశాత్తూ ఇటువంటి వాళ్ళు తక్కువ మంది ఉన్నారు. మన సమకాలీనుల్లో హిట్లర్ అతని ఏడుగురు అనుచరులు దీనికి మంచి ఉదాహరణ. హిట్లర్ శరీరం కాని చైతన్యంతో అవహించబడలేదు అతను చీకటి గృహపు సభ్యుడు !

తమ ఆత్మలను నిందించి సాతానుతో సంధి చేసుకునే వాళ్ళ గురించి పురాణాలలోనూ, కల్పిత కథలలోనూ మనం చదువుతాం. దీంట్లో కొంత సత్యం వుంది. ఒక మనిషి మృగప్రాయుడిగా మారి తన పూర్ణాత్మను కోల్పోయినప్పుడు, అతను చీకిటి శక్తుల ప్రతినిధిగా మారి తన తెలివినీ, జ్ఞానాన్నీ, వనరులనూ భూమిపైకి వినాశనాన్ని తేవడానికి ఉపయోగిస్తారు.

ఎవరైతే పూర్ణాత్మలు లేకుండా పరిణామం చెంది క్రమంగా పరి పూర్ణులవుతారో, లేదా అభివృద్ధి చెందుతారో వారు నేను అనే చైతన్యాన్ని లేదా 'అహపు చైతన్యాన్ని' కలిగి వుంటారో వాళ్ళు ఇతర సూర్యమండల వాసులు. వాళ్ళలోని కాంతి చాలామందికి పరిపూర్ణాత్మలుగా వ్యవహరించే వారి సహాయంతో క్రమంగా నెమ్మదిగా విస్తరిస్తుంది. వాళ్ళ పద్ధతుల ద్వారా, ప్రజల చైతన్య దృష్టి క్రమంగా నిమ్న మనోతలం వైపు మళ్ళి, అక్కడ 'నేను' అనేది పెంపొందించబడి వాళ్ళు ప్రత్యేకమైన ఆలోచనగల మనుష్యులమని అనుకుంటారు.

ఆ తరువాత పరిణామం చెందటానికి ఈ మనుష్యుల ప్రేమ తత్వాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం భూమి మీదకు వస్తారు. కలిసి జీవించటాన్నీ, ఆధ్యాత్మికతను పెంపొందించుకుని వాళ్ళ విభిన్నత్వాన్నీ, పదార్థవాదాన్నీ

అధిగమించకపోతే ఆ తరువాతి మానవ జన్మలలో వాళ్ళు ఓడిపోయిన వాళ్ళుగా పరిగణించబడతారు. వాళ్ళకోసం ఏ గమ్యం ఎదురు చూస్తోందో ఎవరికి తెలుసు !

కొన్నిసార్లు ఆత్మలేని వ్యక్తులు నిరంతర బాధా, దుఃఖం, ఒంటరితనం, విప్లవం, యుద్ధం, వినాశనాల ద్వారా ప్రేమతత్వాన్ని పెంపొందించు కుంటారు. అలా కాకపోతే వాళ్ళ హృదయతత్వాన్నీ ఓర్పునీ పెంపొందించు కోవటానికి ప్రయత్నపూర్వకమైన చర్యలు తీసుకోవాలి.

పూర్ణాత్మలు లేకుండా అభివృద్ధి చెంది, ఇప్పుడు ఈ భూమి మీద నివశిస్తున్న వాళ్ళు అతి మూర్ఖంగా బోధకులకూ, మంత్రులకూ, నాయకులకూ అతుక్కుపోయి వుంటారు. ఒకోసారి పూర్తి గ్రుడ్డితనంతో వుంటారు. దీనికి కారణం వాళ్ళు.. ఆ బోధకులనూ, నాయకులనూ తమ పూర్ణాత్మల లాగా భావిస్తారు. ఇటువంటి వాళ్ళు మూఢ భక్తులు. అయితే, ఎవరైనా తమ గురువుపట్ల గొప్ప గౌరవాన్ని కలిగి వుండి, ఆయన అందించిన వివేకాన్ని అనుసరిస్తున్నప్పటికీ పూర్ణాత్మను కూడా కలిగి వుండవచ్చు. కానీ ఈ రెండు రకాల శిష్యుల మధ్య మహా సముద్రాలంత అంతరం వుంది.

- ఒకళ్ళు విడిచిపెట్టబడేవాళ్ళు, ఒకళ్ళు కలుపుకోబడేవాళ్ళు !
- ఒకళ్ళు విడదీస్తారు, వేరొకరు కలుపుతారు !
- ఒకళ్ళు గుడ్డిగా అనుసరిస్తారు. వేరొకరు ఎరుకతో స్వేచ్ఛా, ఇచ్ఛతో అనుసరిస్తారు !
- ఒకరు తమ నమ్మకాల కోసం వినాశనం చేస్తారు ! ఇంకొకరు ఇతరుల నమ్మకాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించి వాటిలోని సౌందర్యాన్ని అన్వేషిస్తారు !

- ఒకరు పదార్ధవాది, అంతా నాకే కావాలి అనుకుంటే, వేరొకరు ఆదర్శాలతో, వాస్తవికతతో పూర్తి ప్రజాస్వామికత కలిగి వుంటారు!
- ఒకరు వస్తు సంపద పోగుచేసి, కూడబెడితే, వేరొకరు అందరికీ ఇస్తూ, పంచుకుంటారు !

“పూర్ణాత్మ లేని పురుషుడు పూర్ణాత్మ కల స్త్రీని వివాహం చేసుకుంటే ఏమవుతుంది? “వాళ్ళ పిల్లలకు పూర్ణాత్మలు ఉంటారా? ఉండరా?” అని నన్ను ఒకసారి అడిగారు. ఏ ఆత్మ అయినా పూర్ణాత్మను కలిగి వుందంటే దానితోపాటే పుట్టింది. పూర్ణాత్మలేని ఆత్మ అంటే అది లేకుండా పుట్టింది. ఒకవేళ పూర్ణాత్మలు లేని ఇద్దరు వ్యక్తులు పెళ్ళి చేసుకోవటం సంభవిస్తే వాళ్ళు పూర్ణాత్మలు లేని పిల్లలచే ఆకర్షింపబడతారు. ఒకవేళ వాళ్ళకు పూర్ణాత్మ వున్న బిడ్డ వుంటే, బిడ్డతో వాళ్ళ జీవితం సౌఖ్యంగా వుండదు. ఆ బిడ్డ వాళ్ళ హృదయ ద్వారాల్ని తెరచి కలుపుగోలుతనాన్ని పెంపొందించే ప్రయత్నాలు లెక్కలేనన్నిచేసి క్రమంగా వీళ్ళను వదలి వెళుతుంది. ఇద్దరు వ్యక్తులు పూర్ణాత్మ కలిగి వున్నా వారికి పూర్ణాత్మ లేని బిడ్డ వుండవచ్చు. ఈ తల్లిదండ్రులకు కూడా అదే సమస్య ! ఆ బిడ్డ పూర్ణాత్మలు లేనివారిని వెతుక్కుంటూ వీళ్ళని వదలి వెళుతుంది.

పూర్ణాత్మలు లేని మనుష్యులకు రక్షణ కోసం దగ్గరగా వుండాలన్న ప్రగాఢ వాంఛ వుంటుంది. వాళ్ళు కలిసి పనిచేస్తూ వివిధ అభిరుచులను పంచుకుంటారు.

అదృష్టవశాత్తూ పూర్ణాత్మలు లేని వారందరూ ఒకే దేశవాసులు కాదు. వాళ్ళు అన్ని దేశాల లోనూ, అన్ని ప్రార్థనాలయాల లోనూ, అన్ని సంస్థల

లోనూ పదార్ధవాదం, గుత్తాధిపత్యం, వేర్పాటువాదాలు లక్ష్యాలుగా వున్నారు.

అది సమూహాలుగా వుండటం కంటె భిన్నమైనది.

ఇక్కడ ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన సంగతి ఏమిటంటే ఆకాంక్ష వున్న వాళ్ళందరూ పరిపూర్ణత్వాన్ని చేరుకుంటారు. పూర్ణాత్మలు లేని వారయినా, పూర్ణాత్మ ఉన్నవారిలాగా నాలుగవ ఉపదేశస్థాయికి, ఆపైన కూడా చేరవచ్చు. పూర్ణాత్మను కలిగి ఉన్నప్పటికీ నాలుగవ ఉపదేశస్థాయి లేదా అర్హతుడి దశకు చేరలేని వాళ్ళూ ఉంటారు. పరిపూర్ణతా ద్వారాలు మానవులందరి కోసమూ తెరిచే వుంటాయి.

పూర్ణాత్మలు లేని మనుష్యులు వారి హృదయాన్ని తెరచి ఓర్పును అలవాటు చేసుకుంటూ, కలివిడితనాన్నీ, అంతర్వాణిని వినడాన్నీ నేర్చుకోవాలి. పూర్ణాత్మ ఉన్నవాళ్ళు హేతువును అన్వేషించటం, తర్కం వాస్తవ దృష్టి, మనస్సుకు సంబంధించిన లక్షణాలు అభివృద్ధి చేసుకుంటూ పరిపూర్ణత కోసం ఆకాంక్షించాలి.

రెండు రకాల వ్యక్తులుగా ఆత్మ ప్రబోధ తలంలో సోదరుల లాగా కలుస్తారు. ఈ దశలో ఇద్దరికీ పూర్ణాత్మలు ఉండరు, ఇద్దరూ కాంతితో చుట్టుముట్టబడి వుంటారు.

పూర్ణాత్మలు లేని వ్యక్తులు మనో, సూక్ష్మ, ఆకాశ, భౌతిక తలాలుగా విడివడి కోట్లాది జన్మలు కలిగిన ఈ వ్యక్తిత్వానికి తామే పూర్ణాత్మలు అనుకుంటారు. మానవ ఆత్మ తమ పరిణామ పథంలో తమ మీద పరచిన కాంతి వల్లనే ఈ కోట్లాది జన్మలు సంభవించాయని భావిస్తారు.

పూర్ణాత్మ లేనివారికి మానవ ఆత్మకు దాని పూర్ణాత్మకు మధ్య జరిగే సంభాషణను అర్థం చేసుకోవటమనేది చాలా క్లిష్ట సమయం. అటువంటి వాళ్ళకు పూర్తి భిన్నమైన మనస్తత్వం వుంటుంది, వారు పూర్ణాత్మ కలుగ చేసుకోవటాన్ని అనుభూతి పొందరు.

పూర్ణాత్మ కలుగచేసుకోవటం చాలా నేర్పుగా జరుగుతుంది. అది సూటిగా, మీదపడినట్లుగా వుండదు. కానీ కేవలం ఆ దేవత ఉనికి వల్ల, దాని సౌందర్యం వల్ల, ప్రకాశం వల్ల, వివేకాల వల్ల ఆ వ్యక్తి ఏంచేసినా ఏదో ఒక స్థాయిలో తనను తాను పూర్ణాత్మ ప్రమాణాలతో పోల్చుకుని ఆనందిచటం గానీ, సిగ్గుపడటం గానీ చేస్తాడు. పూర్ణాత్మ ప్రమాణ స్థాయిని చేరకపోతే సిగ్గుపడతాడు. తన పూర్ణాత్మ ప్రమాణ స్థాయితో సహకారంతో ఉన్నప్పుడు ఆనందిస్తాడు. రెండు ధృవాల మధ్యా ఎప్పుడూ సంభాషణ కానీ, అంతర్ సంబంధం కానీ ఉంటుంది.

పూర్ణాత్మ లేనివారి విషయంలో వారు తమలో నుంచి సమాధానం కానీ ప్రతిస్పందన గానీ లేకుండా మంచి గానీ చెడుగానీ చేస్తారు. దీనిని ఇంకొంచెం వివరంగా చెప్పాలంటే పూర్ణాత్మ లేనివారికి అనాధ మనస్తత్వం వుంటుంది. వాళ్ళు తమకు సంబంధించిన వారు ఎవ్వరూ లేనట్లు భావిస్తారు. తాము ఫిర్యాదు చేయటానికిగానీ, సంతోషం వ్యక్తపరచటానికి గానీ లోపల నుంచీ ఏ ఉద్వేగాన్ని అనుభూతి చెందరు. వాళ్ళు ప్రత్యామ్నాయాలను సృష్టిస్తారు. వాళ్ళ భార్యలు లేదా భర్తలకు బోలెడన్ని ఫిర్యాదులు వుంటాయి. అంతేకాదు వాళ్ళు పొందిన అతి చిన్న విజయంతో సంతోషపడేటట్లు బలవంతపెట్టబడతారు. ఒకవేళ ఏ ప్రత్యామ్నాయమూ దొరకక పోతే నైరాశ్యంలో మునిగిపోతారు.

వాళ్ళు గానీ సగటు మనుష్యులైతే వాళ్ళకి ఏం చెయ్యాలో చెప్పటానికి ఎప్పుడూ ఎవరో ఒకరు అవసరం. ముందుకు వెళ్ళటానికి వాళ్ళకి నిరంతరం ప్రోత్సాహం కావాలి. వాళ్ళుగానీ అభివృద్ధి చెందితే నిందలకూ, పొగడ్తలకూ పూర్తి అతీతంగా వుంటారు. అందుకే వాళ్ళు పదికోట్ల రూపాయల్ని మేం ఇస్తున్నాం అన్న సంతోషం ఏమీలేకుండా ఇవ్వనూగలరు, లేదా గొప్ప నేరాన్ని ఏ భావమూ లేకుండా చెయ్యనూగలరు. ఇటువంటి వాళ్ళను మీరు నిందించ లేరు. మీరు వాళ్ళని ఎంత అవమానించాలని ప్రయత్నించినా వారు కొంచెం కూడా బాధపడరు. దీనంతటికీ అర్థం వాళ్ళు చెడ్డవాళ్ళు అని కాదు, వాళ్ళు పూర్ణాత్మలు ఉన్నవారికంటే భిన్నంగా వుంటారని మాత్రమే.

పూర్ణాత్మలు లేని మనుష్యులు తరచూ చిన్న పిల్లలలాగా ప్రవర్తిస్తారు. వాళ్ళలో ఆధారపడే తత్వం అధికంగా వుంటుంది. అందుకే పూర్ణాత్మలు లేనివాళ్ళు తరచుగా పూర్ణాత్మలు ఉన్నవారిపై అధికారం చెలా యిస్తారు, మోసం చేస్తారు, చమత్కారంతో వ్యవహరిస్తారు. ఇంకోరకంగా చెప్పాలంటే పూర్ణాత్మ వున్న సగటు మనిషికంటే, పూర్ణాత్మలేని సగటు మనిషి పరిపూర్ణత, ఎదుగుదల కలిగి వుండదు. వాళ్ళకి మోసపూరితమైన బుద్ధి వుంటుంది, వాళ్ళు పూర్ణాత్మలున్న వాళ్ళని మోసం చేసే మార్గాలు చాతుర్యంతో వెతుకుతారు. అంతా చేస్తూండగా వాళ్ళు అభివృద్ధి చెందటం కోసం సహాయం వారిని మేల్కొలుపుతుంది.

కారణరహిత నియమం

కారణ పరిణామ నియమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. కానీ కారణరహిత నియమం గురించి చాలా తక్కువ చెప్పబడింది అని 'లోటస్ సూత్ర'లో వ్రాయబడింది.

కారణ పరిణామ నియమాన్ని కారణరహిత నిమయం రూపాంతరం చెందిస్తుంది. అన్ని లోకాల లోనూ ఉన్నత తలాల నుంచి కారణ పరిణామ నియమానికి తోడుగా ఈ నియమం కూడా పనిచేస్తూ వుంటుంది. సహనం లేదా ఓర్పు నియమం ఈ నియమానికి పునాది.

సహన నియమం అనేది కారణ పరిణామ నియమాన్ని దాటి పని చేస్తుంది. క్రైస్తవ సాహిత్యంలో కరుణ గురించి చెప్పేటప్పుడు ఇది సూచన ప్రాయంగా తెలియచేయబడింది. అంతేకాక " దైవం తాను కోరుకున్నది ఏదైనా చెయ్యగలడు " అని ఖురాన్‌లో చెప్పబడింది.

కారణరహిత నియమం ప్రకారం ఒక వ్యక్తి అప్పటికప్పుడు, ఒక్క క్షణంలో దివ్య జ్ఞానం పొందవచ్చు. ఒక క్రూరుడు స్వేచ్ఛాపథంలో ప్రవేశించ వచ్చు. ఒక వ్యక్తి బుద్ధుడు మరి క్రీస్తుగా మారవచ్చు.

కొంతమంది వ్యక్తులు వాళ్ళు ఏంచేసారో దానిని చెయ్యటానికే కార్య క్రమం తయారు చేసుకుని వుంటారు. వాళ్ళు చేసిన మంచి, చెడ్డ పనులు వాళ్ళకు చెందినవి కావు. అవి వాళ్ళ ఔన్నత్యాన్ని పెంచవు, త్రుంచవు ! జీవిత నాటకంలో వాళ్ళు తమ పాత్రను పోషిస్తారు ! విభిన్న పాత్రలలో కన్పిస్తారు ! పాత్రలు లేకుండానూ ఉంటారు ! వారి భవిష్యత్తు వారి గతంతో నియంత్రించబడదు.. ఎందుకంటే గతం కేవలం నటనే కనుక !

ఒకవేళ ఒక వ్యక్తి గాఢమైన కర్మను మోస్తున్నప్పటికీ "భగవంతుడు కోరుకున్నట్లయితే" అతను అప్పటికప్పుడు ఆ క్షణంలో 'యోగి'గా మార గలడు.

"దేవుని కోరిక" అనేది స్వేచ్ఛ కోసం ఆ వ్యక్తి చేసిన ఏ చర్య ఫలితమూ కాదు. ఈ "కోరిక" ఏ మానవ ధోరణి తోనూ నియంత్రించబడదు. అది కారణరహిత చర్య, "దేవుని చర్య". అలా ఎవరికైనా, ఒక కొత్త అవకాశం "దైవం ఇవ్వదలచుకుంటే ఇవ్వబడుతుంది."

దేవుడు సర్వస్వతంత్రుడనీ, ఆయన "తన స్వీయ" నియమాలతో కూడా నియంత్రించబడడనే ఈ అభిప్రాయాన్ని ఈ నియమపు ఉనికి బల పరుస్తుంది. ఇంకొంచెం లోతుగా చూస్తే, ప్రతి వ్యక్తీ కూడా దైవాంశ సంభూతుడే కనుక అతను తన చర్యల వల్ల ఏర్పడిన పరిమితుల కంటె ఎక్కువ సామర్థ్యాన్ని కలిగి వుంటాడు ! అతనిలోని కారణరహిత నియమమమే అతని లోని సామర్థ్యం, అతనిలోని కరుణాశక్తి, సహనశక్తులే అతని సామర్థ్యం ! కారణ పరిణామ నియమంతో వ్యవహరించగలగటమే అతని సామర్థ్యం !

ఆ సర్వాంతర్యామి అతనిలో ఉన్నాడు లేదా అతని ఆత్మ ! ఆ ఆత్మను ఉత్తేజపరచటమే విషయం !

చాలా వరకు జీవితాలు కారణ పరిణామ నియమంతో నడపబడినా, దానికి లోబడని వారు కూడా కొందరు వుంటారు. ఉదాహరణకు

1. ఆత్మలుగా వ్యవహరించేవారు !
2. వాళ్ళ కార్యక్రమాన్ని అనుసరించి జీవించే వాళ్ళు !
3. వాళ్ళ గత కర్మనంతా తీర్చివేసుకున్నవారు మొదలైన వాళ్ళు !

అనివార్య నియమం

మనుష్యులు ఏం కోరుకుని, ఏం ఆలోచించి, ఏం చేసినా జీవితంలో కొన్ని విషయాలు వాటంతట అవి జరుగుతాయి అని గమనించిన వాళ్ళు కనుగొన్న విషయం ఈ "అనివార్య నియమం !" అది ఎలాంటిదంటే ప్రతి విషయామూ ఆ కార్యక్రమం జరుగవలసినట్లుగానే ఏర్పాటు చేయబడినట్లు.

ఈ నియమం మన గత చర్యలు, కోరికలు, భావాలు, భవిష్యత్ కలలపై ఆధారపడి, వాటిని నిజ నాటకంగా లేదా హాస్యోక్తిగా మార్చే సామూహిక కారణాన్ని సృష్టించి ఆ వ్యక్తి దాని నుంచి ఎంత తప్పించుకోవాలని చూసినా విడదీయలేనిదవుతుంది !

ఇది వివిధ మానవ సంబంధాల లోనూ, ఉద్యోగ పరిస్థితుల లోనూ, రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, మానవ జీవితంలోని ఇంకా అనేక కోణాలలో కన్పిస్తుంది. ఏదో ఒక ఇనుప హస్తం నాటకాన్ని నడిపిస్తూ బాధ, దుఃఖం, ఆనందం అన్నీ మీరు తప్పించుకోవటానికి చేసే ప్రయత్నాలన్నీ ముందే ఏర్పాటు చేసిన నాటకంలో భాగంలా వుంటాయి.

భౌతిక, ప్రాణమయ మానసిక తలాలలో నివసించే మనకందరికీ అనివార్య నియమం క్రింద ఇది సంభవిస్తుంది. ఇది కర్మ నియమానికి సహకార నియమం. కర్మకు సహనశక్తి వుంటుంది, అది మంచి కారణాలను విషయంలో కలుగచేసుకోవటానికి అనుమతించి ఫలితాన్ని మార్పు చేస్తుంది. కానీ అనివార్య నియమానికి సహనశీలత లేదు. విషయాలు నడిచిపోయి వాటి చక్రాన్ని పూర్తి చేస్తాయి, సంఘటనలు వాటి సమయాన్ని మార్చుకోవు. బైట వ్యక్తుల నుంచి ఇవ్వబడే సలహాలూ, సహాయాలూ విషయాన్ని మార్చలేవు.

కాకపోతే కర్మ నియమం, ఒక వ్యక్తి జీవిత సంఘటనలు మార్చటం కోసం ఆ వ్యక్తి ఉన్నత శక్తులు ధారపోయటాన్ని అనుమతిస్తుంది.

భౌతిక, ప్రాణమయ, నిమ్న మానసిక తలాల్లో ఈ రెండు నియమాలూ పరస్పరం సహకరించుకుంటాయి. అనివార్య నియమం నిమ్న మానసం అంచున ఆగిపోతుంది. కర్మ నియమం ఆ తరువాత కూడా కొనసాగుతుంది.

అనివార్య నియమాన్ని అధిగమించాలంటే భౌతిక, ప్రాణమయ మానసిక తలాలను దాటి ఉన్నత మేధతో గానీ అంతః ప్రబోదిత తలంలోగానీ వుండటం నేర్చుకోవాలి. దీనిని మనం వాస్తవంగా ఏ విధంగా చేస్తాం?

1. మీ చుట్టూ ప్రతిదీ ఎంత యాంత్రికంగా జరుగుతూ వుందో గమనించడానికి ప్రయత్నించండి !

2. వివిధ రకాలుగా సంఘటనలు, బంధాల రూపంలో మీలోకి ప్రసరిస్తున్న యాంత్రిక ప్రవాహాలను - ఏనాడూ మారని వాటి ప్రత్యేక ప్రవాహ తీరును గమనించండి. మామూలుగా చెప్పాలంటే అదే నటులు భిన్న నాటకాలలో భిన్న పాత్రలలో, భిన్న దుస్తులలో ఎలా వున్నారో చూడండి!

3. విషయాలలో మీరెలా ముడిపడి వున్నారో, వాటిలో ఎంత యాంత్రికంగా భాగస్తులవుతున్నారో గమనించండి !

ఒకసారి మీ మనస్సులో స్పష్టమైన అవగాహన శక్తి బలీయమైతే, అప్పుడు మీకు ఆ విషవలయాన్ని ఛేదించుకుని ఉన్నత మేధను, అంతః ప్రభోద తలాన్ని చేరటం తేలికవుతుంది.

మీరు కారణాల పరంగా ఆలోచించటం మొదలు పెట్టినప్పుడు ఉన్నత మేధస్సు పనిచేయటం మొదలవుతుంది. ఒక ప్రత్యేక సంఘటనకు గానీ, అనుభవానికి గానీ గల నిజమైన కారణాన్ని దర్శించటం.

జీవితంలో సంఘటనలకు వ్యక్తిగతంగా భావించిక జీవ సముద్రంలో నీటి బుడగలలాగా భావించే స్థాయికి మీ యోచన చేరినప్పుడు అంతః ప్రబోధతలాన్ని చేరతారు.

అంతఃప్రబోధ స్థాయిలోని ఎరుక సంఘటనల కారణాలను మార్చటానికి ప్రయత్నించే బదులు వేరొకరకమైన జీవిత విధానాన్ని, యాంత్రిక జీవనం కంటే పూర్తి భిన్నమైన దానిని, దాంట్లో భాగం కాకుండానే దాన్లో అల్లుకుపోయిన దాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తుంది. ఒకసారి అటువంటి స్థితి ఏర్పడితే...

1. యాంత్రిక సంఘటనలు అభివృద్ధి చెందుతున్న ఆధ్యాత్మిక జీవితానికి ముడి పదార్థాలుగా, అనుభవాల మూలాలుగా ఉపయోగ పడతాయి !

2. ఒక వ్యక్తి యాంత్రిక ప్రవాహం నుంచి హఠాత్తుగా మాయమైపోయి దానిని ఆపివేసే శక్తిని సాధించేటట్లుగా అంతఃప్రబోధ ప్రవాహం ఆ వ్యక్తి చైతన్యాన్ని విస్తరిస్తుంది.

ధ్యానించటం అనేది గాఢ ఆకాంక్షతో అంతఃప్రబోధ తలపు కాంతినీ, మార్గదర్శకత్వాన్నీ గ్రహించే స్థితిలోకి చైతన్య విస్తరణ. అంతఃకాంతి సిద్ధ పరచబడి వున్న, లెక్కగట్టగలిగే సలహాలను ఇవ్వదు కానీ మీ కార్యక్రమాలను బలహీనపరచి మిమ్మల్ని బంధరహితులుగా చేసే మార్గాల్ని గుర్తించేటట్లు చేస్తుంది.

ఈ అనివార్య నియమం అనేది హిప్నాటిక్ సూచల శక్తి ద్వారానూ, స్వయం ప్రబోధిత కార్యక్రమాల ద్వారానూ నడుపబడుతుంది. ఆ కార్యక్ర మాల ద్వారా సంఘటనలు ఎంత బలీయంగా తయారవుతాయంటే తరుచుగా వాటిని ఓడించడం దుస్సాధ్యమవుతుంది.

ఇటువంటి ప్రవాహాలన్నీ ఎక్కువ స్వయం ప్రబోధిత కార్యక్రమాల సామూహిక బంధనాలు, హిప్నాటిజానికి గురైన తరువాత ఇచ్చే సూచనలూ, మీకు ఏంచెప్పినా, సలహా ఇచ్చినా, బలవంతంగా చేయించినా సరే తరచుగా అవి ఎక్కువ కాలం ఉంటాయి. అవి మీ జీవిత సముద్రంలో సుడిగుండా ల్లాంటివి ఉంటాయి. అవి అనివార్య నియమంచే అదుపు చేయబడతాయి.

విద్య, క్రమశిక్షణ, మార్పు చెందటానికి చేసే తీవ్ర ప్రయత్నం ఈ వలయాలకు కృత్రిమ గోడలను మాత్రమే నిర్మిస్తాయి. ఒకోసారి ప్రజలు ఒక వ్యక్తి ప్రవర్తనని చూసి అతను మారిపోయాడని తమను తాము నమ్మించు కుంటారు ! కానీ ఆ ప్రవాహం అతనిలో అంతర్లీనంగా పనిచేస్తూ అప్పుడప్పుడూ పైకి వచ్చి కృత్రిమంగా నిర్మించిన దానినంతా నాశనం చేస్తుంది.

అందుకే కొంతమంది విద్యాధికులు ఎవరినైనా మార్చటానికి చేయ గలిగిందంతా చేసి, అతని లోపల ఏమీ మారలేదని గుర్తించి నిరాశకు లోనవుతుంటారు.

అనివార్య నియమం నుంచి స్వేచ్ఛ పొందాలంటే ఆ ప్రవాహాలు మాయమవ్వాలి (నశించాలి) ! అది అంత తేలికైన విషయం కాదు. బాధకు గురైన వ్యక్తితో సుదీర్ఘ చర్చల ద్వారా, అతని జీవిత విధానాన్ని గమనిస్తూ సంఘటనల గొలుసును నెమ్మదిగా కనుగొని, ఆ వ్యక్తికి తన ఆత్మ ప్రకాశ మాణిక్య కిరణాలను ప్రసరించి ఆ వలయాలను ఛేదించమని సూచించాలి.

ఒక వ్యక్తి తన రూపాంతర బోధకు దగ్గరగా వుంటే తప్ప ఈ కిరణం ఉపయోగపడదు. అప్పటివరకూ విషయాలు లోపలి కార్యక్రమం ద్వారానే జరుగుతాయి.